సమావేశము - VI
వాల్యూము - V
నెం. 4

వెల : రూ. 31-00
28 డిసెంబరు, 2016
బుధవారము,
(శక సం. 1938,
పుష్యం - 7)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక

| | | | పేజీ. నెం. |
|---|---|---|---|
| 1. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | ... | 1 |
| 2. | సభాకార్యక్రమము: వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 18 |
| 3. | ప్రభుత్వ బిల్లులు: | ... | 18 |
| | 1. తెలంగాణ విలువ ఆధారిత పన్ను (నాల్గవ సవరణ) బిల్లు, 2016 (ఎల్.ఎ.బిల్లు నెం.24/2016) | ... | 18 |
| | 2. తెలంగాణ విలువ ఆధారిత పన్ను (ఐదవ సవరణ) బిల్లు, 2016 (ఎల్.ఎ.బిల్లు నెం.25/2016) | ... | 19 |
| | 3. తెలంగాణ (ఆంధ్రప్రదేశ్ పరిపాలన ట్రిబ్యునలు నుండి హైదరాబాదులోని ఉన్నత న్యాయస్థాన వ్యవస్థకు తెలంగాణ పెండింగు కేసులు బదిలీ) బిల్లు, 2016 (ఎల్.ఎ.బిల్లు నెం.22/2016) | ... | 21 |
| | 4. హైదరాబాదు మహానగర పురపాలక సంస్థ (రెండవ సవరణ) బిల్లు, 2016 (ఎల్.ఎ.బిల్లు నెం.28/2016) | ... | 24 |
| | 5. తెలంగాణ చట్టాల (రద్దు చేయు) బిల్లు, 2016 (ఎల్.ఎ.బిల్లు నెం.23/2016) | ... | 32 |
| | 6. తెలంగాణ వెనుకబడిన తరగతుల కొరకు కమీషను (సవరణ) బిల్లు, 2016 (ఎల్.ఎ.బిల్లు నెం.19/2016) | ... | 32 |
| | 7. ఖమ్మం (మహానగర ప్రాంత) పోలీసు బిల్లు, 2016 (ఎల్.ఎ.బిల్లు నెం.27/2016) | ... | 39 |
| | 8. భూసేకరణ, పునరావాసము మరియు పునఃపరిష్కారములో న్యాయమైన పరిహారము మరియు పారదర్శకతమైన హక్కు (తెలంగాణ సవరణ) బిల్లు, 2016 (ఎల్.ఎ.బిల్లు నెం.26/2016) (ఆమోదించబడినవి) | ... | 41 |

•••

# తెలంగాణ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూదనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా.వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

*****

# తెలంగాణ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

## ( ఆరవ సమావేశము – పదవ రోజు)

---

## బుధవారం, డిసెంబరు 28, 2016

---

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

MR.SPEAKER: Please resume your seats. Now question No.1912, Minister for Energy.

### వ్యవసాయ పంపుసెట్లకు సోలార్ ప్లాంట్లు

*ప్రశ్న సెం.88(1912)

శ్రీ సి.వంశీచంద్ రెడ్డి (కల్వకుర్తి):– ఇంధన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) వ్యవసాయ పంపు సెట్ల కోసం సౌర విద్యుత్తు ప్లాంట్లను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వాటా నిష్పత్తి ఎంత;

ఇ) ఇప్పటివరకు సోలార్ పంపు సెట్లను సమకూర్చిన వ్యయసాయ పంపు సెట్ల సంఖ్య ఎంత;

ఈ) కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన మొత్తం పరిమాణం ఎంత?

**ఇంధన శాఖ మంత్రి ( శ్రీ జి. జగదీశ్ రెడ్డి):-**

అ) అవునండీ.

ఆ) సామర్థ్య ప్రాతిపదికన కేంద్ర ప్రభుత్వం సబ్సిడీని సమకూరుస్తున్నది. అంటే, 5 హెచ్.పి. సామర్థ్యం వరకు ప్రతి హెచ్.పి. సామర్థ్యానికి రూ.32,400/–లు. రాష్ట్రం, కేంద్రానికి సంబంధించి ఎటువంటి ధామాషాలను నిర్ణయించలేదు.

ఇ) భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో లక్ష్మీదేవిపల్లి మండలంలో ఇప్పటివరకు 90 సోలార్ పంపు సెట్లను సమకూర్చడమయింది.

ఈ) కేంద్ర ప్రభుత్వం రూ. 15.938 కోట్లను విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి నిధులను విడుదల చేయలేదు.

శ్రీ సి. వంశీ చంద్ రెడ్డి: అధ్యక్షా, వ్యవసాయ సోలార్ విద్యుత్ పంపుసెట్లను వినియోగించుకోవడంలో తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో చివరి స్థానంలో ఉంది. 4,225 వ్యవసాయ పంపు సెట్లు, 869 డ్రింకింగ్ వాటర్ పంపు సెట్లను కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి అలాట్ చేసింది. కేంద్ర మంత్రి వర్యులు రాజ్యసభలో సంవత్సరంలో ఒక ప్రకటనకు సమాధానంగా ఈ విషయాన్ని చెప్పారు. 5094 సోలార్ పంపు సెట్లు మనకు అలాట్ కాగా కేవలం 90 పంపు సెట్లను మాత్రమే పంపిణీ చేసింది. రూ. 15.93 కోట్లను కేంద్ర ప్రభుత్వం రిలీజ్ చేసిందని మంత్రి గారు సమాధానం చెప్పడం జరిగింది. వ్యవసాయం, రైతాంగం పట్ల ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి ఇంత కన్నా మంచి ఉదాహరణ ఉండదు.

మా నియోజకవర్గంలోని టాక్రాజు గూడానికి అగ్రికల్చర్ మినిస్టర్ గారు 2014 నవంబర్ 1వ తేదీన వచ్చిన సందర్భంగా 2015 మార్చికల్లా మన రాష్ట్రంలో 20,000 పంపు సెట్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. We will replace all the existing agriculture pump sets numbering 20 lakhs in phased manner అనే మాటను రాష్ట్రం తీసుకువచ్చిన సోలార్ పవర్ పాలసీ–2015లో స్పష్టంగా చెప్పారు. అదే పాలసీ–2015లో modalities for implementing solar power pump sets including commercial framework and technical aspects shall be issued by DISCOM within 30 days అని చెప్పారు. కానీ, అది చేశారా లేదా అనేది నాకు తెలియదు. ప్రభుత్వం చెప్పే మాటలకు, చేసే పనులకు ఎంత తేడా ఉందంటే, మొత్తం 20

లక్షల సోలార్ పంపు సెట్లను ఫేస్డ్ మ్యానర్‌లో చేస్తామని సోలార్ పాలసీ చెబుతోంది. మరోపక్క 20,000 పంపు సెట్లను మార్చి 2015 వరకు ఏర్పాటు చేస్తామని మంత్రి గారు చెబుతున్నారు. అన్ని రంగాల్లో మొదటిస్థానంలో ఉన్నామని చెప్పుకునే మనం కేంద్రం కేటాయించిన 4,225 పంపుసెట్లకు గాను 90 అగ్రికల్చర్ పంపు సెట్లను మాత్రమే ఏర్పాటు చేసుకోవడం దురదృష్టకరమైన విషయమని తెలియజేస్తున్నాను. రైతాంగం చాలా ముఖ్యమైన అంశం. కానీ కేంద్రం ఇచ్చిన సోలార్ పంపు సెట్లను, కేంద్రం ఇచ్చిన 791 కోట్ల రూపాయల ఇన్‌పుట్ సబ్సిడీని, ఎన్.ఆర్.జి.ఈ.ఎస్. కింద వచ్చిన నిధులు వంటి వాటిని కూడా సక్రమంగా వినియోగించుకోలేదు.

మిస్టర్ స్పీకర్: మీరు సోలార్ పంపు సెట్ల గురించి ఇంకా ఏమైనా మాట్లాడాలనుకుంటే మాట్లాడండి.

శ్రీ సి. వంశీ చంద్ రెడ్డి: అధ్యక్షా, ఎలక్ట్రిసిటి రెగ్యులేటరీ కమిషన్ –2014 ప్రకారం మన రాష్ట్రంలో 18.14 లక్షల వ్యవసాయ పంపు సెట్లు ఉన్నాయి. వీటి కోసం 9771 మి.యూనిట్ల విద్యుత్‌ను వాడుతారు. ఇదే పవర్‌ని పరిశ్రమలకు రూ.9కి యూనిట్ చొప్పున అమ్ముకుంటే సంవత్సరానికి దాదాపు రూ.8,880 కోట్లు మనకు వస్తాయి. ఒక్కొక్క సోలార్ పంప్‌సెట్‌కు రూ.3 లక్షలు అనుకుంటే కేంద్ర ప్రభుత్వం మనకు 30 శాతం సబ్సిడీని ఇస్తుంది. 18.14 లక్షల సోలార్ పంపు సెట్లు కొనడానికి రాష్ట్రప్రభుత్వం రూ.37,800 కోట్లను వెచ్చించాల్సి ఉంది. ఈ విధంగా చేసినట్లైతే ప్రతి సంవత్సరం 8,800 కోట్ల రూపాయల చొప్పున 4 సంవత్సరాల్లో మనం పెట్టిన పెట్టుబడి తిరిగి వస్తుంది. దీని వల్ల పరిశ్రమలు పెరుగుతాయి, ట్రాన్స్‌మిషన్ లాసెస్ పూర్తిగా తగ్గుతాయి. మన ప్రభుత్వానికి కార్బన్ క్రెడిట్స్ కూడా వస్తాయి. ఫ్రీ పవర్‌పై మనం పెట్టే ఖర్చు కూడా జీరో అవుతుంది.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య (సత్తుపల్లి): అధ్యక్షా, వ్యవసాయానికి యోగ్యం కానటువంటి భూముల్లో ఈ సోలార్ యూనిట్లను పెట్టడానికి ఏమైనా వీలౌతుందా అనేది చూడాలి. వ్యవసాయ యోగ్య భూముల్లో పెట్టినట్లైతే ఆహారధాన్యాలు కూడా తగ్గే ప్రమాదం ఉంది. రాష్ట్రంలో ఏ ప్రదేశాల్లో ఏర్పాటు చేయడానికి వయబిలిటి ఉందనే విషయాలను పరిశీలించారా అనే విషయాలను తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. గతంలో గిరిజన ప్రాంతాల్లో అధికంగా సోలార్ ప్లాంట్లను పెట్టేవారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో కూడా సోలార్ యూనిట్‌లను పెట్టడానికి గల అవకాశాన్ని ఉపయోగించుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను. నీళ్లంటే హైడల్‌లో 100 శాతం, థర్మల్‌లో 80 నుంచి 90 శాతం పి.ఎఫ్.ఎల్. వచ్చే అవకాశం ఉండగా, సోలార్‌లో 22 శాతం మాత్రమే వచ్చే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. దీని వల్ల మనకు ఏవిధంగా లాభం జరుగుతుందనే విషయాన్ని తెలియజేయాలని కోరుకుంటున్నాను. ఒక మెగావాట్ రూ.7 కోట్ల రూపాయలుపైగా ఖర్చయ్యే అవకాశం ఉంది. సోలార్ పంపు సెట్లను ఏర్పాటు చేసుకోవడం లాభాలు, నష్టాలు ఉన్నాయి. సోలార్ పంపు సెట్లను వినియోగించుకోవడానికి ఏమైనా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారా? కేంద్రతోబాటు, రాష్ట్రప్రభుత్వం పంపు సెట్లపై ఏమైనా రాయితీ ఇచ్చే అవకాశం ఉన్నదా? అనే విషయాన్ని పరిశీలించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

**10.10 ఉ.**

శ్రీ జలగం వెంకటరావు (కొత్తగూడెం): అధ్యక్షా, నా నియోజక వర్గంలో రైతులందరూ గిరిజనులు. లక్ష్మీదేవి పల్లి మండలంలో, బంగారుచెరుక మరియు మైలవరం గ్రామ పంచాయితీల్లో, ఫస్ట్ ఫేజ్ కింద ట్రయల్ బేసిస్‌లో దాదాపు 90 సెట్లు సాంక్షన్ చేయడం జరిగింది. ఎందుకంటే, ఈ ప్రాంతంలో వాటర్ లెవెల్ బాగా ఉంటుందని, టెస్ట్ చేయడానికి 90సెట్లు మాత్రమే తీసుకున్నారు. ఆర్.టి.ఐ. చట్టం క్రింద భూమిపై హక్కు కల్పించడం జరిగిందో, వారందరికీ సోలార్ పంపు సెట్లను అందించమని కోరుతున్నాను. ముఖ్యంగా ఈ ప్రాంతంలోని రైతులకి ప్రోత్సాహకాలు ఇవ్వడం చాలా అవసరమని తెలియజేస్తున్నాను. ట్రైబల్ వెల్ఫేర్, అగ్రికల్చర్, పవర్ డిపార్ట్‌మెంట్స్ కొలాబరేషన్‌తో పనులను చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. మారుమూల ప్రాంతం ముఖ్యంగా ఎల్.డబ్ల్యు.ఇ. ఎఫెక్టెడ్ మండలం మరియు కొత్త గూడెం కేంద్రానికి దాదాపు 40 కి.మీ.ల దూరంలో ఉండి, అటవీ ప్రాంతంలా ఉంటుంది. కిన్నెరసాని వైల్డ్‌లైఫ్ సాంక్చురీలో భాగం ఇది. ఆ శ్యాంక్చురీలో ఉన్న గ్రామాలకి పవర్ సప్లై చేయడం, ఇబ్బందికరంగా ఉంటుందని తెలియజేస్తున్నాను. కనుక ఈ కార్యక్రమాన్ని, ఈ ప్రాంతంలో చేయమని కోరడంతో మొదటి దశలో ఇక్కడ మొదలుపెట్టారు. గ్రామాల్లో ఆఫ్ గ్రిడ్ సోలార్ సిస్టమ్స్‌ను వేటిని పెట్టదలచుకున్నారు? మారుమూల గ్రామాలకి విద్యుచ్ఛక్తి అందించడంతోపాటు, ఏ విధంగా రైతాంగానికి పవర్ సప్లై చేయగలరని కోరుతున్నాను. ఎందుకంటే, పవర్ సప్లైలో ఏదైనా సమస్య ఏర్పడితే, రెక్టిఫై చేయడానికి దాదాపు రెండు, మూడు రోజులు సమయం పడుతుంది, కనుక ఎటువంటి స్కీమ్స్‌ను ఏర్పాటు చేయదలచుకున్నారు? ఈ విషయంపై ప్రభుత్వం వద్ద గల ఆలోచనలు ఏమిటి? ఆ గ్రామాల్లో రూఫ్ టాప్‌లను వేటిని ఏర్పాటు

చేయదలచుకున్నారు? ఈ ప్రాంతాల్లోని కొన్ని పెద్ద పాఠశాలల్లో 2,000మంది పైచిలుకు పిల్లలు చదువుకుంటున్నారు. కాని ప్రభుత్వం అందిస్తున్న నిధులు సరిపోవడం లేదు. కనుక ఇటువంటి స్కూల్స్‌ని కొన్నింటిని ఐడెంటిఫై చేసి వాటిలో రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయడం వల్ల ఎలక్ట్రిసిటీ బిల్ తగ్గుతుంది. దీని ద్వారా ప్రభుత్వంపై భారం లేకుండా స్కూలును నడిపించేందుకు అవకాశం ఉంటుంది. కొత్తగా ఏర్పడ్డ జిల్లాలో అతిపెద్ద జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఈ జిల్లాలో చాలా మారుమూల ప్రాంతాల్లో ఈ సోలార్ సిస్టమ్‌కి చాలా ప్రాముఖ్యత ఉంది. ఏ విధంగా ఈ విషయాన్ని రూలౌట్ చేయబోతున్నారు. ముఖ్యమంత్రి గారు రైతులు ఇబ్బందులు పడకూడదని చెబుతుంటారు. కనుక దీనిని పరిష్కరించాలని కోరుతున్నాను. గ్రామాల్లో విద్యుత్ లేకపోవడం వల్ల ఆహార పదార్థాలు పాడైపోతున్నాయి. సోలార్ బేసిస్‌లో ఏవైనా ఫుడ్ డివైసెస్‌లు వస్తే, ఫుడ్ స్టోరేజీ కోసం వాటిని ఇంప్లిమెంట్ చేస్తారా? అనే విషయాలను తెలపాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జి.జగదీష్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవసభ్యులు వంశీచంద్ చెప్పినట్టుగా, సోలార్ పంపు సెట్లకు సంబంధించిన విషయంలో నెమ్మదిగా వెళుతున్న మాట వాస్తవమే. కొన్ని విషయాలను ఆలోచన చేసుకుంటూ ముందుకు వెళుతున్నాము. ఎందుకంటే, మన వద్ద వ్యవసాయ బోర్లు వేయాలంటే, 400 నుంచి 600 అడుగుల లోపలికి బోర్లు వేయాల్సిన పరిస్థితులున్నాయి. 100 నుంచి 200 అడుగులకి పైన నీళ్లు వస్తున్న ప్రాంతం చాలా తక్కువగా ఉంది. దీనిలో మన వద్ద 9 హెచ్.పి. వరకే అవకాశం ఉంది. మన వద్ద దాదాపు 750 వాట్స్ మోటార్స్ ఉన్నాయి. ఈ మోటార్స్‌కి, ఈ విధానం పని చేస్తుందా, లేదా అన్న వాటిపై పలు అనుమానాలు ఉన్నాయి. మొదటి దశలో ఖమ్మం జిల్లాలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఒక ప్రాంతంలో పైలెట్ ప్రాజెక్టుగా దీనిని చేపడుతున్నామని తెలియజేస్తున్నాను. అన్ని విషయాలను పరిశీలించి ఇండివిడ్యువల్‌గా వెళ్లడం ఎంత వరకూ కరెక్ట్ అని, ఏ విధంగా ముందుకు వెళ్లి, వీటిని ఏ విధంగా ఉపయోగించుకోవాలో ప్లాన్ చేస్తున్నామని తెలియజేస్తున్నాను. సోలార్ పవర్ మధ్యాహ్న సమయంలో మాత్రమే ఉత్పత్తి అవుతుందన్న విషయం అందరికీ తెలుసు. తెలంగాణలో గల కండీషన్స్‌లో 11గం.ల నుంచి 3గం.ల సమయం వరకే పి.ఎల్.ఎఫ్. వచ్చే అవకాశం ఉంది. మిగిలిన గంటల్లో రాదని తెలియజేస్తున్నాను. దీని వల్ల సమస్య ఏమిటంటే, ఒకసారి పంపుసెట్లను సోలార్ సిస్టమ్స్‌తో ఏర్పాటు చేసిన తరువాత, గ్రిడ్‌కు కనెక్షన్ కట్ అయితే రైతులు ఇబ్బందులు పడే అవకాశాలు ఉన్నాయి. కనుక గ్రిడ్‌కి కనెక్ట్ చేసి సోలార్ విద్యుత్‌ను అందించడం ద్వారా రైతులకు ఎక్కువ గంటల కరెంటును ఇవ్వాలన్నదే మా ఉద్దేశమని తెలియజేస్తున్నాను. భారతదేశంలో సోలార్ సిస్టమ్‌లో మన వద్ద చేస్తున్న మంచి పద్ధతులను మరెక్కడా చేయలేకపోయారు. వ్యవసాయేతర భూముల్లో ఈ విధానానికి అవకాశం ఉందా, నేటికైనా కనెక్షన్ ఇవ్వవచ్చా అని వీరయ్య గారు అడిగారు. వాస్తవానికి భారతదేశంలో సబ్ స్టేషన్ వైజ్‌గా సోలార్ టెండర్లను పిలిచిన మొదటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని తెలియజేస్తున్నాను. ఒక స్థలం వద్ద కనెక్షన్‌లను పెట్టి లైన్ లాస్‌ల వల్ల ఇబ్బందులు లేకుండా, సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు చేసినచోట ఎండ రాకపోతే, పవర్ ఉత్పత్తి కాని పరిస్థితి ఉంటుంది. కనుక ఇటువంటి పరిస్థితులు రాకుండా శాస్త్రీయమైన పద్ధతుల్లో, ఓపెన్ గ్రిడ్‌లో టెండర్ సిస్టమ్ ద్వారా సబ్ స్టేషన్ల వైజ్‌గా, సబ్ స్టేషన్‌లల్లో గ్రిడ్‌లను ఏర్పాటు చేసుకునే విధంగా టెండర్లు పిలవమని, ముఖ్యమంత్రి గారు ఆలోచన చేసి, ఆదేశించిన మేరకు దాదాపు 20వందల మెగావాట్లకు టెండర్లను పిలిచామని తెలియజేస్తున్నాను. ప్రస్తుతం వెయ్యి మెగావాట్ల ఉత్పత్తిని దాటాము. మరో ఆరు నెలల్లో భారతదేశంలో సోలార్ ఉత్పత్తిలో మొదటి రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం వుండబోతుందన్న విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. రైతులకు కరెంటును తొమ్మిది గంటలు ఇవ్వడానికి ముఖ్యమంత్రిగారు ఆలోచన చేసి, ఈ కార్యక్రమాన్ని చేపట్టామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

సోలార్ రూఫ్ టాప్, ఆఫ్ గ్రిడ్‌కి సంబంధించిన విషయాలను వెంకటరావు గారు అడిగారు. వీటిని ఎంకరేజ్ చేయవలసిన అవసరం ఉంది. ఈ విషయాలతో నేను అంగీకరిస్తున్నాను. కనుక పగటిపూట ఉత్పత్తయ్యే కరెంటును బ్యాటరీ సహాయంతో రాత్రి వాడుకునే విధంగా చేసుకునేందుకు, కేంద్ర ప్రభుత్వ పథకం కూడా ఎంకరేజింగ్‌గా ఉంది. దీనిని పెద్ద ఎత్తున ఎంకరేజ్ చేయడానికి మనం ప్రణాళికలు వేసుకుంటున్నామని తెలియజేస్తున్నాను. వ్యవసాయానికి కేవలం ఇండివిడ్యువల్ పంపుసెట్లని కాకుండా, వ్యవసాయానికి వీటిని ఏ విధంగా ఉపయోగిస్తారనే విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీలను వాడుకోడానికి కూడా ప్రణాళికలు తయారు చేశామని తెలియజేస్తున్నాను. లిఫ్ట్ ఇరిగేషన్లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక పథకం వచ్చింది. ఆ పథకం నుంచి వెయ్యి మెగా వాట్లు వాడుకోడానికి ప్రణాళిక సిద్ధం చేసి కేంద్రానికి పంపాము.

రూఫ్ టాప్‌కి సంబంధించి, అన్ని ప్రభుత్వ శాఖల భవనాల్లో త్వరలోనే దీనిని ఇంప్లిమెంట్ చేయాలని మంచి ప్రణాళిక తయారు చేశాము. అదే విధంగా గౌరవసభ్యులు వీరయ్య గారు అడిగినట్లు,

రెసిడెన్షియల్, మరియు అన్ని పాఠశాలల్లో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ మరియు రాష్ట్రం ప్రభుత్వం నుంచి ఎంత డిస్ట్రిబ్యూట్ చేయగలుగుతామన్న విషయాలపై ఆలోచనలు చేస్తున్నామని తెలియజేస్తున్నాను. సోలార్ సిస్టమ్‌ని తీసుకురావాలి, గ్రీన్ ఎనర్జీని పెంచాలనేది వాస్తవం. ఏ రాష్ట్రమైనా ఉత్పత్తి చేసే విద్యుత్‌లో పది శాతం సోలార్ విద్యుత్ ఉండాలని కేంద్ర ప్రభుత్వం వారు కండీషన్ పెట్టారు. ప్రస్తుతం పది శాతానికి మించి, 20 నుంచి 25శాతం ఉత్పత్తి చేసే దిశలో పయనిస్తున్నామని తెలియజేస్తున్నాను. రాజస్థాన్ రాష్ట్రంలో 1,100మెగావాట్లు ఉత్పత్తి చేస్తున్నది. మన రాష్ట్రం నిన్న, మొన్న వెయ్యి మెగా వాట్లు ఉత్పత్తిని దాటగలిగామని తెలియజేస్తున్నాను. మరో ఆరు నెలల్లో భారతదేశంలోనే నెంబర్ వన్ తెలంగాణ రాష్ట్రం అవుతుందనే విషయాన్ని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**10.20 ఉ.**

## విద్యా సంస్థల కేంద్రంగా వరంగల్

*ప్రశ్న నెం.89(2193)

Sri Dasyam Vinay Bhasker (Warangal West), Smt. Konda Surekha (Warangal East), Sarvasri Aroori Ramesh (Waradhanna peta), Challa Dharma Reddy (Parakal): - Will the Deputy Chief Minister (Education) be pleased to state:

a) whether it is a fact that the Government sanctioned various educational institutions to Warangal to make Warangal as Educational Hub after the formation of Telangana;

b) if so, the details thereof?

**DEPUTY CHIEF MINISTER (EDUCATION) (SRI KADIYAM SRIHARI):-** a) Yes Sir.

b) The details of these Educational Institutions sanctioned/started in the erstwhile Warangal District are as follows:

(i) HPS - A new Branch of Hyderabad Public School (HPS) was sanctioned vide G.O.MS.No.37, SE (Gen.) Dept., dated 28.12.2015 and the School has started on 4-8-2016 from PP-1 upto Class I.

(ii) Sainik School – 'In principle' approval of starting a new Sainik School received from Government of India on 27-10-2016. This we are planning to start in the next academic year.

(iii) Veterinary College - Veterinary College at Mamnoor, Warangal sanctioned vide G.O.MS.No.21, AHDD&F (AH) Dept., dated 23.07.2016. Proposals were sent to Veterinary Council of India for its approval.

(iv) Agriculture College – Started a new Agriculture College at Warangal from 2016-17 Academic Year.

(v) Residential Schools – 12 new Residential Schools for SCs; 7 for STs; 4 for Minorities and 1 for BCs have been stared from this academic year-2016-17

(vi) Residential Colleges –

(A) 4 Residential Degree College exclusively for SC Women sanctioned, out of which 2 started in this Academic Year 2016-17.

(B) 1 – Residential School for BCs upgraded to Residential BC Junior College at Shyampet.

శ్రీ దాస్యం వినయ్‌భాస్కర్ :- అధ్యక్షా, రాజ్యాంగంలో పొందుపరచిన రెండు ప్రాథమిక హక్కులైన విద్య, వైద్యం గురించి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ వహించి పోరుగల్లు వంటి ఓరుగల్లును ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించి అనేక విద్యాసంస్థలు నెలకొల్పడానికి కృషి చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి, విద్యావేత్త అయిన విద్యాశాఖ మంత్రి గారికి ధన్యవాదాలు. విద్యావేత్త అయిన ఉప ముఖ్యమంత్రి గారు విశేష కృషి చేసి హెచ్.పి.యస్, కాళోజీ హెల్త్ యూనివర్సిటీ, అగ్రికల్చర్ కాలేజీ, సైనిక్ స్కూలు, రెసిడెన్షియల్ కాలేజీలు నెలకొల్పడం చాలా సంతోషం. గతంలో కూడా వరంగల్ జిల్లాలో విద్యాశాఖామంత్రులుగా కొంత మంది పని చేశారు. అన్ని వనరులు ఉన్న వరంగల్‌కు ఏమాత్రం కృషి చేయకపోవడం చాలా బాధాకరం. హైదరాబాదులో ఉన్న ఉస్మానియా యూనివర్సిటీ తరువాత అతి పెద్దదైన కాకతీయ యూనివర్సిటీ వరంగల్ నగరంలో ఉండడం చాలా సంతోషకరం. ఈ యూనివర్సిటీకి ఉన్న స్థల విస్తీర్ణం ఎంత? ఉద్యమ సందర్భంలో విద్యార్థులతోబాటు అందులో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, టైమ్‌స్కేల్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులతోబాటు అందులోని ఫ్యాకల్టీ కీలకపాత్ర పోషించడం జరిగింది. సమైఖ్య రాష్ట్రంలో ఆ స్థలాలన్నీ అన్యాక్రాంతం అయ్యాయని చెప్పడం జరిగింది. ఈ విషయంపై విచారణ జరిపి ఆ స్థలాన్ని ఆక్రమించిన వారిని శిక్షించాలని కోరుతున్నాను. గౌరవ మంత్రి గారు ప్రారంభించిన హెచ్.పి.ఎస్ స్కూలు నర్సరీ నుండి రెండవ తరగతి వరకు మాత్రమే ఉంది. రాబోయే

విద్యా సంవత్సరంలో పై తరగతులకు పెంచే సూచనలు ఏమైనా ఉన్నాయా? ఈ మధ్య కాలంలో ప్రారంభించిన అగ్రికల్చర్ కాలేజీలో టీచింగ్ మరియు నాన్–టీచింగ్ స్టాఫ్‌ను ఇంకా నెలకొల్పలేదు. నెలకొల్పాలని మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. రెసిడెన్షియల్ స్కూళ్లు మరియు కాలేజీలు శాంక్షన్ చేశారు. కాని, చాలా మటుకు అవి అద్దె భవనాల్లో ఉన్నాయి. వీటికి సంబంధించి పర్మినెంట్ బిల్డింగులు ఎప్పటికి ఏర్పాటు చేస్తారు, కొరత ఉన్న టీచింగ్ మరియు నాన్ – టీచింగ్ స్టాఫ్‌ను ఎప్పటి వరకు, ఏ ఫాంలో నియమిస్తారో తెలియజేయాల్సిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆరూరి రమేష్:– అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదు నగరం తరువాత అతి పెద్ద నగరం వరంగల్ నగరం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత వరంగల్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, ఎడ్యుకేషన్ హబ్‌గా, ఇండస్ట్రియల్ కారిడార్‌గా చేస్తానని చెప్పి మాట నిలుపుకున్న వ్యక్తి శ్రీ కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు గారు. దానికి ఉదాహరణ వరంగల్‌కు హెల్త్ యూనివర్సిటీ, మెటర్నిటీ కాలేజీ, అగ్రికల్చర్ కాలేజీ, సైనిక్ స్కూల్, హైదరాబాదు పబ్లిక్ స్కూలు, రెసిడెన్షియల్ స్కూల్స్ మరియు కాలేజీలను శాంక్షన్ చేసిన ఘనత ఆయనది. అందుకు గాను, వరంగల్ జిల్లా తరఫున, వర్ధన్న పేట నియోజక వర్గం ప్రజల తరఫున శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. వరంగల్ జిల్లాలో చేయాల్సింది ఇంకా ఉంది. కేంద్ర ప్రభుత్వం ప్రతి రాష్ట్రానికి ఇవ్వాల్సిన ఐ.ఐ.ఎమ్. వరంగల్ జిల్లాల్లో నెలకొల్పడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు సహకరించాలని కోరుకుంటున్నాను. విద్యా సంస్థలు వచ్చాయి కాబట్టి, ఉపాధి అవకాశాలు ఉన్నాయి, విద్యా సంస్థలు ప్రైవేటు భవనాల్లో ఉన్నాయి కాబట్టి వాటికి పర్మినెంట్ భవనాలు ఎప్పటిలోపు ఏర్పాటు చేస్తారు, ఖాళీగా ఉన్న టీచింగ్ మరియు నాన్–టీచింగ్ స్టాఫ్‌ను ఏ విధంగా నియమిస్తారు. వరంగల్ జిల్లాలో ఒక ఐటి పార్కును కూడా ఐటి శాఖ మంత్రి గారు ఏర్పాటు చేయాలి, విద్యార్థులకు అక్కడే అన్ని అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సి. ధర్మా రెడ్డి:– అధ్యక్షా,వరంగల్ జిల్లాని ఎడ్యుకేషన్ హబ్‌గా చేస్తానని చెప్పిన మాటను గౌరవ ముఖ్యమంత్రి గారు నిలుపుకుని, గౌరవ డిప్యూటి సి.ఎమ్. గారి ద్వారా ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు. అగ్రికల్చర్ కాలేజీని అర్బన్ ప్రాంతంలో ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా రూరల్‌లో కూడా స్థాపిస్తే బాగుంటుంది. అందుకు గాను పరకాలలో 18 ఎకరాల స్థలం కూడా ఉంది. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. రాజయ్య ( స్టేషన్ ఘన్‌పూర్) :– అధ్యక్షా, హైదరాబాదు తరువాత వరంగల్‌ను ప్రపంచ పటంలో చూపించే విధంగా ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చిదిద్దాలని అనేక కాలేజీలను ప్రియతమ ముఖ్యమంత్రి గారు మంజూరు చేయడం జరిగింది. ప్రప్రథమంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కాళోజీ నారాయణరావు గారిని గుర్తు చేసుకుంటూ, హెల్త్ యూనివర్సిటీని మంజూరు చేయడం, ప్రపంచంలోని తెలంగాణ బిడ్డలందరూ అప్రిషియేట్ చేయడం జరిగింది. ప్రత్యేకంగా స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గం ఎస్.సి. నియోజక వర్గం అయినప్పటికీ ఈ సంవత్సరం తెలంగాణ గర్ల్స్ రెసిడెన్షియల్ (10+2)స్కూలు మరియు కాలేజి ధర్మసాగర్ మండలంలోమంజూరు చేయడం జరిగింది. హైదరాబాదు పబ్లిక్ స్కూల్ రాంపూర్ పరిధిలోను, సైనిక్ స్కూల్ ధర్మసాగర్ పరిధిలోను రావడానికి ఇప్పటికే ప్రపోజల్స్ పంపించడం జరిగింది. మడికొండ, రాంపూర్ పరిధిలో ఐటి పార్క్ కోసం టి.ఎస్.ఐ.ఐ.సి. ద్వారా ల్యాండ్ అక్వైర్ చేయబడింది. ఐ.టి. శాఖా మాత్యులు గతంలో ఒక ఐటి కంపెనీ కూడా ప్రారంభించడం జరిగింది. ఎడ్యుకేషన్ హబ్‌గా ఇప్పటికే తీర్చిదిద్దబడింది. కాబట్టి, ఐ.టి హబ్‌గా కూడా తీర్చిదిద్దడానికి శ్రీ కె. టి. రామారావు గారు చొరవ తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

**10.30 ఉ.** డా. టి. రాజయ్య:– స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గంలో దాదాపు రెండున్నర శతాబ్దాల నుండి డిగ్రీ కాలేజీ కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ఉపముఖ్యమంత్రిగారు చాలా రోజుల నుంచి ఆ నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహించారు. ఇప్పుడు వారు విద్యాశాఖా మంత్రిగా ఉన్నారు. తప్పకుండా స్టేషన్ ఘన్‌పూర్‌లో డిగ్రీ కళాశాల కావాలి. లింగాల ఘన్‌పూర్ మండలం, రఘునాథ్ పల్లె మండలంలో ఇంతవరకు ప్రభుత్వపరంగా జూనియర్ కళాశాల లేదు. జనగాం జిల్లా అయింది. కాబట్టి అన్ని రకాలుగా ఆ జిల్లాను అభివృద్ధి చేయాలి కాబట్టి తప్పకుండా రెండు మండలాల్లో జూనియర్ కాలేజీలు, నియోజకవర్గ హెడ్ క్వాటర్‌లో డిగ్రీ కాలేజీ కోసం కృషి చేయాలని ఉప ముఖ్యమంత్రి గారిని నేను కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి:– అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ పట్టణము రెండవ అతి పెద్ద పట్టణం. ఎంతో చరిత్ర, హెరిటేజ్ కలిగిన పట్టణము. ఉద్యమంలో ప్రథమ స్థానంగా నిలిచిన జిల్లా. కాబట్టి ఈ జిల్లాను అన్ని రంగాలల్లో అభివృద్ధి చేయాలని ఆలోచన చేసి వరంగల్ మహానగరంలో చాలా ఎక్కువగా విద్యా సంస్థలను ఏర్పాటు చేశారు. ఇప్పటి నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రారంభించబోయే విద్యా సంస్థలన్నింటిని కూడా వరంగల్‌లోనే ఏర్పాటు చేస్తే

బాగుంటుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు వరంగల్ జిల్లాకు వచ్చినప్పుడు మా అందరి అభ్యర్థన మేరకు వరంగల్‌ని ఒక ఎడ్యుకేషనల్ హబ్‌గా మారుస్తే బాగుంటుందని ప్రకటించడం జరిగింది. ఆ ప్రకటన మేరకే ఇప్పటివరకు అనేక విద్యాసంస్థలను ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు వివిధ శాఖలు మంజూరు చేయడం జరిగింది. హైదరాబాద్ పబ్లిక్‌స్కూల్, సైన్స్ స్కూల్, వెటర్నరీ కాలేజీ, అగ్రికల్చర్ కాలేజీ, రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ, రెసిడెన్షియల్ స్కూల్స్ అనేకంగా ఇప్పటికే ప్రభుత్వం మంజూరు చేసింది. ఇవి కాకుండా హెల్త్‌యూనివర్సిటీని వరంగల్‌కేంద్రంగా ఏర్పాటు చేయడం జరిగింది. హెల్త్ యూనివర్సిటీ అక్కడ నుంచే పని చేస్తున్నది. దానికితోడుగా ఇంకా భవిష్యత్‌లో ఏ విద్యాసంస్థలు వచ్చినా, కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసినా, లేక రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసినా ఆ విద్యాసంస్థలను వరంగల్‌లోనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. కాకతీయ యూనివర్సిటీకి సంబంధించి భూమి దురాక్రమణకు గురౌవుతున్నదని, కొంత మంది ఆక్రమణ చేసుకుంటున్నారని వినయ్‌భాస్కర్ చెప్పారు. అలాంటి భూకబ్జాదారులు ఎవరున్నా, యూనివర్సిటీకి సంబంధించిన భూములు ఎవరు ఆక్రమించుకున్నా తక్షణమే దానిపైన ఎంక్వైరీ చేసి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

అదేవిధంగా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌కు ఇంకా స్వంత బిల్డింగ్ పూర్తి కాలేదు. ఆ బిల్డింగ్ పూర్తయిన తర్వాత ఫుల్‌ఫ్లెడ్జ్‌డ్‌గా వాళ్లు పాఠశాలను నడుపుతామంటున్నారు. ఇప్పటివరకు ఒకటవ తరగతి వరకే ఉంది. ఈ సంవత్సరం నుంచి కనీసం 5వ తరగతి వరకు అప్‌గ్రేడ్ చేసే ఆలోచనలో ఉన్నారు. అగ్రికల్చర్ కాలేజీలో బిల్డింగ్ మరియు ఫ్యాకల్టీ శాంక్షన్ కొరకు ప్రపోజల్స్ ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు పెట్టారు. ఇప్పుడు టెంపరరీ అకామడేషన్‌లో ఈ అగ్రికల్చర్ కాలేజీని నడుపుతున్నాము. రెగ్యులర్ బిల్డింగ్, ఫ్యాకల్టీ శాంక్షన్ నిమిత్తం కూడా ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ అప్రూవల్‌కు వెళ్లింది. రెసిడెన్షియల్‌స్కూల్స్‌కు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారు మంజూరు ఇచ్చిన అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లకు టీచింగ్ మరియు నాన్‌టీచింగ్ పోస్టులకు అప్రూవల్ ఇవ్వడం జరిగింది. వీటి రిక్రూట్‌మెంట్ కోసం తెలంగాణ స్టేట్‌పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు రాశాము. నోటిఫికేషన్ త్వరలోనే ఇస్తారని నేను ఆశిస్తున్నాను. అదే విధంగా డా.రాజయ్యగారు మాట్లాడుతూ రాంపూర్ మణికొండ ప్రాంతంలో ఒక ఐటి పార్క్‌ను ఏర్పాటు చేసుకున్నాము. ఆ ఐటీ పార్క్‌లో ఈ మధ్యనే మన ఐటీ శాఖామాత్యులు తారకరామారావుగారు సెయింట్ అనే ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీని మొదలుపెట్టడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు ఐటీ శాఖామాత్యులు రామారావుగారు గతంలో హైదరాబాద్‌లో ఐటి హబ్‌ను ఏర్పాటు చేశాము, తర్వాత వరంగల్‌లో ఐటి హబ్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. తప్పకుండా వరంగల్‌లో ఐటీ హబ్‌ను ఏర్పాటు చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

సభ్యులు రమేష్‌గారు మాట్లాడుతూ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌ను వరంగల్‌లో ఏర్పాటు చేస్తే బాగుంటుందని చెప్పారు. వీటన్నింటిని రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తున్నది. కేంద్రప్రభుత్వ సంస్థలు కానీ, రాష్ట్రప్రభుత్వ సంస్థలు కాని కొత్తగా వచ్చే విద్యాసంస్థలన్నీ వరంగల్‌లో ఏర్పాటు చేసి వరంగల్‌ను అతి ముఖ్యమైన విద్యాకేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే రాష్ట్రప్రభుత్వం యొక్క ఆలోచన అని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. సభ్యులు ధర్మారెడ్డిగారు మాట్లాడుతూ, ప్రస్తుతమున్న అగ్రికల్చర్ కాలేజీని షిఫ్ట్ చేసే అవకాశం ఉందా అని అడిగారు. ప్రస్తుతమున్న కాలేజీ ప్రమిసెస్‌లోనే ప్రభుత్వ లాండ్ ఉన్నది. అది పట్టణానికి దగ్గరగా ఉన్నది కాబట్టి అక్కడే అగ్రికల్చర్ కాలేజీ కట్టాలనే ఆలోచనలో ఉన్నాము. అగ్రికల్చర్ కాలేజీకి అనుబంధంగా ఉన్న లాండ్ మాత్రం కొంచెం దూరంగా ఉన్నది. అది కూడా ప్రస్తుతం హసన్‌పర్తి మండలంలో ఉన్నది. ఆ మండలంలోనే రీసర్చ్ స్టేషన్ నిమిత్తం సిద్ధాపూర్ దగ్గర ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉన్నది.

## హైదరాబాదు – కరీంనగర్ రైల్వే లైను

*ప్రశ్న నెం. 90 (2179)

సర్వశ్రీ గంగుల కమలాకర్ (కరీంనగర్), సోలిపేట రామలింగా రెడ్డి (దుబ్బాక): – రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్ర ప్రభుత్వ చొరవతో హైదరాబాదు–కరీంనగర్ (మనోహరాబాదు – కొత్తపల్లి) రైల్వేలైను పనులను గౌరవ ప్రధానమంత్రి గారు ప్రారంభించిన విషయం వాస్తవమేనా;

ఆ ) అయితే, కేటాయించిన నిధుల పరిమాణం ఎంత ;

ఇ) సదరు పనులను ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

**రవాణా శాఖ మంత్రి ( శ్రీ పి.మహేందర్ రెడ్డి ):-**

అ ) అవునండి. మనోహరాబాదు – కొత్తపల్లి కొత్త లైను పనిని గౌరవ ప్రధానమంత్రి గారు7–8–2016 తేదీన శంకుస్థాపన చేశారు.

అ) రాష్ట్ర ప్రభుత్వం ద్వారా భూమి కొనుగోలు నిమిత్తం రూ. 30.00 కోట్ల మొత్తాన్ని విడుదల చేయడమయింది. 2016–2017 సంవత్సరానికి రైల్వే మంత్రిత్వ శాఖ రైల్వేల వాటాగా రూ. 60.00 కోట్ల బడ్జెట్ గ్రాంట్లును కేటాయించగా, రాష్ట్ర ప్రభుత్వం వాటాగా 2016–17 సంవత్సరానికి రూ .60.00 కోట్లను రాష్ట్రప్రభుత్వం విడుదల చేసింది.

ఇ) ప్రాజెక్టులో భూసేకరణ ఇమిడి ఉంది. అందువల్ల భూసేకరణ పూర్తయిన తరువాత పని పూర్తి కావడానికి పట్టే సమయాన్ని నిర్ణయించడమవుతుంది.

శ్రీ గంగుల కమలాకర్:– అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పుడిప్పుడే కరీంనగర్ ప్రజల చిరకాల వాంఛను తీరుస్తున్నారు. భూసేకరణ సింగిల్ లైన్ కోసం చేస్తున్నారా లేక డబుల్ లైన్ కోసం చేస్తున్నారా అని మంత్రిగారిని అడుగుతున్నాను. ఈ లైనును తెలంగాణ రాష్ట్రంలోనే ఒక ముఖ్యలైనుగా భావించాలి. ఈ లైనులో మొట్టమొదటి నియోజకవర్గం మన ముఖ్యమంత్రిగారి నియోజకవర్గం ఈ లైనులో ఉంటుంది. తరువాత హరీష్‌రావు గారి సిద్దిపేట నియోజక వర్గం వస్తుంది. ఆ తర్వాత సిరిసిల్ల నియోజకవర్గం గౌరవ మంత్రి కే.టి.ఆర్. నియోజకవర్గం మీదుగా కరీంనగర్‌కు చేరుతుంది. అంటే హైదరాబాద్ నుంచి మొదలైన లైను ఇన్ని నియోజకవర్గాల నుంచి వచ్చి చివరకు కరీంనగర్‌కు చేరుతుంది, కాబట్టి దీన్ని ముఖ్యలైనుగా భావించి త్వరత్వరగా ఈ యొక్క రైల్వే లైను యొక్క భూసేకరణ పూర్తి చేసుకొని ప్రజల చిరకాల వాంఛను తీర్చవలసినదిగా కోరుతున్నాను. గౌరవ మంత్రిగారు చెప్పినట్లు భవిష్యత్‌లో కరీంనగర్ లైనును తప్పక ఉపయోగించుకుంటారు. ఎందుకంటే దూరం కూడా తక్కువ అవుతుంది. హైదరాబాద్ నుంచి ఢిల్లీకి వెళ్లే మార్గం ఆల్టర్నేట్ లైను కూడా ఈ కరీంనగర్ పెద్దపల్లి లైను వస్తుంది. హైదరాబాద్ నుంచి పెద్దపల్లికి డబుల్ లైను వస్తుంది. అలాగే హైదరాబాద్ నుంచి మనోహరాబాద్‌కు డబుల్‌లైను ఉంది. మనోహర్‌బాద్ పెద్దపల్లికి డబుల్ లైన్ చేస్తే రేపు రాబోయే కాలంలో ఢిల్లీకి పోయే రైలు కూడా కరీంనగర్ మీద నుంచి వెళితే కరీంనగర్ ప్రజలకు చాలా అనుకూలంగా ఉంటుంది. గతంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఎం.పి.గా ఉన్నప్పుడు ఈ భూసేకరణ త్వరగా చేయాలని ఉత్తరాలు రాశారు. కానీ, ఎప్పుడూ సమైక్య రాష్ట్రంలో లెటర్లకే పరిమితమైంది.గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ యొక్క చర్చ జరిగినప్పుడు నేను వారి దగ్గర ఉన్నప్పుడు అప్పుడు అధికారులను పిలిచి కరీంనగర్ నుంచి మనోహరాబాద్ లైను ఎందుకు డీలే అవుతుందని అడిగారు. సార్, మేము ఎప్పుడూ లెటర్ రాస్తున్నాము. కేంద్రప్రభుత్వం నుంచి సమాధానం రావడం లేదని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక్కటే మాట చెప్పారు. కేంద్రప్రభుత్వం ఏ కండీషన్ పెట్టినా దానిని ఒప్పుకోండని త్వరత్వరగా చేయమని చెప్పారు. ఆ రోజు ముఖ్యమంత్రిగారి చొరవ వలన మంత్రి గారు ఒపెనింగ్ చేయడం జరిగింది. త్వరత్వరగా భూసేకరణ చేసి ఈ యొక్క రైల్వే లైనును పూర్తి చేయాలని గౌరవ రెవెన్యూ మంత్రిగారిని, ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను.

**10.40 ఉ.** శ్రీ సోలిపేట రామలింగారెడ్డి:– మనోహరాబాద్ కొత్తపల్లి రైల్వే లైన్, ఒక మాటలో చెప్పాలంటే ఇది మన ముఖ్యమంత్రి గారు, అప్పటి ఉద్యమ నాయకులు కె.సి.ఆర్. గారి మానస పుత్రికగా దీన్ని అభివర్ణించడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. మనోహరాబాద్ కొత్తపల్లి రైల్వే లైన్‌కు సంబంధించిన ఆలోచన అప్పటి కేంద్ర ప్రభుత్వానికో, రైల్వే శాఖకో వచ్చింది కాదు. ఈ రైల్వే లైన్ ద్వారా ప్రభుత్వానికి ఆదాయం, ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని ముఖ్యమంత్రి గారు ఆలోచించి అమలు చేస్తున్నందుకు సంతోషంగా ఉంది. దుబ్బాక నియోజక వర్గం నుంచి మనందరికీ పుణ్యక్షేత్రమైన వేములవాడ నుంచి కూడా ఈ రైల్వే లైన్ వెళుతుంది. ముఖ్యంగా దుబ్బాక నుంచి కూడా స్టేజ్ ఏర్పాటు చేయించాలని రాష్ట్రప్రభుత్వాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. అప్పటి యు.పి.ఎ. ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మేము ఉద్యమకారులుగా ఉన్న రోజుల్లో రైల్వే లైన్ మంజూరైందంటే స్వీట్లు పంచుకొని, టపాకాయలు కాల్చుకుని ఒక 20 సార్లు పండుగ చేసుకొని ఉంటాము. ముఖ్యమంత్రి గారు ప్రత్యేక చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఈ రైల్వే లైన్ మంజూరు చేయించారు. త్వరలో భూసేకరణ కార్యక్రమం కూడా పూర్తవుతుంది. మా విన్నపం ఏమంటే రైలు సిద్దిపేట వరకు వస్తుంది, అక్కడ నుంచి వచ్చిన రైలు మా దుబ్బాక ప్రాంతానికి ఉపయోగపడాలంటే దీన్ని, కొత్తగా శాంక్షన్ అయిన అక్కన్నపేట రైల్వే లైన్‌కు లింక్ చేస్తే సిద్దిపేట నుంచి మెదక్ రెండు జిల్లాలు, రెండు జాతీయ రహదారులు కూడా లింకప్ అవుతాయి కాబట్టి అక్కడ వరకు దీన్ని ఎక్స్‌టెండ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చిన్నప్పుడు రైలును చూస్తే చాలా భాగ్యంగా ఉండేది, అలాంటిది ఈ రోజు రైలు ఎక్కే సౌకర్యాన్ని మా ప్రాంత ప్రజలకు కలిగించిన ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ పి.మహేందర్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ ఎమ్.ఎల్.ఏ.లు కమలాకర్ గారు, రామలింగారెడ్డి గారు అడిగిన దానికి సమాధానంగా, రైల్వే లైను 4 జిల్లాల మీదుగా 151 కిలోమీటర్లకు గాను రూ.11 వందల కోట్ల

64 లక్షల నిధులు అవసరం అవుతాయి. రెండువేల ఎకరాల కోసం భూసేకరణ సాగుతోంది. ఈ కార్యక్రమం 6 నుంచి 8 నెలలు పడుతుంది. ఇందుకు మరో రూ.30 కోట్లు రాష్ట్రం వాటాగా రూ.60 కోట్లు కేంద్రం వాటాగా నిధులు విడుదల అయ్యాయి. 1/3 వంతు రాష్ట్రం వాటా, 2/3 వంతు కేంద్రం వాటా. జిల్లాల వారీగా రైలు మార్గం విస్తరణ. మెదక్ జిల్లాలో 9.3 కిలోమీటర్లు, సిద్దిపేట జిల్లాలో 83.4 కిలో మీటర్లు, సిరిసిల్ల 37.8 కిలో మీటర్లు, కరీంనగర్ జిల్లాలో 26.86 కిలో మీటర్లు నిర్మిస్తున్నాము. ఇది పూర్తి కావడానికి 4 నుంచి 5 సంవత్సరాలు పడుతుంది. ఇది డబుల్ లైనా సింగిల్ లైనా అని కమలాకర్ గారు అడిగారు. ప్రస్తుతానికి సింగిల్ లైన్‌కే శాంక్షన్ అయింది. డబుల్ లైన్ కోసం కూడా రైల్వే ట్రాక్‌ను కోరుతాము. భూసేకరణ 6 నుంచి 8 నెలల్లో పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నాము. సంబంధిత అధికారులతో 4 జిల్లాల కలెక్టర్లతో ప్రతి మంగళవారం మా సెక్రటరీ గారు కూడా మీటింగ్ పెట్టి త్వరగా పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నాము.

## డ్రైవర్–కం–ఓనరు పథకం

*ప్రశ్న నెం.91 (2187)

సర్వశ్రీ మాధవరం కృష్ణారావు(కూకట్‌పల్లి), ఆరూరి రమేష్, అజయ్‌కుమార్ పువ్వాడ (ఖమ్మం): – సమాచార సాంకేతిక, విజ్ఞాన, మున్సిపలు పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) డ్రైవింగ్ నైపుణ్యాలు ఉన్న నిరుద్యోగ యువతకు సహాయపడటానికి గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ (జి.హెచ్.ఎం.సి.) డ్రైవర్–కం–ఓనరు పథకాన్ని ప్రవేశ పెట్టిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు లబ్ది పొందిన వ్యక్తుల సంఖ్య ఎంత ;

ఈ) రాష్ట్రంలోని ఇతర నగరాలకు ఈ పథకాన్ని విస్తరించాలనే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

**మునిసిపలు పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె.తారక రామారావు):–**

అ) అవునండీ.

ఆ) పథకం వివరాలను తెలియజేసే వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఇ) 1వ దశలో 105 మంది, 2వ దశలో 303 మంది మొత్తం 408 మంది లబ్ది పొందారు.

ఈ) లేదండీ.

శాసనసభ ప్రశ్న నెం. 2187 (బి) ఖండానికి సమాధానం

కార్యక్రమ ముఖ్య లక్షణాలు:

* ఓనర్లు అవడానికి 408 మంది డ్రైవర్లకు స్వయం ఉపాధి అవకాశం.
* 1వ దశ : 105 మంది ( ఎస్‌సి : 39, యస్.టి. :34 మైనారిటీలు : 08, బిసి : 20, ఒసి : 04
* 2వ దశ : 303 మంది (ఎస్.సి : 114, ఎస్.టి : 66, మైనారిటీలు : 29, బిసి 74, ఒ.సి : 20)
* వాహన మోడల్ : మారుతి స్విఫ్ట్ డిజైర్ టూర్ (సెడన్ వాహనం) 256 మంది ఫ్లీట్ నిర్మాహాకులు
* స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు ఎం. సిటిబి (బ్రాంచ్ ద్వారా రుణం)
* మారుతి సుజుకి ద్వారా ప్రత్యేక డిస్కౌంట్ : రూ. 76,000/–

నిధులను ఇచ్చే విధానం:–

| | | |
|---|---|---|
| *మొత్తం ప్రాజెక్టు వ్యయం | : | రూ.28.72 కోట్లు |
| * షోరూము ద్వారు డిస్కౌంట్ | : | రూ. 3.10 కోట్లు |
| *మొత్తం ప్రాజెక్టు వ్యయం | : | రూ.7,04,000/ లు |
| * లబ్ధిదారుని వాటా ఎస్.సి/ ఎస్.టి. | : | రూ.70,000/– లు |
| *మైనారిటీ/బిసి/ ఒసి | : | రూ.1,00,000/– లు |
| * బ్యాంక్ రుణం | | |
| * ఎస్.సి/ ఎస్.టి | : | రూ.5,58,000/– లు |
| * మైనారిటీ /బిసి / ఒసి | : | రూ.5,28,000/–లు |
| * వడ్డీ రేటు | : | సం. రం ఒక్కింటికి 10.75 శాతం చొప్పున |
| *కాలవ్యవధి | : | 72 నెలలు (6 సంవత్సరాలు) |
| *డిసిలకు నెలవారీ ఆదాయం | : | నెల ఒక్కింటికి జి.హెచ్. ఎం. సి ద్వారా రూ. 25,000/– ఫ్లీట్ అపరేటర్లకు రూ. 45,000/– నుండి రూ. 60,000/– ల వరకు వ్యాపారాన్ని హామీ ఇవ్వడమయింది. |
| * ఫ్లీట్ ఆపరేటర్ల పేర్లు | : | డాట్ క్యాబ్స్, స్కై క్యాబ్స్, గ్రీన్ క్యాబ్స్, వన్ క్యాబ్స్, ఓలా క్యాబ్స్. |

*** కేటగిరీల వారీగా లబ్ధిదారులు (408 మంది)**

| వరుస సంఖ్య | కేటగిరి | 1వ దశ లబ్ధిదారుల సంఖ్య | 2వ దశ లబ్ధిదారుల సంఖ్య | లబ్ధిదారుల మొత్తం సంఖ్య |
|---|---|---|---|---|
| 1. | ఎస్.సి | 39 | 114 | 153 |
| 2. | ఎస్.టి | 34 | 66 | 100 |
| 3. | బిసి. | 20 | 74 | 94 |
| 4. | మైనారిటీ | 8 | 29 | 37 |
| 5. | ఒ.సి | 4 | 20 | 24 |
| | మొత్తం: | 105 | 303 | 408 |

శ్రీ మాదవరం కృష్ణారావు: ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మొట్టమొదటిసారిగా డ్రైవర్ కమ్ ఓనర్ పథకాన్ని ప్రారంభించి సుమారుగా 2,000 మందికి ఆటోల ద్వారా ఉద్యోగాలు కల్పించారు. అదే విధంగా సి.బి. కార్మికులకు ఇచ్చే వేతనాలను రూ. 6,000 నుంచి రూ.12,500 చేసిన చరిత్ర ముఖ్యమంత్రి గారిది. కాబట్టి

ముఖ్యమంత్రి గారికి మీ ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. డ్రైవర్ కమ్ ఓనర్ పథకం ద్వారా ఎంత మందికి ఆటోలు ఇచ్చారు, వారు ఎక్కడ నడిపిస్తున్నారు. మున్సిపాలిటీలలో నడిపిస్తున్నారా, ప్రైవేట్‌గా నడిపిస్తున్నారా? హైదరాబాద్ మహా నగరంలో చాలా మంది చదువుకున్న నిరుద్యోగులు నిరుపేదలుగా ఉన్న ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీలకు అవకాశం ఇవ్వాల్సిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. హైదరాబాద్‌లో ఉన్న ఈ కార్యక్రమాన్ని ఇతర జిల్లాలకు కూడా వర్తింప చేసేలా చర్యలు చేపట్టాలి. మన దగ్గర ఉన్న చాలా మంది రిక్షా కార్మికులకు కూడా ఆటోలు ఇప్పించాల్సిందిగా కోరుతూ, వీటన్నింటికి దయచేసి వివరణ ఇవ్వాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్: ఈ ప్రశ్నకు సమాధానం కేవలం క్యాబ్‌లకు సంబంధించి మాత్రమే వచ్చింది. స్వచ్ఛ తెలంగాణ, స్వచ్ఛ హైదరాబాద్ క్యాంపెయిన్‌లో భాగంగా డోర్ టు డోర్ కలెక్షన్ ఆఫ్ ది గ్యార్బేజ్ క్రింద 2,500 ఫోర్ వీలర్ ఆటో ట్రిప్పర్స్‌ను జి.హెచ్.ఎమ్.సి. పరిధిలో డ్రైవర్ కమ్ ఓనర్ స్కీమ్ క్రింద ప్రొవైడ్ చేసిన విషయాన్ని పురపాలక శాఖా మంత్రి గారి దృష్టికి తీసుకు వస్తూ, దీని ద్వారా అంటే ఒక వినూత్నమైన విధానం ద్వారా జి.హెచ్.ఎమ్.సి. విజయాన్ని సాధించింది. ఆ క్రెడిట్ కె.టి.ఆర్. గారికే దక్కుతుందని సభకు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమాలను కేవలం జి.హెచ్.ఎమ్.సి. కే గాక ఇతర కార్పొరేషన్లకు కూడా వర్తింప చేయాల్సిన అవసరం ఉంది. ఖమ్మం లాంటి కార్పొరేషన్లో ఇప్పటికీ రిక్షాలే తప్ప వెహికల్స్ లేని పరిస్థితి ఉంది. అద్దె ట్రాక్టర్ల మీద గ్యార్బేజ్‌ను తరలించే పరిస్థితులు అక్కడ ఉన్నాయి. 50 డివిజన్లు ఉన్న ఖమ్మం కార్పొరేషన్లో 50 రిక్షాలు తప్ప వేరే ఆటోమేషన్ జరగ లేదు. స్వీపింగ్ ఆఫ్ ది రోడ్లకు సంబంధించి కూడా ఎలాంటి ఆటోమేషన్ జరగలేదు. డ్రైవర్ కమ్ ఓనర్ కార్యక్రమాన్ని ఖమ్మం కార్పొరేషన్‌కు కూడా విస్తరించి 50 డివిజన్లకు 50 వెహికల్స్‌ను ప్రొవైడ్ చేయాల్పిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

గతంలో మంత్రి గారు ఖమ్మం వచ్చినప్పుడు వారు ఒక సూచన చేశారు, మీ కార్పొరేషన్‌కు వెహికల్స్‌ను మీరే నిధుల ద్వారా ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. కార్పొరేషన్ నిధుల ద్వారా వెహికల్స్‌ను ఏర్పాటు చేసుకుంటే వాటికి డ్రైవర్లను కార్పొరేషన్ ద్వారానే ఏర్పాటు చేయాలి, వాటి మెయింటెనెన్స్‌కు సంబంధించి డీజిల్ లాంటివి లేక మూలకు పడితే కార్పొరేషనే చూడాలి. హైదరాబాద్‌లో ఉన్న డ్రైవర్ కమ్ ఓనర్ స్కీమ్‌ను ఇతర కార్పొరేషన్లకు, మా ఖమ్మం కార్పొరేషన్‌కు కూడా పైలట్ ప్రాజెక్టుగా విస్తరించి నిరుద్యోగ యువతకు, ఆటో వర్కర్లకు ఈ స్కీమ్‌ను అప్లికబుల్ చేయమని మంత్రి గారిని కోరుతున్నాను. క్యాబ్‌లకు సంబంధించి హైదరాబాద్‌లోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇతర కార్పొరేషన్లకు ఈ కార్యక్రమం విస్తరించే ఆలోచన ఏమైనా ఉందా అంటే లేదని సమాధానం వచ్చింది. దయచేసి పునఃపరిశీలన చేసి ఇతర కార్పొరేషన్లకు, ఖమ్మం కార్పొరేషన్‌కు ఈ కార్యక్రమాన్ని విస్తరించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

డా కె.లక్ష్మణ్:– (ముషీరాబాద్) డ్రైవర్ కమ్ ఓనర్ కాన్సెప్ట్ నిరుద్యోగ యువతకు ఉపయోగకరంగా ఉంటుంది. కానీ దాని ఆచరణలో యువత చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంత్రి గారి సమాధానంలో 438 మంది జి.హెచ్.ఎమ్.సి. పరిధిలో వెహికల్స్‌ను పొందడం జరిగిందన్నారు. షిఫ్ట్ డిజైర్ ధర రూ.7 లక్షల 4 వేలు. ఎస్.సి., ఎస్.టి. వారు రూ.70 వేలు మార్జిన్ మనీ కట్టాలి. ఈ మార్జిన్ మనీని కట్టడం వారికి కొంత ఇబ్బందికరమే అవుతుంది. బి.సి., మైనారిటీలు ఒక లక్షరూపాయల వరకు ఇన్వెస్ట్ చేయాలి. రూ.7 లక్షల్లో 10 శాతం వారు కట్టాలి. డ్రైవర్ కమ్ ఓనర్ స్కీమ్‌లో భాగంగా జి.హెచ్.ఎమ్.సి. వారే మున్సిపాలిటీ లిమిట్స్‌లో దాదాపు 135 వెహికల్స్‌ను ఏర్పాటు చేసుకున్నట్లుగా సమాచారం ఇచ్చారు. వారికి అయ్యే ఖర్చు జి.హెచ్.ఎమ్.సి. చేతుల మీదుగా ఏవరేజ్‌గా నెలకు రూ.25 వేలు ఇస్తున్నారు. ఇందులో నెలకు ఫ్యూయల్ కాస్ట్ రూ.6 వేలు అవుతుంది. ఈ విషయంలో మంత్రి గారు ప్రాక్టికల్‌గా ఆలోచన చెయ్యాలి.

**10.50 ఉ.** ఇంధనం ఖర్చు వారికి నెలకు ఆరు వేల రూపాయలు అవుతుంది. అది మినిమమ్ ఫ్యూయల్ కాస్ట్ అధ్యక్షా. ప్రతి నెలా ఈఎంఐ కట్టడానికి వారికి రూ. 10,500 అవుతుంది. ఇరవై అయిదు వేల రూపాయలలో రూ. 16500 పోతే వారికి రూ. 8500 మిగులుతుంది. ఈ రోజుల్లో నెలకి డ్రైవర్‌కి పన్నెండు నుండి పదిహేను వేల రూపాయల వరకూ జీతం ఇస్తున్నారు. వారికి కనీసం ఆ రకంగా జీతం కూడా అందడం లేదు. ఇది కాకుండా, మెయింటనెన్స్‌కి, రిపేర్స్‌కి మళ్లీ అడిషనల్ బర్డెన్ అవుతుంది. జీ.హెచ్.ఎం.సీ. వెహికిల్‌ని హైర్ చేసుకుంటున్నది ఇరవై అయిదు వేల రూపాయలకు అధ్యక్షా. అడిషనల్‌గా మరొక పది వేల రూపాయలు పెంచితే బాగుంటుంది. ఈ విషయమై మంత్రి గారికి కూడా నాలెడ్జ్ ఉండొచ్చు. ఈ.ఎం.ఐ.లు కట్టనటువంటి వెహికిల్స్‌కి సంబంధించి, ఇప్పటివరకూ బ్యాంకులు, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఎన్ని వెహికిల్స్ సీజ్ చేశారో వివరాలు ఇవ్వాలి. ఓలా, ఉబర్ వంటి కంపెనీలు కూడా వెహికిల్స్‌ని జీ.హెచ్.ఎం.సీ.కి హైర్‌కి ఇస్తున్నారు. ఓనర్స్ వెహికిల్స్ కోసం డెబ్బై వేల రూపాయలు, లక్ష రూపాయలు ఇంట్రస్ట్‌కి తెచ్చి పెట్టుబడిపెట్టారు.

వారికి గిట్టుబాటు కావడం లేదు. మాకు చాలా మంది ఫిర్యాదులు చేస్తున్నారు. కొంతమంది కార్లు వదులుకున్నారు. కొంతమంది ఆ వెహికిల్స్ ఇతరులకు అప్పగిస్తున్నారు. అందువల్ల జీహెచ్ఎంసీ ద్వారా అదనంగా పదివేల రూపాయలు వారికి ఇప్పించాలి. దీనికి సంబంధించి థర్డ్ ఫేజ్ కార్యక్రమం కూడా తీసుకుంటే బాగుంటుందని సూచిస్తున్నాను. ఇప్పటివరకూ సీజ్ చేసిన వెహికిల్స్ ఎన్ని? డ్రైవర్ కమ్ వెహికిల్ ఇన్సూరెన్స్ కూడా జీహెచ్ఎంసీ భరిస్తే బాగుంటుంది. కొద్దోగొప్పో ఈ.ఎం.ఐ.ని జీ.హెచ్.ఎం.సి. కడితే బాగుంటుంది. 408 వెహికిల్స్ మొత్తం రోడ్ల మీద తిరగడం లేదు. వెహికిల్ ఓన్ చేసుకోడానికి ఆరు సంవత్సరాలు అవుతుంది. అప్పటివరకూ ఆ వెహికిల్స్‌కి డిప్రీసియేషన్ వస్తుంది. మంత్రి గారు ఆ కోణంలో ఆలోచించాలని కోరుతున్నాను.

جناب جعفر حسین (Janab Jafar Hussain): محترم اسپیکر صاحب! آج کا جو question ہے وہ GHMC کے ذریعہ Driver-cum-Owner Scheme کا ہے جو unemployed youth کو دیے گئے ہیں۔ یہاں ان کے لئے ہے۔ ان کے لئے GHMC نے ایک اچھی اسکیم نکالی جس کے اندر GHMC ان کو گاڑی provide کر رہی ہے subject to some conditions. وہ conditions یہ ہیں کہ جو SC, ST ہیں ان کو 70,000 روپے بھرنا ہے، باقی bank کا loan ہوگا جس کا interest بھی آپ نے 10.75% لگایا ہے اور minorities and others کو ابتداء میں 1,00,000 روپے بھرنا پڑے گا۔ یہ اسکیم بڑی اچھی ہے جس میں first phase کے اندر 105 اور second phase میں 303۔ لیکن 105 کے اندر first phase میں اگر آپ دیکھتے ہیں تو صرف آٹھ اقلیتوں ہی کو دیا گیا۔ Second phase میں صرف 29 اقلیتوں کو دیا گیا جس میں مسلمان، کرسچن وغیرہ کئی لوگ آتے ہیں۔ تو میں آپ کے ذریعہ حکومت سے کہنا چاہتا ہوں کہ اتنے بڑے شہر کے اندر جب آپ ایک اچھی اسکیم لے کر آتے ہیں تو اس اسکیم کا proper benefit ہونا چاہئے۔ تمام GHMC limits میں جتنے بھی caste کے لوگ رہتے ہیں ان سب کو آپ کو آگے بڑھا کر دینا چاہئے۔ ایک اور چیز میں آپ سے پوچھنا چاہتا ہوں کہ اس میں آپ کو کتنے applications آئے؟ کس criteria پر آپ ان کا selection کر رہے ہیں؟ اس پر بھی آپ کو سوچنا چاہئے۔ ایک اور چیز جیسا کہ میرے ساتھی نے کہا ہے کہ آپ یہ جو اسکیم لے کر آئے ہیں، اگر آپ اس کا calculation دیکھتے ہیں تو اگر Driver کو صرف 8,000-8,500 روپے بچ رہے ہیں پورے اسکیم کے اندر جیسا فرض کیجئے EMI وہ بھر رہا ہے، ڈیزل ڈالا، اس کے بعد میں آپ یہ سوچئے کہ کل کے دن اگر گاڑی کا کوئی maintenance نکل گیا تو کیا وہ ڈرائیور کہیں سے ادھار لے کر یا کسی private financer کے پاس جا کر اس سے لون لے کر وہ maintenance کا کام کرے گا تو اس صورت میں اس کو اور زیادہ پریشانی ہوگی۔ تو میں آپ کے ذریعہ منسٹر صاحب سے یہ کہنا چاہتا ہوں کہ یہ اسکیم بڑی اچھی ہے، اس سے زیادہ سے زیادہ لوگوں کو benefit ہونا چاہئے اور youth کو employment ملنا چاہئے۔ آپ اس اسکیم پر توجہ دیجئے۔ ایک اور چیز door to door collection کے لئے GHMC provide کر رہی ہے، اس کے اندر sufficient vehicles نہیں دئے ہیں جس کی وجہ سے door to door garbage lifting بالکل نہیں ہو رہی ہے۔ وہاں پر sufficient vehicles دیجئے۔ وہ بھی بڑی اچھی اسکیم ہے۔ ہم اس کا بھی welcome کرتے ہیں۔ مگر منسٹر صاحب آپ اس اسکیم میں یہ سوچئے کہ GHMC میں garbage lifting کے لئے proper provision ہونا ضروری ہے۔ آپ نے مجھے یہ موقع دیا، اس پر میں آپ کا شکریہ ادا کرتا ہوں صاحب۔

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, ఈ స్కీమ్ చాలా మంచిదని అన్ని పక్షాల సభ్యులు చెప్పారు. చాలా సంతోషం. We are also committed to improve the scheme. చిన్న లోటుపాట్లుంటే వాటిని సవరించుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇప్పటి దాకా ఈ స్కీమ్‌కి సంబంధించి 408 మంది లబ్ధిదారులున్నారు. వారిలో దళితులు 153, గిరిజనులు 100, బీసీలు 94, మైనారిటీలు 37, ఓసీలు 24 మంది ఉన్నారు. మొత్తం 408 మందిలో దాదాపు 95 శాతం ఎస్సీ, బీసి, మైనారిటీలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరిందని తెలియజేస్తున్నాను. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులు, బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్ కింద కట్టవలసింది కేవలం రూ. 70,000 మాత్రమే. మైనారిటీ, బీసి, ఓసీ వర్గాల వారు లక్ష రూపాయలు కట్టాలి. మారుతి షోరూమ్ నుండి నేరుగా డెబ్బై వేల రూపాయల రాయితీ వస్తుంది. 10.75 వడ్డీతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నాము. ఈ 408 వెహికిల్స్‌లో 138 వెహికిల్స్ జీ.హెచ్.ఎం.సీ. ఎంగేజ్ చేసుకుంది. డాట్ క్యాబ్స్, ఓలా, స్కై క్యాబ్స్, గ్రీన్ క్యాబ్స్, వన్ క్యాబ్స్ వంటి తదితర కంపెనీలతో అనుసంధానం చేసుకోవడం జరిగింది. స్వయం ఉపాధిలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నాము. ఇన్‌స్టాల్‌మెంట్స్, ఇతరత్రా మెయింటనెన్స్, డీజిల్ ఖర్చులకు రూ. 25000 సరిపోవడం లేదని లక్ష్మణ్ గారు అన్నారు. గవర్నమెంట్‌లో ఏ డిపార్ట్‌మెంట్‌లో అయినా, వెహికిల్స్‌ని ఎక్కడ ఎంగేజ్ చేసుకున్నా అంటే హైర్ వెహికిల్స్‌కి రూ. 25,000 ఇస్తున్నారు. గవర్నమెంట్‌లో యూనిఫార్మ్ పాలసీ ఉంటుంది. అయినా ఈ అంశాన్ని పరిశీలిస్తున్నాము. వారు అన్నది వాస్తవం. వారికి గిట్టుబాటు కాకపోతే వెహికిల్స్ నడపడం కష్టం అన్న ఉద్దేశ్యంతో ఈ అంశాన్ని పరిశీలిస్తున్నాము. ఇప్పటి దాకా ఎన్ని వెహికిల్స్ సీజ్ చేశారని అడిగారు. ఆ విషయం మా దృష్టికి రాలేదు. అలాంటివి స్పెసిఫిక్‌గా ఏమైనా ఉంటే చెప్పండి సవరించుకుంటాము. అదే విధంగా అజయ్‌కుమార్ గారు, కృష్ణారావు గారు మాట్లాడారు. ఇది మంచి కార్యక్రమం ఇతర కార్పొరేషన్లకు కూడా విస్తరింపచేయమని చెప్పారు. ఆ విషయం గురించి ఆలోచిస్తాము. హైదరాబాద్ మినహా వరంగల్, ఖమ్మం, నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లు ఏవైతే ఉన్నాయో వాటి పరిధిలో కూడా ఈ విధానాన్ని అమలు చేసే విషయమై ఆలోచన చేస్తాము. ఈ కార్యక్రమాన్ని సానుకూలంగా ముందుకు తీసుకెళ్తున్నాము. స్వచ్ఛ్ హైదరాబాద్‌కి సంబంధించి ఆటో టిప్పర్స్ గురించి మాట్లాడారు. భారతదేశంలో ఏ నగరం చేయని విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారి సారథ్యంలో స్వచ్ఛ్ హైదరాబాద్‌కి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. చెత్తను తీసుకెళ్లడానికి రెండు వేల ఆటో టిప్పర్స్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విషయంలో ఇతర రాష్ట్రాలకు, ఇతర నగరాలకు హైదరాబాద్ ఆదర్శంగా నిలిచింది. దాని వల్ల చాలా లాభాలు జరిగాయి. ఇదివరకూ కేవలం 3500 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అయితే స్వచ్ఛ్ హైదరాబాద్ వచ్చిన తరువాత 4500 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరిస్తున్నాము. జాఫర్ హుస్సేన్ గారు మాట్లాడుతూ టిప్పర్స్ సరిపోవడం లేదన్నారు. వాటి సంఖ్యను పెంచడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ మంచి

కార్యక్రమాన్ని ఇంకా విస్తరింపచేస్తాము. వారికి ఉన్న సాదకబాధకాలను పరిశీలిస్తామని గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

**బీసి సమాఖ్యలు**

*ప్రశ్న నెం. 92(1784)

సర్వశ్రీ ర్యాగ కృష్ణయ్య (ఎల్.బి.నగర్), జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట), డా.కె.లక్ష్మణ్, శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ (ఉప్పల్), చింతల రాంచంద్రారెడ్డి (ఖైరతాబాద్):– అటవీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో బీసి సమాఖ్యల సంఖ్య,గత ఆర్థిక సంవత్సరం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వాటికి కేటాయించిన బడ్జెట్ పరిమాణం ఎంత, లబ్ధిదారుల సంఖ్యతో పాటు వినియోగించిన మొత్తం ఎంత;

ఆ) సమాఖ్యల కోసం పాలక మండళ్లను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

**అటవీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జోగు రామన్న):–**

అ) బీసి సంక్షేమ శాఖ నియంత్రణ క్రింద 11 బీసి సమాఖ్యలు నిర్వహించబడుతున్నాయి. విడుదల చేసిన సబ్సిడీ మొత్తంతోపాటు గత ఆర్థిక సంవత్సరం అంటే 2015-16 లోనూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన బడ్జెటు పరిమాణం, వర్తింపు అయిన లబ్ధిదారుల వివరాలను సభాసమక్షంలో ఉంచడమయింది.

ఆ, ఇ. ప్రతిపాదన పరిశీలనలో ఉంది.

**అనుబంధం**

**20-10-2016 తేదీ నాటికి 2015-16 కోసం కార్యాచరణ ప్రణాళిక స్థితి**

**(రూ లక్షలలో)**

| వరుస సంఖ్య | సమాఖ్య పేరు | లక్ష్యాలు | | | | 2016-17 మొదటి త్రైమాసిక బడ్జెటు నుండి విడుదల చేసిన 50 శాతం సబ్సిడి | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | భౌతిక సొసైటీలు | భౌతిక లబ్ధిదారులు | 50 శాతం ఆర్థిక సబ్సిడీ | మొత్తం రిజిస్ట్రేషన్లు | భౌతిక సొసైటీలు | భౌతిక లబ్ధిదారులు | 50 శాతం ఆర్థిక సబ్సిడీ |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) |
| 1. | రజక సమాఖ్య | 110 | 1643 | 1643.00 | 3000 | 39 | 518 | 419.60 |
| 2. | నాయి బ్రాహ్మణ సమాఖ్య | 134 | 2000 | 2000.00 | 2906 | 0 | 0 | 0 |
| 3. | వడ్డెర సమాఖ్య | 62 | 919 | 919.00 | 2655 | 21 | 285 | 245.80 |
| 4. | సగర (ఉప్పర) సమాఖ్య | 35 | 521 | 521.00 | 885 | 9 | 130 | 130.00 |
| 5. | వాల్మీకి/బోయ సమాఖ్య | 28 | 420 | 420.00 | 3450 | 3 | 42 | 42.00 |
| 6. | కృష్ణబలిజ, పూసల సమాఖ్య | 35 | 517 | 517.00 | 956 | 9 | 130 | 113.00 |
| 7. | బట్టరాజ సమాఖ్య | 17 | 255 | 255.00 | 254 | 3 | 34 | 17.75 |
| 8. | విశ్వబ్రాహ్మణ సహకార సంస్థ | 100 | 1489 | 1489.00 | 3370 | 34 | 459 | 380.50 |
| 9. | కుమ్మరి/శాలివాహన సమాఖ్య | 90 | 1342 | 1342.00 | 2619 | 0 | 0 | 0 |
| 10. | మేదర ఆర్థిక సంస్థ | 35 | 514 | 514.00 | 1601 | 9 | 129 | 121.00 |
| 11. | కల్లుగీత దారుల ఆర్థిక సంస్థ | 60 | 900 | 900.00 | 2240 | 17 | 247 | 246.00 |
| | మొత్తం: | 706 | 10520 | 10520.00 | 23936 | 144 | 1974 | 1715.65 |

11.00 ఉ. శ్రీ ఆర్. కృష్ణయ్య:– అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో గత సంవత్సరం 13 ఫెడరేషన్‌లు ఉండేవి, ఈ సంవత్సరం 12 ఫెడరేషన్‌లున్నాయి. 11 ఫెడరేషన్‌లకు రూ. 105 కోట్లు కేటాయించారు. కానీ ఒక్క పైసా కూడా విడుదల చేయలేదు. రజక ఫెడరేషన్, నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్, వడ్డెర ఫెడరేషన్, శాలివాహన ఫెడరేషన్, విశ్వ బ్రాహ్మణ ఫెడరేషన్, మేదరి ఫెడరేషన్, బట్రాజు ఫెడరేషన్, ఉప్పర ఫెడరేషన్‌ల వారందరూ తరతరాలుగా వారి వారి కులవృత్తులను చేసుకుంటున్న ఫెడరేషన్‌లకు ప్రభుత్వం ఒక్కొక్క ఫెడరేషన్‌కి కేటాయించింది కేవలం రూ.5 కోట్లు లేదంటే రూ.20 కోట్ల మధ్య ఉన్నది. ఇంత చిన్న మొత్తాన్ని కూడా విడుదల చేయకుండా ఉండటం వలన అనేక మంది సొసైటీలను ఏర్పాటుచేసుకున్నారు. వాటికి బ్యాంకులు కన్‌సెంట్ ఇచ్చాయి. 50 శాతం బడ్జెట్ ఇస్తామని బ్యాంకులు ఒప్పుకున్నాయి. కాలిచెప్పులు అరిగేటట్లుగా బి.సి.కార్పోరేషన్ చుట్టూ తిరుగుతున్నప్పటికీ ప్రభుత్వం ఒక్క పైసా విడుదల చేయలేదు. అనేక రకాల స్కీములకు వందలు, వేల కోట్ల రూపాయిలు అందిస్తున్న ఈ ప్రభుత్వం కులవృత్తులు చేసుకుని బ్రతికే ఈ కులాలకు చెందిన ఫెడరేషన్‌లకు నిధులు విడుదల చేయకపోవడం చాలా అన్యాయం, సరైన హేతుబద్ధమైన కారణాలు కూడా లేవు.

వడ్డెరలు తరతరాలుగా ఈ సమాజానికి సేవ చేశారు. ఈ మోడ్రన్ సొసైటీలో వారి వృత్తిని ఆధునికీకరించాల్సిన అవసరమున్నది. నాయీ బ్రాహ్మణులు మంగలి పనిని చెట్ల కింద చేశారు. ఇప్పుడు వారు సెలూన్ షాపులు పెట్టి చేసుకోవలసిన పరిస్థితి ఉన్నది. దీనిని కూడా మోడ్రనైజ్ చేయాల్సిన అవసరమున్నప్పటికీ ప్రభుత్వం బడ్జెట్ ఇవ్వడం లేదు. రజకులు మన తెల్ల బట్టలు ఉతికి మనను శాసనసభకు హుందాగా పంపిస్తారు. కాబట్టి వీరికి డ్రైక్లీనింగ్ షాపులను ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడం చాలా అన్యాయం, వివక్షతతో కూడిన అంశం. ప్రభుత్వ ఈ సంవత్సరం కూడా కుల వృత్తుల వారికి రూ.105 కోట్లు కేటాయించినప్పటికీ ఇప్పటివరకు కేవలం ఒక్క క్వార్టర్ డబ్బులు మాత్రమే విడుదల చేశారు. మిగిలిన నిధుల గురించి ఆర్థిక శాఖలో పెండింగు ఉన్నదని చెబుతున్నారు. ఈ విధంగా అడుగడుగునా కులవృత్తుల వారిపట్ల వివక్షచాలా స్పష్టంగా కనబడుతున్నది. గత సంవత్సరం కేటాయించిన రూ. 105 కోట్లు, ఈ సంవత్సరం కేటాయించిన రూ. 115 కోట్లకు సంబంధించి ప్రభుత్వానికి ఏ మాత్రం భారం పడలేదు. రాష్ట్రజనాభాలో 52 శాతం కలిగిన బి.సిలకు చెందిన కులాల అభివృద్ధి కోసం సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయాలని అనుకుంటున్నట్లుగా ముఖ్యమంత్రిగారు కూడా అనేక సందర్భాలలో బి.సిలకు ప్రత్యేక సబ్‌ప్లాన్ ఏర్పాటు చేస్తామని చెబుతున్న సందర్భంలో, కాలం చెల్లిన కులవృత్తులను ఆధునికీకరించుకోవడం కోసం ప్రభుత్వం నిధులను విడుదల చేయలేదు. ఇప్పటికైనా గత సంవత్సరం కేటాయించిన నిధులు, ఈ సంవత్సరం కేటాయించిన నిధులను వెంటనే విడుదల చేయాలి.

అదే విధంగా కులవృత్తుల వారి సబ్సిడీని పెంచాలి. ఎందుకంటే బి.సి కార్పోరేషన్ ద్వారా ఇచ్చే రుణాలకు 60 శాతం నుంచి 80 శాతం వరకు సబ్సిడీ ఇస్తున్నాము. ఇది పూర్తిగా కులవృత్తులకు సంబంధించింది కాబట్టి 50 శాతం సబ్సిడీ కాకుండా దీనిని కూడా 80 శాతం సబ్సిడీకి పెంచాల్సిన అవసరమున్నది. అంతే కాకుండా కులవృత్తుల వారికి 15 మందిని కలిపి ఒక గ్రూపుగా ఏర్పాటుచేసి రుణాలు ఇస్తున్నారు. ఈ 15 మందికి ష్యూరిటీ ఇవ్వడానికి ఎవరు ముందుకు రావడం లేదు, బ్యాంకు అధికారులు కూడా ఇబ్బంది పెడుతున్నారు. ఇంకొక విషయమేమిటంటే గ్రూపులు, సొసైటీలను ఏర్పాటుచేసి బిజినెస్ నడపడం ఆచరణ యోగ్యం కాదు. ఏ విధంగానైతే బి.సి కార్పోరేషన్ మరియు ఇతర కార్పోరేషన్‌లు లోన్‌లు ఇస్తున్నాయో అదే విధంగా ఫెడరేషన్‌లకు ఇండివిజువల్‌గా రుణాలు ఇవ్వాల్సిన అవసరమున్నది.

రెండవది వృత్తిని బట్టి అంటే డ్రైక్లీన్ షాపు పెట్టుకోవాలంటే ఎంత ఇవ్వాలి, జువెల్లరీ షాపు పెట్టుకోవాలంటే ఎంత ఇవ్వాలి, ఐరన్ అండ్ స్టీల్ షాపులు పెట్టుకుంటే ఎంత ఇవ్వాలి, హెయిర్ కటింగ్, సెలూన్ షాపులు పెట్టుకుంటే ఎంత ఇవ్వాలనేది ఫీల్డ్ సర్వేచేసి వారికి ఎంత డబ్బు అవసరమవుతుందో దానిని బట్టి ఇవ్వాలి తప్ప మీరు ఇంతే ఇస్తామనే ఫిక్స్‌డ్ ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలి. కులవృత్తుల వారు తరతరాలుగా ఎంతో సేవ చేశారు, ఆ కులాల రుణాన్ని తీర్చుకోలేం కాబట్టి బడ్జెట్‌ను పెంచుకుంటూ ఈ కులాలకు రూల్స్‌ను సడలించుకుంటూ అమౌంట్ పెంచాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా బి.సిలకు కేటాయించిన గత సంవత్సరం బడ్జెట్, ఈ సంవత్సరం బడ్జెట్‌లను విడుదల చేయకుండా అందులో కూడా కోసరడం సరైన విధానం కాదు. కాబట్టి రెండు సంవత్సరాల బడ్జెట్‌ను వెంటనే విడుదల చేయడంతోబాటు వెంటనే రుణాలివ్వాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

డా.కె.లక్ష్మణ్:– అధ్యక్షా, గౌరవ మంత్రిగారు 11ఫెడరేషన్‌లు మాత్రమే ఉన్నట్లుగా ప్రభుత్వం గుర్తించిందని చెప్పారు. సమైఖ్య

రాష్ట్రంలో బి.సిల నిమిత్తం 17 ఫెడరేషన్‌లు ఉంటే దానిని 11కి కుదించారు. ఈ రాష్ట్రంలో బి.సి జనాభా యాభై శాతం పైన ఉన్నప్పటికీ ఆ జనాభా నిష్పత్తికి అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు జరగాలి. ఆ విధంగా గత రెండు సంవత్సరాలుగా బడ్జెట్‌లో కేటాయింపులు జరగకుండా రూ.2వేల కోట్లు బడ్జెట్‌లో నామమాత్రంగా కేటాయించి అందులో రూ.1000 కోట్లు కూడా ఖర్చు పెట్టడంలేదు. పైపెచ్చు ఇది పూర్తిగా కులవృత్తులపై ఆధారపడే వారికే ఈ ఫెడరేషన్‌లు ఏర్పాటు చేయడం జరిగింది. మంత్రిగారిచ్చిన సమాధానంలోనే 706 సొసైటీలుంటే మొదటి త్రైమాసిక బడ్జెట్‌లో యాభై శాతం సబ్సిడీనిచ్చింది రూ.144 కోట్లు మాత్రమే. అంటే ఈ ప్రభుత్వానికి బి.సిల పట్ల ఉన్న చిత్తశుద్ధి ప్రస్ఫుటమవుతున్నది. 10వేల 520 మంది లబ్ధిదారులకు 50 శాతం కనీసం ఈ సబ్సిడీ రావలసి ఉంటే మంత్రిగారిచ్చిన సమాధానంలోనే 10 శాతం మందికి కూడా ఇవ్వలేదని చెప్పారు. అంటే ఒకవైపు బడ్జెట్ తక్కువ కేటాయిస్తూ, కేటాయించిన బడ్జెట్‌ను కూడా యాభై శాతానికి మించి ఖర్చు పెట్టడం లేదు. ఇది ఏ మాత్రం కూడా సమంజసం కాదు. ప్రస్తుతం బి.సి వర్గాల ప్రజలందరూ అసంతృప్తితో ఉన్నారు. బి.సిలకు ఫీ రీయింబర్స్‌మెంటు లేక, స్కాలర్‌షిప్పులు లేక ఉన్నత విద్యకు నోచుకోకుండా అర్థాంతరంగా చదువు మాన్పించే పరిస్థితి వస్తున్నది.

ఏ కులవృత్తులైతే ఆరోజు తెలంగాణ రాష్ట్రసాధనలో ప్రధానమైన పాత్ర వహించి తెలంగాణ సాధనకు దోహదపడిన ఈ వర్గాలను విస్మరించడం ఏ మాత్రం భావ్యం కాదు. ఇప్పటికైనా దయచేసి బి.సి సబ్‌ప్లాన్‌ను అమలు చేస్తేనే వారికి న్యాయం జరుగుతుందనే వాదన రోజు రోజుకు పెరిగిపోతున్నది. సదరు విషయమై ముఖ్యమంత్రిగారు కూడా అక్కడక్కడ ప్రస్తావిస్తున్నారు, మాట్లాడుతున్నారు. ఖచ్చితంగా బి.సి సబ్‌ప్లాన్ కోసం ప్రభుత్వం ముందుకు రావాలి. లేదంటే బి.సి వర్గాలకు తీరని అన్యాయం జరుగుతుందని మీద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:– (మహబూబ్‌నగర్)అధ్యక్షా, గతంలో ప్రతి గ్రామంలో వెయ్యి మంది జనాభా ఉంటే అందులో 95 శాతం మంది ఈ కులవృత్తుల మీద ఆధారపడి బ్రతికేవారు. ఒకరిద్దరు మాత్రం ఉద్యోగాలు చేసేవారు. కానీ ఇప్పుడు ఒకరిద్దరు వృత్తి చేసుకుంటుంటే మిగతా వారందరూ కూలీలుగా మారారు. మన రాష్ట్రంలో 52 శాతం జనాభా కలిగిన బి.సిలకు కులవృత్తులు నాశనమై మరీ ముఖ్యంగా చదువుకోనందున కూలీలుగా మారారు. అందుకే గౌరవ ముఖ్యమంత్రి గారు బి.సిలు బాగుపడాలనే ఉద్దేశంతో దాదాపు 50, 60 సంవత్సరాలలో 20, 30 బి.సి రెసిడెన్షియల్ పాఠశాలలు మాత్రమే ఉంటే ఇప్పుడు 119 రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేస్తామని చెప్పారు. అవి ఎప్పుడు ప్రారంభమవుతాయనేది చెప్పాలని కోరుతున్నాను.

అదే విధంగా చాలా మంది బి.సిలు వివాహాలు చేయాలంటే అప్పుచేసి వివాహం చేసేవారు. ఆడపిల్లలకు వివాహ సమయంలో ఇంటి సామాగ్రి కొనివ్వాలంటే కూడా వారి తల్లిదండ్రులకు చాలా కష్టంగా ఉండేది. మా ప్రభుత్వం బి.సిలకు కూడా "కళ్యాణ లక్ష్మి" పథకాన్ని అమలు చేస్తున్నదంటే బి.సిల పట్ల ఈ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉన్నదనేది అర్థమవుతున్నది. గతంలో నాయీబ్రాహ్మణులకు రూ. 20 వేలు,రూ. 30 వేలు, రూ. 40 వేలు ఇచ్చేవారు. ధోబీఘాట్‌లంటే ఒక బోర్‌వేసి రెండు హౌజులు కట్టడానికి లోన్ ఇచ్చేవారు. కానీ ఈ ప్రభుత్వం రూ.లక్ష, రూ. 5 లక్షలు, రూ.10 లక్షలు రుణాలు ఇస్తున్నది. అయితే బ్యాంకు లింకేజీ వలన కొంత మంది బ్యాంకర్లు ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ మొత్తం వారి బ్యాంకులో డిపాజిట్ చేస్తేనే లోన్‌లు ఇస్తామనే పరిస్థితి ఉన్నది. కాబట్టి ఆ బ్యాంకర్ల చర్యలను నియంత్రించడానికి ప్రభుత్వమేమైనా చర్యలు చేపట్టిందా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

**11.10 ఉ.** ధోబీఘాట్ల విషయంలో హౌజ్‌లు, బోర్లు కాకుండా వాషింగ్ మిషన్స్‌ను ఇచ్చే ఆలోచన ఏమైనా ఉన్నదా? వాషింగ్ మెషిన్స్ ద్వారానే వాళ్లు ఈ వృత్తి చేసుకోవడానికి ప్రతిపాదన ఉన్నదా? నాయి బ్రాహ్మణుల విషయంలో కొన్ని గ్రామాల్లో లాక్మే, బూటెక్ లాంటి కంపెనీలు వీళ్లను కార్మికులుగా చేర్చుకొని పని చేయించుకుంటున్న పరిస్థితి ఉన్నది. ఇలాంటి పెద్ద పెద్ద కంపెనీలను నియంత్రించి చిన్న చిన్న నాయిబ్రాహ్మణులకే డైరెక్టుగా లోన్స్ ఇచ్చే ప్రతిపాదన ఏమైనా ఉన్నదా? వడ్డెర, సగరలకు నిర్మాణ పనుల్లో ఈ.ఎమ్.డి.ల్లో 30 శాతం రిజర్వేషన్‌ను మరియు ప్రమాద బీమా కల్పిస్తామని చెప్పారు. ఆ ప్రతిపాదన ఉన్నట్లైతే ఎప్పటిలోగా ఇస్తారనే విషయాన్ని తెలియజేయాలని కోరుతున్నాను.

అగ్గిపెట్టెలో చీరనేసిన చరిత్ర ఈ ప్రాంతంలోని చేనేత కార్మికులకు ఉంది. కావున, వాళ్లకు కూడా ప్రత్యేకంగా ప్యాకేజీ ఇచ్చి వస్త్రాలను ఆప్కో లాంటి కంపెనీలకే కాకుండా చిన్న చిన్న మ్యానుఫ్యాక్చరర్స్‌కి ఇచ్చి వారిని ఆదుకునే అవకాశం ఏమైనా ఉన్నదా? గోల్డ్‌స్మిత్‌లు చిన్న

చిన్న దుకాణాలను నడుపుతున్న సందర్భంలో ఎవరైన దొంగ వచ్చి ఈ దుకాణాల్లో వస్తువులను అమ్మామని చెబితే సుయోమోటోగా కేసు బుక్ చేసి వారిని వేధిస్తూ ఆ వృత్తిలో పని చేసుకోకుండా పెద్ద పెద్ద కంపెనీల దగ్గర కూలీలుగా పనిచేసేట్లు గతంలోని విధానాలున్నాయి. కావున, అలాంటి నిబంధనలు సవరించి, వాస్తవంగా నిర్ధారణ అయితేనే కేసులు పెట్టాలని, వారిని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని, వారికి ఇచ్చే రుణాలను పెంచి వారు కూడా షాపులు పెట్టుకునేలా అభివృద్ధి చేయడానికి ఏమైనా ప్రణాళిక ఉన్నదా? కుమ్మర, కుమ్మరి కులస్థులకు రుణాలిచ్చే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా? మత్స్య కారులకు రుణ పరిమితిని పెంచుతూ, ప్రతి మండల మరియు జిల్లా కేంద్రంలో ఫిష్ మార్కెట్లను పెంచడానికి ఏమైనా ప్రతిపాదన ఉన్నదా? ప్రపంచానికే నాగరికతను నేర్పిన కులవృత్తులు ఈ రోజు దీనావస్థలోకి చేరాయి. 52 శాతం జనాభ కలిగిన ఈ కులస్థులు పూర్తిగా కూలీలుగా మారే పరిస్థితి ఉంది. వీరందరిని అభివృద్ధి చేయడానికి న్యాక్‌లాగా ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా? అదే విధంగా బి.సి. సబ్‌ప్లాన్‌ను ఏర్పాటు చేసే అవసరం ఉన్నది.

(మైక్ కట్ చేయడం జరిగింది)

శ్రీ జోగు రామన్న:- అధ్యక్షా, ఫెడరేషన్‌ల విషయంలో ఇప్పటి వరకు రూపాయి కూడా మంజూరు చేయలేదని గౌరవ సభ్యులు ఆర్. కృష్ణయ్య గారు అనడం వాస్తవం కాదు. సభ్యులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని మనవి. మీరన్నట్లుగా గతంలో రూ.105 కోట్లను ఫెడరేషన్‌లకు కేటాయించిన తరువాత, ఇప్పటివరకు రూ.19.20 కోట్లను 2,188 లబ్ధిదారులకు పంపిణి చేయడం జరిగింది. ఇంకా మిగిలిన రూ. 60.14 కోట్లను 7,939 లబ్ధిదారులకు అతి త్వరలో తప్పకుండా రిలీజ్ చేస్తామని తెలియజేస్తున్నాను. పెద్దలు లక్ష్మణ్ గారు అడిగినట్లు, గత సమైక్య రాష్ట్రంలో 16, 17 ఫెడరేషన్‌లు ఉన్నాయని చెప్పారు. గతం నుంచి 11 ఫెడరేషన్‌లు బి.సి. కార్పొరేషన్ ద్వారా కొనసాగుతున్నాయి. గతంలో సంచార జాతుల ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని కోరిన విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లాము. ఆ విషయం పరిశీలనలో ఉందని గతంలోనే చెప్పాము. మిగతా 5 కార్పొరేషన్స్ వివిధ శాఖల్లో పని చేస్తున్నాయి. సమైక్య రాష్ట్రంలో బిసి కార్పొరేషన్‌లో 11 ఫెడరేషన్‌లు ఉన్న విధంగానే ఇప్పుడు కూడా 11 ఫెడరేషన్‌లు కొనసాగిస్తామని మనవి చేస్తున్నాను. పెద్దలు కోరినట్లుగా 2015-16, 2016-17 సంవత్సరాలకు సంబంధించిన నిధులను జనవరి మాసాంతానికి తప్పకుండా విడుదల చేస్తామని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా మిషన్ కాకతీయ, మిగతా ప్రాజెక్టుల ద్వారా 40 కోట్ల రూపాయలతో రాష్ట్రంలోని చిన్న, మధ్య తరహా ప్రాజెక్టుల్లో ఫిష్‌సీడ్స్‌ను వేస్తు మత్స్యకారులను ఆదుకుంటున్నాము. ముదిరాజ్‌ల సంఖ్య ఎక్కువగా ఉన్న వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలోని అటవీ ప్రాంతంలో సీతాఫలాల మొక్కలను నాటించి వారికే అప్పగించి ముదిరాజ్ కులాన్ని కూడా ఆదుకునే విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

రాష్ట్ర జనాభాలో బీసీలు 54 శాతం ఉన్నప్పటికి కూడా గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్న ఉద్దేశంతో, కార్పొరేషన్ ఎన్నికల కన్నా ముందు నాయి బ్రాహ్మణులకు విద్యుత్‌ని కమర్షియల్ విభాగంలో కాకుండా డొమెస్టిక్ విధానంలోకి తీసుకోవాలని చెప్పిన విషయాన్ని ప్రభుత్వం ఆలోచించి వాటిని డొమెస్టిక్ కింద తీసుకుందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. రజకుల, నాయి బ్రాహ్మణుల సెలూన్‌ల మోడ్రనైజేషన్ విషయం, రజకుల దోభీఘాట్ల మోడ్రనైజేషన్ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. జిల్లా హెడ్ క్వార్టర్లలో, హైదరాబాద్ జంటనగరాల్లోని ఆసుపత్రులను ఆయ పట్టణాల్లోని రజక సొసైటీలకు ఇవ్వాలనే ఆలోచనను గౌరవ సభ్యులు తన దృష్టికి తీసుకొచ్చిన విషయాన్ని మనవి చేస్తున్నాను.

ఫెడరేషన్స్‌కు గత ప్రభుత్వాలు 50 శాతం సబ్సిడీ ఇవ్వగా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో సబ్సిడీని 75 శాతానికి పెంచామని మనవి చేస్తున్నాను. ఎకనామికల్ సపోర్ట్ రిలీజెస్ విషయంలో కొద్దిగా ఆలస్యమైనప్పటికి, ఉపముఖ్యమంత్రి గారి నేతృత్వంలో బిసి సబ్‌ప్లాన్‌కు సంబంధించిన సబ్ కమిటిని వేసుకున్నాము. ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీలకు రుణాలివ్వడానికి బ్యాంకర్లెవరూ గతంలో ముందుకు రాకపోవడం వల్ల ఈ పథకం నీరు కారిందని మనవి చేస్తున్నాను. గతంలో లక్ష రూపాయల వరకు 80 శాతం సబ్సిడి, రెండు లక్షల రూపాయల వరకు 70 శాతం సబ్సిడి ఉండేది. 5 లక్షల వరకు ఉన్న పరిమితిని ప్రస్తుతం 10 లక్షలకు పెంచుతూ, ఫెడరేషన్స్‌కు గతంలో 15 లక్షల రూపాయలిచ్చి 50 శాతం సబ్సిడి ఇవ్వగా, ప్రస్తుతం దానిని 30 లక్షల రూపాయలకు పెంచుతూ 70 శాతంగా సబ్సిడిని ఇవ్వడం జరుగుతోంది. బీసి వర్గాల కుల వృత్తులన్నింటిని అధునాతన పద్ధతుల్లో ఆదుకోవాలని ప్రభుత్వ పరిశీలనలో ఉంది. గత ప్రభుత్వాలన్ని బీసిలను నిర్వీర్యం చేశాయి, పట్టించుకోలేదు. బీసి బిడ్డల కొరకు రాజ్యాంగంలో పొందు పరిచిన విధంగా బీసిలకు కూడా రెసిడెన్షియల్ పాఠశాలలు ఉండాలని సభ్యులందరూ కోరగా, ఈరోజు 119 బీసి రెసిడెన్షియల్ పాఠశాలలను

పెట్టడం జరిగిందనీ, వచ్చే జూన్ మాసంలో ఈ పాఠశాలలను ప్రారంభిస్తామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. డ్రైవర్లుగా ఇన్ని రోజుల నుంచి బ్రతుకుతున్నాము ఇంకానైనా మేము ఓనర్‌గా బ్రతకాలని ఆశించే డ్రైవర్లకు బీసి సంక్షేమ శాఖ ద్వారా డ్రైవర్ కమ్ ఓనర్ పథకాన్ని ఏర్పాటు చేసి లబ్ధిదారులను ఆదుకొంటున్నామని మనవి చేస్తున్నాను. నిధుల విడుదల కొద్దిగా ఆలస్యమైనా ఈ జనవరి ఆఖరు నాటికి మొత్తం నిధులను విడుదల చేస్తామని మనవి చేస్తున్నాను.

గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా కళ్యాణ లక్ష్మి, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఎకనామికల్ సపోర్ట్ స్కీములు ఏర్పాటు చేసి, సబ్సిడీలను పెంచి బీసిలను తప్పకుండా ఆదుకుంటాము. మత్స్యకారులను, ముదిరాజ్, చేతివృత్తుల వారందరిని కూడా ఆదుకుంటాము. గుజరాత్, కర్ణాటక, రాజస్థాన్ రాష్ట్రాలకు గతంలో మన అధికారుల బృందాన్ని పంపించాము, మేము కూడా అక్కడికి వెళ్లి చూసిన తరువాత బిసి కులాల్లోని చేతి వృత్తుల వారందరిని తప్పకుండా ఆదుకుంటామని మనవి.

శ్రీ ఆర్. కృష్ణయ్య:- అధ్యక్షా, ఈ సంవత్సరం బడ్జెట్ రూ.115 కోట్లు, రూ. 220 కోట్లకు గాను రూ.19 కోట్లు విడుదల చేశామని మంత్రి గారు చెప్పారు. గత సంవత్సరానికి సంబంధించిన 19 కోట్ల రూపాయలను ఇచ్చి, మొత్తం బడ్జెట్‌నే ఇచ్చినట్లుగా అరచేతిలో వైకుంఠాన్ని చూపారు. ఆ విధంగా కాకుండా రూ.220 కోట్లల్లో రూ.19 కోట్లు పోగా, మిగిలిన 201 కోట్ల రూపాయలను ఎప్పుడిస్తారనే విషయాన్ని స్పష్టంగా చెప్పండి. జనవరిలో ఇస్తామనే దాటవేత వైఖరి వద్దు. రుణాలివ్వకుండా

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

శ్రీ జోగు రామన్న:- అధ్యక్షా, గౌరవ సభ్యులడిగిన విషయంలో కొద్దిగా ఆలస్యం జరిగిందన్నది వాస్తవమే అని చెప్పాను. 2015-16 సంవత్సరానికి ఫెడరేషన్‌లకు కేటాయించినవి, ఎకనామికల్ సపోర్ట్‌గా ఇచ్చిన నిధులన్నింటిని జనవరి మాసాంతానికి విడుదల చేస్తామని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

గౌరవసభ్యులు శ్రీనివాస్ గౌడ్‌గారు అన్నట్లుగా తరతరాల నుంచి ఆ సమస్య వస్తోంది. ఈ విషయమై రాష్ట్రవ్యాప్తంగా గోల్డ్‌స్మిత్‌ల నుంచి వినతులు వచ్చాయి. ఈ విషయంలో తప్పకుండా ఒకసారి అధికారులను పిలిచి మాట్లాడి తదుపరి చర్యలు తీసుకుంటాము.

**11.20**
**ఉ.**

## గ్రామ పంచాయతీలుగా గిరిజన తండాలు

*ప్రశ్న నెం. 93(2188)

సర్వశ్రీ రాథోడ్ బాపూరావు (బోథ్), బానోత్ శంకర్ నాయక్ (మహబూబ్‌నగర్), శ్రీమతి కోవ లక్ష్మి (ఆసిఫాబాద్), శ్రీ బానోత్ మదన్‌లాల్ (వైరా), శ్రీమతి అజ్మీరా రేఖ (ఖానాపూర్):– పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో ఐదు వందలకు మించిన జనాభా గల తాండాలు, గిరిజన గూడెంలను గ్రామ పంచాయతీలుగా స్థాయిని పెంచాలనే ప్రతిపాదనలు ఏమైనా వున్నాయా ;

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలు ఏమిటీ; సదరు ప్రతిపాదనల ప్రస్తుత స్థితి ఏమిటి;

ఇ) సదరు ప్రక్రియను ఎప్పటిలోగా పూర్తి చేయడముతుంది?

**పంచాయతీ రాజ్ శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణా రావు):-**

అ) అవునండీ.

ఆ) సమగ్ర ప్రతిపాదనలను ఖరారు చేయడమవుతున్నది.

ఇ) ప్రతిపాదనలను ఖరారు చేసిన వెంటనే, పంచాయతీరాజ్ చట్టం, నియమావళిల ప్రకారం తదుపరి చర్యను తీసుకోవడమౌతుంది.

శ్రీ ఆర్. బాపూ రావు: అధ్యక్షా, ఎంతో కాలంగా గిరిజనులు కోరుతున్న గిరిజన గూడేలను, తాండాలను గ్రామ పంచాయతీలుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించడం చాలా సంతోషకరం. ప్రస్తుతం గ్రామ పంచాయతీలకు అనుబంధంగా ఉన్న గిరిజన తండాల్లో, గూడేల్లో కనీస మౌలిక సదుపాయాలైన మంచి నీరు, రోడ్లు, వైద్య సదుపాయాలు అందుబాటులో లేవు. వెనుకబడిన బోథ్ నియోజకవర్గంలోని తండాల్లో, గూడేల్లో పరిస్థితి దయనీయంగా ఉంది. ప్రస్తుతం బోథ్ నియోజకవర్గంలో 114 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 500 కంటే ఎక్కువ జనాభ కలిగిన 41 తండాలు, గూడేలను గ్రామ పంచాయతీలుగా గుర్తించడం జరిగింది. మీరు తీసుకునే నిర్ణయం వల్ల ఈ 41 ప్రాంతాల్లో నివసించే సుమారు 50,000 జనాభాకు మంచి రోజులు రానున్నాయి. అలాగే, రాష్ట్రంలో 500 మంది జనాభాను మించిన తండాలను, గూడేలను పంచాయతీరాజ్ స్థాయికు పెంచాలనే ఆలోచన ఏమైనా ఉన్నదా, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి? సదరు ప్రతిపాదన ప్రస్తుత పరిస్థితి ఏమిటి?

శ్రీ బి. శంకర్ నాయక్: అధ్యక్షా, గిరిజనులను గత ప్రభుత్వాలు, పాలకులు ఓటు బ్యాంకు గానే వాడుకున్నారు. మన ప్రభుత్వం గిరిజనుల మనోభావాలను అర్థం చేసుకొని తండాలను గ్రామ పంచాయతీలుగా చేసినందుకు యావత్ గిరిజనుల తరుపున వారికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ప్రస్తుతం రాష్ట్రంలో 500 మంది జనాభాకు మించిన గిరిజన తండాలను, చెంచు గూడేలను గ్రామ పంచాయతీలుగా ఎన్నింటిని గుర్తించారు? వాటిని ఏవిధంగా అభివృద్ధి చేయబోతున్నారనే విషయాన్ని చెప్పాలని కోరుకుంటున్నాను. ఈ విషయంలో స్పెషల్ ఆఫీసర్లను నియమించి ఏవిధంగా డెవలప్ చేయబోతున్నారు అనే విషయాన్ని తెలియజేయాలని కోరుతున్నాను. ఇప్పటికే రెండున్నర సంవత్సరాలైనందున ప్రభుత్వం త్వరగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గిరిజనులకు 9.35శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రభుత్వం చెప్పిన విషయమై గిరిజన యువత చాలా ఎదురు చూస్తున్నది. కావున ఈ విషయమై కూడా ఆలోచన చేయాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

శ్రీమతి కోవా లక్ష్మి:- అధ్యక్షా, ఆదివాసీ గూడేలు, గిరిజన గ్రామాలు, తండాలు అనేకసంవత్సరాలుగా త్రాగు నీరు, రోడ్ల, మౌలిక సదుపాయాల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. ఆదివాసి గూడేలను, తండాలను ఎప్పటిలోగా గ్రామ పంచాయతీలుగా చేస్తారనే విషయాన్ని తెలియజేయాలని సంబంధిత మంత్రి గారిని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ జూపల్లి కృష్ణా రావు:- అధ్యక్షా, ఉద్యమ సందర్భంగా మేనిఫెస్టోలో చెప్పినట్లు 500 మంది జనాభా దాటిన తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించడం కోసం టి.ఆర్.ఎస్. ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆనాటి ఉద్యమ నాయకుడు, ముఖ్యమంత్రి గారు, అధికారంలోకి వచ్చిన తక్షణమే, 2014 జులైలోనే అన్ని జిల్లాల నుంచి సమగ్ర సమాచారం తెప్పించే ప్రయత్నం చేయడం జరిగింది. ఇప్పటికే ఎస్టీలకు సంబంధించిన 630 గ్రామ పంచాయతీలున్నాయి. 500 మంది జనాభాను మించిన 1757 తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించడం కోసం కొత్తగా ప్రపోజల్స్ తెప్పించడం జరిగింది. అదిలాబాద్‌లో –224, కరీంనగర్‌లో –47, ఖమ్మంలో –255, మహబూబ్‌నగర్‌లో –267, మెదక్‌లో –168, రంగారెడ్డిలో –117, వరంగల్‌లో –314, నల్లగొండలో –257, నిజామాబాద్‌లో–125 ప్రాంతాలు ఉన్నట్లుగా ఇన్ఫర్మేషన్ రావడం జరిగింది. నూతనంగా ఏర్పడిన జిల్లాల కలెక్టర్లకు సమగ్ర ప్రణాళికను రూపొందించాలని ఆదేశించడం జరిగింది. గ్రామ పంచాయతీల పదవి కాలం పూర్తయ్యే వరకు చట్టాలను సవరించకూడదని రాజ్యాంగంలోని ఆర్టికల్ 243–ఈ చెప్పడం జరిగింది. "Every panchayat unless dissolved under any law for the time being in force shall continue for five years from the date appointed from the first meeting and no longer". క్లాజ్ 2 ప్రకారం– "No amendment of any law for the time being in force shall have the effect of causing dissolution of a panchayat at any level, which is functioning immediately before such amendment.The expression of its duration specified in clause-1".

అధ్యక్షా ఈ నిబంధన రాజ్యాంగంలో ఉన్న కారణంగా, ఈ టర్మ్ అయిన తరువాతనే చేయాలి కాబట్టి అప్పటివరకు అవసరమైన మొత్తం సమాచారం తెప్పించి ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోంది. పూర్తి సమాచారం వచ్చిన తరువాత సమగ్ర ప్రణాళిక రూపొందించిన తరువాత, చట్టం ప్రకారం కార్యక్రమం చేయడం జరుగుతుంది. గౌరవసభ్యులు శ్రీ శంకర్ నాయక్, శ్రీమతి కోవా లక్ష్మి, త్రాగు నీటి, రోడ్ల సమస్యలను ప్రస్తావించడం జరిగింది. తండాల్లో 10 ఇండ్లు ఉన్నా, 10 గుడిసెలు ఉన్నా, వాటికి కూడా మంచి నీటి సౌకర్యం కల్పించాలనే ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి గారు వాటర్ గ్రిడ్ కార్యక్రమాన్ని చేస్తున్నారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా నిర్మించే రోడ్లల్లో తండాలకు కూడా ప్రాధాన్యం కల్పించే ఏర్పాటు చేయడం జరుగుతుంది. గిరిజనులకు సంబంధించిన 12 శాతం రిజర్వేషన్ విషయమై చెల్లప్ప కమీషన్ రిపోర్ట్ రావడం జరిగింది. ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోంది. ఈ ప్రభుత్వం గిరిజనుల కుటుంబాల బాగోగులకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకుంటూ, భారతదేశంలోనే వారు ఆదర్శవంతంగా ఉండే విధంగా, చెప్పిన ప్రతి మాటను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తోంది. ట్రైబల్ సబ్ ప్లాన్ అమలు చేయడం, 1 ఆఫ్ 70 యాక్ట్ అమలు చేయడం కానీ, గిరిజన, ఆదివాసిలకు సంబంధించిన బంజారా భవన్స్ కానీ, గిరిజన, ఆదివాసుల ఎడ్యుకేషన్‌కి సంబంధించి,

**11.30 ఉ.** అధ్యక్షా, గతంలో హయ్యర్ ఎడ్యుకేషన్ విదేశాల్లో విద్యార్థులు చదవడానికి గల నిధి రూ.10 లక్షలుగా ఉన్న దానిని, ప్రస్తుతం రూ. 20 లక్షలకు పెంచడం జరిగింది. అన్ని రంగాల్లో గిరిజనులు, గిరిజన తాండాలు, ఆదివాసీల జీవన స్థితిగతులను మార్చే దిశలో ప్రభుత్వం తెలిపిన విధంగా ప్రతి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నది. కళ్యాణలక్ష్మి, ల్యాండ్ పర్చేజ్‌లో కూడా గిరిజనులకు అవకాశం కల్పించడం జరిగింది. పెన్షన్స్, ఓవర్‌సీస్‌లో విద్య, గురుకుల

స్కూళ్లలో వీరికి ప్రత్యేకంగా సౌకర్యాలను కల్పిస్తున్నాము. గడిచిన దశాబ్ద కాలంలో ఎవరు చేయని కార్యక్రమాలను ఎస్.టి వర్గాలకు ఈ ప్రభుత్వం అంకిత భావంతో, చిత్తశుద్ధితో చేస్తున్నది. గ్రామ పంచాయతీల విషయంలో ఈ టర్మ్ పూర్తవగానే, ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించి, తప్పనిసరిగా ఆ దిశగా అడుగులు వేస్తుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి:– (కొడంగల్) అధ్యక్షా, ఈ విషయాన్ని ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలపడమే కాకుండా, రెండో మంత్రి వర్గసమావేశంలో ఈ విషయాన్ని తీర్మానం కూడా చేయడం జరిగింది. ఈ విషయంలో ఇప్పటికే కాలయాపన జరిగింది, కనుక ఈ విషయంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరుతున్నాను. అదే విధంగా ప్రభుత్వానికి నేను ఇస్తున్న సూచనేమంటే, 467 గ్రామ పంచాయతీలకు నేటి వరకు అధికారికంగా రోడ్డు సౌకర్యం లేదు. ఉన్న గ్రామ పంచాయతీలకు రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేయలేదని తెలియజేస్తున్నాను. మండలాల నుంచి జిల్లాలకు డబుల్ రోడ్ల నిర్మాణాలు చేస్తున్నారు, జిల్లాల నుంచి రాష్ట్రాలకు ఫోర్‌లైన్లు వేస్తున్నారు. కాని ప్రధానంగా పంచాయితీ రాజ్ మంత్రి గారికి నా విజ్ఞప్తి ఏమంటే, 1750 తాండాలను ఏవైతే గ్రామ పంచాయతీలుగా చేయాలని అనుకుంటున్నారో, వీటితోపాటు వాటికి రవాణా సౌకర్యం కలిగించవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. ఎందుకంటే, ఖమ్మం జిల్లాలో రవాణా సౌకర్యం లేనందున పాముకాటుకు గురై 34 మంది చనిపోయారు. ఆదిలాబాద్ ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న వారికి హెలీకాప్టర్ నుంచి వైద్య సహాయం అందిస్తారని తెలిపారు. కాని నేటి వరకు వాటిని కల్పించలేదు, కనుక ఈ తాండాలను తక్షణమే గ్రామ పంచాయతీలుగా చేసి, వీటికి బిటీ రోడ్లను వేసే విధంగా ప్రణాళిక రచించి తక్షణమే వీటిని అమలు చేసే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ సున్నం రాజయ్య:– (భద్రాచలం ) అధ్యక్షా, తాండాలను గ్రామ పంచాయతీలుగా చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ ప్రభుత్వం ఎన్నికల హామీలో ఈ విషయాన్ని తెలిపారు. ఈ ప్రాంతాల్లో మంచినీటి ఎద్దడి చాలా తీవ్రంగా ఉంది. గిరిజన గూడేలు, గిరిజన తండాల్లో ప్రస్తుతం ఉన్న స్కీములు పని చేయడం లేదని తెలియజేస్తున్నాను. మిషన్ భగీరథ పనులు పూర్తయ్యే దాకా మిగిలిన పనులను తీసుకుంటున్నారా, లేదా? వాటర్ ట్యాంకులకు సంబంధించిన స్కీములు మొత్తం మూలన పడ్డాయి. వందల గ్రామ పంచాయితీల పరిధిలో నిధులు, పరిపుష్టి లేని పరిస్థితులున్నాయి. రహదారులు, బిటీ రోడ్లు వేయవలసిన అవసరం ఉంది. గతంలో 275 ఆర్టికల్ ఉంది. ఇప్పుడు ఆ ఆర్టికల్ లేదు. ఎస్.సి,ఎస్.టిలకు సబ్‌ప్లాన్ చట్టం గిరిజన ప్రాంతాల్లో మౌలికసదుపాయాలు కల్పించే విషయంలో పూర్తిగా విఫలమయ్యారని తెలియజేస్తున్నాను.

శ్రీ బి.వందన్ లాల్:– అధ్యక్షా, తాండాలను గ్రామ పంచాయితీలుగా చేయడానికి 500 జనాభా నిష్పత్తి ఉండాలన్నారు. ఒకవేళ గ్రామంలో 500కంటే తక్కువ జనాభా నిష్పత్తి ఉండి, దూరప్రాంతం ఎక్కువగా ఉంటే, దానిని క్రైటేరియాగా తీసుకునే అవకాశం ఉందా? ఈ విషయాన్ని తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఒకసారి గౌరవ ముఖ్యమంత్రి గారిని కలిసినప్పుడు సి.ఎన్.జి.ఎస్. పద్ధతి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారి పేరుతో, మా తాండాలకు రోడ్లను మంజూరు చేయమని అడిగినందున, వారు సానుకూలంగా స్పందించడం జరిగిందని తెలియజేస్తున్నాను. కనుక ఎక్కువ దూరంలో ఉన్న తాండాల్లో జనాభా నిష్పత్తి 500 కంటే, తక్కువగా ఉన్నా కూడా గ్రామపంచాయతీలుగా చేస్తారా? అనే విషయాలను తెలపాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి అజ్మీరా రేఖా:– అధ్యక్షా, అందరూ మాతృభాషకి విలువిస్తారు. కనుక నేను మాతృభాషలో మాట్లాడాలనుకుంటున్నాను. నేను మాట్లాడిన మాటలను తెలుగులో కూడా చెబుతాను. (మాతృ భాషలో మాట్లాడారు) మా గిరిజనుల్ని మనుషులుగా కేవలం ముఖ్య మంత్రి గారు గుర్తించారని తెలియజేస్తున్నాను. మా బిడ్డల్ని అమ్ముకున్నా కూడా ఎవరూ పట్టించుకోలేదు. (మాతృభాషలో మాట్లాడారు) వాస్తవంగా మా గ్రామాన్ని గ్రామ పంచాయతీ చేస్తున్నందుకు గౌరవ ముఖ్య మంత్రి గారికి జన్మ జన్మలు మా ప్రాంత ప్రజలం రుణపడి ఉంటాము. ఎందుకంటే, మా జీవితాలు మారుతున్నాయి, మమ్మల్ని చీకటి నుంచి వెలుతురులోకి తీసుకువస్తున్నారు. గతంలో తాండాలకు అధికారులు ఎవరూ వెళ్లేవారు కాదు. వారు కేవలం మండల హెడ్‌క్వార్టర్‌లో సమావేశాలు ఏర్పాటు చేసుకునేవారు. కాని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మా వర్గాలకు రిజర్వేషన్లను ఇచ్చి, విదేశాలకు వెళ్లి చదువుకునే విద్యార్థులకు అందిస్తున్న డబ్బును రూ.20లక్షలకు పెంచడం జరిగింది. జై తెలంగాణ.

శ్రీ జూపల్లి కృష్ణారావు:– అధ్యక్షా, రాజ్యాంగంలో ఉన్న నిబంధనలను నేను స్పష్టంగా తెలియజేశాను. ప్రస్తుతం ఉన్న గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల టర్మ్ ఆగస్టు 1, 2018వ తేదీ వరకు ఉంది.

ఈ సమయంలోపు కొత్త గ్రామ పంచాయతీలను విభజించడానికి, నోటిఫికేషన్ ఇవ్వడానికి వీలు లేదు. కనుక ప్రభుత్వం చిత్తశుద్ధితో చెప్పిన మాటకు కట్టుబడి, ఆ దిశలో వెళ్లే ప్రయత్నం చేస్తున్నాము. దీనిపై సమగ్ర సమాచారం తెప్పించే కార్యక్రమం చేస్తామని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు రేవంత్ రెడ్డిగారు మాట్లాడిన మాటలు వాస్తవం, తాండాలకు రోడ్లు లేవనేది ముమ్మాటికి నిజం. దీనికి ఎవరు బాధపడాలి. స్వతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 70 సంవత్సరాలు పాలించిన వీరిని పట్టించుకోని కారణంగా ఈ దుస్థితి వచ్చిందని తెలియజేస్తున్నాను. నేను గతంలో కూడా సభలో సభ్యునిగా, మంత్రిగా ఉన్నాను. ఆనాటి వాస్తవాలు నాకు తెలుసు. ఒక రోడ్డు మంజూరు కావాలంటే, శాసనసభ్యుడైనా, మంత్రైనా వందసార్లు తిరిగి, పలుమార్లు విజ్ఞప్తి చేసి, పైరవీలు చేసినా కూడా రోడ్లు మంజూరయ్యేవి కావని తెలియజేస్తున్నాను. కాని ఈనాడు గౌరవముఖ్య మంత్రి గారు ఎవరూ అడగకుండానే పార్టీలకు, ప్రాంతాలకు అతీతంగా, పంచాయతీ రాజ్ మరియు ఆర్అండ్బి శాఖల ద్వారా రాష్ట్రంలో రూ. 20 వేల కోట్ల రోడ్లను మంజూరు చేయడం జరిగింది. ఇందులో ఎస్.టి.లకు సంబంధించిన తాండాలు కూడా ఉన్నాయి. ఈ రోజు పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ద్వారా ఇస్తున్న రోడ్లలో, ఈ ఆర్థిక సంవత్సరం ఇవ్వబోతున్న వాటిలో తాండాలకు రూ. 500 నుంచి 600 కోట్లు ఇచ్చే విధంగా కార్యక్రమాలను చేపడుతున్నాము. గత పరిస్థితిని పూర్తిగా పోగట్టడానికి అన్ని రంగాల్లో కూడా ముందడుగు వేసేటుటువంటి కార్యక్రమం జరుగుతుంది. మదన్లాల్ గారు మాట్లాడుతూ, 500 జనాభా కంటే తక్కువ జనాభా ఉన్నా కూడా పక్క ప్రాంతాలను కలిపి రెండు నుంచి మూడు కి.మీ.ల పరిధిలో గల గ్రామ పంచాయతీలను కలిపి వాటిని కూడా తాండాలుగా చేసే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలియజేస్తున్నాను. బీదరికము, పేదరికము గల తాండావాసులకు ప్రధానమైన మౌలిక సదుపాయాలను కల్పించే దానిలో భాగంగానే కరెంటు, త్రాగునీరు, భూమిలేని వారికి భూమిని కొనుగోలు చేసి ఇవ్వడం, సాగునీటి సౌకర్యం కల్పించడం, గొప్ప వారితో సమానంగా పేదవారు, బీదవారు గొప్ప చదువులు చదువుకునే విధంగా కార్యక్రమం చేస్తున్నామని తెలియజేస్తున్నాను.

**11.40 ఉ.** అన్ని విషయాల్లో ఈ ప్రభుత్వాన్ని గత ప్రభుత్వాల పాలనతో పోల్చినప్పుడు నక్కకు నాగలోకానికి ఉన్నంత భేదం ఉన్నది. ఆలోచన విధానంలో కానీ, పని విధానంలో కానీ తప్పకుండా రాబోయే కాలంలో గిరిజన తాండాలకు సంబంధించి, వారి యొక్క జీవన విధానంలో, వారు ఆర్థికంగా పరిపుష్టం కావడం కోసం అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడంలో ఈ ప్రభుత్వం ముందడుగు వేస్తుంది. తప్పకుండా మంచి జరుగుతుంది.

MR SPEAKER: All the remaining Questions are postponed.

## సభాకార్యక్రమము

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

1. స్వయం సహాయక బృందాలకు వడ్డీ పైకం చెల్లింపు గురించి శ్రీ కె. జానారెడ్డి ఇచ్చిన వాయిదా ప్రతిపాదనలు తిరస్కరించడమైనది.

2. వివిధ వర్గాలకు చెందిన విద్యార్థులకు ఫీజు రీయింబర్సుమెంట్ మరియు స్కాలర్షిప్ల చెల్లింపు గురించి శ్రీ జి. కిషన్ రెడ్డి గారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

3. జర్నలిస్టులు మరియు న్యాయవాదులు సంక్షేమ నిధి ఏర్పాటు గురించి శ్రీ సండ్ర వెంకట వీరయ్య గారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

4. కాంట్రాక్టు లెక్చరర్స్ క్రమబద్ధీకరణ గురించి శ్రీ సున్నం రాజయ్య గారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదనలు తిరస్కరించడమైనది.

Now, Tea Break for 15 minutes.

(The House then adjourned at 11.42 A.M. for Tea)

**12.10 మ.**

(తేనీటి విరామానంతరం సభ తిరిగి 12 గంటల 14 నిమిషాలకు ప్రారంభం అయింది. అధ్యక్షస్థానంలో గౌరవ ఉప సభాపతి ఉన్నారు.)

## ప్రభుత్వ బిల్లులు

### తెలంగాణ విలువ ఆధారిత పన్ను (నాల్గవ సవరణ) బిల్లు, 2016

### (ఎల్.ఎ.బిల్లు నెం.24/2016) (ఆమోదించబడినది)

SRI TALASANI SRINIVAS YADAV (MINISTER FOR ANIMAL HUSBANDRY): Sir, on behalf of the Chief Minister, I beg to move:

"That the Telangana Value Added Tax (Fourth Amendment) Bill, 2016 (L.A.Bill No. 24 of 2016) be taken into consideration."

MADAM DEPUTY SPEAKER: Motion moved.

## తెలంగాణ విలువ ఆధారిత పన్ను (ఐదవ సవరణ) బిల్లు, 2016

### (ఎల్.ఎ.బిల్లు నెం.25/2016) (ఆమోదించబడినది)

SRI TALASANI SRINIVAS YADAV (MINISTER FOR ANIMAL HUSBANDRY):- Sir, on behalf of the Chief Minister, I beg to move:

"That the Telangana Value Added Tax (Fifth Amendment) Bill, 2016 (L.A.Bill No. 25 of 2016) be taken into consideration."

MADAM DEPUTY SPEAKER: Motion moved.

Now Discussion on the Bills.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:- ఈ సవరణ ద్వారా మొబైల్ ఫోన్ పన్ను రేటును 14.5 శాతం నుంచి 5 శాతానికి తగ్గించాలనే ఉద్దేశంతో ఈరోజు మన దేశంలో అనేక రాష్ట్రాల్లో ఉన్న పోటీని దృష్టిలో పెట్టుకొని ఈ బిల్‌ను ప్రవేశ పెట్టడం జరిగింది.

శ్రీ జి.కిషన్ రెడ్డి: మంచి నిర్ణయం, చాలా సంతోషం. దేశంలో వాజ్‌పేయి గారి హయాంలో మొబైల్ ఫోన్‌లను ప్రవేశపెట్టినప్పుడు మా పార్టీలో కొంత మంది జాతీయ నాయకులు మొబైల్ ఫోన్లను ఉపయోగించే వారు. స్వర్గీయ ప్రమోద్ మహాజన్ గారు టెలీ కమ్యూనికేషన్ మంత్రి గా ఉన్నప్పుడు ఆయన సెల్ ఫోన్ ఉపయోగిస్తుంటే అందరూ, ప్రమోద్ మహాజన్ సెల్ ఫోన్ వాడుతున్నాడని అనుకునే వారు. దానికి సమాధానంగా ఆయన ఏమన్నాడంటే ఈ రోజు నన్ను అంటున్నారు, కానీ ఈ దేశంలో సామాన్యుడు కూడా సెల్‌ఫోన్ ఉపయోగించే రోజులు ఎంతో దూరంలో లేవని దూరదృష్టితో ఆయన ఆరోజు అన్నారు. ధనవంతులకు, అధికారులకు మాత్రమే పరిమితమనుకున్న సెల్‌ఫోన్ ఈరోజు సామాన్య ప్రజలకు కూడా అందుబాటులోకి వచ్చింది. ఒక రోజు ఉపవాసం ఉండైనా సరే సెల్‌ఫోన్ రీఛార్జ్ చేసుకునే పరిస్థితి దేశంలో పేద ప్రజల్లో ఉంది. ఇటీవల ఆన్‌లైన్ సిస్టమ్, పేటెల్ ఇలాంటివి వస్తున్నందున టెలిఫోన్ యూసేజ్‌ను రానున్న రోజుల్లో ఇంకా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. దీని వల్ల మన లాంటి వారికి కొంత ఇబ్బంది కలుగుతుంది. మనం ఒకకాల్ అటెండ్ చేసేంత లోపే ఇంకొక కాల్ వస్తుంటుంది. మనకు ఇన్‌కమింగ్ కాల్స్ ఎక్కువగా వస్తుంటాయి. ప్రజలు సెల్‌ఫోన్ ద్వారా వారు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులతో గాని అధికారులతో గాని మాట్లాడుతున్నారు. ప్రజలు ఆ విధంగా చైతన్యవంతులు అయ్యారు. ఈ పన్నును 5 శాతానికి తగ్గించడం పేద ప్రజలకు కూడా ఉపయోగకరంగా ఉంటుంది. కాబట్టి దీన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తూ, రానున్న రోజుల్లో ప్రజల అవసరాలకు సంబంధించిన వస్తువుల మీద, పేద ప్రజలు ఉపయోగించే ఇతర వస్తువుల మీద ఎక్కువగా ఉన్న పన్నులను తగ్గించాల్సిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆర్.క్రిష్ణయ్య:- మొబైల్ ఫోన్ల మీద వ్యాట్ తగ్గించడం మంచి పరిణామం. దీని వల్ల మొబైల్ ఫోన్‌లు ప్రజలందరికీ అందుబాటులోకి రావడమే కాకుండా ఈ మధ్య జరిగే క్యాష్‌లెస్ విధానానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. దీని వల్ల ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కూడా ప్రజలందరికీ చేరువ కావడానికి ఉపయోగపడుతుంది. కాబట్టి దీన్ని పూర్తిగా మేము సమనికథస్తున్నాము.

డా. జి.చిన్నా రెడ్డి:- (వనపర్తి) వాల్యూ ఆడిట్ ట్యాక్స్ సెల్‌ఫోన్ల పైన 14.5 శాతం నుంచి 5 శాతానికి తగ్గించేందుకు ఈ బిల్లును కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తిగా సమర్థిస్తున్నాము. సెల్‌ఫోన్‌లు ఈ దేశంలో ఒక గొప్ప రెవల్యూషన్. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల్లో అక్షరాశ్యత ఉన్నా లేకున్నా ప్రతి ఒక్కరి దగ్గరా సెల్ ఫోన్ ఉంటోంది. ఈ రోజుల్లో కూలీ నాలీ చేసుకునే వారు కూడా సెల్‌ఫోన్లను వాడుతున్నారు. పొలాల గట్టు మీద కూర్చుంటే పొలాల్లో పని చేసే చాలా మంది దగ్గర సెల్‌ఫోన్లు మ్రోగుతూ ఉంటాయి. వారికి ఇంగ్లీష్ అక్షరాలు ఎ,బి,సి,డి, లు రాకున్నా వారి సెల్‌ఫోన్ నంబరు మాత్రం ఇంగ్లీషులోనే చెబుతారు. అంత గొప్పగా ఈరోజు సెల్‌ఫోన్ల వాడకం జరుగుతోంది. పెద్ద నోట్ల రద్దు తర్వాత వ్యాపార లావాదేవీలకు సంబంధించిన కార్యకలాపాలను సెల్‌ఫోన్ల ద్వారా పెద్ద ఎత్తున చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అందుకు ఈ సెల్‌ఫోన్ల వాడకాన్ని ప్రోత్సహించే విధంగా, ఆ ధరలను తగ్గించే విధంగా వాల్యూ ఆడిట్ ట్యాక్స్‌ను తగ్గించడం చాలా సంతోషకర విషయం. అందుకే తమరి ద్వారా దీనికి సంపూర్ణ మద్ధతు తెలియజేస్తున్నాము.

جناب احمد بن عبداللہ بلعلہ (Janab Ahmed Bin Abdullah Balala): (ملک پیٹ) سیل فون کے سلسلہ میں VAT کی کمی کی جو تجویز حکومت کی جانب سے کی گئی ہے ایم آئی ایم کی جانب سے ہم اس کا خیر مقدم کرتے ہیں اور اس کی تائید کرتے ہیں۔

**12.20 మ.** శ్రీ వి. ప్రశాంత్‌రెడ్డి : (బాల్కొండ) ఈ ప్రభుత్వం, సెల్‌ఫోన్ కొనుగోళ్ల పైన వ్యాట్‌ను తగ్గించడం నిజంగా అభినందనీయం. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్, అదే విధంగా ఐటీ శాఖా మంత్రి కేటీఆర్ గార్ల ఆధ్వర్యంలో ఇండస్ట్రీస్ ఏర్పాటుకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల రాష్ట్రంలో సెల్‌కాన్, మైక్రోమ్యాక్స్, డాటావిండ్, థామ్సన్ వంటి సెల్‌ఫోన్ తయారీ సంస్థలను ఇక్కడికి రావడం జరిగింది.

తద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయి. సెల్‌ఫోన్స్ క్లస్టర్ తెలంగాణలో రావాలని తద్వారా అనేక మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగాలని ప్రభుత్వం భావిస్తోంది. సెల్‌ఫోన్స్ కొనుగోళ్లపై వ్యాట్‌ను తగ్గించడంతో ఇక్కడికి అనేక కంపెనీలు వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నాను. డీమానిటైజేషన్ తదనంతర పరిణామాలతో ప్రతి వ్యక్తికి సెల్‌ఫోన్ అందుబాటులో ఉండాలని, లావాదేవీలు క్యాష్‌లెస్‌గా మారాలనే ఉద్దేశ్యంలో ఈ కొత్త నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందుకు ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. రామ్మోహన్‌రెడ్డి : (పరిగి) అధ్యక్షా, సెల్‌ఫోన్స్ కొనుగోళ్లపై వ్యాట్ తగ్గించడం అభినందనీయం. కేంద్రప్రభుత్వం డీమోనిటైజేషన్ విధానాన్ని తీసుకొచ్చిన సందర్భంలో, ప్రతి ఒక్కరూ సెల్‌ఫోన్స్ ఉపయోగించుకొని, సెల్‌ఫోన్ల ద్వారా నగదు లావాదేవీలను జరపాలని ఈ బిల్లు తీసుకురావడం జరిగింది. ఈ వ్యాట్‌ను అయిదు శాతం కాకుండా రెండు శాతానికి తగ్గించాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. ఐప్యాడ్‌లపై కూడా ఈ ట్యాక్స్‌ను తగ్గిస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు, చిన్నారెడ్డి గారు, బలాల గారు, ప్రశాంత్ రెడ్డి గారు, రామ్మోహన్ రెడ్డి గారు ఈ బిల్లుపై మాట్లాడారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా దేశంలో జరుగుతున్న పరిణామాలకు అనుగుణంగా నగదు లావాదేవీల విషయంలో, ఈ మధ్య కాలంలో తీసుకున్న నిర్ణయం తరువాత అందరికీ కన్వీనియెంట్‌గా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలవరకూ కూడా ప్రతిఒక్కరూ సెల్‌ఫోన్స్ ఉపయోగించుకోవాలనే ఉద్దేశ్యంతో వ్యాట్‌ను 14.5 శాతం నుండి 5 శాతానికి తగ్గించడం జరిగింది. రామ్మోహన్‌రెడ్డి గారు రెండు శాతానికి తగ్గించాలని అన్నారు. ఇప్పటికే 9.5 శాతం తగ్గించాము. వారు అధికారంలో ఉన్నప్పుడు ఏమి చెయ్యలేదు కాని, సూచనలు మాత్రం చాలా ఉదారంగా ఇస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

### *THE TELANGANA VALUE ADDED TAX (FOURTH AMENDMENT) BILL, 2016 (L.A.Bill No. 24 of 2016)*

MADAM DEPUTY. SPEAKER: Now, the question is:

"That the Telangana Value Added Tax (Fourth Amendment) Bill, 2016 (L.A.Bill No. 24 of 2016) be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MADAM DEPUTY SPEAKER: I shall now put the Clauses to vote.

There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Short Title and they are before the House.

The question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Short Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was carried and Clause 2, Clause 1, Enacting Formula and Short Title were added to the Bill.

SRI TALASANI SRINIVAS YADAV (MINISTER FOR ANIMAL HUSBANDRY): Madam, on behalf of the Chief Minister, I beg to move:

"That the Telangana Value Added Tax (Fourth Amendment) Bill, 2016 (L.A.Bill No. 24 of 2016) be passed."

MADAM DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Telangana Value Added Tax (Fourth Amendment) Bill, 2016 (L.A.Bill No. 24 of 2016) be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

### *THE TELANGANA VALUE ADDED TAX (FIFTH AMENDMENT) BILL, 2016 (L.A.Bill No. 25 of 2016)*

MADAM DEPUTY SPEAKER: Now, the question is:

"That the Telangana Value Added Tax (Fifth Amendment) Bill, 2016 (L.A.Bill No. 25 of 2016) be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MADAM DEPUTY, SPEAKER: I shall now put the Clauses to vote.

There are no amendments to Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Short Title and they are before the House.

The question is:

"That Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Short Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Short Title were added to the Bill.

SRI TALASANI SRINIVAS YADAV (MINISTER FOR ANIMAL HUSBANDRY): Madam, on behalf of the Chief Minister, I beg to move:

"That the Telangana Value Added Tax (Fifth Amendment) Bill, 2016 (L.A.Bill No. 25 of 2016) be passed."

MADAM DEPUTY. SPEAKER: Motion moved. The question is:

"That the Telangana Value Added Tax (Fifth Amendment) Bill, 2016 (L.A.Bill No. 25 of 2016) be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

## తెలంగాణ (ఆంధ్రప్రదేశ్ పరిపాలన ట్రిబ్యునలు నుండి హైదరాబాదులోని ఉన్నత న్యాయస్థాన వ్యవస్థకు తెలంగాణ పెండింగు కేసులు బదిలీ) బిల్లు, 2016

**(ఎల్.ఎ.బిల్లు నెం.22/2016) (ఆమోదించబడినది)**

SRI TUMMALA NAGESWARA RAO (MINISTER FOR ROADS AND BUILDINGS): Sir, on behalf of the Chief Minister, I beg to move:

"That the Telangana (Transfer of pending Cases of State of Telangana from the A.P. Administrative Tribunal to High Court of Judicature at Hyderabad) Bill, 2016 (L.A.Bill No. 22 of 2016) be taken into consideration."

MADAM DEPUTY SPEAKER: Motion moved.

Now Discussion on the Bill.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014ను పురస్కరించుకొని కొత్తగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడినందుకు మన రాష్ట్రానికి సంబంధించి ఏపి.ఎ.టీ.లో ఉన్న పెండింగ్ కేసులను హైకోర్టుకు బదిలీ చేయవలసిందిగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని కోరింది. అందుకు కేంద్రప్రభుత్వం అంగీకరించింది. ఈ కేసులను బదిలీ చేసే అవకాశం పై చట్టంలో లేనందువల్ల ఈ బిల్లును రాష్ట్రప్రయోజనాల నిమిత్తం ప్రవేశపెట్టడం జరిగింది.

శ్రీ సండ్ర వెంకటవీరయ్య : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేషన్ ట్రిబ్యునల్‌లో తెలంగాణ ప్రాంతానికి చెందిన పెండింగ్ కేసులను హైదరాబాదులోని హైకోర్టుకు బదిలీ చేయాలని మంత్రిగారు కోరుతున్నారు. దీనికి మేము అభ్యంతరం తెలియజేస్తున్నాము. కారణం ఏమిటంటే, తెలంగాణకు ఒక ప్రత్యేక ట్రైబ్యునల్‌ను ఏర్పాటుచేయాలి. ఇప్పటికే ఉమ్మడి హైకోర్టులో లక్షలాది కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. అదే విధంగా ట్రైబ్యునల్‌లో 8670 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. చిన్న ఉద్యోగస్తుడు తనకి ఇబ్బంది జరిగితే లాయర్‌ని సంప్రదిస్తాడు. అతనికి చాలా ఖర్చు అయ్యే ప్రమాదం ఉంది. హైకోర్టులో కేసు నడుస్తుండగానే, హైకోర్టు ఏ సలహా ఇవ్వకముందే మనం ఏకపక్షంగా ఈ ట్రిబ్యునల్ కేసులను హైకోర్టుకు బదిలీ చేస్తునట్లుగా చెబుతున్నారు. హైదరాబాద్‌లో ఉన్న ఉమ్మడి హైకోర్టు, మన తెలంగాణ ప్రాంతానికి సంబంధించి ట్రిబ్యునల్‌లో ఉన్న కేసులను పరిష్కరించడానికి మనకు అనుమతినిచ్చిందా? మంత్రి గారు ఈ విషయాన్ని స్పష్టం చెయ్యాలి. ఏ నిబంధన క్రింద ఈ కేసుల మొత్తాన్ని కూడా మనం బదిలీ చేస్తున్నామో చెప్పాలి. తమిళనాడులో ఈ రకమైన ప్రయత్నం జరిగినప్పుడు అప్పటి మద్రాస్ హైకోర్టు అనుమతితో మన హైకోర్టుకి ఈ కేసులు ఆ రోజు బదిలీ చేశారు. తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన కేసులను బదిలీ చేసేందుకు, దాని మీద విచారణ జరిపేందుకు మన హైకోర్టు అనుమతించిందా? ఏ చిన్న సమస్య వచ్చినా ఉద్యోగస్తులు కోర్టును ఆశ్రయించాలి. ఈ హైకోర్టులో ఎన్నో కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఉద్యోగస్తులకు సంబంధించి, వారు రిటైర్డ్ అయ్యే ముందు క్రమశిక్షణా చర్యలకు గురైనప్పుడు మళ్లీ ఈ కేసులను హైకోర్టు తీసుకోవడం వల్ల వాళ్లు రిటైర్డ్ అయ్యే నాటికి ఈ కేసులు పరిష్కారం కాక వారి పెన్షన్ ఆగిపోయే పరిస్థితి ఉంది. వారికి ఇబ్బంది జరిగే పరిస్థితి ఉంది. ఈ విషయం గురించి ప్రభుత్వం ఆలోచించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

12.30 మ. ఇప్పటికే మన హైదరాబాదులో ఉన్న హైకోర్టులో పెండింగులో ఉన్న కేసుల సంఖ్య మన దేశంలోనే 5వ స్థానంలో ఉన్నది. ఇప్పటివరకు హైకోర్టులో 37 లక్షలకుపైగా కేసులు పెండింగులో ఉన్నాయి. 61 మంది న్యాయమూర్తులు ఉండాల్సిన క్రమంలో 23 మంది మాత్రమే ఉన్నారు. ఇంకా 38 మంది న్యాయమూర్తుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఒక్కొక్క హైకోర్టులో ప్రతిరోజూ ఒక్కొక్క న్యాయమూర్తి 5 గంటలు పనిచేస్తుంటే ఒక్కొక్క న్యాయమూర్తి సగటున 70 కేసులు విచారించే అవకాశం వస్తున్నది. ట్రిబ్యునల్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఏదైనా ఇబ్బంది జరిగినప్పుడు ఆ ఉద్యోగులకు మీరు ఏరకంగా న్యాయ సహాయం అందిస్తున్నారనే విషయం ప్రభుత్వం చెప్పాల్సిన అవసరమున్నది. మన కేసులు ఉన్న కోర్టులో ప్రభుత్వమే ఒక లిటిగెంట్‌గా మారిందని మన ప్రధాన మంత్రిగారు కామెంట్ చేశారు. అందువల్ల వీరికి సత్వరమే న్యాయ సహాయం అందే విధంగా చూడాలి. అంతే కాకుండా వివిధ కోర్టులలో ఇప్పుడు కేసులు ఏ స్థాయిలో ఉన్నాయనేది కూడా ప్రభుత్వం స్పష్టం చేయాల్సిన అవసరముంది. అందుకనే ఈ సమస్యను పరిష్కరించడానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని హైకోర్టులో మన ట్రిబ్యునల్ ఉండటం కరెక్ట్ కాదు. కాబట్టి మన తెలంగాణ రాష్ట్రానికి ఒక ప్రత్యేకమైన ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని మీద్వారా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ రకంగా చేయకపోతే చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడుతుంది. రాష్ట్ర ఉమ్మడి హైకోర్టు కూడా ఈ ట్రిబ్యునల్‌లో ఉన్న కేసులకు పరిష్కారం లభించడం కోసం గానీ, వాదించడం కోసం గానీ ఇంకా వారు ఒప్పుకోలేదు. ఈ రకంగా మనం నిర్ణయం తీసుకుంటే చిన్నస్థాయి ఉద్యోగులు ఇబ్బందిపడే ప్రమాదమున్నదని మీద్వారా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

చిన్నస్థాయి ఉద్యోగులు హైకోర్టుకు వెళ్లాలంటే చాలా ఆర్థిక భారం పడే అవకాశమున్నది. అందువల్ల ఈ విషయంలో నేను ప్రభుత్వానికి సూచించేది ఏమిటంటే తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి ప్రత్యేకంగా ఒక ట్రిబ్యునల్‌ను ఏర్పాటుచేసి కేసులు పరిష్కరించే విధంగా ఎవరైతే వివిధ రకాల కారణాలతో ఉద్యోగులు పదోన్నతుల గురించి గానీ, క్రమశిక్షణా చర్యలకు గురైన వారు గానీ, ఇంకేరకమైన సమస్య వచ్చినా ఉద్యోగులు ట్రిబ్యునల్‌లో కేసు వేసుకునే అధికారాన్ని మనం హైకోర్టుకు బదిలీచేస్తే సదరు ఉద్యోగులు రిటైర్‌మెంట్ అయ్యేవరకు కూడా వారికి న్యాయసహాయం లభించక పెన్షన్ ఆగిపోయే ప్రమాదమున్నందున మరీ ముఖ్యంగా కిందిస్థాయి ఉద్యోగులు ఇబ్బందులకు గురయ్యే అవకాశమున్నది. కాబట్టి ప్రభుత్వం తక్షణమే ఈ విషయాన్ని పునఃసమీక్షించి మన తెలంగాణకు ప్రత్యేకమైన ట్రిబ్యునల్ ఏర్పాటయ్యేవరకు ఒక ప్రత్యామ్నాయ ఏర్పాటుచేసి ఇప్పటివరకు పెండింగులో ఉన్న కేసులను ఉమ్మడి ట్రిబ్యునల్‌లోనైనా వాదించొచ్చు, లేదంటే ప్రత్యేకంగా ఏర్పాటుచేసుకునే సౌలభ్యాన్ని చూసుకొని ఉద్యోగులకు న్యాయం చేయాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- (జగిత్యాల) అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి సత్వరమే పరిష్కారం లభించాలనే భావనతో, వాస్తవానికి గతంలో ఈ సమస్యలన్నింటిని హైకోర్టు పరిధిలోనే పరిష్కరింప బడుతుండేవి. క్రమేపీ హైకోర్టులో సమయం ఎక్కువ తీసుకుంటుందనే ఉద్దేశంతో ఏ.పి.అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసుకుంటే రాష్ట్రప్రభుత్వోద్యోగులకు సత్వరమే పరిష్కారం లభిస్తుందనే భావనతో ఏర్పాటు చేసుకున్న ట్రిబ్యునల్ ఇప్పటివరకు కొనసాగుతూ వచ్చింది. రాష్ట్ర విభజన జరిగిన పరిస్థితులలో A.P.A.T లో పెండింగులో ఉన్న తెలంగాణ ప్రాంతానికి చెందిన రాష్ట్రప్రభుత్వోద్యోగుల కేసులను హైకోర్టుకు బదిలీ చేయాలని ప్రభుత్వం ఈ బిల్లును తీసుకొచ్చింది.

వాస్తవానికి హైకోర్టులో కూడా A.P.A.T కంటే సత్వరమే కేసులు పరిష్కారమయ్యే అవకాశం లేదు. స్టేట్ రీ ఆర్గనైజేషన్ యాక్టులో హైకోర్టు విభజన సత్వరమే చేపట్టాలని ఉన్నప్పటికీ, మన శాసనసభ కూడా తీర్మానం చేసి కేంద్రానికి నివేదించినప్పటికీ నేటికీ తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక హైకోర్టు ఏర్పాటు కాలేదు. గౌరవ పార్లమెంటు సభ్యులు, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం ఎప్పటికప్పుడు తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక హైకోర్టు సత్వరమే ఏర్పాటుచేయాలని పేర్కొంటున్నప్పటికీ ఇప్పటివరకు ఏర్పడలేదు. తెలంగాణ హైకోర్టు ఎప్పుడు ఏర్పడబోతుందనేది స్పష్టత రాలేదు. ఇటువంటి పరిస్థితులలో కేసులు ఇంకా ఎక్కువ పెండింగు అవుతాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌లో ఆంధ్ర, తెలంగాణ ప్రాంత ఉద్యోగుల కేసులు కలిసి ఉంటున్నాయి. హైకోర్టులో కూడా ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలకు చెందిన కేసులన్నీ కలిసే విచారణకు వస్తున్నాయి. కాబట్టి రాష్ట్రపునర్విభజన చట్టంలో పేర్కొనబడిన విధంగా కేంద్రంపై ఒత్తిడి పెట్టండి. ఈ మధ్య కాలంలో ప్రధాన మంత్రిగారితో సాన్నిహిత్యం కూడా పెరిగినట్లుగా కనబడు తున్నది. మన తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక హైకోర్టును ఏర్పాటు చేసుకోగలిగితే రాష్ట్రప్రభుత్వోద్యోగుల కేసుల పరిష్కారంతో బాటుగా ఈ ప్రాంతంలో ఉండే న్యాయవాదులకు, కక్షి దారులకు సత్వరమే పరిష్కారం లభిస్తున్నందున రాష్ట్ర హైకోర్టు

ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సత్వరమే ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ చింతల రాంచంద్రారెడ్డిః అధ్యక్షా, మన రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి మన యొక్క రాష్ట్రప్రభుత్వోద్యోగుల ట్రిబ్యునల్ కేసులన్నీ తెలంగాణ రాష్ట్రప్రభుత్వమే ఒక ట్రిబ్యునల్ ఏర్పాటు చేసుకొని పరిష్కరించాలనే ఆలోచనతో ప్రయత్నం చేసినా, సదరు కేసులను హైకోర్టుకు బదిలీ చేయడం గురించి ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం GSR-888–E ఆంధ్రప్రదేశ్ పరిపాలనా ట్రిబ్యునల్ సమక్షంలోని తెలంగాణ రాష్ట్రానికి బదిలీ చేయడాన్ని స్వాగతిస్తూ ముఖ్యంగా సభ్యులు జీవన్‌రెడ్డి గారు చెప్పినట్లుగా మన తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక హైకోర్టు వచ్చినప్పుడే సత్వరంగా చేసుకోవడానికి మన తెలంగాణ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసుకోవడానికి అవకాశముంటుంది కాబట్టి ఈ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి అవసరమైతే అఖిలపక్షాన్ని కూడా కేంద్రం వద్దకు తీసుకెళ్లి పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారితో కూడా మన ముఖ్య మంత్రిగారు మాట్లాడి గవర్నర్ గారి సమక్షంలో నిర్ణయం తీసుకోవాలి.

ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ప్రత్యేక హైకోర్టు ఉంటే బాగుంటుందనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. హైదరాబాదులో ఉన్నటువంటి హైకోర్టు మనకు చెందేటట్లు, మనది మనం వాదించుకునేటట్లు, మన అడ్వకేట్లు ఉండేటట్లు, మన జడ్జీలు ఉండేటట్లు మన గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రయత్నించాలని, ట్రిబ్యునల్ కేసులకు సంబంధించి ఇంతకు ముందు గౌరవ సభ్యులు మాట్లాడినట్లుగా ఉద్యోగుల కేసులు హైకోర్టుకు బదిలీచేస్తే వ్యయప్రయాలకు గురయ్యే అవకాశమున్నందున వెంటనే తెలంగాణ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావు:– అధ్యక్షా, పెద్దలు చెప్పినట్లుగా హైకోర్టు విభజన కోసం రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారు, పార్లమెంటు సభ్యులు కేంద్రం మీద ఒత్తిడి తీసుకురావలసిన దానికంటే కూడా ఎక్కువగానే ఒత్తిడి తీసుకొస్తున్నాం. ముఖ్యమంత్రి గారికి, ప్రధానమంత్రి గారితో సాన్నిహిత్యం పెరిగిందని జీవన్ రెడ్డి గారు చెప్పినట్లుగా రాష్ట్రం కోసం, రాష్ట్ర ప్రజల ఉన్నతి కోసమే సాన్నిహిత్యం ఉంటుంది తప్ప రాజకీయ సాన్నిహిత్యం ఈ ప్రభుత్వానికిగానీ, పార్టీకి గానీ అవసరం లేదు. నిన్న రాత్రి ప్రెసిడెంట్ గారి సమక్షంలో కూడా ఇదే సమస్యను మన ముఖ్యమంత్రిగారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారితో ప్రస్తావించారు.

**12.40 మ.** అయినా సరే ఏ పద్ధతిలో చేసుకోవాలి, ఏ రకంగా ఈ రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలనే ఆలోచనతోనే ముఖ్యమంత్రి గారు, తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోంది. ఆ ప్రయత్నం సఫలీకృతమౌతుందని కూడా ఆశిస్తున్నాను. విభజన అయితే కొంత మేరకు కేసుల సంఖ్య తగ్గే అవకాశం ఉంటుంది. గౌరవ సభ్యులు వెంకట వీరయ్య గారు చెప్పినట్లుగా, హైకోర్టు ఒప్పుకున్న తరువాతనే ఉద్యోగుల విభజన చేయడం జరుగుతుంది. చాలా రాష్ట్రాల్లో ట్రిబ్యునల్స్ లేవనే విషయాన్నీ గమనించాలని సభ్యులను కోరుతూ, ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

MADAM DEPUTY SPEAKER: The question is:

"That the Telangana (Transfer of Pending Cases of State of Telangana from The A.P. Administrative Tribunal to HighCourt of Judicature at Hyderabad) Bill, 2016 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES**

MADAM DEPUTY SPEAKER: The question is:

"That Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Title were added to the Bill.

SRI THUMMALA NAGESWAR RAO: Madam, I beg to move:

"That the Telangana (Transfer of Pending Cases of State of Telangana from the A.P. Administrative Tribunal to HighCourt of Judicature at Hyderabad) Bill, 2016 be passed."

MADAM DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Telangana (Transfer of Pending Cases of State of Telangana from the A.P. Administrative Tribunal to High Court of Judicature at Hyderabad) Bill, 2016 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## హైదరాబాదు మహానగర పురపాలక సంస్థ (రెండవ సవరణ) బిల్లు, 2016

### (ఎల్.ఎ.బిల్లు నెం.28/2016) (ఆమోదించబడినది)

SRI K. TARAKA RAMA RAO: Madam, I beg to move:

"That the Greater Hyderabad Municipal Corporation (Second Amendment) Bill, 2016 be taken into consideration."

MADAM DEPUTY SPEAKER: Motion moved. Please explain the salient features of the Bill.

శ్రీ కె. తారక రామా రావు: అధ్యక్షా, హైదరాబాద్ మహానగరంలో అనధికారికంగా చేపట్టిన భవన నిర్మాణాల వల్ల ఈ మధ్య కాలంలో తరుచుగా ప్రమాదాలు జరుగుతున్న విషయం అందరి దృష్టికి వచ్చింది. ప్రభుత్వం కూడా ఈ విషయంలో ముఖ్యమైన సంస్కరణను తీసుకువచ్చి జరుగుతున్న అనధికార నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని, ఒక బిల్డింగ్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేస్తూ ఈ బిల్లును తీసుకువచ్చాము. హైదరాబాద్ నగరంలో అనధికారికంగా నిర్మాణం జరుగుతున్నప్పుడు జి.హెచ్.ఎమ్.సి. నుంచి నోటీసులిచ్చిన వెంటనే అవతల పార్టీ న్యాయస్థానానికి వెళ్లి ఇన్‌జెంక్షన్ ఆర్డర్‌ను లేదా స్టే తెచ్చుకోవడం జరుగుతోంది. కొన్ని సందర్భాల్లో స్టే ఉన్నా కూడా నిర్మాణాలను పూర్తి చేసి, క్రయవిక్రయాలు చేసి కొన్నవారికి మరియు అమ్మిన వారికి ఇబ్బందులుండే పరిస్థితి ఉంటోంది. హైదరాబాద్ ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చెందాల్సిన దృష్ట్యా అత్యున్నత న్యాయస్థానమైన హైకోర్టు కూడా ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయమని ఇచ్చిన సూచనకు అనుగుణంగా ఈ ట్రిబ్యునల్ ఏర్పాటును ప్రతిపాదిస్తున్నాము. ఈ బిల్లుకు అన్ని పక్షాలు కూడా ఆమోదం తెలుపుతాయని ఆశా భావం వ్యక్తం చేస్తున్నాను.

డా. కె. లక్ష్మణ్: అధ్యక్షా, గౌరవ మంత్రి గారు బిల్లు యొక్క ప్రధాన ఉద్దేశాలను తెలియజేశారు. అనధికార బిల్డింగులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలి. అక్రమ కట్టడాలను నిరోధించడానికి కార్పొరేషన్ ప్రయత్నం చేస్తుంటే ఆ నోటీసులు తీసుకొని హైకోర్టుకు వెళ్ళి స్టేలు ఇతరత్రా తీసుకు వస్తున్నారు. తద్వారా అనధికారికంగా కట్టడాలు కొనసాగుతున్నాయి. ఈ రకంగా అస్తవ్యస్తంగా ఉండటం వల్ల ఇటీవల సంభవించిన పరిణామాల వల్ల ప్రధానంగా ఈ ట్రిబ్యునల్‌ని ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం జరిగిందని మంత్రి గారు చెప్పారు.

హైదరాబాద్‌ను ప్రణాళిక బద్ధంగా డెవలప్ చేయాలను కుంటున్నప్పుడు మనం చేసే ప్రణాళికలు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చేసేదానికి ముందస్తుగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవాలి. నిర్మాణాలు చేయడానికి చేపట్టాల్సిన నిబంధనలను సరళీకృతం చేసి, సామాన్యుడు సైతం అనుమతి పొందడానికి తగు వాతావరణం, తగు నిబంధనలు ఉండాలి. సాధారణంగా ఏ పౌరుడు కూడా అక్రమంగా నిర్మాణాలు చేపట్టాలనుకోవడం లేదు. అనుమతులు పొందడంలో ఉన్న ఇబ్బందులు, అక్కడ చోటు చేసుకునే అక్రమాలు, అవినీతి నెపంతో చిన్న పాటి ఇల్లు కట్టుకోవడానికి కూడా అనేక పర్యాయాలు కార్యాలయాల చుట్టు తిరిగితే గాని అనుమతులు రాని విషయం మనకు కనబడుతోంది.

ఖచ్చితంగా నిర్ణీత కాలవ్యవధిలో అనుమతులు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. నగరంలోని రోడ్ల పరిస్థితి కూడా బిల్డింగ్ అనుమతుల నిరాకరణకు ఒక కారణంగా ఉంటోంది. 20, 30 ఫీట్ల బైలైన్స్, రోడ్లున్నందున అనుమతులు లేవనే సరికి కొంత మంది దానిని అతిక్రమించి ఎక్కువ ఫ్లోర్‌లు కట్టేదానికి ప్రయత్నిస్తున్నారు. అక్కడ ఉన్న టౌన్ ప్లానింగ్ ప్రమేయం లేకుండా ఆవిధంగా అక్రమ కట్టడాలు జరగడానికి ఏమాత్రం ఆస్కారం లేదు. మీరు రూపొందించే ట్రిబ్యునల్‌లో, ఏ లైన్, బై లైన్ అయినా 30-40 ఫీట్ల రోడ్లు ఉండేలా ఒకమాస్టర్ ప్లాన్‌ని తీసుకురావాలి. హైదరాబాద్‌లోని ఓల్డ్‌సిటి, సికింద్రాబాద్‌లోని జనరల్ బజార్, చాలా ప్రాంతాల్లో ఇరుకైన 20 ఫీట్ల రోడ్లు మాత్రమే ఉండటం వల్ల సహజంగా ఎక్కువ ఫ్లోర్‌లను వేసుకోవడానికి నిబంధనల అనుమతి ఉండదు. 30 ఫీట్ల రోడ్డుంటే కానీ ఆ విధంగా అదనపు ఫ్లోర్‌లను కట్టుకోవడానికి అనుమతి ఉండదు. కాబట్టి ఆ విధంగా ఒక ప్రణాళికను రూపొందిస్తే బాగుంటుందని సూచిస్తున్నాను. అన్ని అక్రమ కట్టడాల నివారణకు ట్రిబ్యునలే పరిష్కారం కాదని మనవి. Unless and until you make the Town Planning Officer equally responsible for the unauthorized constructions it is not possible to control such unauthorized constructions. అక్రమ నిర్మాణాలేవి సాధ్యం కావు. టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ విధులేమనగా, వారికి ఇచ్చినటువంటి ఏరియాలో ఏ కట్టడాలు జరుగుతున్నాయి, అక్రమంగా కట్టేవాటిని ప్రారంభ దశలో ఆపకపోతే వెంటనే ఒక దశలో నోటీసులివ్వడం, ఆ తరువాత వారే సిఫార్సులు చేయడం, కోర్టు నుంచి ఉత్తర్వులు తీసుకురావడం జరుగుతుంది. ట్రిబ్యునల్ ఏర్పాటులో స్పష్టత తీసుకురావాల్సిన అవసరం ఉంది.

ప్రణాళిక విషయంలో, కట్టడాలకు దోహద పడే వ్యక్తులతో బాటు టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్‌ని కూడా రెస్పాన్సిబుల్ చేస్తే గానీ ఈ చట్టం

సక్రమంగా అమలు కాదనేది నా ఆలోచన. హిమాయత్ సాగర్, మేడిపల్లి, గండిపేట, బాలాపూర్ మొదలైన ప్రాంతాల్లోని చెరువులను ఆక్రమించుకొని చేస్తున్న కట్టడాలను నిరోధించడానికి ఉన్న జీ.ఓ.నెం.111ని కూడా ఏమాత్రం డైల్యూట్ కాకుండా, ఎటువంటి రిలాక్సేషన్స్ లేకుండా దానిని ఖచ్చితంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. మంత్రి గారు చక్కటి టి.ఎస్.ఐ.పాస్. విధానాన్ని తీసుకు వచ్చారు. It is a welcome sign. టి.ఎస్.ఐ.పాస్.లో సింగిల్ విండో విధానం ద్వారా సులభంగా అనుమతులు పొందడానికి వీలు కలిపించిన విధంగానే జి.హెచ్.ఎమ్.సి.లో కూడా అలాంటి విధానాన్నెందుకు తీసుకురాకూడదు. 200 నుంచి 300 చదరపు గజాల్లో ఇల్లు కట్టుకోవడానికి ప్రయత్నించే వ్యక్తి హెచ్.ఎమ్.డి.ఎ., రెవెన్యూ, జి.హెచ్.ఎమ్.సి. ఇంతమంది చుట్టు తిరగడానికి కన్నా ఒక సింగిల్ విండో విధానాన్ని ఏర్పాటు చేసి 15 రోజుల్లో మీకు అనుమతి వస్తుందని, ఆ విధంగా రాకపోతే ఆ తరువాత మీరు కట్టుకోవచ్చునే నిబంధనలను, నియమాలను పెట్టినట్లైతే సామాన్యులకు ఉపయోగపడుతుంది. 500 యార్డ్స్‌కన్నా తక్కువ ఉన్న స్థలాలకు 15 రోజుల్లో పర్మిషన్ ఇవ్వకపోతే ఇచ్చినట్లుగా భావించవచ్చునే విషయంలో మీరు ఫ్రేమ్ వర్క్ చేయండి.

**12.50 మ.** కాని ఈ అనుమతులు ఇవ్వడంలో జాప్యం వల్లనే మధ్య తరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని రెండు మూడు సూచనలు చేస్తున్నాను. ట్రిబ్యునల్‌లో ఛైర్మన్‌తోబాటు 8 మంది సభ్యులుంటారని చెప్పారు. ఒక రిటైర్డ్ డిస్ట్రిక్ట్ లెవెల్ జడ్జ్ హోదాలో ఉన్న వ్యక్తి ఛైర్మన్‌గా ఉంటారు. అందులో సభ్యులు కూడా సాంకేతిక పరిజ్ఞానం గల వ్యక్తులు లేదా గతంలో పట్టణాల్లో, నగరాల్లో, పాలక సంస్థల్లో పని చేసి అనుభవం గడించిన టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లు గాని అంటే రాజకీయాలకు అతీతంగా ఉన్న సభ్యులను అందులో నియమించినట్లైతే న్యాయం జరగడానికి ఆస్కారం ఉంటుంది. క్లాజ్ 8లో 452 క్రింద ట్రిబ్యునల్‌దే తుది తీర్పు అని మీరు చెప్పిన దానికి కమీషనర్‌చే చేయబడిన ఉత్తర్వు మరియు అట్టి ఉత్తర్వుకు లోబడి చేయబడిన అప్పీలుపై పురపాలక భవన ట్రిబ్యునల్‌చే చేయబడిన ప్రతి ఉత్తర్వు కూడా తుది అయినదిగా మరియు నిర్మాణదాయకమైనదిగా ఉండబడును. Further there is no scope for approaching Court of Law అను అర్థం ఇక్కడ వస్తుంది కాబట్టి, ఎంతవరకు శ్రేయస్కరమనే విషయమై ఒకసారి ఆలోచించండి. అంతే కాకుండా 461లో కమీషనరుచే చేయబడిన ఉత్తర్వుకు వ్యథితుడై ఏదైన వ్యక్తి ఉత్తర్వు యొక్క తేది నుండి 7రోజుల లోపుగా ఉత్తర్వుపై నియమించబడిన పురపాలక ట్రిబ్యునల్‌కు అప్పీల్ చేయబడును. ఉత్తర్వు జారీ చేసిన తేదీ అనడానికి బదులు ఉత్తర్వు అందిన తేదీని పరిగణనలోకి తీసుకుని 15 రోజుల సమయం ఇచ్చినట్లైతే సఫిషియంట్‌గా యాంపిల్ స్కోప్ ఉంటుంది. లేకపోతే వన్‌సైడ్ ఆర్గ్యుమెంట్ వింటే బాగుండదు. ఈ రెండు విషయాలు దృష్టిలో పెట్టుకుని చిన్న సవరణ చేస్తే బాగుంటుందని కోరుతున్నాను. అండర్ సెక్షన్ 452, క్లాజ్-5 క్రింద ఎవరైతే అగ్రీవ్డ్ పర్సన్ ఉన్నారో అతన్ని కమీషనర్ యొక్క ఆర్డరు పెట్టుకుని అండర్ సబ్ సెక్షన్ 3 ప్రకారం 15 రోజుల సమయమని అన్నారు. దానికి 30 రోజుల సమయం ఇస్తే బాగుంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను. ట్రిబ్యునల్ ఏర్పాటును సహజంగా మేము స్వాగతిస్తాము. అక్రమ కట్టడాలను నివారించి హైదరాబాదును, హైదరాబాదు బ్రాండ్ ఇమేజ్‌ను కూడా కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. కాబట్టి, ప్రణాళికాబద్ధంగా హైదరాబాదును కాపాడుకోవాలంటే అక్రమ కట్టడాలకు ట్రిబ్యునల్ మాత్రమే పరిష్కారం కాకుండా అందులో బాధ్యులైన వారిని ముఖ్యంగా హైదరాబాదు టౌన్‌ప్లానింగ్‌లో ఇన్‌సఫిషియంట్ స్టాఫ్ 60 శాతానికి పైబడి ఉంది. ఆ ఖాళీలను భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకుంటే దీనిని అరికట్టడానికి దోహదపడుతుందని భావిస్తూ, ఈ చిన్నపాటి సవరణలతో బిల్లును ప్రవేశ పెడితే మా వైపు నుండి కూడా తప్పకుండా సమర్థిస్తామని మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ ఎస్.ఎ. సంపత్ కుమార్ :- (అలంపూర్) అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ప్రవేశ పెట్టిన బిల్లును కాంగ్రెస్ పార్టీ పక్షాన కొన్ని సూచనలతో అంగీకరిస్తున్నాము. చట్ట సవరణ చేస్తూ, ట్రిబ్యునల్ అపాయింట్ చేయడం, దానితోబాటు 200 శాతం నుండి 600 శాతం వరకు కఠోరమైన జరిమానాలు విధించవచ్చని మనమే అంటున్నాము. దానికి ఎల్.ఆర్.ఎస్. మరియు బి.ఆర్.ఎస్. ద్వారా అవకాశమిస్తున్న వాటికి ముందుగా ఇంటిమేట్ చేసి కొద్దిగా టైం ఇచ్చి రెక్టిఫై చేసుకునే అవకాశం ఇచ్చిన తరువాత కఠోరమైన నిర్ణయాలు తీసుకోవాల్సిందిగా లేక దీనిని ఇంప్లిమెంట్ చేయాల్సిందిగా కోరుతున్నాను. నేను ఒక చిన్న ఫంక్షన్‌లో ఉన్నప్పుడు మా నియోజక వర్గానికి చెందిన లేబర్ కాజాగుడాలో జరిగిన రీసెంట్ ఇన్సిడెంట్‌లో కూడా ఉన్నారని సమాచారం వస్తే, నేను వెంటనే అక్కడికి వెళ్లాను. అక్కడ డిప్యూటి సి.ఎమ్. గారు, హోం మంత్రి గారు ఉన్నారు. ఆ సంఘటన చూస్తే హృదయ విదారకమైన పరిస్థితి కనిపించింది. అటువంటి సంఘటనలు మరల పునరావృతం కాకూడదంటే ఇటువంటి మార్పులు తీసుకువచ్చి పకడ్బందీగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. ఆ అవసరాన్ని

గుర్తించి ఈ బిల్లును తీసుకువచ్చినందుకు ప్రభుత్వాన్ని, గౌరవ మంత్రి గారిని అభినందిస్తున్నాను. దేశంలోనే కాకుండా యావత్ ప్రపంచంలోనే హైదరాబాదు నిరంతర ప్రక్రియగా విస్తరిస్తోంది. ఉన్నటువంటి మ్యాన్ పవర్‌లో ఏరియాకు ఉన్న టౌన్ ప్లానింగ్ గాని, టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్లు గాని, ఆ చిన్న చిన్న గల్లీల్లో పోయి ఎవరు ఎందుకు ఇళ్లు కడుతున్నారు, పర్మిషన్ ఉందా లేదా, రూల్స్ వయొలేట్ చేస్తున్నాడా, లీగలా, ఇల్లీగలా, అనాథరైజ్డా అని చూడడానికి కొంత మ్యాన్ పవర్ కూడా లేదు. విస్తారమైన హైదరాబాదును పర్యవేక్షించడానికి మ్యాన్ పవర్ ఉందా లేదా అనే విషయాన్ని చూసుకోవాల్సిన అవసరం ఉంది. Any how, on behalf of Congress Party we are appreciating and supporting the Bill. పెద్దలు లక్ష్మణ్ గారు చెప్పారు. I may be rectified. If I am wrong. The Tribunal is only quasi-judicial authority anywhere if you get an order from a Tribunal you can approach judiciary. కనుక ఆ వెసులుబాటు ఉందో లేదో ఏదో ఒక దగ్గర, ఎక్కడో ఒక దగ్గర by pressure or any influence ఆ ట్రిబ్యునల్‌లో న్యాయంగా కట్టిన వారికి అన్యాయం జరిగితే మళ్లీ పై స్థాయికి అప్రోచ్ కావడానికి అవకాశం ఉండాలి. ట్రిబ్యునల్ అంటే అంతేనేమో మంత్రి గారు క్లారిఫై చేసి చెప్పాలి.

జి.హెచ్.ఎమ్.సి.లో పర్మిషన్ కోసం వెళితే పర్మిషన్ ఇవ్వాల్సిన వంద ఫైల్స్ పెండింగ్ ఉంటే ఆ వంద ఫైల్స్‌ను క్లియర్ చేసి పంపించేంత మ్యాన్ పవర్ లేదు. ఫైల్స్ చాలా పెండింగ్‌లో ఉన్నాయి. ఎంత ఫాస్ట్‌గా చేస్తే అంత క్లారిటీ వస్తుంది కనుక విస్తరణకు తగినంత మ్యాన్ పవర్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇన్‌స్పెక్షన్, రీ-ఎన్‌ఫోర్స్‌మెంట్ ఉంటే తప్ప ఈ బిల్లుగాని, చట్టంగాని సమర్థవంతంగా ముందుకు పోదు కనుక ఆ రకమైన మార్పు, చేర్పులను చేయాల్సిందిగా గౌరవ మంత్రి గారికి సూచిస్తూ ఈ బిల్లుకు మద్దతు పలుకుతున్నాము.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ :- అధ్యక్షా, మున్సిపల్ కార్పొరేషన్లలో ఈ బిల్లు తీసుకురావడం గొప్ప సంస్కరణగా భావిస్తున్నాము. ఎన్నో సంవత్సరాల నుండి టౌన్ ప్లాన్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ఉంది. కాని, అనాథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్స్ చేసే బిల్డర్‌ల వల్లనో లేక రకరకాల కారణాల వలన ఈ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయడానికి ధైర్యం చేయలేకపోయారు. ఈనాడు గౌరవ మున్సిపల్ మంత్రి గారు అనేక రకాలుగా సంస్కరణలు తీసుకురావడం, రాబోయే రోజుల్లో ఎక్కువ జనాభా నివసించే పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు వాతావరణం, వెంటిలేషన్ విషయాల్లో స్వేచ్ఛగా భరోసా ఖచ్చితంగా ఉంటుంది. దీనిని కంట్రోల్ చేయడానికి టౌన్ ప్లానింగ్ స్టాఫ్ మాత్రమే ఉంటే సరిపోదు. రూల్స్, రెగ్యులేషన్లు ఉన్నాయి. అనేక రకాలుగా చట్టాలు ఉన్నాయి. పాత కన్‌స్ట్రక్షలన్నీ రెగ్యులరైజ్ చేసుకోడానికి 2007 సంవత్సరంలో బి.ఆర్.ఎస్.ఆర్. స్కీము వచ్చింది. తరువాత బి.పి.యస్. పెడితే లక్షకు పైగా దరఖాస్తులు హైదరాబాదులో మాత్రమే వచ్చాయి. నాలుగైదు సంవత్సరాల్లో లక్ష వరకు దరఖాస్తులు వచ్చాయంటే ఎన్ని చట్టాలు ఉన్నా ఎన్ని యాక్షన్లు తీసుకుంటున్నా ఇన్ని ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్లు వస్తున్నాయంటే అందుకు గల కారణాలు కూడా చూడాలి. 50 సంవత్సరాల క్రితం ఉన్న చెరువులు, కుంటలు, నాలాలు ఎక్కడా లేవు. పార్కింగ్ ప్లేస్‌లో కూడా ఇళ్లు నిర్మిస్తారు. స్థలాలు కొనుక్కోలేని వాళ్లు, బీదవాళ్లు తెలిసో, తెలియకో చిన్న చిన్న ప్లాట్లు కొనుక్కుని 5ఫ్లోర్లు వేసుకోవడం చేస్తున్నారు.

**1.00 మ.** అధ్యక్షా, ఇన్ని చట్టాలు ఉన్నా, యాక్షన్ తీసుకోమని చెప్పినా కూడా ఇన్ని అక్రమ నిర్మాణాలు వస్తున్నాయంటే, వీటికి కారణాలను కూడా గమనించాలని కోరుతున్నాను. 50 సంవత్సరాల క్రితం ఉన్న చెరువులు, నాలాలు, కుంటలు నేడు ఎక్కడా లేవు. పార్కింగ్ స్థలాల్లో కూడా ఇళ్లు నిర్మించుకుంటున్నారు. పెద్ద అపార్ట్‌మెంట్లను కొనే సామర్థ్యం లేనివారు, చిన్న ప్లాటు కొని, అందులో 5ఫ్లోర్లు నిర్మించుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. అదే విధంగా కొంతమంది బిల్డర్లు చిన్న ప్లాట్లను రెసిడెన్షియల్ పర్పస్‌గా తీసుకోవడం, సెల్లార్లలో, పార్కింగ్ స్థలాల్లో కూడా చిన్న షాపులను పెట్టుకోవడం వంటివి జరుగుతున్నాయి. ప్రతి కన్‌స్ట్రక్షన్ వెనుక టౌన్ ప్లానింగ్ అధికారితోపాటు, ఏదో ఒక పార్టీకి చెందిన రాజకీయ నాయుకుడి ప్రమేయం ఉంటుంది. ఇటువంటి వాటిని నియంత్రించడానికి ఇటువంటి ట్రిబ్యునల్స్‌ని ఏర్పాటు చేస్తే తప్ప నియంత్రణలోకి రావని తెలియజేస్తున్నాను. కొద్దిమంది కొన్ని విషయాలపై లోయర్ కోర్టుకి వెళతారు, తరువాత స్టే ఆర్డర్ వస్తుంది, తరువాత ఆ బిల్డింగ్ స్టాటస్‌లో ఉందా, స్టేలో ఉందా అనే విషయాలను పర్యవేక్షణ చేయడానికి అవకాశం ఉండదు. స్టే వెకేట్ చేయడానికి ఉన్న సిబ్బందితో అవకాశం ఉండదు. కోర్టులో అనేక రకాలైన కేసులు ఉంటాయి, టౌన్‌ప్లానింగ్ విషయాలపైనే దృష్టి పెట్టడానికి అవకాశం ఉండదని తెలియజేస్తున్నాను. కోర్టులో కేసు బెంచ్‌పైకి రావాలంటే, ఒక సంవత్సరం సమయం పడుతుంది. అంతలోపు బిల్డింగ్ నిర్మాణం పూర్తై, సున్నాలు, ట్యాక్సులు కట్టుంటారు. అటువంటి నిర్మాణాలను కూలకొట్టలేని పరిస్థితులు నేడు ఉన్నాయని తెలియజేస్తున్నాను. కనుక ఇటువంటి అన్ ఆథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్స్‌ని కంట్రోల్ చేయాలంటే, ఈ

చట్టం ద్వారానే అవకాశం ఉంది. ఇందులో ప్రత్యేకమైన నిపుణులు ఉన్నందున, కేసులను తొందరగా పరిష్కరించడానికి వీలుందని తెలియజేస్తున్నాను. ట్రిబ్యునల్‌లో మొదటి దశలోనే యాక్షన్ తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. మున్సిపల్ కార్పొరేషన్లకే ఈ విషయాలు పరిమితం చేయకుండా, భవిష్యత్తులో అన్ని మున్సిపల్ కార్పొరేషన్లలో, అన్ని మున్సిపాలిటీల్లో, అన్ని అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్‌లో ఈ విధానాన్ని ఏర్పాటు చేసినట్లైతే, అన్నిటినీ నియంత్రించడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. అన్ ఆథరైజ్డ్ లే అవుట్స్‌ను రెగ్యులరైజ్ చేయడం, బిల్డింగులను రెగ్యులరైజేషన్ చేయడం మూలానా భవిష్యత్తులో ఈ స్కీమ్ వస్తుందన్న ఆశతో ప్రజలు పూర్తిగా అలవాటు పడతారని తెలియజేస్తున్నాను. కనుక దీనిని చట్టం చేయడానికి చాలా మంది భయపడ్డారు. మొదటి దశలోనే ఈ బిల్లును రాకుండా అణచివేసిన పరిస్థితులను, నేను మున్సిపల్ కమీషనర్‌గా పని చేసిన సమయంలో చూశానని తెలియజేస్తున్నాను. ఇటువంటి అక్రమ నిర్మాణాల్లో ఎవరు జోక్యం కలుగ జేసుకున్నా, ఖచ్చితంగా జోక్యం కలిగించుకున్న వారిని కోర్టు పరిధిలో శిక్షించే విధంగా, ఈ ట్రిబ్యునల్‌కి ప్రత్యేకమైన అధికారాలు కల్పించాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. ఇందులో రిటైర్డ్ టౌన్ ప్లానింగ్ డైరెక్టర్‌ని కాని, అనుభవమున్న ప్రొఫెసర్లని కాని, రిటైర్డ్ మున్సిపల్ కమీషనర్లని భాగస్వాములను చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. మున్సిపాలిటీలకు ఒక మహర్దశ మొదలవడం జరిగిందని, అదే విధంగా అన్ని అక్రమ కట్టడాల నిర్మాణాలను నియంత్రించడానికి, గొప్ప సాహసోపేత నిర్ణయం తీసుకున్న మంత్రి గారిని మనస్ఫూర్తిగా సమర్థిస్తూ ఈ బిల్లును బలపరుస్తున్నానని తెలియజేస్తున్నాను.

శ్రీ టి. రామ్మోహన్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ హైకోర్టు 19 మే, 2016నాడు ఒక రిట్ పిటీషన్‌ను పరిష్కరిస్తూ, పట్టణ ప్రణాళిక ట్రిబ్యునల్‌ని ఏర్పాటు చేయాలని తెలపడం జరిగింది. మొన్న నానక్‌రామ్‌గూడలో ఒక బిల్డింగు పడిపోయి 7 నుంచి 8మంది చనిపోయారు. నేను, డిప్యూటీ సి.ఎమ్. అలీగారు, హోంమంత్రిగారు, సంపత్ కుమార్ గారు, రాత్రంతా ఆ ప్రదేశంలో 3గంటల వ్యవధి వరకు అక్కడే ఉన్నామని తెలియజేస్తున్నాను. గతంలో కూడా ఇటువంటి సంఘటనలు జరిగాయి, కాని హైకోర్టు చెప్పేవరకు ఇటువంటి ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయకపోవడం బాధాకరమైన విషయమని తెలియజేస్తున్నాను. ఈ ట్రిబ్యునల్‌ని మా పార్టీ తరఫున సమర్థిస్తూ, కొన్ని సవరణలు, కొంత సమాచారం అందిస్తున్నాను, వాటిని ప్రభుత్వం ఇబ్బందికరంగా భావించకుండా, పాటించే విధంగా చూడాలని కోరుతున్నాను. గతంలో ప్రతిపాదించి, సమర్థించిన బిల్లును ఇప్పటి వరకు అమలు చేయడం లేదని తెలియజేస్తున్నాను. Debt Recovery Tribunalలో రిటైర్డ్ హైకోర్టు జడ్జిని నియమించాలని ఉన్నప్పటికీ, ఆ విధంగా హైకోర్టు రిటైర్డ్ జడ్జిని నియమించని మూలంగా, రైతులు వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలియజేస్తున్నాను. కనుక ఈ చట్టం యాక్టైన వెంటనే అమలు జరిగే విధంగా చూడాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

جناب احمد بن عبداللہ بلعلہ (Janab Ahmed Bin Abdullah Balala): میڈم ڈپٹی اسپیکر! GHMC علاقہ میں Tribunal قائم کرنے کا جو بل حکومت کی جانب سے پیش کیا گیا، آج اس Tribunal کے تحت نہ صرف illegal constructions بلکہ اس کے اندر سب چیزیں برابر ہونے کے باوجود جو چھوٹے رہائشی مکانات لوگ بنا رہے ہیں، 200,300,400 گز پر اس کے اوپر بلدی عہدیداروں کی جانب سے تمام چیزیں ہونے کے باوجود ستایا جا رہا ہے، بلدی عہدیدار اور Town Planning Officer denies to give the permission, تو Tribunal کو جا سکتا and Tribunal can immediately give the permission, یہ چیز بھی اس میں ہونا چاہئے۔ illegal constructions اور دوسری چیزیں ہو رہے ہیں اگر آج Town Planning کی بات ہے، کہیں اگر کوئی deviation کرتا ہے یا illegal construction کرتا ہے تو Town Planning والوں کے کان پر جوں نہیں رینگتی، تب رینگتی ہے جب اس کے خلاف کوئی شکایت کرتا ہے۔ شکایت ملنے پر Town Planning Officer جا کر illegal construction کرنے والے کو بولتا ہے کہ یہ شکایت ہے آپ پولیس بھیجئے یا چاہئے اور کورٹ سے اسٹے لا لیجئے۔ This will be advised by the Town Planning Officer, یہ سسٹم چل رہا ہے تو میں آپ سے کہوں گا کہ becuase of the Town Planning Officers, illegal constructions are in progress. ان کا جو Town Planning system ہے وہ لوگ بھی زیادہ ذمہ دار ہیں جس کی وجہ سے illegal constructions ہو رہے ہیں۔ عوام کا ہر فرد چاہتا ہے کہ اس کا گھر permission کے ساتھ بنے لیکن permission کے لئے جب وہ اپلائی کرتا ہے تو اس کو مختلف طریقوں سے ستایا جاتا ہے تو ہماری آپ سے یہ گزارش ہے کہ اس Tribunal کے تحت اگر کوئی Town Planning کا عہدیدار تمام چیزیں ہونے کے بعد permission کے لئے deny کرتا ہے تو اس کو بھی اس کے اندر accountable بنایا جائے۔ اور ساتھ ہی ساتھ ہم یہ بھی کہیں گے کہ road widening کے بعد بھی issues pending ہیں ان کو ایک time frame کے تحت اس Tribunal کے ذریعہ حل کیجئے۔ آج پرانے شہر میں 10-15 سال سے ایک ایک اسٹے پر ایک ایک property رکی ہوئی ہے۔ 80-90% area اور 10% demolition کرتا ہے کیا ہے پورے لا کورٹ کا اسٹے ہے۔ GHMC نے vacate نہیں کروایا اسٹے رہا ہے تو اس Tribunal کے تحت ان تمام چیزوں کو دیکھیں نہ صرف اس سے غیر قانونی تعمیرات کو روکا جائے بلکہ جو لوگ تعمیرات کے permission کے لئے اپلائی کریں، یہ اس کے لئے بھی ہو اور جہاں پر بھی illegal constructions ہو رہے ہیں تو اس کے خلاف اگر Town Planning کی حمایت پر اگر illegal construction ہو رہا ہے تو ان آفیسرس کو بھی اس میں ذمہ دار بنایا جائے۔ نہ صرف Tribunal قائم کریں بلکہ پورے اسٹاف کے ساتھ Tribunal کو طاقتور کریں، جیسے کہ ہمارے وقف بورڈ کے Tribunal کی طرح جس کے اندر کوئی اسٹاف نہیں ہے۔ میں حکومت سے گزارش کرتا ہوں کہ وقف بورڈ کے Tribunal کو طاقت بخشیں اور اس میں تقررات کریں۔ Tribunal قائم کرنا اچھا اقدام ہے، اس میں مکمل عمل آوری لانے کی بھی ضرورت ہے۔ شکریہ۔

1.10 మ. శ్రీ ఆర్.కృష్ణయ్య: అధ్యక్షా, అక్రమ కట్టడాల నిరోధానికి ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయడం మంచి పరిణామం. దీని మూలంగా మున్సిపాలిటీలో అవినీతి తగ్గే అవకాశం ఉంటుంది. ఇప్పటికే టౌన్‌ప్లానింగ్ పట్ల, మున్సిపాలిటి పట్ల ప్రజల్లో చాలా ఆందోళన ఉన్నది. అనుమానాలు కూడా ఉన్నాయి. బిల్డింగ్ నిర్మాణం అనుమతుల విషయంలో అనేక అక్రమాలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఉదాహరణకు ఇటీవలే జరిగిన నానక్‌నగర్ ప్రమాదము. అయితే ఈ ట్రిబ్యునల్ కాంపొజిషన్ పర్ఫెక్ట్‌గా ఉండాలి. జుడీషియల్ మెంబర్స్‌ను ఎక్కువ మందిని పెట్టి టెక్నికల్ పర్సన్స్‌ను ఒకరిద్దరిని పెడితే బాగుంటుంది. హైకోర్టు రిటైర్డ్ జడ్జీ స్థాయి వ్యక్తిని నియమించినట్లయితే ట్రిబ్యునల్ యొక్క స్థాయి బాగుంటుంది. మున్సిపల్ మంత్రిగారు చాలా సంస్కరణలు తీసుకొస్తున్నారు. రోడ్ల, విషయంలో, బిల్డింగ్ హైట్, స్థలం విషయంలో కాలం చెల్లినటువంటి వాటికి ఇప్పటికీ పర్మిషన్లు ఉన్నాయి. వీటి విషయంలో అనేకసార్లు గ్రూప్‌గా చర్చలు జరిపి కొన్ని సంస్కరణలు తీసుకొని రావాలి. పేదవర్గాలకు 100గజాల లోపు ఉన్నటువంటి వాళ్లకు కొన్ని మినహాయింపులు ఇచ్చినట్లయితే బాగుంటుంది. ఈ ట్రిబ్యునల్ అమెండ్‌మెంట్ బిల్లు ఏదైతే పెడుతున్నారో అందులో దీన్ని జోడిస్తే మరింత ఉపయోగకరంగా ఉంటుంది. టౌన్‌ప్లానింగ్‌లో, మున్సిపాలిటీల్లో సిబ్బంది లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ లోటుపాట్లు జరగడానికి ఇది కూడా ఒక కారణమే. టౌన్‌ప్లానింగ్, మున్సిపాలిటీల్లో మొత్తం స్టాఫ్‌ను యుద్ధప్రాతిపదికగా మీరు రిక్రూట్ చేస్తే బాగుంటుంది.

శ్రీ జి.కిషన్ రెడ్డి:- అధ్యక్షా, జి.హెచ్.ఎం.సి. పరిధిలో ఉన్న మున్సిపాలిటీలలో భూముల విలువ చాలా పెరిగిపోయింది. పేదవాళ్లు, మధ్యతరగతి కుటుంబాల వాళ్లు ఇళ్లుకొనుక్కోవాలన్నా, కట్టుకోవాలన్నా చాలా ఇబ్బందికర పరిస్థితిలో ఉన్నారు. ఉన్నంతలో 50 నుంచి 100 గజాల వరకు స్థలాన్ని కొనడం, లేకపోతే తండ్రుల నుంచి వచ్చిన స్థలాలల్లో ఇళ్లు కట్టుకుంటున్నారు. ఆ రకంగా కట్టుకున్నటువంటి ఇళ్లను ఈ రోజు ప్రభుత్వం ఏ రకంగా ట్రిబ్యునల్ పరిధిలోకి తీసుకురాబోతున్నది? వారికి మినహాయింపు ఏమైనా ఇస్తారా, వాళ్లకు ఇప్పుడు పర్మిషన్ దొరకదు, ఎందుకంటే చిన్న గల్లి ఉంటుంది, ఆ గల్లిలో పర్మిషన్ ఇవ్వరు. ఈ విషయంలో ప్రభుత్వం ఒక చట్టం చేసి ఈ రకమైనటువంటి వారికి రక్షణ కల్పించి రానున్న రోజుల్లో ఇళ్లు కట్టుకోవడానికి ఏ రకంగా అనుమతులు ఇస్తారో తెలియజేయవలసినదిగా కోరుతున్నాను. ఉదాహరణకు మా దగ్గర ఒక స్లమ్ ఉన్నది. చాలా మంది పేదవాళ్లు 20గజాలలోనే రెండు అంతస్తులు, వేసుకొని వచ్చేటటువంటి కిరాయిల ద్వారా జీవనం కొనసాగిస్తున్నారు. ఇతర ప్రదేశాల నుంచి హైదరాబాద్‌కు వచ్చేటటువంటి పేదవాళ్లు ఎవరైతే ఉన్నారో వాళ్లకు అక్కడ రూ. 1500 నుంచి రూ. 2000 వరకు కిరాయికి ఇళ్లు దొరుకుతాయి. బయట ఎక్కడా ఆ రేటుకు వారికి ఇళ్లు దొరకవు. ఆ రకమైనటువంటి స్లమ్‌లోనే వాళ్లు ఉంటున్నారు. ఈ విషయంలో కూడా ప్రభుత్వం రానున్న రోజుల్లో పరిశీలించవలసిన అవసరం ఉన్నది. అంతేకాకుండా ఈరోజు మేము ఎం.ఎల్.ఎ.గా ఉన్నాము. పెద్దబిల్డర్ పొరపాటున ఇల్లీగల్‌గా ఇళ్లు కట్టారని మేము కంప్లైట్ చేస్తే, వెంటనే పోయి ఫలానా ఎం.ఎల్.ఎ.కు మేము కంప్లైంట్ చేశాము. ఆయన్ని కలవండని ఆఫీసర్లు ఎం.ఎల్.ఎ. దగ్గరకు పంపిస్తారు. ఆ బిల్డర్ ఏమనుకుంటాడు. మనం పైసల కోసం కంప్లైంట్ చేశామని అనుకుంటున్నారు. అటువంటివి కొంత మంది చేస్తున్నారు. ఎవరైన అనుమతులు లేకుండా ఇళ్లు కడుతున్నారంటే అందులో వేలు పెట్టడానికి కూడా మనం భయపడుతున్నాము. ఎందుకంటే మన పేరు అందులో జోడిస్తున్నారు. ఈ రోజు స్వంత ఇళ్లు కట్టుకునే దగ్గర అపార్ట్‌మెంట్లు కట్టుకునే దగ్గర చట్టాన్ని కఠినంగా అమలు చేసే విధంగా ప్రయత్నం చేయాలి. గతంలో చాలా చూశాము. అనుమతి లేని వారికి అనుమతులు ఇవ్వమని రూలింగ్ పార్టీ చెపితే కన్సిడర్ చేసేవారు. ఆ రకంగా ఉండకూడదు. అందరికి ఒకే సిస్టమ్ ఉండి ఈ రోజు చట్టాన్ని సరిగా అమలు చేసినట్లయితే బాగుంటుంది. శ్రీనివాస్‌గౌడ్ గారికి ఈ విషయంలో చాలా అనుభవం ఉన్నది. ఎందుకంటే వారు చాలా కాలం జి.హెచ్.ఎం.సి.లో ఆఫీసర్‌గా పని చేశారు.చిన్న భూములు ఉన్నటువంటి వాళ్లకు లేక చిన్న చిన్న ఇళ్లు కట్టుకునే వాళ్లకు, ఏ రకంగా రక్షణ కల్పిస్తారు, భవిష్యత్తులో వాళ్లను ఏ రకంగా చట్టబద్ధంగా నిర్ణయం తీసుకొంటారో ప్రభుత్వం ఆలోచన చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.తారక రామారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా మంది ఈ బిల్లును సమర్థిస్తూనే, కొన్ని సవరణలు, కొన్ని మార్పులు, చేర్పులు, కొన్ని విలువైన సూచనలు చేశారు. వాళ్లందరికి ధన్యవాదాలు. గౌరవ రామ్మోహన్‌రెడ్డిగారు ప్రస్తావించిన మాట నుంచి ప్రారంభిస్తాను. వారన్నారు హైకోర్టు చెప్పేవరకు ప్రభుత్వం కదలలేదన్నారు. నా దగ్గర హైకోర్టు ఇచ్చిన ఆదేశం ఉన్నది. దానిని నేను చదువుతాను. High Court's observation-"Coming to the request of the Corporation for constitution of Town Planning Tribunal, this Court sees every justification in such request." అంటే ఇది హైకోర్టు చెప్పినందుకు చేయలేదు. మనమే హైకోర్టును అడిగాము. అడగడం వలన హైకోర్టు ఈ రకమైన observation ఇచ్చింది. "Coming to the request of the

Corporation for constitution of Town Planning Tribunal, this Court sees every justification in such request." హైకోర్టులో మరొక మాట కూడా చెప్పారు. ట్రిబ్యునల్ ఎందుకు కావాలనేటటువంటి వివరణ కూడా మేము హైకోర్టుకు తెలియజేశాము.

Sir, I would like to quote the observation made by Justice C.V. Nagarjuna Reddy of Hon'ble High Court. "It is evident that in all the 1520 suits that have been instituted against the demolition notices and that the Civil Courts have granted interim orders of injunction orders or status quo in 1431 cases, which will not only prevent the demolition of illegal constructions by the corporation but also enable the violators to make further constructions. This High Court does not propose to comment on the manner in which the Civil Courts are exercising its jurisdiction in the interest of propriety. However, this Court cannot refrain from expressing its thorough dissatisfaction at the manner in which the process of law has been abused by unscrupulous violators. Therefore, why we have come out with this Tribunal."

అంటే ఇది మనంతటా మనంగా ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలు, రీఫామ్స్‌లో భాగంగా మనం తీసుకుంటున్న ఒక మంచి ప్రోగ్రేసివ్ సెప్ తప్ప మాకు ఎవరో చెబితే మేము చేయడం లేదు. ఇది మొట్టమొదటి సంస్కరణ కాదు. గౌరవనీయులు శ్రీనివాస్‌గౌడ్ గారు ఒక మాట చెప్పారు. చాలా సంస్కరణలు తీసుకొని రావాలని గత ప్రభుత్వాలు ఆలోచించాయి. కానీ, అవి ఆలోచన దశలోనే ఆగిపోయాయి. ఈ ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రిగారు మాకు ఇచ్చిన ఆదేశం మేరకు ఇలాంటి రీఫామ్స్ తీసుకొస్తేనే ఒక ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి సాధ్యమవుతుందన్న ఉద్దేశంతో ఈ రీఫామ్స్‌ని తీసుకొస్తున్నాము. జి.హెచ్.ఎమ్.సి.లోకానీ, మున్సిపాలిటీల్లో కానీ ఒక అధికారి రిక్రూట్‌మెంట్ జరిగితే జీవితాంతం అక్కడే రిటైర్ అయ్యే పరిస్థితి ఉండేది. వారికి కూడా ప్రమోషన్లు వచ్చే విధంగా, యూనిఫైడ్ సర్వీసెస్ రూల్స్‌ను తీసుకొచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కుతుంది. ఈ రోజు ఈ బిల్డింగ్ ట్రిబ్యునల్ ద్వారా న్యాయం జరగాలనే ఉద్దేశంతో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి జరగాలనే ఉద్దేశంతో ముందుకుపోతున్నాము. గౌరవ సభ్యులు లక్ష్మణ్‌గారు మాట్లాడుతూ, నిబంధనలను సరళీకృతం చేయండి అన్నారు. ఆల్‌రెడీ ఆ దిశగా కార్యక్రమాలు ప్రారంభించాము. తదనుగుణంగానే ఈ రోజు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత జూన్2,2016 నుంచి బిల్డింగ్ పర్మిషన్లన్నీ కూడా రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలల్లో, జి.హెచ్.ఎం.సి., హెచ్.ఎం.డి.ఏ. తో సహా ఆన్‌లైన్ చేయడం జరిగింది.

అందులో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. నేను ఒప్పు కుంటున్నాను. ఈ శాఖ మంత్రిగా నేనే చెబుతున్నాను. అందులో ఇబ్బందులున్నాయి. వాటిని పరిష్కరించుకుంటూ పోవాలి. ఎలుకలు ఉన్నాయని, ఇల్లు తగలబెట్టుకోకూడదు కదా. మనం ఒక మంచి చట్టం తీసుకొని వచ్చి, మంచి బిల్లును తీసుకొచ్చి, దానిలో ఏమన్నా లొసుగులు ఉన్నా, ఇబ్బందులు ఉన్నా వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు పోవాలి. మొత్తం బిల్డర్లను పిలిచి ముఖ్యమంత్రిగారే స్వయంగా వారితో చర్చించారు. **"CREDAI ", " TRIEDA"** ఇంకా ఇతర సంస్థలను పిలిచి వారితో కూర్చొని ముఖ్యమంత్రిగారు చర్చించారు. మీరు ఎందుకయ్యా అనుసరంగా డీవియేషన్లతో ఇళ్లు కడతారు. బిల్డింగులు కట్టి లేనిపోని సమస్యలు తీసుకొని వస్తారు. హైదరాబాదును ప్రణాళికా బద్ధంగా అమలుచేద్దామన్నారు. అప్పుడు వారు మీరు చెప్పేది కరెక్టేసార్. మాకు కొన్ని ఇబ్బందులు, చిక్కులు ఉన్నాయని ఒక 40 పాయింట్ల అజెండా ఇచ్చారు. ఆ 40 అంశాల్లో 31 అంశాలను ముఖ్యమంత్రి గారు అక్కడికక్కడే ఆమోదించి ఇక నుంచి మీరు డీవియేషన్స్ చేయరాదని వారికి స్పష్టమైన నిబంధనలను, ఆదేశాలను ఇచ్చారు. టి.ఎస్.ఐ.పాస్. లాంటి వ్యవస్థను ఇందులో కూడా తీసుకురండని డా.లక్ష్మణ్‌గారు అడిగారు. 30 రోజులు అనుమతులు విధిగా ఇవ్వమని చెప్పాము. కానీ, ఆ 30 రోజుల్లో అనుమతులు ఇవ్వకపోతే డీమ్డ్ అప్రూవల్ ఇచ్చినట్టే లెక్క అనే సిస్టమ్ తీసుకొని రండి. టి.ఎస్.ఐ.పాస్.లో తెచ్చినట్లు ఇక్కడకు ఎందుకు తీసుకొనిరారు అని అడిగారు. ఈ విషయంలో మేము రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌తో కలిసి మాట్లాడుకోవలసిన అవసరం ఉన్నది. ఎందుకంటే హైదరాబాద్ లాంటి మహనగరంలో ఈ రోజు భూమి విలువ అమాంతంగా ఆకాశాన్నంటే ధర విధంగా ఉన్నది. చాలా టైటిల్ డిస్ప్యూట్స్ ఉన్నాయి. డీమ్డ్ అప్రూవల్‌మనం ఇవ్వాలి. అక్కడ టైటిల్ డిస్ప్యూట్ మరొకరు బిల్డింగ్ కట్టేస్తే దానికి లేనిపోని చిక్కులు, రకరకాల సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

**1.20**
**మ.**

باطل صاحب نے deemed approval کے بارے میں کہا۔ اگر وہ بلڈنگ بنا لے تو پھر آپ کیا کریں گے؟ اگر وہ deemed approval لے کر بلڈنگ بنا لے تو پھر آگے جا کر آپ کیا کریں گے؟ جتنی آسانی سے آپ نے کہہ دیا وہ اتنی آسان بات نہیں ہے کیونکہ اس میں title disputes ہیں۔ اس میں الگ الگ مسئلے ہیں جن کو دیکھنا ہوگا۔ ان کے بارے میں پوری طرح سے چھان بین کرنا ہوگا۔ اس کے بغیر اگر آپ یہ کر دیں تو اس میں آگے جا کر اور بھی مشکلات آ سکتے۔ اس لئے اس کے بارے میں سوچنا پڑے گا۔

మీరన్నట్టుగా సింగిల్ విండో మంచి ఆలోచన. ఇంటిగ్రేటెడ్ అప్రోచ్‌తో ఎవరినీ ఇబ్బంది పెట్టకుండా, సామాన్యుడు ఇబ్బంది పడకుండా ఇల్లు కట్టుకోవాలి. జి.హెచ్.ఎమ్.సి. పరిధిలో ముఖ్యమంత్రి గారు ప్రచారం కూడా చేయలేదు. పరేడ్ గ్రౌండ్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి గారు ఏమన్నారంటే ఈ రాష్ట్రంలో సామాన్యుడు పైసా లంచం ఇవ్వకుండా ఇల్లు కట్టుకునే పరిస్థితిని తెస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి గారు చెప్పిన దానికి అనుగుణంగా ఈ రిఫార్మ్స్ తీసుకొస్తున్నాము. అద్భుతమైన చట్టాలు చేయవచ్చు, కానీ Enforcement of enactments is a challenge. ఎన్‌ఫోర్స్‌మెంట్‌లోనే చాలా లొసుగులు వస్తున్నాయి, కాబట్టి దాని మీద దృష్టిసారించాలని మీరన్నారు. ట్రిబ్యునల్ వల్ల ఎన్‌ఫోర్స్‌మెంట్ జరుగుతుందనే ఆశాభావంతో ఉన్నాము. గౌరవ సభ్యులు ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ, జుడిషియల్ అథారిటీకి ఒక డిస్ట్రిక్ట్ జడ్జ్‌ను పెడుతున్నారు, హైకోర్టు జడ్జ్‌ను పెట్టండి లేదా టెక్నికల్ మెంబర్స్‌ను తగ్గించి, జుడిషియల్ నుంచి ప్రాతినిధ్యం పెంచమని అన్నారు. ఈ రెండింటి మధ్య సమతూకం ఉండాల్సిన అవసరం ఉంది. ఇందులో అప్పిలేట్ అథారిటీ ఉంటుందా, అలాగే ట్రిబ్యునల్ ఆర్డర్ తప్పని నేను భావిస్తే నా హక్కు కోల్పోయినట్టేనా, నా హక్కును హరిస్తారా అని అడిగారు. గౌరవ సభ్యులు ఎవరైతే ఈ అనుమానాన్ని లేవనెత్తారో వారందరికి కూడా చెబుతున్నాను. One can certainly go to a Court of law. ట్రిబ్యునల్ ఆర్డర్ ఫైనల్ అయినప్పటికీ ట్రిబ్యునల్ స్థాయిలో అప్పిలేట్ అథారిటీకి అక్కడికక్కడ అప్పీల్ లేదు. Definitely, you can go to a court of law or High Court. హైకోర్టుకు గాని, ట్రిబ్యునల్ కోర్టుకు గాని తప్పకుండా వెళతాము. You can file a writ petition in the High Court. The establishment of the Tribunal will not stop any one from going to an appeal to any court of law. మనం ఎవరి ప్రాథమిక హక్కులను హరించడం లేదు. Enforcement of enactments is a challenge.

టౌన్‌ప్లానింగ్‌ను తప్పకుండా సంస్కరించాల్సిన అవసరం ఉంది. అందులో కూడా చిక్కు సమస్యలున్నాయి. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత టౌన్‌ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో డి.టి.సి.పి. ఆధ్వర్యంలో 123 మందిని ఇప్పటికే రిక్రూట్ చేశాము. ఇంకా 89 మందిని తీసుకునే ఆలోచనలో రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ కూడా నడుస్తోంది. దీనికి అదనంగా జి.హెచ్.ఎమ్.సి. ఆధ్వర్యంలో 185 వేకెన్సీ పోస్టులు ఏవైతే ఉన్నాయో అవి కూడా గవర్నమెంట్ ఆక్టివ్ కన్సిడరేషన్‌లో ఉన్నాయి. వాటిని త్వరలోనే భర్తీ చేస్తామని ఈ శాసనసభ సందర్భంగా చెబుతున్నాను.

రోడ్ వైడెనింగ్ ఈ ట్రిబ్యునల్ పరిధిలోకి రాదు. దాంట్లో ల్యాండ్ అక్విజేషన్ ఉంటుంది. తెలంగాణ ల్యాండ్ అక్విజేషన్ బిల్లు కూడా ఈరోజే వస్తోంది. మీరు విలువైన సూచనలు ఏవైతే ఇచ్చారో వాటిని తప్పకుండా స్వీకరిస్తాము. 20, 25, 30 గజాల్లో ఇళ్లు కట్టుకున్న వారి సంగతేమిటని గౌరవ కిషన్ రెడ్డి గారు అడిగారు. దానికంటే ముఖ్యంగా 30 ఫీట్‌ల రోడ్డు ఉంటేనే అనుమతులు ఇవ్వాలని లక్ష్మణ్ గారు అన్నారు. ఈ రెండు బ్యాలెన్స్ చేసుకుని వెళ్లాలి. మనం ఒక రూల్ ట్రిబ్యునల్ తెచ్చుకున్నందుకు చిన్న వాళ్లు, పెద్ద వాళ్లు అని చూడకుండా, గుడ్డెద్దు చేలో పడినట్లు చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశం కాదు. మా ఉద్దేశం ఒకటే ప్రణాళికాబద్ధమైన పరిపాలన చేయడం. హైదరాబాద్‌కు చెందిన గౌరవ శాసన సభ్యులు, మనమంతా కూడా హైదరాబాద్‌ను ఒక స్లమ్‌లెస్ సిటీగా చూడాలనుకుంటున్నాము. హైదరాబాద్‌ను స్లమ్ ఫ్రీ సిటీగా చేయాలనుకుంటున్నాము.

ఐ.డి.హెచ్. కాలనీలోని 5 బస్తీల్లో ప్రజలను ఒప్పించి, ఆ బస్తీలను మార్చుకొని అక్కడ బ్రహ్మాండంగా 400 అపార్ట్‌మెంట్లను కట్టించగలిగాము. అదేవిధంగా మనమంతా పూనుకొంటే హైదరాబాద్‌లో ఉండే 1,400 పై చిలుకు స్లమ్స్‌ను స్లమ్ లెస్‌గా మార్చే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి గారు సిటీ శాసన సభ్యులతో ఒక మీటింగ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. మా మున్సిపాలిటీ అధికారులు, శాసనసభ్యులు అందరూ ఇక్కడే ఉన్నారు. నియోజక వర్గం నుంచి నియోజక వర్గానికి ఒక ప్రణాళికను గనుక చేసినట్లైతే, ఈ స్లమ్స్ వారందరినీ ఒప్పించి 20, 30 గజాలున్న వారైనా సరే వారికి ఎంత కావాలి, ఎంత ఇవ్వాలి, వారికి ఎంత మంది పిల్లలున్నారు, మేజర్లుంటే వారికి ఎంత ఇవ్వాలనే ఆలోచనతో ప్రణాళికాబద్ధంగా చేయగలిగితే ముఖ్యమంత్రి గారు చెప్పిన విధంగా మనమందరం ఆశించిన విధంగా తప్పకుండా స్లమ్ ఫ్రీ సిటీ వస్తుందని ఆశిస్తున్నాను. రాజకీయాలకతీతంగా పెట్టిన బిల్లు ఇది, తప్ప వేరేది కాదు.

సభ్యులు శ్రీనివాస్ గౌడ్ గారు ఏమన్నారంటే ఈ కార్యక్రమాన్ని అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల్లో ఇతర మున్సిపాలిటీల్లో కూడా పెట్టమన్నారు. ఈ ప్రయోగం ముందుగా హైదరాబాద్‌లో ఏ మేరకు సఫలం అవుతుంది, ఏ మేరకు దీన్ని ముందుకు తీసుకువెళ్లవచ్చో చూద్దాము. అదేవిధంగా వారు ఒక మాట అన్నారు దానికి తగ్గ విధంగా అమెండ్‌మెంట్‌ను కూడా నేను ప్రతిపాదిస్తున్నాను. రిటైర్ అయిన వారు చాలా మంది అనుభవజ్ఞులున్నారని వారి సేవల్ని కూడా వాడుకోండి, దీన్ని రాజకీయం చేయొద్దని గౌరవ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ గారు, లక్ష్మణ్ గారు అన్నారు. ఈ ట్రిబ్యునల్‌ను రాజకీయ

పునరావాసంగా మార్చొద్దన్నారు, మాకు అలాంటి ఉద్దేశం లేదు. ఇందులో జ్యుడీషియరీ వైపు నుంచి డిస్ట్రిక్ జడ్జి స్థాయి అధికారులు, గతంలో టౌన్ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ లో పని చేసిన సీనియర్లు, రిటైర్ అయిన వారి సేవలను కూడా వినియోగించుకోవాలనే సదుద్దేశంతో ప్రభుత్వం ఉంది. ఈ బిల్‌ను మంచి ఉద్దేశంతో చేశారని అందరూ అన్నారు. ఇతరత్రా సమస్యలుంటే అందరం కూర్చొని మాట్లాడుకుందాము. ఈ బిల్లును మంచి ఉద్దేశంతో ప్రవేశపెట్టాము కాబట్టి దీన్ని ఆమోదించాలని అందరినీ కోరుతున్నాను.

డా. కె.లక్ష్మణ్:– 20, 30 గజాలున్న వారికి ఇబ్బంది కలిగించాలనే ఆలోచన ఎవరికీ లేదు. 20 ఫీట్లు ఉన్న దగ్గర గ్రౌండ్ ప్లస్ టు పర్మిషన్ ఇస్తున్నారు. Unless and until you make it 30 feet … అప్పర్ ఫ్లోర్స్ రావు. సిటీలో ఉన్న కోర్ సిటీల్లో ఎక్కడైతే లేన్‌లు, సబ్ లేన్‌లు ఉన్నాయో, సికింద్రాబాద్ కోర్ సిటీ, ఓల్డ్ సిటీలో చాలా బై లేన్‌లు, సబ్ లేన్‌లున్నాయి. అక్కడ మీరు రోడ్డు వైండింగ్ క్రింద 30 ఫీట్లు ముందే డిక్లేర్ చేసి ఉంటే అనాథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్స్‌లో అప్పర్ ఫ్లోర్స్‌కు వెళ్లరు. స్లమ్ ఏరియాల్లో 20, 30 గజాల్లో ఇల్లు కట్టుకున్న వారిని డిస్టర్బ్ చేయాలనే ఆలోచన ఎవరికీ లేదు. They are already paying the property taxes. వారికి ఇబ్బంది కలిగించకుండా ఎక్కడైతే అనుకూలంగా ఉంటుందో అక్కడ రూల్స్ కొన్ని మీరు సింప్లిఫై చేసి రోడ్డు వైండింగ్ 20, 30 ఫీట్లు చేస్తే అప్పర్ ఫ్లోర్స్‌కు వెళ్లడానికి ఆస్కారం ఉంటుంది. You can make every bye-lane in the city as 30 feet road. అది నా రిక్వెస్ట్.

శ్రీ కె.తారక రామారావు: రోడ్ల మాస్టర్ ప్లాన్ గురించి లక్ష్మణ్ గారు ప్రస్తావించారు. హైదరాబాద్‌లో 5 మాస్టర్ ప్లాన్స్ ఏవైతే ఉన్నాయో వాటన్నింటిని కూడా ఇంటిగ్రేట్ చేస్తూ ఒకే మాస్టర్ ప్లాన్ క్రిందకు తీసుకు వస్తాము. ముఖ్యమంత్రి గారి సమక్షంలో సిటీ మీటింగ్ జరిగినప్పుడు ఆ మాస్టర్ ప్లాన్ కూడా మీకు అందచేస్తాము. ఈ సందర్భంగా సెక్రటరీ గారికి కూడా ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తాము. హైదరాబాద్ మహానగరంలో ఈ కార్యక్రమం ఎక్కడెక్కడ చేయడానికి అవకాశం ఉంది, ఎక్కడెక్కడ చేయడానికి అవకాశం లేదనే సాధ్యాసాధ్యాలు చూసుకొని ముందుకు వెళదాము, సాధ్యాసాధ్యాలు చూడకుండా ఏ పనీ చేయడం మంచిది కాదు. ప్లాన్‌కు సంబంధించిన డ్రాఫ్ట్ మీకు చూపించి తప్పకుండా మీ సలహాలు సూచనలు కూడా తీసుకుంటాము.

MADAM DEPUTY SPEAKER: The question is:

"That the Greater Hyderabad Municipal Corporation (Second Amendment) Bill, 2016, (L.A. Bill No.28/2016) be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 & 3**

MADAM DEPUTY SPEAKER: The question is:

"That Clauses 2 and 3 do stand part of the Bill."

(PAUSE)

The Clauses 2 & 3 were added to the Bill.

**OFFICIAL AMENDMENT:**

**CLAUSE – 4:**

SRI K. TARAKA RAMA RAO: Madam Deputy Speaker: I beg to move:

"That in sub clause (5) of Clause 4, after the words "a person who is working" add "or has worked'."

MADAM DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That in sub clause (5) of Clause 4, after the words "a person who is working" add "or has worked'."

(PAUSE)

The amendment was carried.

MADAM DEPUTY SPEAKER: The question is:

"That the Clause 4 as amended do stand part of the Bill."

(PAUSE)

The Clause 4 as amended was added to the Bill.

**CLAUSE 5, CLAUSE 1, ENACTING FORMULA & TITLE:**

MADAM DEPUTY SPEAKER: The question is:

"That Clause 5, Clause 1, Enacting Formula & Title do stand part of the Bill."

(PAUSE)

The Clause 5, Clause 1, Enacting Formula and Title were added to the Bill.

SRI K. TARAKA RAMA RAO: Madam Deputy Speaker, I beg to move:

"That the Greater Hyderabad Municipal Corporation (Second Amendment) Bill, 2016, (L.A. Bill No.28/2016) be passed."

MADAM DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Greater Hyderabad Municipal Corporation (Second Amendment) Bill, 2016, (L.A. Bill No.28/2016) be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

1.30
మ.

## తెలంగాణ చట్టాల (రద్దు చేయు) బిల్లు, 2016

## (ఎల్.ఎ.బిల్లు నెం. 23/2016) (ఆమోదించబడినది)

SRI T.HARISH RAO : (on behalf of the Minister for Housing, Law and Endowments) : Madam Deputy Speaker, I beg to move :

" That the Telangana Acts (Repealing) Bill, 2016, be taken into consideration."

అధ్యక్షా, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత రెండు సంవత్సరాల పాటూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా చట్టాలను చేసుకునే విధంగా స్టేట్ రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో మనకు వెసులుబాటు కల్పించడం జరిగింది. ఆ రెండు సంవత్సరాల తరువాత మన రాష్ట్రానికి సంబంధించినవి కాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన చట్టాలు, కేంద్రప్రభుత్వం చేసిన చట్టాలకు అనుగుణంగా మళ్లీ మన రాష్ట్రంలో చేసిన చట్టాలు ఏవైతే మన రాష్ట్రానికి సంబంధం లేనటువంటివి ఉన్నాయో, వాటిని రిపీల్ చేస్తూ మనం బిల్లును తీసుకురావడం జరిగింది. దీంట్లో చర్చ చేసే అవసరం లేదు కాబట్టి అందరూ ఏకగ్రీవంగా దీనిని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

MADAM DEPUTY SPEAKER: The question is:

" That the Telangana Acts (Repealing) Bill, 2016, be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 - 4, SCHEDULE, CLAUSE 1, ENACTING FORMULA AND TITLE**

MADAM DEPUTY SPEAKER: There are no amendments to the Clauses 2 to 4, Schedule, Clause 1, Enacting Formula and Title and they are before the House. The question is:

"That Clauses 2 to 4, Schedule, Clause 1, Enacting Formula and Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clauses 2 to 4, Schedule, Clause 1, Enacting Formula and Title and they were added to the Bill.

SRI T. HARISH RAO: (on behalf of the Minister for Housing, Law and Endowments): Madam Deputy Speaker, I beg to move :

" That the Telangana Acts (Repealing) Bill, 2016, be passed ".

MADAM DEPUTY SPEAKER: Motion moved. The question is:

" That the Telangana Acts (Repealing) Bill, 2016, be passed".

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

## తెలంగాణ వెనుకబడిన తరగతుల కొరకు కమీషను (సవరణ) బిల్లు, 2016

## (ఎల్.ఎ.బిల్లు నెం.19/2016) (ఆమోదించబడినది)

SRI JOGU RAMANNA: MADAM, I beg to move:

"That the Telangana Commission for Backward Classes (Amendment) Bill, 2016, be taken into consideration."

MADAM DEPUTY SPEAKER: Motion moved. Minister garu explain the salient features….

శ్రీ జోగు రామన్న:– అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రప్రభుత్వం, బీసీల అభ్యున్నతి కోసం బీసీ కమీషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఉన్నత న్యాయ స్థానం యొక్క న్యాయాధీశునిగా ఉన్నా లేదా ఉండి ఉండిన లేదా సర్వోన్నత న్యాయస్థానం యొక్క న్యాయాదీశునిగా పదవీవిరమణ చేసిన వ్యక్తిని రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమీషన్ యొక్క ఛైర్‌పర్సన్‌గా ప్రభుత్వం నామ నిర్దేశం చేయుటకు, తెలంగాణ వెనుకబడిన తరగతుల కమీషన్ చట్టం 1993, 1993లోని 20 వ చట్టం యొక్క 3, 2(a) లో పరిచ్ఛేదమును వీలు కల్పిస్తున్నది. తెలంగాణ వెనుకబడిన

తరగతుల కమీషన్ చట్టం 1993 లోని 3,2(a) లో పరిచ్ఛేదమును తగు విధముగా సవరించుట ద్వారా వెనుకబడిన తరగతులను సామాజిక మరియు విద్యాపరమైన వెనుకబాటుతనమును రూపుమాపుటకు వివిధ చర్యలు చేపట్టడం ద్వారా సత్వరన్యాయమును కల్పించుటకు మరియు వెనుకబడిన తరగతుల యొక్క హితమును కాపాడాలనే ఉద్దేశ్యంతో సామాజిక శాస్త్రజ్ఞులు లేదా సమాజంలో బలహీన వర్గం యొక్క సంక్షేమం కోసం పనిచేసిన ఘనత కలిగిన వ్యక్తిని కమీషన్ యొక్క ఛైర్‌పర్సన్‌గా నామనిర్దేశం చేయుటను కూడా పరిశీలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రమంత్రి మండలిలో అప్పట్లో ఆదేశాలు లేనందువల్ల వెంటనే చర్య తీసుకోవలసిన పరిస్థితులు ఏర్పడినవని. తెలంగాణ గవర్నర్ అభిప్రాయపడినందున, గవర్నర్, తెలంగాణ వెనుకబడిన తరగతుల కొరకు కమీషన్ సవరణ అధ్యాదేశము 2016, 11 లోని అధ్యాదేశము అనుసరించి జారీ చేయడం జరిగింది. 8.10.2016 న తెలంగాణ గెజిట్‌లో పొందుపరచడం జరిగింది.

శ్రీ ఆర్. కృష్ణయ్య :- అధ్యక్షా, బీసి కమీషన్‌ను ఏర్పాటు చేశారు కాని ఈ కమీషన్ ఎట్లా ఉందంటే కోరలు లేని పులి లాగ ఉంది. ఈ కమీషనలో కొన్ని కులాలను కలపడం, కొన్ని కులాలను తీసి వెయ్యడం తప్ప బీసి పథకాలు, ఉద్యోగాలలో రిజర్వేషన్, బీసీలపై జరుగుతున్న అకృత్యాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవడం వంటివి ఈ చట్టంలో పెట్టలేదు. మీ ద్వారా నేను ప్రభుత్వానికి సూచిస్తున్నాను. చట్టాన్ని కమీషన్ ఛెర్మన్ వరకూ పరిమితం చేయకుండా, కమీషన్ యొక్క అధికారాలు, బాధ్యతలు పెంచాలని నేను ఈ సందర్భంగా సూచిస్తున్నాను. రిజర్వేషన్ అమలులో అనేక అవకతవకలు జరుగుతున్నాయి. ఓపెన్ కాంపిటీషన్‌లో మెరిట్ కలిగి ఉన్న వాళ్లను బీసీలలో పెట్టి బీసిలకు అన్యాయం చేస్తున్నారు. కంప్లెయింట్ ఇస్తే పట్టించుకునే నాథుడు లేడు. రజకులు, వడ్డెరలు, నాయిబ్రాహ్మణులు, గీత కార్మికులు, విశ్వబ్రాహ్మణులు ఈ విధంగా అనేక కులాలపై సంఘ బహిష్కరణ జరుగుతూనే ఉంది. పోలీస్ కంప్లెయింట్ ఇచ్చి విచారణ జరపమంటే చట్టాలు కలవారి చుట్టాలుగా మారిపోతున్నాయి. వాళ్ల మీద జరిగే అకృత్యాలు, అఘాయిత్యాల మీద విచారణ జరిపేందుకు బీసి కమీషన్‌కు అధికారాలుండాలి. పోలీసుల నిర్లక్ష్యాన్ని ఎండగట్టడానికి అవకాశం ఉంటుంది. విశ్వబ్రాహ్మణులున్నారు. దొంగ బంగారం అమ్ముతున్నారని వాళ్లమీద కేసులు పెట్టారు. మంచి బంగారమా లేక దొంగ బంగారమా అని వాళ్లకు ఎట్లా తెలుస్తుంది? అన్యాయంగా వాళ్ల మీద కేసులు పెట్టారు. ఈ విధంగా బీసి కులాల వారికి చేయని తప్పులకు అనేక సందర్భాలలో శిక్షలు పడుతున్నాయి. కమీషన్‌కి తమ ఫిర్యాదులను అందజేస్తే కమీషన్ తమను తమకు న్యాయం చేస్తుందని విశ్వాసం వారిలో ఉండే విధంగా కమీషన్‌కి పవర్స్ ఇవ్వాలి. కులాలను కలపడం, కులాలను తీసివెయ్యడం అనేది కాదు. అలంకార ప్రాయంగా ఆ పదవి మిగిలిపోయింది. సుప్రీంకోర్టు తీర్పు తరువాత అనేక సందర్భాలలో అనేక అమెండ్‌మెంట్స్ చేసి కర్నాటక, బీహార్‌లో బీసీ కమీషన్‌లకు విస్తృతమైన అధికారాలు, బాధ్యతలు ఇచ్చారు. ప్రభుత్వం స్కీమ్‌ను అమలుచేస్తుంది. ఆ స్కీమ్స్ సరిగ్గా అమలవుతున్నాయా లేవా, హాస్టల్స్, రెసిడెన్షియల్‌స్కూల్స్ నిర్వహణ, లోన్స్ ఇచ్చేటప్పుడు అధికారాలు సక్రమంగా వ్యవహరిస్తున్నారా లేదా అనే సూపర్‌వైజింగ్ అథారిటీ లేకుండా పోయింది. కాబట్టి ప్రభుత్వానికి మీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ కమీషన్‌కు అధికారాలను పెంచవలసిన అవసరం ఉంది. బీసి కులాల మీద అకృత్యాలు జరుగుతున్నాయి, దాడులు జరుగుతున్నాయి, బహిష్కరణ జరుగుతుంది. వారికి ప్రొటెక్షన్ ఇవ్వడానికి, కమీషన్‌కి, విస్తృతమైన అధికారాలు, సామాజికంగా రక్షణ కల్పించే అధికారాలు ఇవ్వాలి. వారి వద్దనుండి కంప్లెయింట్ తీసుకొని, విచారణ జరిపి, వారికి న్యాయం చేసే విధంగా వారిలో ఆత్మవిశ్వాసం నింపేటట్లు కమీషన్‌కు అధికారాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్, పబ్లిక్ సర్వీస్ కమీషన్ రిక్రూట్‌మెంట్‌లో అక్రమాలు జరిగాయి. బీసీలకు అన్యాయం జరిగింది. 2012లో డీయస్సీ రిక్రూట్‌మెంట్‌లో సక్రమంగా రిజర్వేషన్‌ని అమలు చేయలేదు. ప్రతి సందర్భంలో, ప్రతి రిక్రూట్‌మెంట్‌లో బీసీలకు అన్యాయం జరుగుతోంది. దీనిని అరికట్టాలి. రిజర్వేషన్స్ తీరుతెన్నులను, ప్రభుత్వ పథకాల తీరుతెన్నులను అదే విధంగా బీసీలకు సామాజిక బధ్రత కల్పించడానికి, వివిధ కులాల మీద జరుగుతున్న దాడులను అరికట్టడానికి తప్పనిసరిగా బీసీ కమీషన్ ఒక మోడల్ ఏజెన్సీగా ఉండాలని కోరుతున్నాను. ఆ విధంగా బిల్లులో అమెండ్‌మెంట్ చేస్తే బాగుంటుంది.

**1.40 మ.** లేదంటే ప్రజలు ఏమనుకుంటారంటే ఛైర్మన్‌ని మార్చడానికే ఈ బిల్లు పెట్టారు తప్ప బి.సిలకు మేలు చేయడానికి కేవలం పదాలే ఉపయోగించారు తప్ప అధికారాలు, బాధ్యతలేం పెంచలేదనే అపవాదం ప్రభుత్వానికి వస్తుంది. ముఖ్యమంత్రిగారు ఎలాగైనా అమెండ్‌మెంట్ బిల్లు ప్రవేశపెట్టారు కాబట్టి బాధ్యతలు, అధికారాలు, పెంచేలా, బి.సిలకు సామాజిక రక్షణ కల్పించేలా, రిజర్వేషన్‌లను, ఇతర స్కీములను పకడ్బందీగా అమలు చేసే విధంగా బి.సిలకు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే విధంగా ఆ కమీషన్ భరోసా కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలి. అటువంటి సవరణలు ఈ బిల్లులో పెట్టాలి.

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 26 కులాల వారిని బి.సి జాబితాలో నుంచి తొలగించారు. ఆ తొలగించిన కులాలు అంటే కళింగులు, శెట్టి బలిజలు, కొప్పుల వెలమలు వంటి తదితర కులాలు డెబ్బై సంవత్సరాల నుంచి బి.సిల జాబితాలో ఉన్నారు. వీరికి గతంలో రిజర్వేషన్‌లను అమలు చేశారు. వారి పిల్లలు మాత్రం ఇప్పుడు రిజర్వేషన్‌లు అనుభవించలేని పరిస్థితి ఉన్నది. ఇదే సభలో ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొస్తే తప్పనిసరిగా పరిశీలిస్తామని చెప్పారు. కానీ ఇప్పటివరకు ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కాబట్టి ఆ తొలగించిన 26 కులాలను బి.సి జబితాలో ఉంచాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎలాగూ బి.సి కమీషన్ అమెండ్‌మెంట్ యాక్టు పెట్టారు కాబట్టి బి.సి కమీషన్‌కు అధికారాలు, బాధ్యతలు పెంచేటట్లుగా బి.సిలకు మేలు అనే పదం ఉండకుండా ప్రాక్టికల్‌గా ఉండాలి. బి.సిలకు సోషల్ సెక్యూరిటీనిచ్చే విధంగా, రిజర్వేషన్‌లను సక్రమంగా అమలు చేసేటట్లుగా పవర్స్‌నిచ్చేటట్లు ఇదే బిల్లులో సవరణలు ప్రవేశపెట్టాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

డా.కె. లక్ష్మణ్:– అధ్యక్షా, బి.సి కమీషన్ ఏర్పాటు విషయంలో అంతకు ముందు ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ బి.సి కమీషన్ యాక్ట్, 1993కి కొన్ని సవరణలు చేస్తూ తీసుకొచ్చిన ఈ బిల్లు విషయంలో కొన్ని అంశాలను మీద్వారా ప్రభుత్వం దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేస్తాను. వాస్తవంగా వెనుకబడిన వర్గాల వారి సంక్షేమం, అభ్యున్నతి కోసం బి.సి కమిషన్ ఏర్పాటుచేసి వారి స్థితిగతులను పరిగణనలోనికి తీసుకొంటారు. మనకు స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలైనప్పటికీ బి.సిల స్థితిగతుల విషయంలో సమైక్య రాష్ట్రంలో ఏ విధమైన పరిస్థితి ఉన్నదో ఈ రెండున్నర సంవత్సరాలలో కూడా కమీషన్ ఏర్పాటు జాప్యం వల్ల కూడా బి.సి వర్గాలలో ఒక విధమైన నిరాశ చోటుచేసుకున్నది. కొన్ని సంచార జాతులు వారి కులాలను కూడా ఉచ్చరించలేని వారి జీవన స్థితిగతులను పరిగణనలోనికి తీసుకొని వారి జీవన విధానాలు, వాళ్ల సంస్కృతి, సంక్షేమం, అభ్యున్నతి, విద్యాబుద్ధులు కల్పించడానికి కమిషన్ సిఫార్సులు దోహదపడుతుంటాయి. కానీ దురదృష్టవశాత్తూ కొత్త రాష్ట్రం, కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో ఉన్న దాదాపు 54 శాతం జనాభాకు అనుగుణంగా తగు నిర్ణయాలు యుద్ధ ప్రాతిపదికన తీసుకొని వారి సంక్షేమం కోసం పాటుపడతారని ఆశిస్తే కమిషన్ ఏర్పాటుకే రెండున్నర సంవత్సరాలు పట్టింది. ఆ కమిషన్ ఏర్పాటుకు పూర్వమే ఈ రాష్ట్రంలో పుట్టి పెరిగిన పేదవర్గాలు, తెలంగాణలో ఉండే దాదాపు 26 కులాలను ఏకపక్షంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకొని బి.సి జాబితాలో నుంచి తొలగించింది. బి.సి కమిషన్ ఏర్పడకముందే తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు కూడా తప్పు పట్టింది. అంటే ఆదరా, బాదరాగా తీసుకున్న నిర్ణయాల వల్ల కమిషన్ ఏర్పాటుకు పూర్వం ఉద్దేశపూర్వకంగా రాజకీయ కోణాలతో తీసుకున్న నిర్ణయం వల్ల ఏ రకమైన అపవాదం ప్రభుత్వానికి వస్తుందనేది కూడా ఆలోచించాలి.

అదే రకంగా రాజ్యాంగ విరుద్ధమైన రిజర్వేషన్‌ల కల్పన కోసం కూడా ప్రభుత్వాలు ఆదరా, బాదరాగా నిర్ణయం తీసుకొని కమిషన్ ప్రమేయం లేకుండా సిఫార్సులు చేస్తే గత ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలను హైకోర్టు ఏ రకంగా తప్పు పట్టిందో అటువంటి పర్థితిని ఇవ్వాళ మనం గమనించాల్సి ఉన్నది. బి.సి కమిషన్ బి.సిల స్థితిగతుల గురించి వారి సంక్షేమం గురించి ఆలోచన చేయాలి తప్ప ఏ వర్గాలకో మేలుచేసే విధంగా రాజ్యాంగ విరుద్ధమైన నిర్ణయాలు తీసుకోవడం మంచిది కాదు. రాజకీయపరమైన కారణాలతో తీసుకోవడం కూడా సబబు కాదని తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో 26 బి.సి కులాలను జాబితాలో నుంచి తొలగించి కేవలం 112 కులాలను మాత్రమే జాబితాలో ఉంచారు. ఈ 112 కులాల వారు కూడా కనీసం చట్టసభలలో అడుగుపెట్టలేని కులాలు 90 శాతం ఉన్నందున ఆ వర్గాలకు బి.సి కమిషన్ ద్వారా వారికి పూర్తిగా సాధికారత తీసుకొచ్చి వారికి విద్యాబుద్ధులు నేర్పించి వారిని కూడా ఉన్నత స్థాయికి తీసుకొచ్చేందుకు తోడ్పడాలి తప్ప కొన్ని కులాలను జాబితాలో నుంచి తొలగించి కొంతమందికి ఇతరత్రా రిజర్వేషన్‌లు కల్పించి కాలం గడుపుకోవడం మంచిది కాదు.

ముఖ్యంగా తెలంగాణ సాధనలో తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసిన దాంట్లో ఈ కులవృత్తులు, ఈ బడుగు, బలహీన వర్గాలు చేసిన త్యాగానికి ఫలితంగా ఈ కమిషన్ తగు చర్యలు తీసుకొని ముందుకు వెళ్లాలి తప్ప ఏదో అరకొర చర్యలతో మసిపూసి మారేడు కాయ చేస్తే బి.సి వర్గాలలో రోజు రోజుకు అసంతృప్తి పెరుగుతున్నది. కాబట్టి కృష్ణయ్య గారు చెప్పినట్లుగా కమిషన్‌కి విస్తృతమైన అధికారాలు కల్పించాలి. విస్తృతమైన అధికారాలు లేకపోవడం వల్ల ఈ రాష్ట్రంలోని సంచార జాతులు, నిమ్న జాతులను అస్పృశ్యులుగా భావించే విధానం ఇంకా ఈ సమాజంలో కొనసాగుతున్నందున వాటిని రూపుమాపే దిశలో ఈ కమిషన్ పలు సిఫార్సులు, తగు చర్యలు చేపట్టే విధంగా ఉండాలి.

ఈ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల తరువాత Telangana State Backward Classes Act, 1993 లో అక్టోబర్,8వ తేదీనాడు ఒక ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చారు. దీని ప్రధాన

ఉద్దేశమేమిటంటే Telangana Commission for Backward Classes Ordinance, 2016 wherein it is substituted that the Chairperson who is or has been the Judge of High Court or Social Scientist or a person of eminent personality who has worked for the welfare of the weaker sections of the society. అంటే గతంలో ఉండే ఛైర్మన్ పరిధి, విధి, విధానాలు రూపొందించబడ్డాయో అది హైకోర్టు రిటైర్డ్ జడ్జి స్థాయిలో ఈ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కమిషన్ ఛైర్మన్‌ను నియమించాలనే నిబంధనను ఆర్డినెన్స్ ద్వారా సవరించడం జరిగింది. ఆ ఆర్డినెన్స్‌ను ఇవ్వాళ చట్టరూపంలో తీసుకరావడానికి అంతకు ముందు ఒక జి.ఓను విడుదల చేయడంతోబాటు ఛైర్మన్‌ను నియమించారు. ఆ ఛైర్మన్ వ్యక్తిగతంగా ఒక సామాజికవేత్త కావచ్చు, తెలంగాణ ఉద్యమంలో కృషిచేసిన వ్యక్తి అయినప్పటికీ ఈ ప్రభుత్వం ఈ సవరణను తీసుకరావడం వలన ఎంతమేరకు సదరు సవరణ కోర్టులో నిలబడుతుందనేది ఆలోచించాలి.

ఎందుకంటే బి.ఎస్.రాములుగారు సమాజంలో మంచి పలుకుబడి ఉన్న వ్యక్తి. బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తి. తెలంగాణ ఉద్యమానికి పాటుపడిన వ్యక్తి. ఒక గొప్ప సాహితీవేత్త. అటువంటి వ్యక్తిని మనం బలిపశువును చేసే పరిస్థితికి తీసుకరావద్దు. అటువంటి గొప్ప ఖ్యాతి ఉన్న వ్యక్తిని ఈ సవరణ వల్ల అతనికి అపఖ్యాతి తీసుకరావద్దని ఈ ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను. Section 9 of the said Act says that the Commission shall examine the request of inclusion of any class of citizen as backward class in the list. అంటే ఏ వ్యక్తి అయినా, ఏ పౌరుడైనా బి.సి జాబితాలో చేర్పించడానికి పూర్తి అవగాహన ఉన్నటువంటి న్యాయ కోవిదుడు ఇందులో ఉండాలని, మరీ ముఖ్యంగా ఎప్పటికప్పుడు బి.సిల స్థితిగతుల మీద తగు సూచనలు, సిఫార్సులు చేస్తూ న్యాయపరమైన పూర్తి అవగాహన ఉన్న వ్యక్తిని నియమించాలని చాలా స్పష్టంగా సూచించబడింది. అంతే కాకుండా As per the Backward Classes Section 10 of the said Act deals with the powers of the Commission as per which the Commission shall while performing its functions under sub-section 1 of Sec.9 shall have all the powers of a City Civil Court trying a suit and in particular respect of the following. అంటే ఏ వ్యక్తి అయినా, ఏ పౌరుడైనా ఇతరత్రా బి.సి జాబితాలో చేరాలి, ఒక సమాజం, ఒక సమూహం విజ్ఞప్తులు చేసినప్పుడు ఈ రకంగా న్యాయస్థానం పరిధిలో ఉండే అన్ని అంశాలు పరిగణనలోనికి వస్తాయి కాబట్టి ఆ వ్యక్తి జ్యుడీషియరీకి సంబంధించిన వ్యక్తి ఉండాలి. ఎందుకంటే For example, summoning and enforcing attendance of any person from any part of the State and examining him on oath. Not only that, requiring discovery and production of any document, receiving evidence of affidavits, requisitioning any public accord or copy thereof from any Court or Office, issuing Commission for examination of witnesses and documents, any other matter which may be prescribed అంటే ఈ అంశాలన్నింటిని పరిశీలించాలంటే, పరిగణనలోనికి తీసుకోవాలంటే పూర్తిస్థాయిలో లీగల్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న వ్యక్తి ఉండాలని చట్టంలో పొందుపర్చడం జరిగింది.

**1.50 మ.** సెక్షన్ 10కు అనుగుణంగా the Chairperson should have legal background while discharging his function as Chairperson of the Commission and also the powers vested in the Commission as per Sec.10 of the Act. అంటే ఛైర్‌పర్సన్ అనే వ్యక్తి పూర్తిగా లీగల్ బ్యాక్‌గ్రౌండ్‌తో జుడీషియరీకి సంబంధించిన అంశాలను పరిగణలోకి తీసుకొని కమీషన్ ఏ అంశాన్ని సిఫార్సు చేసిన, ఏ అంశాన్ని పరిగణలోకి తీసుకున్నా న్యాయస్థానంలో అవి వీగి పోకుండా ఉండడానికి లీగల్ బ్యాక్ గ్రౌండ్ ఉండాలని చట్టంలో స్పష్టంగా రూపొందించబడింది. దానిని సవరించి, సోషల్ యాక్టివిస్ట్, ఎమినెంట్ పర్సన్ అని చేసే దానికి ఏమాత్రం ఆస్కారం లేకుండా ఉంది. ఆ విధులు సక్రమంగా నిర్వర్తించడానికి సెక్షన్ 2ను ప్రభుత్వం కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని మనవి. With the said intention, the Chairperson of the Commission shall be a Judge of the High Court or retired Judge of Supreme Court. చట్టంలోనే చాలా స్పష్టంగా సూచించబడింది. ఈ అన్ని అంశాలు పరిగణనలోకి రావాలంటే హైకోర్టు జడ్జి గానీ, రిటైర్డ్ సుప్రీం కోర్టు జడ్జి ఉంటే గానీ సక్రమంగా తన విధులను నిర్వర్తించలేడు. ఆ వర్గాలకు న్యాయం చేయలేడు. కాబట్టే ఈ సెక్షన్‌ను అందులో చాలా ప్రస్ఫుటంగా సూచిస్తోంది. మీరు చేసే సవరణల వల్ల, కమిషన్ చేసే సిఫార్సులు న్యాయస్థానంలో వీగిపోయే ప్రమాదం రాకుండా ఉండటానికి జాగ్రత్త పడాల్సి ఉంది.

కమిషన్ తీసుకున్న ప్రతి అంశానికి కోర్టులో టోటల్ స్క్రూటిని జరుగుతోంది. As stated above in pursuant of the said Ordinance, vide G.O. 25, dt. 22nd October, the Government appointed a person without having legal background in which event the Chairperson will not be in a position to exercise effectively which are subjected to judicial scrutiny by the High Court in discharging his duties as Chairperson of the Commission. ప్రతి అంశం కోర్టు పరిధిలోకి వస్తుంది, కోర్టు పరిగణనలోకి తీసుకుంటుంది, కోర్టు స్క్రూటిని చేస్తుంది. కాబట్టే ఈ విధంగా లీగల్ బ్యాక్‌గ్రౌండ్ ఉండాలని చట్టం చెబుతోంది. ఈ కమిషన్ తీసుకునే నిర్ణయాలన్ని న్యాయస్థానాల్లో నిలబడేందుకే ఆ బ్యాక్ గ్రౌండ్ ఉండాలి. కమిషన్ హడావుడిగా, రాజకీయ దురుద్దేశాలతో తీసుకున్న నిర్ణయాలు ఏరకంగా న్యాయస్థానాల్లో వీగిపోయాయనే విషయాన్నైనా పరిగణనలోకి తీసుకొని ఈ విషయాన్ని ఆలోచించాలని కోరుతున్నాను. ఈ రకంగా చట్టవిరుద్ధంగా సవరణలు చేయడం భావ్యం కాదని భావిస్తున్నాను. బిసిల హక్కులను కాపాడటానికి కమిషన్ దోహదపడాలి. తెలంగాణ చిన్న రాష్ట్రం వచ్చిన తరువాత చిన్న కులాలకు గౌరవం, గుర్తింపు పెరుగుతుందని భావిస్తున్న వారిలో ఆత్మగౌరవం నింపే విధంగా కమిషన్ సూచించాలి, సిఫార్సులు చేయాలి. కానీ, అనేకమైన సామాజిక వర్గాలు మమ్మల్ని బిసి జాబితాలో చేర్చాలని ఇదివరకే దరఖాస్తులు పెట్టుకొని ఎదురు చూస్తున్నారు. మీరు వాటిని ప్రక్కన పెట్టేసి, వాటిని వదిలేసి రాజకీయ పరమైన ఆలోచనతో తీసుకున్న నిర్ణయాలు న్యాయస్థానంలో నిలబడని ఉదాహరణలు ఉన్నాయి. కావున, ఇప్పటికైనా ఈ కమీషన్‌కు పూర్తిగా, విస్తృత స్థాయిలో అధికారాలు కల్పించి, బిసిల్లో ఆత్మవిశ్వాసం నింపే విధంగా ఉండాలి. ఎవరినో సంతృప్తిపరచడానికో కమిషన్ వేశామనే ధోరణితో ఉండకూడదు. కమిషన్ సిఫార్సులు లేకుండా మీరు తొలిగించిన 26 కులాలను ఖచ్చితంగా మరల బిసి జాబితాలో చేర్పించడానికి కమిషన్ ద్వారా కూడా తగు నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా ఆలోచన చేసి, బిసి పరిధిని విస్తరింప చేసి, ఈ రాష్ట్రంలో ఉన్న 54 శాతం బిసి జనాభా యొక్క విశ్వాసం మెరుగొందే విధానంలో బిసి కమిషన్ చర్యలు ఉండాలి. బిసి కార్పొరేషన్ విషయంలో, జనాభా నిష్పత్తికి అనుగుణంగా, బిసి సబ్‌ప్లాన్‌లో వస్తున్న డిమాండ్‌లన్నింటిని కమిషన్ పరిధిలోకి తీసుకోవాలనే ఆలోచనతోనే, ఈ సవరణలను పున :పరిశీలించాలి. ఇంతకు ముందు సభ్యులు చెప్పినట్లుగా రాములు గారు ఒక గొప్ప మేధావి, బలహీన వర్గాల కూటమి నుంచి వచ్చిన వ్యక్తి. ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో కూడా కారెం శివాజిని ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌గా నియమించడం జరిగింది. అక్కడ ఇదే రకమైన సవరణలు చేసి, జ్యుడిషియల్, లీగల్ బ్యాక్‌గ్రౌండ్ లేని వ్యక్తిని నియమించడం వల్లనే హైకోర్టువారి నియామకాన్ని కొట్టివేసింది. లీగల్ బ్యాక్ గ్రౌండ్ కాకుండా ఎమినెంట్ పర్సన్ అని, సోషల్ యాక్టివిస్ట్ అని ఎస్సి కమిషన్ ఛైర్మన్‌గా కారెం శివాజిని తీసుకువస్తే హైకోర్టు ఆ నియామకాన్ని కొట్టివేసింది. ఆ పరిస్థితి మన వి.ఎస్. రాములుకు రాకుండా ఉండాలనే బిజెపి పార్టీ సంపూర్ణంగా కోరుకుంటోంది. కాబట్టి కోరలు లేని కమిషన్‌గా కాకుండా, కమీషన్‌కు సర్వాధికారాలు, సర్వ హక్కులు కల్పించి, బిసిల్లో ఆత్మ విశ్వాసం పెంపొందించే విధంగా బిసి కమీషన్ చర్యలుండాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎస్.ఎ. సంపత్ కుమార్:- అధ్యక్షా, సమాజంలో సగభాగానికి పైగా ఉన్న బిసిల మీద రెండున్నర సంవత్సరాల తరువాతైన దృష్టి సారించి, వారికి న్యాయం చేయాలనే ఆలోచనతో బిసి కమీషన్‌ను నియమించడంతో బాటుగా ఒక సోషల్ సైంటిస్ట్‌గా లెగిసి ఉండి, యాజిటేషన్స్ నుంచి వచ్చిన సామాజిక స్పృహ ఉన్న వ్యక్తిని ఛైర్మన్‌గా నియమించడానికి తీసుకున్న అమెండ్‌మెంట్‌ను సమర్థిస్తూనే, కమీషన్స్ అన్ని కానిస్టిట్యూషనల్ అపాయింట్‌మెంట్స్, గవర్నర్ చేత నియమింపబడుతాయి. వారికి ఉండే అధికారాలను పరిమితం చేయకుండా, కమిషన్ పర్టిక్యులర్‌గా కొన్ని కులాలను తీయడానికో, చేర్చడానికో, రాజకీయంగా ఏ కులాలను చేర్చితే లేదా ఏ కులాలను తీసివేస్తే ఉపయోగమనే విధంగా రాజకీయాల కోసం ఉపయోగించు ఇనుస్ట్రుమెంట్‌గా, ప్లాట్‌ఫామ్‌గా ఉపయోగపడకుండా, నిజంగా, న్యాయబద్ధంగా బిసిలకు రావాల్సిన హక్కులను కాపాడగల్గుతుందని, రాజ్యాంగం ఇచ్చినటువంటి అన్ని రకాల వెసులుబాట్లను మాకందిస్తుందని, ఎప్పుడైన, ఎక్కడైనా, ఏ అన్యాయం జరిగినా ఆ కమిషన్‌ను తట్టితే మాకు న్యాయం జరుగుతుందనే భరోసా బిసిలోని అన్ని కులాలకు కలుగజేసే విధంగా బిసి కమిషన్ ఉండాల్సి ఉంది. ఆ రకంగా ముందుకు పోతున్నందుకు సంతోషిస్తూనే బిసి కమిషన్ యొక్క గుర్తింపు, డెకోరమ్ ఆఫ్ ద కమిషన్, సాంక్టిటి విషయంలో ప్రభుత్వం కొద్దిగా ఆలోచించాల్సిన అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను. ఛైర్మన్ అపాయింట్ విషయంలో చేస్తున్న అమెండ్‌మెంట్‌తో బాటు సభ్యులను అపాయింట్‌మెంట్ చేసినందుకు సంతోషం. ఔనన్నా, కాదన్నా రాజకీయ పునరావాసా కేంద్రంగా ఈ రోజు సభ్యులు ఉన్నారు. చాలా మంచి మిత్రులు, ఉద్యమంలో నాతో పాటు కలిసి పని చేశారు.

కాదనము, లేదనము. సామాజిక స్పృహ ఉండి, బిసి కులాల మీద అవగాహన ఉన్న వారే కావచ్చు. కానీ, చూసేవారికి బిసి కమిషన్ అంటే ఈ కలర్ వాళ్లు, ఈ కండువా వాళ్లు కదా అనే అనుమానం వచ్చి ఆ కమిషన్‌పై నమ్మకం పోకుండా చూసోకావాల్సిన ధర్మం, ఆ వర్గాల్లో నమ్మకం పెంచడానికి కావాల్సిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ప్రభుత్వం పై ఉన్నది. బిసి కమీషన్‌లో ఉన్న వాళ్లందరూ రెండు దశాబ్ధాలుగా మంచి మిత్రులుగా ఉద్యమంలో నాతోబాటుగా పని చేశారు. మా కాంగ్రెస్ పార్టీలో నుంచి ఒక మిత్రుడు, టిడిపిలో రాష్ట్రాధ్యక్షుడిగా ఉన్న ఇంకో మిత్రుడు, బిసిలు మీ పార్టీలో చేరారు. కాబట్టి ఎస్సీలు, ఎస్టీ, మైనారిటి, మహిళలు మీ పార్టీలో చేరితే కమీషన్‌లో మెంబర్‌గా ఇస్తే వాళ్లకి కూడా కమీషన్‌లో అవకాశం దొరుకుతుందేమో అని కోరుతున్నాను.

బిసిలకు న్యాయం చేయడానికి బిసి కమిషన్‌ను వేశామని రాష్ట్రం ఏర్పడిన రెండున్నర సంవత్సరాల తరువాత బిసి మంత్రివర్యులు అంటున్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మరియు వుమెన్ కమిషన్‌లు పెండింగ్‌లో ఉన్నాయి. వాళ్లలో కూడా మాకు కమిషన్ ఉందనే ధైర్యాన్ని నింపాలి. మా హక్కులు కాలరాయబడితే ఈ కమిషన్‌కు వెళ్తే మా హక్కులు మాకు వస్తాయని, ఎక్కడైనా, ఎప్పుడైన అన్యాయం జరిగితే కమిషన్‌కు వెళ్తే మాకు న్యాయం జరుగుతుందనే విధంగా కమిషన్‌లు ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, సమాజంలో సగమైన మహిళల కమిషన్‌లను వీలైనంత త్వరగా వేయాలని, సూచించిన అధికారాలతో కాకుండా విస్తృతాధికారాలను ఇచ్చి ఆ వర్గాలకు కూడా భరోసా కలిగించి, ఆ వర్గాల్లో కూడా రాజ్యాంగబద్ధంగా కలిపించిన హక్కులను కాపాడటానికి ప్రభుత్వం ఉన్నదనే నమ్మకాన్ని కల్పించే అవసరం ఉన్నది. కానీ, రెండున్నర సంవత్సరాలైన ఆ వర్గాలింకా వేచి చూస్తూనే ఉన్నాయి. కమిషన్ తలుపు తడితే మాకు న్యాయం జరుగుతుందని వారు చూస్తున్నారు కాబట్టి ఆ కమీషన్లను వేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ న్యాయం ఒక కమ్యూనిటీకో, ఒక శాఖకో కాకుండా చూడాలి. సుధీర్ కమీషన్ నివేదికను ఆధారంగా చేసుకొని బిసిలకు 12 శాతం రిజర్వేషన్స్‌ను కలిపించే విషయంపైనే కమిషన్ సమయం అంతా గడిచిపోతుంది.

**2.00 మ.** ఆ విధంగా కాకుండా ఇంకా పరిధి పెంచి, క్వాసీ జుడీషియరీకి అధికారాలు ఇవ్వాలి. ఏ విధంగా ఎస్‌సి కమిషన్ నుండి ఒక నోటీసు ఇవ్వాలన్నా, ఒక హెచ్చరిక చేయాలన్నా భయభ్రాంతులకు గురై ఆ వర్గాలకు అన్యాయం చేయకూడదనే భయం ఉంటుంది. అదే విధంగా బిసి కమీషన్‌కి కూడా ఆ పవర్స్ ఇచ్చి ఎవరు బిసిల హక్కులను కాలరాయడానికి ప్రయత్నం చేసినా ఒక బిసి కమిషన్ ఉంది అనే నైతిక ధైర్యం చేకూర్చే విధంగా ఉండాలి తప్ప పునరావాస కేంద్రంగా ఉండకూడదు. రాబోయో రోజుల్లో ఈ కమిషన్ల యొక్క డెకోరమ్‌ను, శాంక్టిటీని ఇంకా పెంపొందించాలే తప్ప కమీషన్లు అంటే ఈ రకమైన పునరావాస కేంద్రాలు కాదు అనే ఆలోచన వచ్చే విధంగా ప్రభుత్వం ముందుకు పోవాలని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సున్నం రాజయ్య :– అధ్యక్షా, బిసి కమిషన్‌కు అధికారాలు, ఛైర్మన్ నియామకం విషయాలు చర్చకు రావడం చాలా సంతోషం. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 93శాతం అట్టడుగు వర్గాల వారు ఉంటే అందులో 54శాతం బిసిలు ఉన్నారు. వారి గురించి ఏ కమిషన్ ఏర్పాటు చేసినా కమిషన్‌కు విస్తృతమైన అధికారాలు ఇవ్వాలి. అన్ని రకాల వారు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి కావడానికి ఈ కమిషన్ ఉపయోగ పడాలి. దానితోబాటు బిసిలకు ఉన్న ఆర్థిక అంశాలు, అభివృద్ధి, స్కీములు అన్నీ సక్రమంగా అమలు జరిగే పద్ధతిలో ఈ కమిషన్ ఉండాలని కోరుతున్నాను. అలంకార ప్రాయంగా కాకుండా అన్ని అధికారాలు ఇచ్చి అన్ని పద్ధతుల్లో మానిటర్ చేసే విధంగా ఛైర్మన్‌కి అధికారాలు ఉండాలి. జనాభా ఆధారంగా బిసి సబ్ ప్లాన్‌కి కూడా ఈ కమిషన్ మంచి పద్ధతిలో ఉండాలని ఛైర్మన్‌కి ఆర్థిక, విశేష అధికారాలు ఉండాలి.

గౌరవ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారు, డా. లక్ష్మణ్ గారు చాలా విషయాలు సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. కొత్తగా రాష్ట్రం ఏర్పడిన తరువాత అనేక విషయాలను అధ్యయనం చేసిన తరువాతనే రెండున్నర సంవత్సరాల్లో బిసి కమిషన్ వేసుకున్నాము. అన్ని పరిశీలన తరువాతనే ప్రభుత్వం ఆలోచించి ఈ నిర్ణయం తీసుకుంది. బిసి కులాల్లో అనేక చేతి వృత్తుల వారు, కుల వృత్తుల వారు ఉన్నారు. కమిటీ ఛైర్మన్‌గా నియమించిన వారు క్రింది స్థాయిలో ఉద్యమాల్లో పని చేయడంతోబాటు ఒక రచయితగా కూడా పని చేశారు. ఆయనకు క్రింది స్థాయి ప్రజల కష్టసుఖాలు తెలుసు కాబట్టి, ఇంకా క్రింది స్థాయిలో డెప్త్‌గా పోడానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో వారిని నియమించడం జరిగింది. గౌరవ సభ్యులు సూచించిన విషయాలను కూడా నోట్‌చేసుకుని అన్ని విషయాలు పరిశీలించిన తరువాతనే యాక్ట్ అమెండ్‌మెంట్‌లో సవరణ తీసుకురావడం జరిగింది. వారు కూడా సంఘ సంస్కర్తగా, అనేక రంగాల్లో క్రింది స్థాయిలో పని చేసే అనుభవం ఉన్న వ్యక్తినే ఛైర్మన్‌గా నియమించడం జరిగింది కాబట్టి, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఏ విధంగా కమిషన్ చేస్తున్నారో స్టడీ చేసిన తరువాతనే

బిసి కులాలకు గౌరవ సభ్యులు సూచించినట్లుగా విస్తృత అధికారాలు, గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు సూచించిన విషయాలను అన్నీ ఆలోచించిన తరువాతనే బిసి కమిషన్‌ను బిల్ రూపంలో తీసుకురావడం జరిగింది. 26 కులాల గురించి గతంలో ఆర్ కృష్ణయ్య గారు చెప్పినట్టు అనంత రామ కమిషన్ నివేదిక ద్వారా 26 కులాలను తీసేసిన విషయం దృష్టికి తీసుకురావడం జరిగింది. 7.11.2016 సుధీర్ కమిషన్ ఎంక్వైరీ నివేదిక ద్వారా సామాజిక, విద్య, వెనుకబడిన వర్గాల రిజర్వేషన్ గురించి నివేదిక అందడం జరిగింది. తొందరగా పరిశీలించి ప్రభుత్వానికి తగు సూచనలు చేయడం ద్వారా కమిషన్‌కు పంపడం జరిగింది. మెమో నెం. 1171 తేది 13.12.2016 ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత శెట్టి బలిజ తోబాటు తొలగించబడిన 26 బి.సి. కులాల విద్య సామాజిక పరిస్థితి పరిశీలించమని మేము వారికి తగు సూచనలు చేయడం జరిగింది. 54శాతం ఉన్న బిసిలకు అన్ని రకాలుగా అవకాశం కల్పించాలని సామాజిక వేత్తకు, రచయితకు అవకాశం కల్పిచడం జరిగిందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్ కృష్ణయ్య :- అధ్యక్షా, బిసి కమిషన్‌కు అధికారాలు ఇవ్వాలని, బాధ్యతలు పెంచాలని మేము కోరాము. ఇప్పుడు ఉన్న కమిషన్‌కు కేవలం ఈ అమెండ్‌మెంట్ ద్వారా వచ్చే ఒకే ఒక అధికారం ఏమంటే ఛైర్మన్‌ను జుడీషియరీ పర్సనే కాకుండా నాన్ జుడీషియరీ పర్సన్ కూడా అపాయింట్ చేయవచ్చనే అమెండ్‌మెంటే తప్ప ఈ సమాజంలో జరుగుతున్న వివక్షత పట్ల గాని, ప్రభుత్వం అమలు చేసే రిజర్వేషన్లు, సంక్షేమ పథకాల గురించి సమగ్రంగా చెప్పాలి. ఇది చాలా ముఖ్యమైన కమీషన్. 54 శాతం జనాభా, 112 కులాలకు సంబంధించిన కమిషన్‌ను, వారి యొక్క ప్రయోజనాలను, అభివృద్ధిని, సామాజిక భద్రతను కాపాడాల్సిన కమిషన్. బిసి కులాల మీద అఘాయిత్యాలు జరుగుతున్నాయి. రజకులు, వడ్డెరలు, మత్స్యకారులు, పూసలోళ్లు వీరందరి మీద సంఘ బహిష్కరణ జరుగుతోంది. నేత కార్మికులకు మగ్గాలే ఉరి తాళ్లైపోయాయి. కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, విశ్వబ్రాహ్మణుల మీద, వారి వృత్తుల మీద బోగస్ కేసులు పెడుతున్నారు. అలాంటప్పుడు వారికి సామాజిక భద్రత కల్పించాలని అడుగుతున్నాను.

**2.10 ని.** అధ్యక్షా, బిసి వర్గాల వారిని మాట్లాడించడానికి కూడా వివక్ష చూపితే ఎలా? అని తెలియజేస్తున్నాను. మేము అమెండ్‌మెంట్ కావాలని అడుగుతున్నాము. ఇది పెద్ద విషయం కాదు, యుద్ధం చేసేది లేదు, తుపాకులు పట్టుకునేది లేదు, మేము అధికారాలను ఇవ్వమని అడుగుతున్నాము. కొన్ని విషయాలపై కులాల కమీషన్‌లు వెళ్లి పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ ఇస్తే చర్యలు తీసుకోవడం లేదని, అంటే హాస్టళ్లలో ఆహారం సరిగా పెట్టడం లేదని, టి.ఎస్.పి.ఎస్.సి.లో రిజర్వేషన్లు సక్రమంగా అమలు చేయడం లేదని అంటున్నారు. కనుక వీటిని ఇస్తే విచారణ జరిపే అధికారాలు ఇవ్వమని అడుగుతున్నాము, ఇదేమి తప్పు కాదు, కనుక వీరిని మాత్రమే నియమిస్తే ప్రభుత్వానికే పెద్ద పేరు వస్తుందని తెలియజేస్తున్నాను. కేవలం ఛైర్మన్ కోసం, తమకు ఇష్టమైన అభ్యర్థి కోసం అమెండ్‌మెంట్ చేశామనుకుంటారు, ఛైర్మన్ కోసం అమెండ్‌మెంట్ కాకుండా, 54శాతం జనాభా కోసం అమెండ్‌మెంట్ చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

డా.కె.లక్ష్మణ్:- అధ్యక్షా, కేవలం ఛైర్మన్ సవరణ కోసం మాత్రమే ఈ బిల్లు పెట్టారనే విషయం ఎక్కడా కూడా బిసి సమాజానికి తృప్తినివ్వదని తెలియజేస్తున్నాను. ఈ విషయాన్ని ముందు నుంచి మేము డిమాండ్ చేస్తున్నాము. ఛైర్మన్ కోసమే సవరణలు చట్టసభల్లో ఏ మేరకు నిలబడుతున్నాయనే విషయాలను నేను మునపే చెప్పాను. విస్తృతమైన అధికారాలు కల్పించాలనే ప్రస్తావన ఎక్కడా కూడా బిల్లులో పొందుపరచకపోతే, ప్రజలకు ఎటువంటి సంకేతాన్ని ఇస్తున్నారనేది తెలపాలని కోరుతున్నాను. బిసి సమాజానికి విశ్వాసం కలిగించే రీతిలో ఈ బిల్లులో కొన్ని అంశాలను పొందుపరిచినట్లైతే వారిలో ఆత్మవిశ్వాసం కలుగుతుంది. కేవలం సుధీర్ కమిటీ సిఫార్సుల కోసమన్నట్టు మంత్రి గారు మాట్లాడారు. రాజకీయ కోణంలో కమీషన్‌ను ఏర్పాటు చేశారనే భావన కనబడుతున్నది. ఈ రోజు బి.సిల స్థితిగతుల గురించి, కమీషన్ ఛైర్మన్‌కి పూర్తి హక్కులను కల్పించే విధంగా, కోరలు లేని బి.సి కమీషన్‌ను ఏర్పాటు చేసి ఛైర్మన్‌కి తుపాకి లాంటి హక్కులను కల్పించాలని కోరుతున్నాను. ఈ విధంగా కాకుండా నామ మాత్రంగా బి.సి కమీషన్ వేసి, ఛైర్మన్‌ను, సభ్యులను నియమించారంటే, కేవలం అలంకార ప్రాయమవుతుందని తెలియజేస్తున్నాను. గత సమైక్య రాష్ట్రంలో జరిగిన ఉదంతాలు మన కళ్ల ముందు ఉన్నాయి, కనుక అవి మరల తెలంగాణ రాష్ట్రంలో పునరావృత్తం కాకుడదని, అందుకోసం పూర్తి హక్కులు, కోరలు ఉండేటటువంటి కమీషన్‌ను ఏర్పాటు చేసి బి.సిలకు న్యాయం చేసే విధంగా ఈ బిల్లులో సవరణలు తీసుకురావాలని, మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జోగు రామన్న: అధ్యక్షా, ఈ రోజు అన్ని విషయాలను స్పష్టంగా చెప్పాను. గౌరవసభ్యులు సూచించిన అన్ని విషయాలను

కూడా ప్రభుత్వం ఆలోచించి, అన్ని విషయాలను పరిశీలించిన తరువాతనే చట్టంలో ఉన్న ప్రకారం అమెండ్‌మెంట్ కోసం ఈ బిల్లును పెట్టామని తెలియజేస్తున్నాను. కనుక దయచేసి సభ్యులందరూ బిల్లును ఆమోదించాలని కోరుతున్నాను.

***THE TELANGANA COMMISSION FOR BACKWARD CLASSES (AMENDMENT) BILL, 2016 (L.A.Bill No. 19 OF 2016)***

MR. SPEAKER: Now, the question is:

"That the Telangana Commission for Backward Classes (Amendment) Bill, 2016 (L.A.Bill No. 19 of 2016) be taken into consideration."

(PAUSE)

The Motion was carried and the Bill was considered.

MR. SPEAKER: I shall now put the Clauses to vote.

There are two Non-official Amendments to Clause 2, and they are before the House.

Now, the question is:

"That after the expression 'a Social Scientist' add "with proven track record of actual work in academic and social spheres".

"That after the expression 'a person of eminence' add "with proven track record of actual work of national and international repute."

(PAUSE)

The Motion was negatived and the Amendments were lost.

MR. SPEAKER: The question is:

"That Clause 2 does stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clause 2 was added to the Bill.

MR. SPEAKER: There are no Amendments to Clause 3, Clause 1, Enacting Formula and Short Title and they are before the House.

The question is:

"That Clause 3, Clause 1, Enacting Formula and Short Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was carried and Clause 3, Clause 1, Enacting Formula and Short Title were added to the Bill.

SRI JOGU RAMANNA (MINISTER FOR FOREST, ENVIRONMENT AND BACKWARD CLASSES WELFARE): Sir, I beg to move:

"That the Telangana Commission for Backward Classes (Amendment) Bill, 2016 (L.A.Bill No. 19 of 2016) be passed."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Telangana Commission for Backward Classes (Amendment) Bill, 2016 (L.A.Bill No. 19 of 2016) be passed."

(PAUSE)

The Motion was carried and the Bill was passed.

**ఖమ్మం (మహానగర ప్రాంత) పోలీసు బిల్లు, 2016**

**(ఎల్.ఎ.బిల్లు నెం.27/2016) (ఆమోదించబడినది)**

SRI K. TARAKA RAMA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT): Sir, on behalf of the Minister for Home, I beg to move:

"That the Khammam (Metropolitan Area) Police Bill, 2016 (L.A.Bill No. 27 of 2016) be taken into consideration."

MR. SPEAKER: Motion moved.

Now Discussion on the Bill.

SRI K. TARAKA RAMA RAO:Since discussion has already taken place at length in respect of the similar Bills, కనుక బిల్‌ను గౌరవ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య: అధ్యక్షా, కమీషనరేట్ల గురించి మునుపు చర్చ జరిగింది. కాని కొన్ని విషయాలపై మాట్లాడాలనుకుంటున్నాను. ఖమ్మం జిల్లా వైశాల్యంలో పెద్ద జిల్లా కనుక ఇద్దరు ఎస్.పిలను ఏర్పాటు చేస్తున్నందుకు సంతోషం. కాని రేడియేషన్‌లో రిస్ట్రిక్షన్ పెట్టడం వల్ల మధిరలో ఎర్రిపాలెం, ఖమ్మం జిల్లాకు దూరంగా ఉంటుంది. సత్తుపల్లిలో పెనుబల్లి, వెమ్సూర్, సత్తుపల్లి టౌన్ ఈ మూడు ఈ పరిధిలోకి రావడం లేదు. మొత్తం జిల్లాలను కమీషనరేట్ల పరిధిలోకి తీసుకువస్తే ఇబ్బంది లేదని, కాని ఈ విధంగా కాకుండా

డిస్టెన్స్‌ని పెట్టి ప్రజలకు ఇబ్బందులు కలిగితే మరో ఎస్.పిని నియమించవలసి వస్తుందని తెలియజేస్తున్నాను. వేరే జిల్లాలోకి వీటిని కలిపితే కలెక్టర్ ఒకరు, ఎస్.పి వేరొకరు అవుతారని తెలియజేస్తున్నాను. కనుక ఖమ్మం జిల్లా కలెక్టరేట్ పరిధిలో ఉన్న ప్రాంతాన్ని మొత్తాన్ని కమీషనరేట్ల పరిధిలోకి తీసుకవస్తే బాగుంటుందని, లేకపోతే కొన్ని మండలాలు నెగ్లెక్ట్‌కి గురైతే ఇబ్బందులు వస్తాయి. కనుక ఈ విషయాన్ని క్లారిఫై చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్:– అధ్యక్షా, మూడు నుంచి నాలుగు రోజుల క్రితం జరిగిన చర్చలో కమీషనరేట్ల గురించి చర్చించిన మాట వాస్తవమని తెలియజేస్తున్నాను. కాని ఆ రోజు కొత్త కమీషనరేట్ల ఏర్పాటుకు గల ఆవశ్యకత, ఏర్పాటు చేయడానికి గల నియమనిబంధనలు, పేరామీటర్స్ ఏమిటి? గైడ్‌లైన్స్ ఏమిటి? ఏ ఉద్దేశంతో కొత్త కమీషనరేట్లను ఏర్పాటు చేస్తున్నారనే విషయాలపై క్లారిటీ ఇవ్వలేదు, కనుక ఈ విషయాలను గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

(కొంతమంది టి.ఆర్.ఎస్. సభ్యుల నుంచి అంతరాయం)

ఆ రోజు చేపట్టిన చర్చలో కమీషనరేట్ల ఆవశ్యకత ఏమిటి? అనే విషయాలపై చర్చ జరగలేదు. So, it is important.

(కొంతమంది టి.ఆర్.ఎస్. సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, బిల్లు పాస్ చేసుకోవడంలో రెండు మాటలు చెబితే కూడా తట్టుకోలేని పరిస్థితిలో ఉన్నారు. ఎందుకంత అభద్రతా భావమని అడుగుతున్నాను. What is this Sir?

(కొంతమంది టి.ఆర్.ఎస్. సభ్యుల నుంచి అంతరాయం)

స్పీకర్ గారు హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టండి. 144 సెక్షన్‌ను విధించడానికి జిల్లా ఎస్.పికి ఏవైతే అధికారాలుంటాయో, ఆ అధికారాలు కొత్తగా ఏర్పాటు చేస్తున్న కమీషనర్‌కి అధికారాలు లేవన్న ఆలోచన, ఆందోళన, అనుమానం, ఆయా ప్రాంతాల్లో ఉందనే విషయం మా దృష్టికి వచ్చింది, కనుక ఈ విషయాలను నివృత్తి చేయాలని, సంబంధిత మంత్రి లేరు కనుక ఎవరైనా వీటి గురించి వివరించాలని కోరుతున్నాను.

(కొంతమంది టి.ఆర్.ఎస్. సభ్యుల నుంచి అంతరాయం)

ఎందుకు రాష్ట్ర మర్యాద పోగొడుతున్నారు. శాసనసభలో ముఖ్యమైన బిల్లుపై చర్చ జరుగుతుంటే, What is this? Is there any meaning? Is this the way to run the House? You go through the Financial Memorandum also. గవర్నమెంట్‌పై బర్డన్ పడుతున్నా కూడా దీనిని చేపడుతున్నారు. దేనికి Yes. If it is a positive indication, definitely we will go through కనుకనే ఈ అంశాలపై క్లారిటీ ఇవ్వమని అడుగుతున్నాను. ఖమ్మం, రామగుండం, కరీంనగర్, నిజామాబాద్, సిద్దిపేటలను కమీషనరేట్ల పరిధిలోకి తీసుకున్నారు.Why not Mahabubnagar? Why not Nalgonda?

2.20 మ. మనసుంటే మార్గం ఉంటుందన్నట్లు మీకు అక్కడే దృష్టి ఎందుకుంది. ఇది ఎందుకు కాదు. అనే విషయానికి కూడా క్లారిటీ రావలసి ఉన్నది.

(మైక్ కట్ చేయబడింది).

(కొంత మంది కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:– అధ్యక్షా, గతంలో ఇదే సభలో నాలుగు కమీషనరేట్లకు సంబంధించిన బిల్లు ప్రవేశపెట్టినప్పుడు, గతంలో ఆర్డినెన్స్ ద్వారా కమీషనరేట్లు ఏర్పాటైనప్పుడు నేను గౌరవముఖ్యమంత్రి కేసిఆర్‌గారితో అన్ని కార్పోరేషన్లను ఏర్పాటు చేసినప్పుడు ఖమ్మం కమీషనరేట్‌ను ఎందుకు ఏర్పాటు చేయలేదని అడగ్గా వారు తప్పకుండా దీన్ని కన్సిడరేషన్‌లోకి తీసుకుంటామని చెప్పడం జరిగింది. అందుకు ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(కొంత మంది కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ కె.తారకరామారావు:– అధ్యక్షా, ఖమ్మం కమీషనరేట్ అనే అంశంపైన గౌరవ సభ్యులు వెంకటవీరయ్యగారు మాట్లాడారు. వారి నియోజకవర్గంలోని కొన్ని మండలాలు కమీషనరేట్ పరిధిలో ఉన్నాయా లేవా అని ప్రస్తావించారు? ఆ విషయంలో వారికి స్పష్టతనిస్తూ, ప్రస్తుతం ఖమ్మం జిల్లా ఏదైతే ఉన్నదో ఆ ఖమ్మం జిల్లామొత్తం కూడా ఈ కమీషనరేట్ పరిధిలో ఉండబోతుందనే విషయాన్ని వారికి తెలియజేస్తున్నాను. గౌరవసభ్యులు సంపత్‌గారు మాట్లాడుతూ, గతంలోనే వారు ఇతర పోలీస్‌కమీషనరేట్ల విషయంలో సిద్దిపేట, నిజామాబాద్, రామగుండం విషయం గురించి చర్చకు వచ్చినప్పుడు వారు లేవనెత్తిన అంశాన్ని హోంశాఖ మంత్రిగారు సావధానంగా సమాధానం ఇచ్చారు. ఈ రోజు హోంశాఖ మంత్రిగారికి త్రివేంద్రంలో దేశంలోని అన్ని రాష్ట్రాల హోంమంత్రుల సమావేశం ఉండడం వలన వారు అక్కడకు వెళ్లవలసి వచ్చింది. వారి స్థానంలో ఈ బిల్లును ప్రతిపాదించే క్రమంలో మీరు లేవనెత్తిన ప్రతి అంశాన్ని ప్రభుత్వం సానుకూలంగా ఆ రోజే సమాధానం ఇచ్చింది కాబట్టి మళ్లీ కొత్తగా అభ్యంతరాలు లేకుండా ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించినట్లయితే

బాగుంటుందని అదే విధంగా గౌరవ శాసనసభ్యులు అజయ్‌కుమార్ గారు ఏదైతే చెప్పారో వారి అభ్యర్థన మేరకే గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ నిర్ణయం తీసుకున్నారు. సభ మొత్తం కూడా ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

### *THE KHAMMAM (METROPOLITAN AREA) POLICE BILL, 2016 (L.A. Bill No.27 of 2016)*

MR. SPEAKER: Now, the question is:

"That the Khammam (Metropolitan Area) Police Bill, 2016 (L.A.Bill No. 27 of 2016) be taken into consideration."

(PAUSE)

The Motion was carried and the Bill was considered.

MR. SPEAKER: I shall now put the Clauses to vote.

There are no amendments to Clauses 2 to 11, Clause 1, Enacting Formula and Short Title and they are before the House.

The question is:

"That Clauses 2 to 11, Clause 1, Enacting Formula and Short Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was carried and Clauses 2 to 11, Clause 1, Enacting Formula and Short Title were added to the Bill.

SRI K. TARAKA RAMA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT): Sir, on behalf of the Minister for Home, I beg to move:

"That the Telangana Value Added Tax (Fourth Amendment) Bill, 2016 (L.A.Bill No. 24 of 2016) be passed."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Khammam (Metropolitan Area) Police Bill, 2016 (L.A.Bill No. 27 of 2016) be passed."

(PAUSE)

The Motion was carried and the Bill was passed.

### భూసేకరణ, పునరావాసము మరియు పునఃపరిష్కారములో న్యాయమైన పరిహారము మరియు పారదర్శకతమైన హక్కు (తెలంగాణ సవరణ) బిల్లు, 2016

### (ఎల్.ఎ.బిల్లు నెం.26/2016) (ఆమోదించబడినది)

SRI THANNEERU HARISH RAO (MINISTER FOR LEGISLATIVE AFFAIRS): Sir, on behalf of the Deputy Chief Minister (Revenue), I beg to move:

"That the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Telangana Amendment) Bill, 2016 (L.A.Bill No. 26 of 2016) be taken into consideration."

MR. SPEAKER: Motion moved.

There are both Official and Non-official Amendments given by the Minister and Members respectively and they are deemed to have been moved.

The Statement of Objects and Reasons has been revised and it is laid on the Table of the House.

Now discussion on the Bill.

శ్రీ టి. హరీష్‌రావు:– అధ్యక్షా, భారత రాజ్యాంగం ఆర్టికల్ 298ప్రకారంగా రాష్ట్రాలకు భూసేకరణ ద్వారా భూమిని కొనుగోలు చేసేటువంటి అధికారాన్ని కల్పించింది. అందులో భాగంగానే మన రాష్ట్రప్రభుత్వం జివో.నెం.123, 190, 191 ప్రకారం మనం భూసేకరణను కూడా చేపట్టడం జరిగింది. ఈ జీవోల అమలు విషయంలో కొన్ని రాజకీయపక్షాల వాళ్లల్లో కొందరు అనుమానాలను, అపోహలను కలిగించే ప్రయత్నం చేశారు. వాటన్నింటిని కూడా నివృత్తి చేయడానికి ఆ యొక్క భూసేకరణ విధానానికి ఒక చట్టరూపాన్ని తేవడం కోసం ఈ రోజు ఈ చట్టాన్ని తీసుకురావడం జరుగుతోంది. ముఖ్యంగా కేంద్రప్రభుత్వమే ఈ 2013యాక్ట్‌కు మూడుసార్లు ఆర్డినెన్స్ తీసుకొచ్చి దాన్ని చట్టరూపంలో తీసుకొనిరావడానికి ప్రయత్నం చేశారు. మొదటి ఆర్డినెన్స్ డిసెంబర్ 31, 2014లో ఒకసారి, ఏప్రిల్ 3, 2015లో ఒకసారి, మే 30, 2015లో మూడుసార్లు ఆర్డినెన్స్‌లు వచ్చాయి. అయితే ఈ ఆర్డినెన్స్‌లు రాజకీయకారణాల వలన మరియు ఇతర కారణాలు ఏవైనా రాజ్యసభలో అది చట్టరూపం కాలేదు. కేంద్రంలో రాష్ట్రాల ముఖ్యమంత్రులతో జరిగే నీతిఆయోగ్ సమావేశంలో గౌరవ ప్రధానమంత్రిగారు మీ స్వంత చట్టాలను చేసుకోండని ఆ సమావేశంలో చెప్పడం జరిగింది.

Mr. Arun Jaitly, the Hon'ble Union Minister while speaking on LARR Act stated that acquisition of properties is in the Concurrent List. The proviso to Article 254 (2) clearly provides that a State Government can bring in legislation on concurrent list subject without there being any conflict with the Central Legislation provided President's assent is given to such list. The States are fully empowered to amend the LARR Act, 2015 and seek President's assent before the amendment can be effected. That has been precisely agreed to in the Meeting convened by NITI AYOG.

ఇది జరిగిన క్రమంలో వివిధ రాష్ట్రాలు స్వంత చట్టాలను చేసుకోవడం జరిగింది. ప్రధానమంత్రిగారి స్వంతరాష్ట్రం గుజరాత్ నుంచి మొదలుకొని అనేకరాష్ట్రాల్లో ఈ స్వంత చట్టాలను తెచ్చుకోవడం జరిగింది. గతంలో కూడా భూసేకరణ చట్టాలకు అనేక అమెండ్‌మెంట్లు ప్రెసిడెంట్ యొక్క అసెంట్ ద్వారా మనం రాష్ట్రంలో తీసుకున్నాము. నాగార్జునసాగర్ ల్యాండ్ అక్విజేషన్ 1956 కావచ్చు, ల్యాండ్ అక్విజేషన్ యాక్ట్ 1959, విశాఖపట్నం స్టీల్ ప్రాజెక్టు 1972, ల్యాండ్ అక్విజేషన్ 1976, ల్యాండ్ అక్విజేషన్ యాక్ట్ 1983 గతంలో కూడా తీసుకొచ్చారు. అంటే సులభతరమైన, వేగవంతమైన భూసేకరణ చేయడానికి గతంలో మన రాష్ట్రంలో ఇలాంటి సవరణలు చాలా వరకు తీసుకురావడం జరిగింది. మనకు కొత్త రాష్ట్రం ఏర్పడినటువంటి క్రమంలో ప్రజల యొక్క ఆకాంక్షలను నిజం చేయాలనే ఉద్దేశంతో ఏ నీళ్లకోసం అయితే మనం పోరాడామో, అన్ని రంగాలల్లో ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి వేగవంతమైనటువంటి భూసేకరణ అవసరం ఉంది. అందుకోసం ఈ చట్టాన్ని తీసుకురావడం జరుగుతుంది.

The right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement Act, 2013 was enacted with the object of providing fair compensation to the owners of the land and certain benefits to the affected families.

Pursuant to Andhra Pradesh Reorganization Act, 2014, the State of Telangana was formed. The newly formed State has to create several irrigation, infrastructure and drinking water projects which are inevitable for the development of the State. In order to achieve the said purpose, the State has to acquire land for the purpose of construction of projects. However, the State of Telangana has faced difficulties in acquiring the land under Act No.30 of 2013. In order to facilitate land acquisition for various developmental projects in the State of Telangana it is necessary to make certain amendments to the procedure for acquiring land without in any way affecting the benefits of the owners of the land and the affected families. Accordingly to achieve the said purpose, the need to amend the Act 30 of 2013 for the State of Telangana has become necessary. It has been provided in the Act (i) to exempt certain projects vital to the National Security, Defence, Irrigation and other projects from the requirement of Chapter II and Chapter III of the Act 30 of 2013 (ii) to enable the Collector to pass an Award for acquiring the land after taking consent of the interested person without making an enquiry, and (iii) to clarify the proviso under Section 24(2) which should be read only with enacting clause in Section 24(2) excluding the period during which the land proceedings were held up on account of any proceedings of the Court (iv) to enable the State Government to acquire the land by entering into Agreement and (v) to enable the State Government to acquire the land for project by paying lump sum amount under Rehabilitation and Resettlement.

**2.30 ము.** గౌరవ సభ్యులకు మనవి చేసేదేమిటంటే, ఎక్కడైతే రైతులు, ల్యాండ్ ఓనర్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ భూమిని తమ అగ్రీడ్ రేటుకు ప్రభుత్వానికి ఇవ్వడానికి సిద్ధపడతారో దానికి సంబంధించి జీ.ఓ., 123, 190, 191 ద్వారా ఏదైతే భూసేకరణ చేస్తున్నామో దాన్ని ఒక చట్ట రూపంగా తీసుకురావడానికి ఈ ప్రయత్నం జరుగుతోంది. ఎక్కడైతే రైతులు, ల్యాండ్ ఓనర్ భూమిని ఇవ్వడానికి ముందుకు రారో అక్కడవారు 2013 చట్టాన్ని కోరుకుంటే ఆ చట్ట ప్రకారం చేసుకునే వెసులుబాటు ఇప్పుడు కూడా ఉంటుంది. 2013 చట్టాన్ని మొత్తంగా రద్దు చేస్తున్నారనే అపోహలు, అనుమానాలు కలిగించే ప్రయత్నం కొంతమంది చేస్తున్నారు. మన రాష్ట్రంలో అమలౌతున్న జీ.ఓ.నెం. 123ను ఒక చట్ట రూపంలోకి తీసుకు వస్తున్నాము. ఇప్పుడు కూడా మన రాష్ట్రంలో రైతులు, భూ యజమానులు ఒప్పుకున్న దగ్గర 123 యాక్ట్ ప్రకారం వెళుతున్నాము, వారు ఒప్పుకోని దగ్గర 2013 యాక్ట్ ప్రకారం ఆటోమేటిక్‌గా కొన్ని వేల ఎకరాల భూసేకరణ చేయడం జరిగింది. ఇప్పటివరకు మనం ఏదైతే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో భూసేకరణ చేస్తున్నామో దానికి ఒక చట్ట రూపాన్ని తీసుకు రావడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డి:- మనం కోరుకున్న తెలంగాణ వచ్చింది. భాషా పరంగా కొన్ని మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. ఇందులో కొన్ని పదాలు ఎవరికీ అర్థం కాకుండా ఉన్నాయి. మీకు అర్థం అవుతోందేమో కానీ చాలా మందికి అర్థం కావడం లేదు. స్వాధీకృతుడైన అధికారి,

ఉపరిషద్గము, పరిచ్ఛేదము, సంప్రూనామము, వ్యావృత్తులు, తెలంగాణ సంచిత నిధి, ఇలాంటి భాషను మార్చుకొని తెలంగాణ భాష పెట్టుకుందాము, మాకు ప్రజలకు అర్థం అయ్యేలా డ్రాఫ్ట్ చెయ్యాలి, ఇప్పుడే కాకపోయినా భవిష్యత్తులో అయినా భాషను మార్చుకుందామని మీ ద్వారా నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: సింప్లిఫై చేసే పద్ధతి ఏమన్నా ఉంటే తప్పకుండా ఆలోచిద్దాము.

శ్రీ టి.జీవన్ రెడ్డి:- 2013 భూసేకరణ చట్టానికి సంబంధించి ఏ పరిస్థితుల్లో మార్పులు తీసుకురావడం జరిగిందో గౌరవ మంత్రి గారు సూచించడం జరిగింది. ఆనాడు కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం నెపంతో, వివిధ పరిశ్రమలు సెజ్‌ల నెపంతో అప్పుడున్నటువంటి 1894 ల్యాండ్ అక్విజేషన్ యాక్ట్‌కు అనుగుణంగా జాతీయ స్థాయిలో వివిధ రాష్ట్రాలలో 1894 It was enacted during the British regime. దాన్ని ఆసరా చేసుకొని విచ్చలవిడిగా భూసేకరణ చేయడం ల్యాండ్ ఓనర్లు, రైతాంగము, రైతు కూలీలు, ల్యాండ్ ఓనర్ల పైన ఆధారపడ్డ వృత్తి పన్ను వారు నిర్వాసితులు కావడం, నిరాశ్రయులు కావడంతో వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని అప్పటి కేంద్ర ప్రభుత్వం ల్యాండ్ ఓనర్లకు దాంతోపాటు ఆ భూమిపై ఆధారపడ్డ వ్యవసాయ కూలీలకు, వృత్తిపన్నుల వారికి, ఆ గ్రామంలో ఉండే వారందరికీ కూడా చట్టపరంగా హక్కు కలిగించే విధంగా ల్యాండ్ అక్విజేషన్ యాక్ట్ 2013ను రూపొందించడం జరిగింది.

ఈ 2013 యాక్ట్ ఏదో ఆదరాబాదరాగా రూపొందించింది కాదు. ఆనాటి యు.పి.ఎ. ప్రభుత్వం అప్పటి పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకొని, ఆనాడు ఎన్.డి.ఎ. ప్రతిపక్షంలో ఉండి కూడా చట్టం యొక్క స్పిరిట్‌ను దృష్టిలో ఉంచుకొని ఈ యాక్ట్‌ను తీసుకు వచ్చారు. ఈరోజు ప్రాజెక్టుల నిర్మాణ నెపంతో, సెజ్‌ల నిర్మాణ నెపంతో భూ యజమాని చట్టపరంగా అతనికి లభించాల్సిన పరిహారం పొంద లేకపోతున్నాడు. The property right is a fundamental right. ఆస్తి హక్కు అనేది మన భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కు. ప్రజా అవసరాల దృష్ట్యా ప్రభుత్వం భూసేకరణ చేయవచ్చు కాదనను, కానీ భూసేకరణ చేసే పరిస్థితుల్లో ఎట్టి పరిస్థితుల్లో కూడా ఒక ప్రాజెక్టు నిర్మాణంతో ఆ ఆయకట్టుతో లబ్ధి పొందే రైతాంగాన్ని తీసుకున్నా, ఒక పరిశ్రమ ఏర్పడితే దాని వల్ల లబ్ధి పొందే పారిశ్రామిక వేత్తలే గాని, అందులో పని చేసే ఉద్యోగులే గాని అంతకంటే ముఖ్యంగా ఈ ల్యాండ్ పోయి నిర్వాసితులుగా ఉన్న వారికి మెరుగైన జీవనోపాధి పొందే విధంగా హక్కు కలిగించాలని, రక్షణలో భాగంగా చట్టంలో ఒక హక్కును రూపొందించడం జరిగింది.

గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఆనాడు మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యుడిగా ఈ చట్టాన్ని సమర్ధించడం జరిగింది. ఈరోజు పార్లమెంటు సమర్ధించడమే కాదు, ముఖ్యమంత్రి గారు కూడా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల శంకుస్థాపన సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లాలోని కరివేన గ్రామంలో ఒక ప్రాజెక్టు నిర్మాణంతో ఎవరైతే నిర్వాసితులు అవుతున్నారో ఆ నిర్వాసితులకు వారి ఆలోచనలకు అనుగుణంగా ల్యాండ్ టు ల్యాండ్ కలిపించడం జరుగుతుంది. నిర్వాసితుల కుటుంబంలోని వారికి ఉద్యోగం కల్పించడం జరుగుతుంది. ఆ నిర్వాసితుణ్ణి పూర్తి స్థాయిలో సంతృప్తుణ్ణి చేసిన తరువాత మాత్రమే అక్కడ గడ్డపార పెట్టడం, పనులు మొదలు పెట్టడం జరుగుతుందని చెప్పడం జరిగింది.

సాధారణంగా ముఖ్యమంత్రి గారు శాసనసభలో గాని, బయట గాని వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తే దాన్ని ప్రభుత్వ విధానంగా మనం భావిస్తాము. ఇక్కడ ఎల్.ఎ. యాక్ట్ 2013కు ఏవైతే మార్పులు ప్రతిపాదించడం జరిగిందో దాన్ని చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. Certain sections were totally deleted. Chapters 2 and 3 are deleted. The L.A Act will continue. ప్రభుత్వం మేము కొన్ని మార్పులు మాత్రమే చేస్తున్నామని చెప్పడం జరిగింది. కొన్ని సెక్షన్స్ తొలగించిన తరువాత దేన్ని ఆధారంగా చేసుకొని ఆ నిర్వాసితుడు ముందుకు వెళతాడో ఆలోచన చేయాలని నేను కోరుతున్నాను. Yes. It is concurrent list. It is a Central Act. నేను కాదనడం లేదు. సెక్షన్ 107కు అనుగుణంగా ఈ అమెండ్‌మెంట్ ప్రతిపాదించడం జరిగిందని చెప్పడం జరిగింది. అరుణ్ జెట్లీ గారైనా, ప్రధాన మంత్రి మోదీ గారైనా సరే పార్లమెంటులో ఈ చట్టాన్ని మార్పు చేసుకునే అవకాశం వారికి ఉంది నేను కాదనడం లేదు. కానీ చట్టాన్ని ఉల్లంఘిస్తూ మీకు అనుగుణంగా మీరు సెంట్రల్ యాక్ట్‌లో మార్పులు చేసుకోమని సూచిస్తూ ఉంటే అది చట్టాన్ని ఉల్లంఘించడం అవుతుందని మనవి చేస్తున్నాను. Yes. Section 102 says like this: 'Nothing in this act shall prevent any State for enacting any law to enhance or add to the entitlements enumerated in this act. It confers higher compensation than tabled in this act. It confers rehabilitation and re-settlement which is more beneficial provided under this act.' ఈ చట్టంలో ఉన్న దాని కంటే రాష్ట్రపరిధిలో Kindly go through Section 108 – Sub-Section (2). 'Where a State law passed by the Government of State offers

more beneficial rehabilitation and resettlement provisions under that act ie., State act or the policy of the State under the act of 2013 the affected persons of his family or members of his family has option to avail such rehabilitation and resettlement provisions under such State law or such policy of the State instead under this act. This clearly indicates.

**2.40 ప.** చట్టాన్ని రూపొందించుకోడానికి మీకు అవకాశం కల్పించబడింది. కేంద్రప్రభుత్వం 2013 లో ల్యాండ్ అక్విజేషన్ యాక్ట్‌ని తీసుకొచ్చారు. As it is దానితో కంపేర్ చెయ్యాలి అధ్యక్షా. You cannot delete certain sections. You cannot delete some chapters and insist on compensation. అది ఈ చట్టం యొక్క స్పిరిట్ కాదు, ఉద్దేశ్యం కాదని అంటున్నాము. రాష్ట్ర ప్రభుత్వం నిజంగా బెటర్ యాక్ట్ తీసుకొస్తుందని అంటే we welcome it. 2013 చట్టానికంటే మెరుగైన జీఓ నెం. 1,2,3 లు తీసుకొచ్చారు. పరిస్థితి ఏ విధంగా ఉందో గమనించాలి. రైతు భూమిని ఇష్టంగా ఇస్తే సంతోషం. రైతుకు ఆయన హక్కును గురించి తెలియజేయవలసిన బాధ్యత మన మీద ఉంది. తెలంగాణ రాష్ట్రాన్ని మనం ఏర్పాటు చేసుకున్నాము. నిధులు, నీళ్లు, నియామకాలు అని కొత్త రాష్ట్రాన్ని తెచ్చుకున్నాము. నీటి వినియోగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాము. దానిని ఎవరూ డిస్‌ప్యూట్ చెయ్యడం లేదు. ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించి అసలు డీ.పీ.ఆర్.లే రాలేదు. వేములఘాట్ పరిస్థితి ఏ విధంగా గౌరవ మంత్రి గారికి తెలియనిది కాదు. జానారెడ్డి గారు, ప్రతిపక్ష నాయకుడిగా, వాస్తవ విషయాలను తెలుసుకోవాలని వేములఘాట్‌ని సందర్శించాలని ప్రయత్నం చేస్తే he was arrested, taken to police station and confined. Not only Jana Reddy but also Shabbir Ali and Uttam Kumar. All the Congress legislators అక్కడే ఉన్నాము అధ్యక్షా. తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ్యులకు, ప్రతిపక్షనాయకుడికే ప్రాథమిక హక్కులు లేకపోతే ఎవరికి ఉంటాయి? జీఓ నెం. 1,2,3ల కంటే మీరు బాగా పని చేస్తే వెల్‌కమ్. దానికి ఎందుకు ఇంత దాగుడుమూతలు? జీఓ నెం. 1,2,3లకు సంబంధించి రిహాబిలిటేషన్ ప్యాకేజ్ ఉందా? పునరావాసం ప్రధానం అధ్యక్షా. మార్కెట్ వాల్యూ గురించే మీరు ఎప్పుడు మాట్లాడతారు. ఎల్.ఏ యాక్ట్ ఏమి చెబుతుంది? గ్రామీణ ప్రాంతాలలో మార్కెట్ వాల్యూ కంటే మూడింతలు ఇవ్వాలని చెబుతుంది. ఎల్.ఏ యాక్ట్ 1894 it was only one time plus 30% solution. L.A Act, 1894 was limited to only one time plus 30% solution. L.A Act, 2013 is 1.5% plus 100% solution which comes to 300 times. అంటే, ఎల్.ఏ యాక్ట్ 2013ను, ఎల్.ఏ యాక్ట్ 1894 తో పోల్చుకుంటే 130 టైమ్స్ మోర్ ఉంటుంది అధ్యక్షా. రైతుకు పరిహారం చెల్లిస్తామంటున్నారు. రైతు మీద ఆధారపడిన కూలీల సంగతి ఏమిటి? అక్కడి వృత్తి పనుల సంగతి ఏమిటి? Before going for any acquisition సోషల్ ఇంపాక్ట్ అనే అంశాన్ని పూర్తిగా చట్టం నుండి తొలగించి ఈ ప్రాజెక్టు నిర్మాణంతో సమాజం మీద పడబోయే పరిస్థితులను సమీక్షించుకోవలసిన అవసరం చట్టంలో నెలకొల్పబడింది. Social impact on the land acquisition – Chapter 2 clearly indicates determination of social impact and public purpose. For which you have to constitute a committee. మీకు ఎక్కడా కమిటీ వేయలేదు. దాని గురించి స్టడీ చెయ్యలేదు. Appraisal of social impact assessment reported by an expert group in which an expert group constituted under sub-section (1) shall include the following namely, two non-official social scientists and two representatives of Panchayat, Gram Sabha or Municipality or Municipal Corporation, as the case may be. Two experts on rehabilitation and technical expert in the subject relating to ఇవన్నీ ఉన్నాయి. మీరు ఇరిగేషన్ విధానాలు అవలంభించబోతున్నారు. ప్రాజెక్టుల నిర్మాణం అనే నెపంతో బలవంతంగా భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం భూకబ్జాలకు పాల్పడుతుందా అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ప్రజానీకానికి అండగా నిలబడవలసిన రాష్ట్రప్రభుత్వమే బలవంతంగా భూములు లాక్కునే ప్రయత్నం చేస్తే ఏమనాలి? ఊళ్లలోకి వెళ్తే తెలుస్తుంది. ఇక్కడ కూర్చొని మాట్లాడితే ఏమి తెలుస్తుంది? సభలో బలం ఉంది. ప్రతిపక్షాలను మాట్లాడనివ్వము. మేము అన్నదే నడుస్తుందని మీరు అనుకుంటే ఎట్లా?

సెక్షన్ 26 అధ్యక్షా.

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

మేము ఇంపార్టెంట్ ప్రాజెక్ట్స్ కట్టాము. మీలాగ చెయ్యలేదు. శ్రీరాంసాగర్, ఎల్ ఎండ్ టి, నాగార్జున సాగర్, జూరాల, శ్రీశైలం ప్రాజెక్టులు కట్టాము. మీలాగ కాదు.

మిస్టర్ స్పీకర్ : మీరు చెప్పాలనుకునే వ్యాలిడ్ పాయింట్స్ చెప్పండి.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, 1894 యాక్ట్‌కు అనుగుణంగా పరిహారం చెల్లిస్తామని చెప్పడం జరిగింది. 2013 యాక్ట్ ఏదైతే ఉందో దాంట్లో 1894 యాక్ట్ కంటే 130 టైమ్స్ ఎక్కువగా నష్టపరిహారం చెల్లించాలని చట్టం రూపొందించబడింది. రివైజ్ అండ్ అప్‌డేట్ అని యాక్ట్‌లో ఉంది. రిజిస్ట్రేషన్ వాల్యూని, మార్కెట్ వాల్యూకి అనుగుణంగా టైం టు టైం దాన్ని అప్‌డేట్ చేయవలసిన ఆవశ్యకత ఉంది. This is what the value registration act says. దీనిని ఎల్‌ఏ యాక్ట్‌లో ఇన్వోక్ చేసుకున్నాము. 2013లో ల్యాండ్ వాల్యూ రిజిస్ట్రేషన్ యాక్ట్ ఉంది. అది అప్‌డేట్ చేసుకున్నాము. నాలుగు సంవత్సరాలు గడుస్తోంది. టూ టైమ్స్ రివైజ్ చేయవలసిన ఆవశ్యకత ఉంది. మార్కెట్ వాల్యూ అయిదు లక్షల రూపాయలుంది. నేను ఆరు లక్షల రూపాయలు ఇస్తున్నాను. మార్కెట్ వాల్యూ అయిదు లక్షలు ఉందని ఎప్పుడైతే ప్రభుత్వం భావిస్తోందో దానికి మూడింతలు ఇవ్వాలంటే రూ. 15 లక్షలు అవుతుంది.

శ్రీ టి. హరీష్‌రావు : కర్నాటకలో ఎంత ఇస్తున్నారు?

శ్రీ టి. జీవన్ రెడ్డి : అక్కడికి వెళ్లి చూద్దాము. What do you mean by ascertaining? As far as delegation powers are concerned you are delegating powers to the district collector at his discretion. భూసేకరణ చట్టం 2013ని కేంద్రప్రభుత్వం రూపొందించింది. దాని రూపురేఖలు మార్చేస్తున్నారు. అసలు ఈ చట్టం నిలుస్తుందా? మళ్లీ మీరు అభాసుపాలవుతారు. న్యాయస్థానంలో ఎదురుదెబ్బలు తింటున్నారు. Definitely the aggrieved party will go to the Court of law. చట్టంలో మార్పులు, చేర్పులు ప్రజాహితంగా చెయ్యండి. అధ్యక్షా, కన్సెంట్ అవార్డ్ రూపొందించినా, కన్సెంట్ అవార్డ్‌కు అనుగుణంగా సేకరణ జరిపినా పునరావాసం గురించి చెప్పలేదు. పునరావాసం గురించి ఇంక్లూడ్ చేసే విధంగా కలెక్టర్ గారికి కనీసం హియరింగ్ లేకుండా చేసిన విషయం ఆశ్చర్యకరం.

**2.50 ప.** అసలు ఈ రాష్ట్రంలో పౌరహక్కులు, సమాజం ఏం కావాలి? Anytime if land acquisition process is initiated చట్టం ప్రకారం భూసేకరణ గానీ నష్టపరిహారం చెల్లింపు గానీ 5 సంవత్సరాలలోపు ప్రక్రియ పూర్తి కావాలి. ఒకవేళ పూర్తి కాకపోతే the land acquisition invoked would be lapsed. అంటే మళ్లీ కొత్తగా చర్యలు చేపట్టాలి అనే విధానాన్ని కూడా తొలగించారు. ఏ ఉద్దేశం కొరకు భూసేకరణ చేస్తున్నారో ఆ ఉద్దేశం నెరవేర్చని పరిస్థితిలో అంటే 5 సంవత్సరాలలో పూర్తి చేయకపోతే సెక్షన్ 101 ప్రకారం the land can be resumed back. ఇది క్లియర్‌గా చట్టం ఉన్నప్పుడు ప్రభుత్వానికెందుకింత కక్ష్య అని అడుగుతున్నాను.

MR.SPEAKER: Jeevan Reddy garu, please conclude.

SRI T.JEEVAN REDDY: Sir, I am not deviating. I am only trying explain the lapses in the Bill. In Section 40 after the words **“**approval of Parliament**”** they have added “directions from the Central Government to the State Government”. నిజంగా ఈ చట్టంలో ఏమైనా మార్పులు చేయాలని భావించినా only Parliament will have powers. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి లేనటువంటి హక్కులను కల్పించుకొని ప్రజలపై భారంపడి, ప్రజలను ఆందోళనకు గురిచేసే విధంగా Chaper – 8 Establishment of Land Acquisition, Rehabilitation & Resettlement Authority. చట్టం అమలుకు వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు అవుతున్నది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నది. చట్టం అమలులో ప్రభుత్వ పారదర్శకత ఏ మేరకు అమలులో ఉన్నదో తెలియజేస్తున్నది. ఎవరైనా అగ్రీవ్డ్ పార్టీ పరిహారం పొందే విషయంలో అతనికి న్యాయం జరగలేదని భావిస్తే instead of going to the Court, Land Acquisition, Rehabilitation & Resettlement Authority. ఆ ప్రకారంగా కాన్‌స్టిట్యూట్ చేయాల్సి ఉంది. కానీ ఇంతవరకు కాన్‌స్టిట్యూట్ చేయలేదు. It will have quasi judiciary powers. The Chairman must be a District Judge rank. The Presiding Officer should be District Judge or retired judge.He is a qualified legal practitioner and so and so. భూసేకరణ చట్టం ప్రజలకు రక్షణగా నిలవాలి. సెకండ్ షెడ్యూల్‌లో మనం రూల్స్ ఫ్రేమ్ చేసుకోవడం జరిగింది. Suppose where land is acquired land to land one crore. If the land belongs to SC/ST. అదే దళితులైతే రెండున్నర ఎకరాల వరకు భూమినిచ్చే అవకాశమున్నది. మనం ఏ ప్రాజెక్టు నిర్మాణం చేయాలని తలపెట్టినా ఆ ప్రాజెక్టు నిర్మాణంలో గానీ, ఏ పరిశ్రమ ఏర్పాటు చేయాలని తలంచినా గానీ, ఆ పరిశ్రమలో కానీ ఏ సెజ్ ఏర్పాటు చేయాలని తలంచినా గానీ దళితులకు రెండున్నర ఎకరాల వరకు భూమినిచ్చే అవకాశమున్నది. ప్రభుత్వపరంగా ఒక ఉద్యోగం కూడా కల్పించాలి. ఒకవేళ ప్రభుత్వ ఉద్యోగం కల్పించే అవకాశం లేకపోతే వారికి నగదు రూపకంగా రూ.5 లక్షలు చెల్లించే విధంగా చట్టాన్ని

2013, భూసేకరణ చట్టంలో కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. ఇది కాకుండా నెలకు రూ.2వేలు, shifting of property Rs.50,000/- . 2014 భూసేకరణ చట్టం నిర్వాసితులకు అండగా నిల్చే చట్టం ఇంత పటిష్టంగా ఉంటే ఈ ప్రభుత్వానికి లేని హక్కును దఖలు పర్చుకున్నారని అంటున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు:– అధ్యక్షా, వారి ప్రసంగం మొత్తం పూర్తయిన తరువాత నేను సమాధానం చెబుతాను గానీ వారు పదేపదే రిపీట్ చేస్తున్న అంశమేమిటంటే మా ప్రభుత్వానికి లేని హక్కును చేస్తున్నారని అంటున్నారు. He is repeating. Constitution – Page 16 per the Constitution Page No.162. Where a law made by the Legislation of a State with respect to one of the matters enumerated in the concurrent list contains any provisions repugnant to the provisions of an earlier law made by the Parliament or an existing law with respect to matters than the law so made by the State Legislature of such State shall, if it has been, reserved for consideration of the President and has received his ascent. ఇందులో అర్థమవుతున్నదేమిటంటే ఏదైనా కేంద్ర ప్రభుత్వం చట్టం చేసినప్పటికీ మన రాష్ట్రప్రభుత్వానికి చెందిన సబ్జెక్టులో మీరు చట్టాన్ని పాస్ చేసుకొని రాష్ట్రపతి అనుమతి పొందితే అది ప్రివైల్ అవుతుంది. ఆ విధంగా చేసుకునే అధికారం రాష్ట్రాలకు ఉన్నదనేది చాలా స్పష్టంగా ఉంది. సభ్యులు జీవన్‌రెడ్డి గారు పదేపదే చెబుతున్న విషయమేమిటంటే ఈ రాష్ట్రానికి అధికారం లేదు, చట్టం లేదు అనే విషయాన్ని చెబుతున్నారు. నీతి ఆయోగ్ సమావేశంలో కూడా అరుణ్‌జైట్లీ గారు, ప్రధానమంత్రిగారు చెప్పారు. ఇది కాన్‌స్టిట్యూషన్ చెబుతున్నది. మాకు లేని అధికారాన్ని మేం చేస్తున్నామనే తప్పుడు సమాచారంతో సభను తప్పుదోవ పట్టించొద్దు. మీరు సీనియర్ సభ్యులే కాకుండా ఒక న్యాయవాది కూడా. అయిదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా పనిచేసిన మీరు ఈ రకంగా మాట్లాడటం తగదు కాబట్టి రెక్టిఫై చేసుకోవాల్సిందిగా వారిని కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ మంత్రిగారు రాష్ట్ర ప్రభుత్వానికున్న హక్కు గురించి చెప్పారు. మేం కాదనడం లేదు. కానీ కేంద్ర ప్రభుత్వం రూపొందించిన చట్టానికి అమెండ్‌మెంట్ ప్రతిపాదించే హక్కు రాష్ట్రానికి లేదని చెబుతున్నాను. భూసేకరణ చట్టాన్ని రూపొందించుకోవడానికి లేదంటే to compare it with the L.A.Act 2013 ఈ ప్రభుత్వానికి లేదని చెప్పడం లేదు. 2013 భూసేకరణ చట్టంలో పేర్కొనబడిందని చెబుతున్నాను. Sec.107 says that giving powers to the State Government భూనిర్వాసితులకు మెరుగైన పరిహారం చెల్లించే విధంగా

**3.00 మ.**

భూ సేకరణ వల్ల ప్రభావితం అయ్యే కుటుంబాలను రిహాబిలిటేట్ చేసే విధంగా మీరు మెరుగైన చట్టాన్ని రూపొందించుకోవడానికి మీకు అవకాశం ఇచ్చారు. If you go to Section 108 sub clause 2 దానిని కూడా నేను పేర్కొన్నాను. ఈ సెక్షన్‌కు 108 సబ్‌క్లాజ్–2 కు అనుగుణంగా మీరు రూపొందించే Section 102 what it says is that , మీరు రూపొందించే చట్టం ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ చట్టం –2013 రెండింటిని పోల్చి చూసుకుంటే భూ నిర్వాసితులకు ఏది మెరుగ్గా ఉంటే దానిని ఆప్ట్ చేసుకునే అవకాశం సెక్షన్–102 సబ్‌క్లాజ్–2 ఇచ్చింది. మీరు భూసేకరణ చట్టం–2013 రూపురేఖలే మార్చేస్తే, certain chapters deleted, certain chapters amendment చేస్తే భూ నిర్వాసితులకు ఆప్షన్ ఎక్కడ ఉన్నది? మంత్రి గారూ, నేను సభను తప్పు దోవ పట్టించడం లేదు. మంత్రి గారు ఉద్దేశపూర్వకంగా సభను తప్పుదోవ పట్టిస్తున్నారా లేకుంటే

( ఈ దశలో మైక్ కట్ చేయడం జరిగింది)

(అంతరాయం)

(తనకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సభ్యుడు కోరడం జరిగింది.)

మిస్టర్ స్పీకర్:- సైలెన్స్ ప్లీజ్, పది నిమిషాల నుంచి వారిని కంక్లూడ్ చేయాల్సిందిగా చాలా సార్లుగా రిక్వెస్ట్ చేస్తున్నాను. చట్టంపై చర్చ కాబట్టే వారు 35–40 నిమిషాల పాటు మాట్లాడారు. చట్టం మీద ఇంకా అందరూ మాట్లాడాల్సి ఉంది. మంత్రి గారు క్లారిఫై చేయాల్సి ఉంది. ఇంకా వోటింగ్‌కు పోవాల్సి ఉంది. లాస్ట్ టు మినిట్స్.

శ్రీ టి. జీవన్ రెడ్డి:- రాష్ట్ర ప్రభుత్వం మంత్రి గారు సభను తప్పుదోవ పట్టిస్తుండాలి, లేకపోతే అధికారులు మంత్రిగారిని మిస్‌గైడ్ చేస్తుండాలి? భూ నిర్వాసితుల పట్ల మీకు నిజంగా సదుద్దేశం ఉంటే, let the Government bring a separate legislation, మీరు నిర్వాసితులకు అవకాశం ఇవ్వండి. 2013 చట్టం ఈ విషయాన్ని చెబుతోంది, రాష్ట్రప్రభుత్వం రూపొందించిన చట్టం ఈ విషయాన్ని చెబుతోంది, కావున ఈ రెండింట్లో ఏది మెరుగ్గా ఉంటే దానిని ఆప్ట్ చేసుకోమని చెప్పండి. భూ నిర్వాసితులకు అండగా, రక్షణగా నిలవడం అనేదే అందరి ఆశయమనే విషయాన్ని మేము విభేదించడం లేదు,

మీరు విభేదిస్తున్నారని చెప్పడం లేదు. కార్యాచరణ అమలులోకి రావాలి. రాష్ట్ర ప్రభుత్వం వేరే చట్టాన్ని రూపొందించుకోండి, కేంద్ర ప్రభుత్వ చట్టం అమలులో ఉన్నది. ఈ రెండింటిని భేరీజు వేసుకొని, భూ నిర్వాసితులు తమకు ఏది మెరుగ్గా ఉంటే దానిని ఆపాదించుకునే అవకాశం ఉంటుంది. కానీ, మాది రాజ్యం ఉన్నది, మేమైనా చేస్తాము.

( ఈ దశలో మైక్ కట్ చేయడం జరిగింది)

( అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీరు మా రెక్వెస్ట్‌ను కూడా అర్థం చేసుకోవాలి.

(Interruptions from Sri T.Jeevan Reddy & other Congress Party Members)

SRI MOHD. MOAZAM KHAN (Bahadurpura):- Speaker Sir, our M.I.M. Party extends support to the amendment brought forward to "The Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Telangana Amendment) Bill, 2016" for its application to the State of Telangana. Sir, as per the Central Act, the State Government is competent to amend the Central Act in accordance to the Section 107 and 108, provided if they offer better compensation, better rehabilitation and better resettlement.

(Interruptions continued from the congress benches)

What is provided in the first and second schedule of the Central Act? Sir, this Bill provides for acquisition of the land by the State Government by entering into agreement for voluntary acquisition of the land with the consent of the owner. This Bill also provides for payment of lump sum amount by the Government towards the rehabilitation and resettlement whenever the land is acquired ror any project.

I would like to request the Hon'ble Minister to please clarify on certain aspects of the Bill. The term rehabilitation and resettlement implies the measures for the rehabilitation and resettlement of the land owners who are displaced of the land due to acquisition of the land for the project. What will be the responsibility of the State Government after the payment of the lump sum amount to the displaced land owners whether they have to make their own arrangements for their rehabilitation and resettlement with the lump sum paid to them besides compensation for the land acquisition? I would like to request the Hon'ble Minister to give the details of the requirements of the land acquisition for different projects viz., defence sector projects, infrastructure including irrigation and power at affordable price for housing, especially for two bed room housing project, industrial corridors, railway lines, roads- state high ways and national high ways etc.

Sir, before concluding, I would also like to know the extent of the land acquired by the State Government during the last two and half years for various irrigation projects, power projects, industrial ventures and public purposes. Thank you, sir.

శ్రీ కె. జానారెడ్డి:- ---_ (నాగార్జునసాగర్) అధ్యక్షా, మీరు కూడా అడ్వకేట్ అని అనుకుంటున్నాను. మా సభ్యులు డిప్యూటి లీడర్ గారు క్లారిటీగా మూడు, నాలుగు పాయింట్స్‌ను చెప్పారు. ఇంకా మిగతా విషయాన్ని నేనైనా కంక్లూడ్ చేస్తాను. కాన్‌స్టిట్యూషన్ ప్రకారం కంకరెంట్ లిస్ట్‌లో ఉన్నది, చట్టాన్ని ఏర్పాటు చేసుకునే హక్కు రాష్ట్రానికి ఉన్నదనే అంశాన్ని మంత్రి గారు చెప్పారు. దానిని విభేదించడం లేదని సభ్యులు చెప్పారు. కానీ, ఇప్పుడు మీరు చట్టాన్ని పెట్టకుండా, 2013 చట్టానికి సవరణ పెట్టారు. 2013 పార్లమెంట్ యాక్టుకు సవరణ చేసే హక్కు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా, లేదా అనే విషయంపై క్లారిటీ ఇవ్వాలి. ఒక వేళ ఉన్నదంటే ఆ పూర్తి వివరాలను తెలియజేయాలి. ఈ చట్టంలోని 107 సెక్షన్ ప్రకారం, ఈ చట్టంలో ఉదహరింపబడిన కంటే ఎక్కువ నష్టపరిహారం, బాధిత కుటుంబాలకు మరింతగా మేలు చేసే విధంగా మరింత ఉదాత్తమైన పునరావాసా, పునఃఉపాధితో కూడిన చట్టాలను శాసనసభలు రూపొందించుకునేందుకు ఈ చట్టం ఏవిధంగాను అవరోధం కాదు. 2013 చట్టం మార్చుకోవడానికి అవరోధం కాదు, కానీ, ఆ మార్పు ఏవిధంగా ఉండాలనే విషయాన్ని సెక్షన్ 108 చెబుతోంది. కడియం శ్రీహరి గారు కూడా అడ్వకేట్ అనుకుంటాను. నేనైతే అడ్వకేట్‌ని కాదు. సెక్షన్ 108 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల్లో ఎక్కువ లాభకరమైన పథకాన్ని బాధిత కుటుంబాలే ఎంపిక చేసుకోవచ్చు.

**3.10 ను.** అధ్యక్షా, సెక్షన్ 108 ఏమి చెబుతుందంటే భూ సేకరణ జరిగిన సందర్భాల్లో ఈ చట్ట నిబంధనానుసారం నిర్ధారించబడే నష్ట పరిహారం కన్నా బాధిత కుటుంబ సభ్యులకు మరింత నష్ట పరిహారం లభించే విధంగా ఒక రాష్ట్ర ప్రభుత్వం

నిబంధనలు లేక పథకాన్ని రూపొందించుకుని ఉండవచ్చు. అటువంటప్పుడు తమకు ఎక్కువ నష్టపరిహారం లభించే పథకాన్ని ఎంపిక చేసుకునే హక్కు సదరు కుటుంబాలకు ఉన్నాయి. 2013 యాక్ట్‌కు సవరణ చేసే అధికారం ఉందా అంటే లేదు అని మేము వాదిస్తున్నాము. కాన్స్టిట్యూషన్ ప్రకారం శాసన సభకు ఇంకొక చట్టాని తెచ్చుకునే హక్కు ఉన్నది. 2013 యాక్ట్‌లో ఒక ఇల్లు ఇస్తామన్నారు. నేను చేసే చట్టంలో రెండు ఇళ్లు ఇస్తానని చట్టం పెట్టుకుని ఇక్కడ పాస్ చేసి తీసుకుపోవచ్చు. 2013 చట్టం ప్రకారం ఇవ్వనా, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన యాక్ట్ ప్రకారం ఇవ్వనా నీవు ఏది కోరుకుంటానంటే అది ఇస్తానంటే అతను కోరుకున్నది ఇవ్వరు. అందుకని సవరణ చేసే హక్కులేదు. 2013 చట్టం కంటే మెరుగైన చట్టాన్ని తీసుకురండి, తీసుకొచ్చిన చట్టం గురించి మాకు వివరించండి, ఇది మెరుగైన చట్టమనీ, రైతులకు ఉపయోగపడుతుంది ఏకగ్రీవంగా ఆమోదించమని మాకు చెప్పండి అది విన్న తరువాత మేము ఆమోదిస్తాము. అది లేదు అంటే, ఈ చట్టం చెల్లదు అనే విషయాన్ని ఈ సభకు స్పష్టంగా తెలియజేస్తున్నాను. ఈ చట్టాన్ని ఉపసంహరించుకుని మరో చట్టం ద్వారా రమ్మనమనేదే మా విజ్ఞప్తి.

శ్రీ జి. కిషన్ రెడ్డి :- అధ్యక్షా, తెలంగాణ ఉద్యమంలో మన నీళ్లు, మన భూములు, మన వనరులు, మన ఉద్యోగాలు అనే లక్ష్యం కోసం నిరంతర పోరాటం కొనసాగించి తెలంగాణ సాధించుకున్నాము. తెలంగాణ ప్రజల ఆక్రందనతో ఈ అంశాల మీద పోరాటం జరిగింది. ప్రభుత్వం చేపడుతున్న అనేక ప్రాజెక్టులకు స్వాగతం పలకాల్సిన సమయం. ఆయా ప్రాజెక్టుల క్రింద ప్రభుత్వం చేపడుతున్న భూసేకరణ పలు సమస్యలు లేవనెత్తుతున్నాయనే విషయాన్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రాజెక్టులను వ్యతిరేకించే దృష్టికోణంతో కాకుండా, భూ సేకరణలో జరుగుతున్న అనేక సమస్యల కారణంగా ఉద్యమాలు వస్తున్నాయనే విషయాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రాజెక్టులను వ్యతిరేకించే దృక్పథంతో ఉద్యమాలు రావడంలేదనే విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటే ఈ సమస్య పరిష్కారమవుతుంది. పార్లమెంట్‌లో చేసిన కేంద్ర ప్రభుత్వ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయవచ్చు. ఆ చట్టం ద్వారా ప్రజలకు మేలు జరగదు, మేము మరింత మేలు కల్పిస్తాము అనే ఉద్దేశంతో కొత్త చట్టం తీసుకువస్తే ఇంకా మంచిది. అది 2016 తెలంగాణ చట్టం క్రింద మెరుగైన చట్టాన్ని తీసుకువస్తే తెలంగాణ ప్రజలు ఖచ్చితంగా అందరూ స్వాగతం పలుకుతారు. జీఓ 123 తీసుకువచ్చాము. హైకోర్టు ఆ జీఓను కొట్టేసింది. భూ యజమానులకు ఈ భూముల ద్వారా జీవనోపాధి కోల్పోతున్న ప్రజల ఆలోచనను పరిగణనలోకి తీసుకోకుండా వాళ్ల పునరావాసం, పునఃస్థాపనకు అవసరమయ్యే సమాన వ్యయాన్ని భూహక్కుదారులకు కల్పించే విషయంలో ఆలోచించాల్సిన అవసరం ఉంది. గాంధీ ఆసుపత్రి పాతది ఉన్నప్పుడు నేను ఎమ్.ఎల్.ఏ.ని. ఆ మెడికల్ కాలేజీని ప్రైవేటు వారికి ఇవ్వవద్దని గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇదే శాసన సభలో నిలదీశాం. నేను చాలా ఆవేదన చెందాను, ఘర్షణ పడ్డాను, బయట కూడా ఆందోళన చేశాను. హైదరాబాదు నగరంలో హైదరాబాదు సిటి ఆఫీసు ఉంది. మీ కారు కలెక్టర్ ఆఫీసు లోపలికి వెళ్లదు. బూత్ బంగ్లాలా ఉంటుంది. హైదరాబాదు స్టడీ సర్కిళ్లు భయంకరంగా ఉంటాయి. కిరాయి బిల్డింగుల్లో ఉంటాయి. హైదరాబాదు సిటీలో హాస్టళ్లను ఏర్పాటు చేద్దామంటే బిల్డింగులు దొరకడంలేదు. బిల్డింగుల కోసం ఆఫీసర్లు తిరుగుతున్నారు. గాంధీ మెడికల్ కాలేజీని కలెక్టర్ ఆఫీసు కడదాము. సిటీ ఆఫీస్ అండ్ కాంప్లెక్స్ కడదామని అంటే ఆరోజు ఢిల్లీలో ఉన్నటువంటి, ఆనాటి కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి సంబంధించిన డి.ఎల్.ఎఫ్. కి సంబంధం ఉన్న వ్యక్తికి ఇచ్చారు. అప్పుడు గీతా రెడ్డిగారు మంత్రిగా ఉన్నారు. వారితో కూడా ఘర్షణ పడ్డాను. వారు కూడా ఇక్కడే ఉన్నారు. ఇవ్వద్దు మహాప్రభో అంటే తీసుకుపోయి డి.ఎల్.ఎఫ్., గుప్తా అనే ప్రైవేటు కంపెనీలకు ఇచ్చారు. ఇన్ని సంవత్సరాలు అయ్యింది ఇంత వరకూ అతి గతి లేదు. ఆరోజు కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గంలో ఉన్న కుటుంబ పెద్దకు డి.ఎల్.ఎఫ్. కంపెనీతో సంబంధాలు ఉన్నాయని, నేను ఎమ్.ఎల్.ఏ.గా ఉన్నప్పటికీ నా నోరు నొక్కి ప్రైవేటు కంపెనీకి ఇస్తే అది అలానే పడి ఉంది. సాగు నీటి ప్రాజెక్టులైతే మన ప్రభుత్వ ప్రాజెక్టులు. అవి ఒక సంవత్సరం లేటు కావచ్చు దానిలో తప్పు లేదు. ప్రైవేటు కంపెనీలకు భూములు ఇస్తున్నప్పుడు ఈ రకమైన చట్టాలు తేవడం ద్వారా ఏమీ లాభం జరగదు.

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, ప్రైవేటు కంపెనీలను తీసుకురావడంలేదని మిత్రులు కిషన్ రెడ్డిగారు చెప్పిన అంశాన్ని క్లారిఫై చేస్తున్నాను. గవర్నమెంట్ బేస్డ్ ప్రాజెక్టులకే తప్ప పూర్తిగా ప్రైవేటు పరంగా చేయడానికి ఈ యాక్ట్‌కు అమెండ్‌మెంట్ తీసుకురావడం లేదు. If it is SEZ, if it is an private Industry we will go by 2013 Act. ప్రభుత్వ పరంగా భూమికి హక్కులు ఉండే విధంగా మాత్రమే, ప్రభుత్వానికి సంబంధించి, ప్రజలకు, రాష్ట్ర అభివృద్ధికి, రాష్ట్ర ప్రయోజనాల కోసం సంబంధించిన దానికి మాత్రమే ఈ చట్టాన్ని తీసుకువస్తున్నాము.

శ్రీ జి. కిషన్ రెడ్డి :- అధ్యక్షా, మెడికల్ కాలేజీలు పెడతామని అందులో మసాజ్ సెంటర్లు, బ్యూటీ పార్లర్లు . . .

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

గాంధీ మెడికల్‌కాలేజీకి ఇచ్చిన స్థలాన్ని వాపస్ తీసుకోవాల్సిందిగా నేను ఈ సభలో కోరుతున్నాను. మీరు కొన్ని భూములు తీసుకున్నారు ఇంత వరకు ఆ ప్రాజెక్టులు పూర్తి కాలేదు. . . .

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ కె. తారక రామారావు :– అధ్యక్షా, వారు చెప్పిన గాంధీ ఆసుపత్రి భూమి విషయం కోర్టు పరిధిలో ఉంది. ఆ విషయాన్ని ప్రభుత్వం యాక్టివ్‌గానే కన్సిడర్ చేస్తోంది. నిజానికి ధారాదత్తం చేసిన కార్యక్రమం విషయం ఇంతకు ముందు ఏదైతే ప్రస్తావించారో అది ఈ ప్రభుత్వం చేయలేదు. గత ప్రభుత్వం చేసింది. ఆ విషయం మీరు కూడా చెప్పారు. సంతోషం. ఈ ప్రభుత్వం మాత్రం వారికి కొత్తగా ఏ రకమైన వెసులుబాటు కల్పించకుండా కోర్టులో పటిష్టంగా మన భూమిని మనం కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నాము. తప్పకుండా ఆ భూమిని కాపాడుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి :– అధ్యక్షా, తెలంగాణ అభివృద్ధికి అనేక ప్రాజెక్టులు రావాల్సిన అవసరం ఉంది. ఆ ప్రాజెక్టులు వచ్చేటప్పుడు ఎవరి భూములు తీసుకుంటామో పోలీసుల పహారాలో భూములు తీసుకుంటున్నారు. వారు మన రైతులు, మన జిల్లాలకు సంబంధించిన తెలంగాణ ప్రజలు కాబట్టి, వారితో చర్చించి, ఒప్పించి, మెప్పించి వారికి కావాల్సిన చట్టాల ద్వారా భూములు తీసుకోవాలే తప్ప బలవంతంగా, ఎన్ని సంవత్సరాలు పోలీసుల ద్వారా భూములను తీసుకుంటారు. ఆ రకంగా కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలియజేస్తున్నాను.

**3.20 ను.** అధ్యక్షా, రైతులు, రైతు కూలీలు, వ్యవసాయ శ్రామికుల వంటివారు, చాలా మంది నిర్వాసితులవుతున్నారు, కనుక వీరి సంక్షేమానికి, భవిష్యత్తుకు, ఏ విధమైన రిహాబిలిటేషన్‌ను, ఏ విధమైన ఉపాధి అవకాశాలను కల్పించబోతున్నామనే విధానంలో, సమగ్రమైన కార్యాచరణ రూపొందించకుండా రైతుల వద్ద నుంచి భూములను తీసుకుంటున్నారు. నేటికి సేకరించిన భూమి కాకుండా ఇరిగేషన్ ప్రాజెక్టులకు లక్ష ఎకరాలు, 14 వేల ఎకరాల అటవీ భూమి కావాలని ప్రభుత్వం నివేదికను అందించిందని మనవి చేస్తున్నాను. ఫార్మా సిటీ కంపెనీకి ముప్పైవేల ఎకరాలు కావాలని నిన్న మంత్రి గారు తెలిపారు. ముప్పై వేల ఎకరాలు అవసరమా? అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

(కొంతమంది టి.ఆర్.ఎస్. సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, మీ పార్టీ శాసన సభ్యులు తెలిపిన విషయాలను నేను చెబుతున్నాను. ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజక వర్గంలో ఎన్ని ఎకరాలు సేకరిస్తున్నారో, శాసన సభ్యులు తీగల కృష్ణారెడ్డి, వంశీ చంద్ రెడ్డి గార్లు, తెలిపిన వివరాల ప్రకారం, ఎన్ని ఎకరాలవుతాయో గుమనించాలని కోరుతున్నాను. నేను అంటున్న మాటలు కావని మనవి చేస్తున్నాను.

శ్రీ కె.తారక రామారావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు సభలో మాట్లాడుతున్నప్పుడు ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్‌కు సంబంధించిన విషయంలో, మిగిలిన సభ్యులను ఎడ్యుకేట్ చేసే విధంగా మాట్లాడాలి తప్ప, మిస్ లీడ్ చేసే విధంగా మాట్లాడ్డం మంచిది కాదని తెలియజేస్తున్నాను. కేంద్రంలో ఎన్.డి.ఏ ప్రభుత్వం, బి.జె.పి. ప్రభుత్వం రెండు ఉన్నాయి. మా ప్రభుత్వం 12 వేల ఎకరాలను ఎందుకు సేకరిస్తున్నామంటే, గత ప్రభుత్వ హయాంలో జహీరాబాద్ ప్రాంతంలో NIMZ (National Investment and Manufacturing Zone)ను తీసుకువచ్చారు. ఈ జోన్‌ద్వారా అయితే కొన్ని అదనంగా ప్రోత్సాహకాలు వస్తాయని, ఇండస్ట్రీలు మన వద్ద నెలకొల్పవచ్చని, ఉపాధి అవకాశాలు లభిస్తాయి, కనుక కనీసం 12 వేల ఎకరాలు భూమి ఉండాలనే నిబంధన ఉంది తప్ప, 20 నుంచి 30 వేల ఎకరాల భూమి సేకరించాలన్న భూదాహం మాకు లేదని తెలియజేస్తున్నాను. We are trying to dovetail our programme of Hyderabad Pharma City. As part of setting up Pharma City in Hyderabad we are trying to avail all the incentives of the Government of India. I don't think that any body with find fault with it. సభను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడడం సబబు కాదని తెలియజేస్తున్నాను. ప్రభుత్వ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ఎంత అవసరమో, అంత భూమిని మాత్రమే సేకరిస్తున్నాము తప్ప, దానికంటే అధికంగా భూ సేకరణ చేయడం లేదనే గౌరవ సభ్యులు ఈ విషయాన్ని గుర్తించాలని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– అధ్యక్షా, నేను ప్రస్తుతం ఒక నియోజక వర్గంలో ఎమ్.ఎల్.ఏ. అయినప్పటికీ, మహేశ్వరం నియోజక వర్గంలో మా గ్రామం ఉంది. ప్రభుత్వం ముచ్చెర్ల అనే గ్రామంలో అసైన్డ్ భూములను తీసుకుంటున్నారని, మాజీ సర్పంచ్ గారు రైతులను తీసుకుని మంత్రుల వద్దకు, కలెక్టర్‌ని కలవడానికి వెళ్లినందున, పోలీసులు ఆయనను పిలిపించి రైతులను ఈ విధంగా తీసుకు వస్తే, పిడి యాక్ట్ పెడతామని బెదిరించారని తెలియజేస్తున్నాను. ప్రజా నాయకుడిగా కాని, సర్పంచ్‌గా కాని, రాజకీయ పార్టీ కార్యకర్తగా అక్కడ గల రైతులను ఓదార్చాలని తెలియజేస్తున్నాను. కనుక భూమిని సేకరించే విషయాలపై రైతులతో మాట్లాడాలి, ఒప్పించాలి, లేకపోతే

ఇతరత్రా ఉద్యమాలు వస్తాయని తెలియజేస్తున్నాను. రాజకీయ నాయకులు ప్రజాస్వామ్య బద్ధంగా ఉద్యమాలు చేసుకోవడానికి అవకాశం కల్పించకపోతే, వేరే రకమైన ఉద్యమాలు వస్తాయి, ఈ విషయాలను ఎందుకు తెలియజేస్తున్నానంటే, నిన్న సభలో ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, కల్వకుర్తి నియోజక వర్గాల్లోని శాసనసభ్యులు భూ సేకరణకు సంబంధించిన వివరాలు తెలిపారు. అన్ని నియోజకవర్గాల్లోని శాసనసభ్యులు తెలిపిన వాటిని కలిపితే 35 వేల ఎకరాలు అవుతుందని తెలిపాను. నిన్న సభలో గల రికార్డుల ఆధారంగా మాట్లాడుతున్నాను తప్ప, సభను తప్పుదోవ పట్టించడం లేదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం పట్టాదారు రైతు భూములు, అసైన్డ్ భూములు, సాదా బైనామా భూములు, బినామీ భూములు, గ్రామ కట్ట భూములను తీసుకుంటున్నందువల్ల కొన్ని గ్రామాల రైతులు నిర్వాసితు లవుతున్నారని తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం తెలిపిన అనేక రకాల ప్రాజెక్టుల్లో ప్రజా అవసరాల కోసం భూములను తీసుకోవాలని తెలిపారు, దీని నిమిత్తం 2013 చట్టంలో అనేక రకాల సౌకర్యాలు ఉన్నాయి, వాటిని మనం కల్పిద్దాము. అన్ని గ్రామాల, వర్గాల ప్రజలు, తెలంగాణ రాష్ట్రపోరాటంలో మన వెనుక నడిచారని, వారి ఆశీస్సులతో కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణను సాధించుకున్నామని తెలియజేస్తున్నాను. కనుక ఆ ప్రజల ఆకాంక్షలు, సంక్షేమం చూడవలసిన బాధ్యత మనందరిపై ఉందని తెలియజేస్తున్నాను. కొన్ని వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్టుల నిర్మాణాలను చేపడుతున్నాము, అందులో రైతులకు చెల్లించే పరిహారం కొంత ఎక్కువ ఇస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. 2013 చట్టం రైతులకు బాగుంటుందా, లేక 2016 చట్టం బాగుంటుందా అనే విషయాలను రైతులకే వదిలివేద్దామని తెలియజేస్తున్నాను. రైతులు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 2013 చట్టం ద్వారా ఇవ్వమంటే అలానే ఇద్దాము. రైతులు 2016 చట్టం మంచిదనుకుంటే, దీని ప్రకారంగా పరిహారాన్ని చెల్లిద్దామని తెలియజేస్తున్నాను. రైతులు కడుపు కోతకు గురి కాకుండా చట్టాలు చేస్తే మంచిదని బి.జే.పి పార్టీ ఆలోచనా విధానమని తెలియజేస్తున్నాను. మహబూబ్‌నగర్‌లో గల ఒక ప్రజాప్రతినిధి పేపర్‌లో ఇచ్చిన స్టేట్‌మెంట్"తొక్కుకుంటు పోయి భూమి తీసుకుంటామని". నా వద్ద పేపర్ కటింగ్ కూడా ఉంది దానిని మీకు అందచేస్తాను.

(కొంతమంది టి.ఆర్.ఎస్. సభ్యుల నుంచి అంతరాయం )

శ్రీ జి. కిషన్ రెడ్డి:– అధ్యక్షా, ప్రజా ప్రతినిధి పేరు చెప్పను. కనుక ఆ ప్రజలు ఓట్లు వేయకపోతే మనం ఈ సభలో ఉండమని తెలియజేస్తున్నాను. కనుక ఈ చట్టం గురించి ఇంకొంత చర్చించాలని, అదే విధంగా రైతులకు, ప్రజా సంఘాలకు సంబంధించిన చర్చ జరగవలసిన అవకాశం ఉంది. కనుక సెలెక్ట్ కమిటీకి ఈ బిల్లును పంపుదామని, ప్రజల యొక్క అభిప్రాయలను సేకరిద్దామని తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేయదనే విశ్వాసం ఉంది, అదే విధంగా ప్రజలకు మేలు జరగాలని కోరుకుంటున్నప్పుడు, రైంతాంగానికి సబంధించిన ఈ విషయాన్ని సెలెక్ట్ కమిటీకి పంపి, రైతుల అభిప్రాయాలను తీసుకుని, మార్పులు, చేర్పులు చేయాలని, తదుపరి ఈ బిల్లును ప్రవేశ పెట్టాలని, మీరు (స్పీకర్) అధికారాలను ఉపయోగించి ప్రభుత్వం ఈ చట్టాన్ని సెలెక్ట్ కమిటీకి పంపే విధంగా ఆదేశించాలని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి:– అధ్యక్షా, "నీ ప్రతిభింబం స్పష్టత నువ్వు చూసే అద్దంపై ఆధారపడి ఉంటుంది, నీ భవిష్యత్తు స్పష్టత నీ ఆలోచనపై ఆధారపడి ఉంటుంది".....

(కొంతమంది టి.ఆర్.ఎస్. సభ్యుల "వహ్వా వహ్వా " అన్నారు.)

రోజా ప్రగతి భవన్‌లో వహ్వాలు కొట్టి అలవాటైపోయి, నేడు సారు గారు లేనందున నాకు వహ్వాలు కొడుతున్నారు. సంతోషం.

The name of this Bill is: The Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement Act 2013 - అంటే, పారదర్శకంగా, భూసేకరణ పునరావాసం ఏర్పాటు చేయడానికి భారత ప్రభుత్వం 1894 నుంచి 2013 వరకు బ్రిటీషర్స్ తీసుకువచ్చిన చట్టము, దాదాపు 120 సంవత్సరాలు దేశంలో భూ సేకరణకు ఉపయోగించిన చట్టాన్ని సుదీర్ఘకాలంపాటు పార్లమెంట్‌లో చర్చించి, తరువాత రాష్ట్రాలకు పంపి, ఆనాటి రెవెన్యూ మంత్రి రఘువీరా రెడ్డిగారు చాలా సమావేశాలు ఏర్పాటు చేసి, శాసన సభలోని సభ్యులందరితో చర్చించి, అభిప్రాయం సేకరణ చేసి, ఆనాడు టి.ఆర్.ఎస్. పార్టీ వారు కూడా సమావేశాల్లో పాల్గొని, అధికారికంగా భాగస్వామ్యం తీసుకుని, అప్పటి ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేసి, భూసేకరణ చట్టం ఏ విధంగా ఉండాలి, పేదలకు ఏ విధంగా న్యాయం చేయాలని, పూర్తి స్థాయి సలహాలను, సూచనలు చేసిన తరువాత భారత ప్రభుత్వం 2013 యాక్ట్‌ను దేశంలో అందరి భూయజమానులకు, రైతు కూలీలకు, కుల వృత్తులు, చేతి వృత్తుల వారికి రక్షణ కల్పించే విధంగా ఈ చట్టాన్ని తీసుకు వచ్చారు. అంటే, భూమి అమ్ముకునే వారికి, కొనుగోలు చేసే వారికి మాత్రమే కాకుండా

ఆ గ్రామాల్లో నివశిస్తున్న కుల వృత్తుల వారికి, చేతి వృత్తుల వారికి, రైతు కూలీలకు, గ్రామంలో భూమిపై ఆధారపడి ఎవరైతే జీవనాన్ని కొనసాగిస్తున్నారో వారందరికీ కూడా హక్కును కల్పించే విధంగా, వారందరినీ ప్రభుత్వం కాపాడ్డానికి, ఆనాడు ఈ చట్టాన్ని తీసుకువచ్చిందని తెలియజేస్తున్నాను.

**3.30 మ.** ఈ దేశంలో పుట్టిన ప్రతి పౌరుడికి కొన్ని హక్కులను కల్పించి వాళ్లను కాపాడుమని చట్టాన్ని చేస్తే ఈనాడు ప్రభుత్వం ఏదైతే చట్టం తీసుకొచ్చిందో ఈ చట్టాన్ని ఒకసారి చూడండి. మన ప్రభుత్వం గుజరాత్ మోడల్ అని చెబుతుంది. అది ఏమిటో నేను చెబుతాను. వీళ్లు రాసిన ప్రకారం ఈ చట్టం జనవరి1,2014లో వస్తే తెలంగాణ రాష్ట్రం జూన్ 2,2014 లో వచ్చింది. సభలో ప్రవేశపెట్టిన చట్టం ప్రకారం రెట్రాస్పెక్టివ్‌గా మీరు పాస్ చేసుకుంటున్నారు. అంటే తెలంగాణ రాష్ట్రం పుట్టకముందు, తెలంగాణ రాష్ట్రం లేనప్పుడు వచ్చిన చట్టాన్ని మీరు రిట్రాస్‌పెక్టివ్‌గా పాస్ చేసుకోవడానికి సభలో ఎట్లా ప్రవేశపెడుతారు. 2014జనవరి1నుంచి జూన్2,2014మధ్యలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భూసేకరణకు ఇచ్చిన నోటిఫికేషన్లకు సంబంధించి కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులకు కల్పించబడిన రక్షణను మేము తొలగిస్తున్నాము. మా చేతిలోకి తీసుకుంటున్నామని ప్రవేశపెట్టారా? ఇది నూటికి నూరుశాతం తప్పు. దయచేసి మీరు చట్టాన్ని చేసినప్పుడు అధికారులైనా మంత్రులైనా అవగాహన ప్రకారం కనీసం వారు మైండ్‌ను అప్లై చేయాలి. నా అవగాహన లోపం అయితే మీరు సరిదిద్దండి. నాకు అభ్యంతరం లేదు. నేను సవరించుకుంటాను. ఈ చట్టం ప్రకారం ప్రధానంగా సెక్షన్ 2,3 అత్యంత కీలకమైనవి. ఇప్పుడు సెక్షన్ 2, 3 లో ప్రధానంగా ఉన్నదేమంటే ఆహారభద్రతకు సంబంధించి ఏదైన భూమి సేకరించేటప్పుడు రెండు పంటలు పండే భూవులను తీసుకోకూడదని ప్రధానమైన అంశం. రెండవది డి.పి.ఆర్. ఏదైన ఒక ప్రాజెక్టు ప్రభుత్వం నిర్మించదలచుకున్నప్పుడు మొట్టమొదట డీటైల్డ్ ప్రాజెక్టును తీసుకున్న తర్వాత గ్రామసభల ద్వారా అక్కడ గ్రామ ప్రజల అభిప్రాయాన్ని తీసుకొని 80 శాతం ప్రజలు ఆమోదిస్తేనే అక్కడ ఆ ప్రాజెక్టులను టేక్అప్ చేయాలి. ఆ తర్వాత ఏ విధమైన నష్టపరిహారం నువ్వు ఇస్తున్నావో దాన్ని ప్రజలు ఆమోదించిన తర్వాతనే నువ్వు ముందుకు పోవాలి. ఈ చట్టంలో స్పష్టంగా ఆ అంశాలన్నీ ఉన్నాయి. ఈనాడు సెక్షన్2,3ని డిలీట్ చేసి, కొత్త చట్టాన్ని ప్రభుత్వం తీసుకొస్తోంది. ఇంతకు ముందు మంత్రిగారు ఒక మాట చెప్పారు. గుజరాత్ మోడల్ అని చెప్పారు. గుజరాత్ మోడల్ గెజిట్ నోటిఫికేషన్ నా దగ్గర ఉన్నది. సెక్షన్ 10ఎ లో సెక్షన్ బి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్‌క్లూడింగ్ ఎలక్ట్రిఫికేషన్ అండ్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ అని ఉంది. కానీ, గుజరాత్ దాంట్లో ఎలక్ట్రిఫికేషన్ వరకు ఉన్నది. ఇరిగేషన్ ప్రాజెక్టులు లేవు. ఇది గుజరాత్ మోడల్ కాదు. ఇంతకుముందే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు సంబంధించి కానీ, పిపిపి ప్రాజెక్టులకు మేము భూములు తీసుకోవడం లేదని మంత్రిగారు చెప్పారు. సభను తప్పుదోవపట్టిస్తున్నారు. మంత్రిగారి మీద చర్యలు తీసుకోవాల్సివస్తుందేమోనని నేను భావిస్తున్నాను. ఈ చట్టంలోనే సెక్షన్ 'ఇ' “Infrastructure projects including projects under public private partnership where the ownership of the land continues to vest with the Government”. స్పష్టంగా ప్రైవేటు, పబ్లిక్ పార్టనర్‌షిప్ కోసం ఇతర ప్రాజెక్టుల కోసం...

శ్రీ టి. హరీశ్‌రావు:– లాండ్ ఎవరి దగ్గర ఉన్నది?

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి:– ల్యాండ్ ఎవరిదగ్గర ఉన్నా నువ్వు భూమి ఎవరిదగ్గర నుంచి తీసుకుంటున్నావనేది చట్టం. ఓనర్‌షిప్ ప్రభుత్వం దగ్గర ఉందా, పబ్లిక్, ప్రైవేటు పార్టనర్‌షిప్‌లో ప్రైవేటు వారికి ఇస్తున్నావా అనేది కాదు, నువ్వు ప్రాజెక్టుల కోసం ప్రైవేటు భూయజమానుల నుంచి భూసేరణ చేసే విధానంలో లోపం ఉన్నది. ఆ లోపాన్ని దృష్టిలోపెట్టుకొని ఈనాడు ఈ అంశాలన్నింటిని కూడా మనం పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఉన్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 123వ జీ.ఓ.ను తీసుకొచ్చింది. ఆ జీఓ అర్థమేమంటే భూమి కొనుక్కునే వాళ్లకు, అమ్ముకునే వాళ్లకు ఒప్పందం చేసి కొద్దిమంది అధికారులకు అధికారాన్ని కట్టబెట్టారు. ఎక్కడైతే ముఖ్యమంత్రిగారు ప్రాతినిధ్యం వహిస్తున్నారో, మంత్రిగారు ప్రాతినిధ్యం వహించే ప్రక్క నియోజకవర్గంలో ఏటిగడ్డ క్రిష్టాపూర్, మల్లన్నసాగర్, మల్లన్నసాగర్ రిజర్వాయర్ క్రింద ఏవైతే ముంపుగ్రామాలు ఉన్నాయో ఆ గ్రామ ప్రజలు మా మీద పోలీసులచే దాడులు చేయించి, మా సంతకాలు పెట్టించుకుంటున్నారంటే నేను అక్కడికి వెళ్లి రెండు రోజులు దీక్ష చేయవలసిన పరిస్థితి వచ్చింది.

శ్రీ టి. హరీశ్‌రావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు జీవన్‌రెడ్డిగారు అదే మాట మాట్లాడారు. ఇప్పుడు గౌరవనీయ రేవంత్‌రెడ్డిగారు కూడా అదే సబ్జెక్ట్ చెబుతున్నారు. ఏటిగడ్డ క్రిష్టాపూర్‌లో, మల్లన్నసాగర్ ప్రాజెక్ట్‌లో మీరేదో భూసేకరణ చేశారు. మీరు దీన్ని అడ్డుకున్నారు, పోలీసులను పెట్టి చేస్తున్నారు. అనే తప్పుడు సమాచారాన్ని చెబుతున్నారు. రేవంత్‌రెడ్డిగారు కానీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కానీ, వీళ్లు ఎక్కడైతే దీక్షలు చేశారో ఆ శిబిరంలోనే గ్రామమంతా

ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. అక్కడే ఏకగ్రీవంగా రిజిస్ట్రేషన్స్ చేశాము. మేము ఎప్పుడూ బలవంతం చేయలేదు.

(కొంత మంది టి.ఆర్.ఎస్. సభ్యులు చప్పట్లు కొట్టసాగారు)

రైతులు స్వచ్ఛందంగా ఫామ్1,ఫామ్2 దరఖాస్తులు ఇచ్చిన తర్వాత పత్రికల్లో నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత ఆ గ్రామంలోనే గ్రామ ప్రజలందరూ కూడా మమ్మల్నీ రాజకీయ పార్టీలు తప్పుదోవ పట్టించాయి. మేము స్వచ్ఛందంగా భూమి ఇస్తామని వారందరూ ముందుకు వస్తే, అదే దీక్షా శిభిరంలో రిజిస్ట్రేషన్స్ చేశాము. వీళ్లు ఈ రోజు ఇన్ని మాటలు మాట్లాడుతున్నారు. ఎన్నికేసులు వేశారు. జీ.ఓ.123మీద ఇప్పటిదాక హైకోర్టులో 30 కేసులు వేశారు. వీళ్ల ఉద్దేశమేమంటే భూసేకరణ జరగకూడదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ రాష్ట్రంలో ప్రాజెక్టులు కట్టలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మొత్తం పోతిరెడ్డిపాడు, పులిచింతల పనులను యుద్ధప్రాతిపదికన జరిగాయి. కానీ, ప్రాజెక్టులు పూర్తి కాలేదు. కేసులు ఎవరు వేశారో ఆ విషయాలన్నీ ప్రజలకు కూడా తెలియాలి.

పాలమూరు ప్రాజెక్టు మీద కోర్టుకు పోయింది ఎవరు? కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన దేవరకద్ర అభ్యర్థి బి.పవన్‌కుమార్ గారు పాలమూరు ఎత్తిపోతల పథకం మీద కోర్టుకు పోయారు.

(కొంత మంది టి.ఆర్.ఎస్. సభ్యులు షేమ్, షేమ్ అని అనసాగారు.)

పాలమూరు ప్రాజెక్టు మీద కోర్టుకుపోయిన మరొకవ్యక్తి ఎవరంటే కొల్లాపూర్‌లో మంత్రి కృష్ణారావు గారి మీద పోటీ చేసినటువంటి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి హర్షవర్ధన్‌రెడ్డిగారు.

(కొంత మంది టి.ఆర్.ఎస్. సభ్యులు షేమ్, షేమ్ అని అనసాగారు.)

మల్లన్న సాగర్ మీద కోర్టుకుపోయిన వ్యక్తి ఎవరంటే మంత్రి కేటిఆర్ మీద పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.కె.మహేందర్ రెడ్డిగారు. తెలంగాణ రైతుల మీద ఎందుకు మీకు ఇంత కక్ష్య. కోటి ఎకరాల మాగాణిగా మారాలని ఈ రోజు మా ముఖ్యమంత్రి కేసిఆర్‌గారు కష్టపడి ప్రాజెక్టులను కట్టడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. రూ.25వేల కోట్ల రూపాయలు ఈ బడ్జెట్‌లో పెట్టి ఈ తెలంగాణ ప్రాంతమంతా సస్యశ్యామలం కావాలని చూస్తుంటే వీళ్లు కోర్టుల్లో కేసులు వేసుకుంటూ ఉంటున్నారు. ఈ కేసులు వేశారు. రిట్‌పిటీషన్ నెం. 25036, 2016లో వీళ్లు

(కొంత మంది కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

మాసాల సత్యనారాయణ 13, డిసెంబర్ 2015 చనిపోతే, వీళ్లు హైకోర్టులోకేసు 23.8.2016 వేశారు. చనిపోయినవ్యక్తి ఎక్కడి నుంచి వచ్చి సంతకం పెట్టాడు. కె.కె.మహేందర్ రెడ్డి కోర్టులో కేసు ఎట్లా వేశాడు. కాంగ్రెస్‌పార్టీ దీనికి సమాధానం చెప్పాలి. మాసాల రామచంద్ర ఫిబ్రవరి 1, 2015 చనిపోతే కేసు 2016లో వేస్తారు. ఇలా చెప్పుకుంటూ పోతే, సర్వే నెం.350 బి. శ్రీనివాస్, కుంటా మల్లయ్య, మనగారి రామయ్య, కోరేటి రామయ్య, ఎల్లయ్య వీళ్లందరూ 2014, 2015 సంవత్సరాల్లో చనిపోయారు. నేను తప్పు చెప్పడం లేదు. వీరి డెత్ సర్టిఫికేట్లు నా దగ్గర ఉన్నాయి. చనిపోయినటువంటి మనుషుల మీద కాంగ్రెస్ పార్టీ హైకోర్టులో కేసులు వేసి ఈ ప్రాజెక్టులను అడ్డుకోవాలనే కుట్రతో ప్రయత్నాలు చేస్తున్నారు.

**3.40 మ.** ఈ ప్రాంతంలో రైతుల కష్టాలు పోయి, ఈ ప్రాంతం కోటి ఎకరాల మాగాణి కావాలని కృష్ణా, గోదావరీ నదుల్లో తెలంగాణ వాటా సాధించుకోవాలని తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటే ఇలాంటి ప్రయత్నాలను ఆపడం కోసం, కొన్ని దుష్టశక్తులు ఈ రాష్ట్రం అభివృద్ధి చెందడం ఇష్టం లేక కోర్టుల్లో కేసులు వేసి లీగల్ కాంప్లికేషన్స్ క్రియేట్ చేసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. చనిపోయిన వాళ్లపేరుతోకేసులు, కొంత మంది 3 సంవత్సరాల క్రితమే దుబాయ్‌కి వెళ్లిపోయారు, ఈ రాష్ట్రంలోనే లేని వారి వేలి ముద్రలు పెట్టివాళ్లపేరు మీదకేసులు వేసి ప్రక్కదోవ పట్టిస్తున్నటువంటి స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉంది. రాజకీయాలు ముఖ్యం కాదు. తెలంగాణ కోసం చావుకు కూడా సిద్ధపడి పోరాడి తెలంగాణ తెచ్చినటువంటి ఉద్యమ కారుడు మన కె.సి.ఆర్. గారు. తెలంగాణ ఉద్యమకారులే ఈరోజు ప్రభుత్వంలో ఉన్నారు తప్ప, తెలంగాణ ద్రోహులు కాదు. ఈ రైతుల పట్ల, ఈ రాష్ట్రం పట్ల మాకు ప్రేమ ఉంది. మేము ఏమి చేసినా బాధితులకు మెరుగైన నష్ట పరిహారం ఇచ్చే విధంగానే చేస్తున్నాము తప్ప ఒక్క రూపాయి కూడా తక్కువ ఇవ్వము. ప్రాజెక్టులు త్వరగా పూర్తి కావాలనేది ప్రభుత్వ ఉద్దేశం. తెలంగాణ వచ్చిన తరువాత అయినా మా రైతుల ఆత్మహత్యలు, వలసలు ఆగాలి, మా రైతుల ఆకలి చావులు ఆగాలని ఈ రోజు ప్రభుత్వం రైతుల కోసం బాధ పడుతోందే తప్ప ఏ ఒక్కరికో నష్టం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదు. మా దగ్గర ఆధారాలున్నాయి. ఈరోజు ప్రభుత్వం వచ్చిన తరువాత దాదాపు 5వేల ఎకరాలను 2013 యాక్ట్ క్రింద ఇప్పటికీ భూసేకరణ చేశాము. ఎవరైతే స్వచ్ఛందంగా ముందుకు వచ్చారో వారికి 123 యాక్ట్‌ప్రకారం చేస్తున్నాము. రెండింటికీ సిద్ధంగా ఉన్నాము, ఇందులో బలవంతం లేనే లేదు.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి :- స్పీకర్ సార్, ప్రజల మౌనం ఆమోద యోగ్యం కాదు. నందెకరాంలో వెయ్యి ఎకరాల భూసేకరణ జరిగి అక్కడి ప్రభుత్వం పతనమై పోయింది. ఈరోజు వరకు ఆ ప్రభుత్వం

గాని, ఆ పార్టీ గాని ఆ రాష్ట్రంలో కోలుకోలేదు. అది గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది.

శ్రీ కె.జానా రెడ్డి:- మనమిప్పుడు ఒక చట్టం గురించి మాట్లాడుతున్నాము. ఈ చట్టము సబబుగా ఉందా లేదా, చట్టంలో ఏదన్నా లోపముంటే మేము చెబుతాము. చట్టానికి హక్కు ఉందా లేదా అనేది ఇంకొక పాయింట్. ఇది ఎటో పోయి ఎవరో లాయర్స్ వేసుకున్నారు, కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధము లేదు. గౌరవ మంత్రి గారు చెప్పిన విషయం, కోర్టులో ఎవరన్నా తప్పుగా అఫిడవిట్ సబ్మిట్ చేసినా లేకపోతే అక్కడ జరిగిన విషయం ప్రకారం కోర్టు వారు ఏమి చేయాలో అది చేస్తారు. ఇక్కడ ఇది చర్చ కాదు, డిబేట్ కాదు అందుకని మాకు సంబంధం లేదు. 113 సెక్షన్ ప్రకారం అక్కడ అధికారులున్నారు, మీరు తెప్పించుకోండి, మమ్మల్ని కూడా ఎన్లైటెన్ చేయాలి. ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసే క్రమంలో 2013కు ఏవైనా అవాంతరాలు ఎదురైతే ఈ చట్టంలో ఉండే అంశాలకు విరుద్ధంగా ఉండని విధంగా, not inconsistent with the provisions of the Act, సదరు అవాంతరాలను సాధ్యమైనంత త్వరగా తొలగించే క్రమంలో కేంద్ర ప్రభుత్వం అవసరమైన మార్పులు చేయవచ్చును. లేదా ఆదేశాలు జారీ చేయవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం కాదు. ఈ చట్టం అమల్లోకి వచ్చిన తేదీ నుండి ఒక్క సంవత్సరం మాత్రమే ఈ అవకాశం ఉంటుంది. అని రెండు విధాలా అమెండ్‌మెంట్ చేశారు. మీ ఉద్దేశాలు దీంట్లో చెప్పిన ప్రకారమే 1.1.2014న అమలులోకి వచ్చింది. అప్పటి నుంచి రెండు సంవత్సరాలు పూర్తి అయింది. అందుకని కేంద్రం ఆదేశాలు ఇప్పుడు చెల్లుతాయా లేదా, ఒకవేళ పార్లమెంటులో ఈ విషయంలో వారికి ఏ హక్కు లేదంటుంటే, అదంతా కాకుండా మీ ఉద్దేశాలలో మీరే చెప్పారు, 107 ను కోట్ చేశారు. ప్రభావితమైన కుటుంబాలకు అధిక ప్రయోజనకరముగు ఏదేని శాసనము చేయుటకు చట్టం యొక్క 107వ పరిచ్ఛేదం క్రింద రాష్ట్రానికి అధికారం ఉంది, అందుకే చేస్తున్నామని చెప్పారు. 107 క్రింద మెరుగైన శాసనం చేసుకోవడానికి హక్కు ఉంది, చేయండి. కానీ 2013 కు సవరణ కాదు. మీరు ఒక విషయం చెప్పండి, 2013కు సవరణ చేయాలనుకున్నారా, లేదా క్రొత్త శాసనం పెట్టాలనుకున్నారా, మెరుగైన శాసనం చేసి వివరించండి, వింటాము. దానికి సలహాలు ఇస్తాము. మీకున్న హక్కును ఆ శాసనాలు చేసుకున్నాయి. దాన్ని సవరణ చేసే అధికారం ఉందా లేదా అనేదే మా ప్రశ్న. సవరణ చేసే అధికారం ఉంటే ఏ యాక్ట్ ప్రకారం ఏ పద్ధతి ప్రకారం చేస్తున్నారో అది వివరించండి. అది లేకపోతే సెంటసే శాసనాన్ని ఇంకొక రూపంలో తీసుకు రండి, లేదా బి.జె.పి. మిత్రులు చెప్పినట్లుగా సెలక్ట్ కమిటీకి పంపించండి. అక్కడ అంశాలన్నీ చర్చించుకొని మార్పులు చేర్పులు చేసుకొని యాక్ట్ రూపంలో ఇక్కడకు రావడానికి అవకాశం ఇవ్వండి. అంతే తప్ప ఒకరి పైన ఒకరు మాటలు అనుకోవద్దు. మెరుగైన చట్టం చేస్తామని మీరు అంటున్నారు, చేయండని మేము అంటున్నాము. ఆ మెరుగైనదేమిటో వివరించండి. అక్కడ పునరావాసానికి లక్ష రూపాయలు వస్తే మేము చేసే పునరావాసానికి రెండు లక్షల రూపాయలు వస్తాయి, అక్కడ ఇచ్చిన 2013 యాక్ట్ ప్రకారం ఎకరానికి రూ. 4 లక్షలు కాంపెన్సేషన్ వస్తే మేము చేసే యాక్ట్ ప్రకారం రూ. 6 లక్షలు వస్తుంది ఏ విధంగా అనే దానికి ఆ శాసనాన్ని చెప్పండి, ఈ రెండింటిని బేరీజు వేసుకొని ముందుకు వెళదాము.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు (ముఖ్యమంత్రి):- భూసేకరణ చట్టానికి సంబంధించి ఈ రోజు ప్రవేశపెట్టిన బిల్లు మీద జరుగుతున్న చర్చకు నేను రావాలని నిర్ణయించుకున్నాను.ఎస్.టి.లకు, 12 శాతం రిజర్వేషన్ బి.సి.లకు, ముస్లింలకు ఇచ్చే రిజర్వేషన్ శాతం విషయమై ఆ చట్టం రూపకల్పనలో ఉంది. వాస్తవానికి ఈరోజు ఇంటి దగ్గర దాని మీద చర్చ జరుగుతోంది. ఇక్కడ జరిగే చర్చల సారం తెలిసి తప్పకుండా రావాలని సభకు రావడం జరిగింది. జానారెడ్డి గారు మమ్మల్ని మీకు అధికారం ఉందా ఏ ప్రకారం చేస్తున్నారని అడిగారు. ఈ చట్టం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 254 ప్రకారం సంపూర్ణమైన అధికారం ఉంది.

ఇది కొత్తగా మనం చేయడం లేదు. ఇప్పటికే దేశంలో గుజరాత్, రాజస్థాన్‌తో సహా దాదాపు 7,8 రాష్ట్రాలు ఈ సవరణ చేసుకున్నాయి. ఎందుకంటే 2013లో కాంగ్రెస్ పార్టీ చేసిన భూసేకరణ చట్టం ఏదైతే ఉందో దాన్ని తాడూ బొంగరం లేని వారు కూర్చొని చేశారు. అన్ని పక్షాలు చేసిన వాదనను కూడా ప్రజలు వింటున్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలని సభకు వచ్చాను. Yes, I am saying. I have the right. If you have any objection you take the mike and say. I want to put the facts before the people. అధ్యక్షా వారికి టైమ్ ఇవ్వండి, నేను మాట్లాడిన తరువాత వారు ఏమి చెప్పదలుచుకున్నారో చెప్పనివ్వండి. రాత్రి 12 గంటలు అయినా పరవాలేదు ఈ చర్చ జనాల్లోకి వెళ్లాలి అసలు ఏమి జరుగుతోందో, వాస్తవాలు ఏమిటో ప్రజలకు తెలియాలి. మాకు మంద బలముంది, మెజారిటీ ఉందని బుల్‌డోజ్ చేయదలుచుకోలేదు. Let us discuss, ఖచ్చితంగా డిస్కస్ చేద్దాము.

**3.50 సా.** ఇది చాలా విచిత్రమైన వాదన. భూసేకరణ చేయకుండా నాగార్జున సాగర్, శ్రీశైలం, ఎస్.ఆర్.ఎస్.పి. ప్రాజెక్టులు కట్టారా? ప్రపంచంలో ఎక్కడైనా భూసేకరణ చేయకుండా ప్రాజెక్టులు కడతారా? The biggest displacement in the world has taken place in the great socialist country China. Three Gorges Dam అది. 35,000 మె.వా హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ అది. 12 లక్షల కుటుంబాలు డిస్‌ప్లేస్‌మెంట్ అయ్యాయి. That is the largest displacement. ఎందుకు చేశారు? ప్రజల అవసరాల కోసం చేశారు. లాంగ్ లాస్టింగ్ స్కీమ్ కొరకు తరతరాలకు ఉపయోగపడాలని, హ్యూమన్ కమ్యూనిటీకి అనేక లాభాలు చేకూర్చేటువంటి బహుళార్థసాధక ప్రాజెక్టులు కట్టినప్పుడు తప్పకుండా నష్టం జరుగుతుంది. మిత్రులు కిషన్‌రెడ్డి గారు మాట్లాడేటప్పుడు నేను విన్నారు. వారు బిల్‌ని సెలక్ట్ కమిటీకి పంపించమన్నారు. సారీ, we are not agreeing for that. కొత్త రాష్ట్రం వచ్చింది. కొత్త రాష్ట్రానికి సత్వరమే నీటిపారుదలను సమకూర్చుకోవాలి. మనం పోరాటం చేసిన మూడు అంశాలలో అతి ముఖ్యమైన పాయింట్ నీళ్లు అధ్యక్షా. అనేక పర్యాయాలు సభల్లో ఘోషించాము, బహిరంగ సభల్లో చెప్పాము. నీళ్లు, నిధులు, నియామకాల కోసం మనం పోరాటం చేశాము. మొదటి ట్యాగ్‌లైన్ ఆఫ్ ది మూవ్‌మెంట్. నేను పార్లమెంట్‌లో చెప్పినా, ఇంకొక చోట చెప్పినా ..... ఈ మూడు విషయాలలో అన్యాయం జరిగింది కాబట్టి తెలంగాణ కావాలని అన్నాను. అందులో నీళ్లు ప్రధానమైనది. చెప్పిన ప్రాజెక్టులు రాక, అడిగే వాళ్లు లేక చేసిన తమాషా చూసి కూర్చోవడం వల్ల తెలంగాణ బతుకు దుబాయి, బొంబాయి, బొగ్గు బాయి అయ్యింది అధ్యక్షా. నేను చాలా సందర్భాలలో చెప్పాను. కిషన్ రెడ్డి గారు అన్నారు. పోలీసులను పెట్టారు, కర్ఫ్యూలు పెట్టారని చెప్పారు. యస్, నేనే పెట్టమని చెప్పాను. ఎందుకండి, ఎందుకు పెట్టవలసివచ్చింది? ప్రజలపైనా ఎందుకు ప్రభుత్వం అలా ప్రవర్తించవలసి వస్తుంది? అక్కడ ప్రజలు లేరు. మల్లన్నసాగర్ దగ్గర జరిగిందేమిటి? ఆల్‌మోస్ట్ 70-75 శాతం రైతులు వాలంటరీగా భూములిచ్చారు. కొంతమంది రైతుల దగ్గరకు వచ్చేసరికి, పార్టీ రాజకీయాలతో కొన్ని చోట్ల మీటింగ్స్ పెట్టి, మంతనాలు జరిపి ప్రాజెక్టులు పూరి కానివ్వొద్దని, దానిని ఎట్లా అయినా ఆపాలని లిటిగేషన్ క్రియేట్ చెయ్యాలని ప్రయత్నం చేశారు. ప్రపంచం అంతా చూశారు. మల్లనసాగర్ ప్రాజెక్ట్ తప్ప ఏమి ఇష్యూ లేనట్లు చేశారు. ఒక్క మల్లన్నసాగర్ ప్రాజెక్ట్ గురించే ఎందుకు ఇష్యూ చేస్తున్నారు? మాకు తెలియదా అధ్యక్షా. మేము కళ్లు మూసుకొని కూర్చున్నామా, మేము అమాయకులమా? మాకు గూఢచారి సంస్థలు లేవా? ఎక్కడెక్కడ ఎవరు కూర్చున్నారు, ఎక్కడ రహస్య మంతనాలు జరిగాయో మాకు తెలుసు. నేను ఇంకొక మాట చెబుతున్నాను. ఈ విషయం చెప్పాలని నేను సభకు వచ్చాను. మల్లనసాగర్ ప్రాజెక్ట్‌కి సంబంధించి ప్రతిపక్షపార్టీల పేరుతో జనాలు వెళ్లి చేసిన రభస ఇంతా అంతా కాదు. సభలో వారు లేరు. సీపీఐ (ఎం) సెక్రటరీ గారు, రహస్యంగా మోటార్ బైక్ మీద వెళ్లారు. వాళ్లను ఎవరైనా ఆపారా? రహస్యంగా పోవలసిన అవసరం ఏమిటి? వారిని ఎవరైనా ఆపారా? పట్టుకొని పగ్గంతో కట్టేశారా? వాళ్ల పేర్లు కూడా ఉన్నాయి. హరీష్, పేర్లు తెప్పించు. పోలీసు కేసులు నమోదు చేశారు. సీపీఐ (ఎం) పార్టీకి చెందిన వ్యక్తులు హైదరాబాద్, నిజాంబాద్, సంగారెడ్డి నుండి, సంబంధం లేని నాయకులు వెళ్లారు. అక్కడ అడ్డా పెట్టి అంతా చేశారు. వీళ్ల వ్యూ చెబుతాను. ప్రజలకు తెలియాలి. మల్లనసాగర్ దగ్గర పెద్ద అగ్గి పుట్టించాలి, ఈ ప్రాజెక్టు ముందుకు పోనివ్వకూడదని, మనం ప్రయత్నం చేసి సమస్యను పోలీసు కాల్పుల దాకా తీసుకెళ్లాలి. ఇది వ్యూహం. ముదిగొండలో చేశారు ఆ విధంగా ఇక్కడ కూడా రిపేట్ చేద్దామని చేశారు. గతంలో నేను రవాణా శాఖ మంత్రిగా అప్పటి ప్రభుత్వంలో పనిచేశాను. ఇదే శాసనసభలో ఆనాడు నేను మంత్రిగా ఉన్న టైమ్‌లో అంగన్‌వాడీ వర్కర్స్‌పై పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. అది చరిత్రలో మాయని మచ్చగా ఉంది. టీడీపి అధికారంలో ఉంది. సీపీఐ (ఎం) పార్టీకి దుర్మార్గమైన స్ట్రాటజీలు ఉంటాయి. వాళ్ల రాజకీయాల కోసం ప్రజలు ప్రాణాలుపోయినా లెక్క లేదు అధ్యక్షా. మల్లన్నసాగర్‌కు కొంతమందిని తీసుకెళ్లారు. గుండుసూది పార్టీ, సూది పార్టీ, దబ్బనం పార్టీ అని వీళ్లకు కొన్ని పార్టీలుంటాయి. పోలీసులు వారిని ఆపడానికి వచ్చినప్పుడు, దబ్బనాలతో గుచ్చుతారు. వారు ఇరిటేట్ అయి వీళ్లను కొడతారు. కొట్టిన తరువాత పెద్ద హంగామా చేస్తారు. లాఠీఛార్జ్ కావాలి, ఫైరింగ్ అవ్వాలి ఈ విధంగా పెద్ద డ్రామా నడవాలి. ఇది రాజకీయమా? నేను ఇంకో మాట మనవిచేస్తున్నాను. ఈ విధంగా చేస్తున్నారని సమాచారం వచ్చిన తరువాత, ప్రజల ప్రాణాలకు ముప్పు వస్తుందని ఆలోచించాము. బాధ్యత కలిగిన ముఖ్యమంత్రిగా నేను చూస్తూ ఊరుకోలేనని అక్కడ పోలీస్ పికెట్ పెట్టాము. ఎవరు పడితే వాళ్లు వెళ్లి ఏది పడితే అది చేసి ప్రొవకేషన్ చెయ్యకూడదని ఆ విధంగా పెట్టాము. అన్నింటికీ మించి ఒక మాట మనవిచేస్తున్నాను. ఎవరినో ప్రొవొకేట్ చేయాలని కాదు. భూమి పోవడం ద్వారా కలిగే బాధ ఏమిటో అందరి కంటే నాకు బాగా తెలుసు. అప్పర్ మానేరు ప్రాజెక్టును 1940 లో ఆనాడు నిజాం ప్రభుత్వం కడితే అనేక వందల ఎకరాల భూమిని మా కుటుంబం కోల్పోయింది. ఆ రోజు మాకు అన్యాయం జరిగిందని మా నాన్న

అబ్దుల్ అనే అడ్వొకేట్‌ని పెట్టుకొని హైకోర్టులో పోరాటం చేశాము. 1943-44 లో నిజాం గవర్నమెంట్ మాకు లక్షా డెబ్బై అయిదు వేల రూపాయలు కాంపెన్సేషన్ ఇచ్చిందని హైకోర్టుకి వెళ్లాము. మేము హైకోర్టులో విజయం సాధించాము. ఇంకొక డెబ్బై వేల రూపాయలు మాకు వచ్చాయి. నిజాం ప్రభుత్వంలో ఉన్న రాజైనా, హైకోర్టు తీర్పును శిరసావహించి అడిషనల్‌గా కాంపెన్సేషన్‌ను మా కుటుంబానికి ఇచ్చింది. నా దగ్గర జడ్జిమెంట్ కూడా ఉంది. తద్వారా మా కుటుంబం చాలా దెబ్బతిన్నది. ఇక్కడ లా, రెవెన్యూ , ఇరిగేషన్ సెక్రటరీలు ఉన్నారు. వాళ్లను పిలిచి మాట్లాడాను. అందరి కంటే ముందు మాట్లాడాను. ప్రాజెక్టులు కడితే ఎంత అవుతుందని నేను అడిగాను. కోట్లు, ఎంత ఖర్చు అంటే ఇరిగేషన్ మంత్రి గారిని కూర్చోబెట్టి, అధికారులను అందరినీ అడిగాను నేను. లక్షా నలభై వేల కోట్ల రూపాయలైతే మనం కట్టుకుంటున్నటువంటి కాళేశ్వరం లింక్ అయిపోతే బ్రహ్మాండంగా ఉత్తర తెలంగాణలోని అయిదు జిల్లాలు బాగుంటాయని చెప్పాను. ఇటు పాలమూరు ఎత్తిపోతల పథకం కంప్లీట్ అయితే నల్గొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా భాగాలు కంప్లీట్ అవుతాయి. మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా మంచినీళ్లు తెచ్చుకుంటాము. 60-70 టీ.ఎం.సీ.లు వస్తాయి. సాగునీటికి, తాగునీటికి శాశ్వత పరిష్కారం దొరుకుతుందని నేను సమావేశంలో చెప్పాను. లక్షా ముప్పై వేల కోట్ల రూపాయలు పెట్టి ప్రాజెక్టు కడుతున్నాము, పది, పదకొండు కోట్ల రూపాయలు పోతే పోనీ రైతులకు కాంపెన్సేషన్ ఇవ్వండి అన్నాను. ఒక బాధ్యత కలిగిన ముఖ్యమంత్రిగా నేను మనవిచేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఏ రోజూ, ఏ ప్రాజెక్ట్‌కి ఇవ్వని కాంపెన్సేషన్ మేము ఇచ్చాము. ఏరోజు ఈ విధంగా ఇవ్వలేదు. దేవాదుల ప్రాజెక్టుకు సంబంధించి కాంగ్రెస్ పార్టీవాళ్లు 2013 లో ల్యాండ్ అక్వైర్ చేశారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టుకి కూతవేటు దూరంలో తపాస్‌పల్లి ఉంది. రాజీవ్‌రహదారికి కుడివైపు తపాస్ పల్లి ఉంది, ఎడమ వైపు మల్లన్నసాగర్ ప్రాజెక్ట్ ఉంది. నా నియోజకవర్గం అక్కడే ఉంది. మల్లన్నసాగర్ ప్రాజెక్టుకు కూతవేటు దూరంలో ఉన్న తపాస్‌పల్లి రిజర్వాయర్‌కు మీరిచ్చిన కాంపెన్సేషన్ ఎనభై వేల రూపాయలు అధ్యక్షా. మేము ఇచ్చింది అరున్నర లక్షల రూపాయలు అధ్యక్షా. అది కాకుండా ఇంకొక మాట చెబుతున్నాను. జీఓ. 123కి సంబంధించి ఏం నిర్ణయం తీసుకున్నారు.

**4.00 సా.** మిడ్‌మానేరు ప్రాజెక్టు కడితే అక్కడ మా భూములు మునిగిపోయాయి. ఇది కూడా నా సొంత అనుభవమే. ప్రాజెక్టులు కట్టినప్పుడు కొన్ని చోట్ల భూములు పాక్షికంగా పోతాయి, గ్రామం పాక్షికంగా పోతుంది. కొంత శివారు మిగిలి ఉంటుంది. ఆ విధంగా శివారు మిగిలి ఉన్నప్పుడు ప్రజలకు ఆ ప్రాంతం మీద ఉండే ప్రేమతో మొత్తానికే అక్కడి నుంచి వెళ్లిపోకుండా పక్కనే రిహాబిలిటేషన్ కాలనీని ప్రభుత్వం కట్టించినా లేదంటే వాళ్లు కట్టుకున్నా మళ్లీ తిరిగి ఇండ్లు కట్టుకొని ఆ మిగిలిన భూమిలో వ్యవసాయం చేసుకొని బ్రతుకుతారు. కొన్ని సందర్భాలలో దురదృష్టవశాత్తూ మొత్తం వ్యవసాయ భూమి పోతుంది. ఇది టెక్నికాలిటీకి సంబంధించిన విషయం. ఎందుకంటే ఇంజనీర్లే డిజైన్ చేస్తారు తప్ప రాజకీయ నాయకులు చెయ్యరు. ఒక రిజర్వాయర్ కట్టి అందులో వాటర్ డంప్ కావాలంటే తక్కువ నష్టాలతో వ్యాలీ పోర్షన్ చూసి అక్కడ ఆయకట్టు కడితే ఎక్కువ నీళ్లు ఆగుతాయని చేస్తారు. ఇది ప్రపంచమంతా అవలంభిస్తున్న విధానం, మనం కూడా అదే అవలంభిస్తున్నాము. మొత్తం గ్రామం మునిగిపోయిన తరువాత సిచ్యుయేషన్ ఏ విధంగా మారుతుందంటే చాలావరకు భూమి ఉన్న వారికి అందులో పంటలు పండినా పండకపోయినా ఆ భూమిని అలాగే ఉంచుకుంటారు. ఇది కాబ్జానపు తరువాయి. ఆ తరువాయిలో వారి పిల్లలు అమెరికా వెళ్లినా, ఇంకెక్కడికి వెళ్లి స్థిరపడినా తల్లిదండ్రులు మాత్రం ఆ భూమిని అలాగే వారి ఆధీనంలో ఉంచుకుంటారు. అటువంటప్పుడు అక్కడ ఏదైనా రోడ్డో లేదంటే ప్రాజెక్టో వచ్చి మునిగిపోయినప్పుడు ఆ వృద్ధులు అక్కడ ఉండటానికి ఇష్టపడకపోవచ్చు. వారికి వచ్చిన పరిహారంతో ఒక పట్టణానికి వెళ్లి అక్కడ ఇళ్లు కొనుగోలు చేసుకోవచ్చు. ఆ వెసులుబాటు వారికుండాలి.

నా మరదలు కొడుకు సంతోష్ అని ఉన్నాడు. వాళ్ల గ్రామం, వ్యవసాయ భూమి మొత్తం మునిగిపోయింది. కొలనుపాక గ్రామం మిడ్ మానేరు ప్రాజెక్టు కింద మునిగిపోయిన విషయం జీవన్ రెడ్డి గారికి తెలుసు. పాక్షికంగా వారికి కొంత పరిహారం వచ్చింది. ఆ పరిహారంతో నా పెద్దకుడు రవీందర్‌రావు కరీంనగర్‌లో రెండు పోర్లు ఇళ్లు నిర్మించుకుని కొంత కిరాయికిచ్చుందామని నిర్ణయించుకున్నారు. వాళ్లకు బలవంతంగా ఆర్ అండ్ ఆర్ కాలనీలో నాంపల్లి గుట్ట దగ్గర 200 గజాల ప్లాటును ఇచ్చారు. ఈ ప్లాటును ఏం చేస్తారని నేను అడిగితే అమ్ముకొని పోవాలి అన్నా అని చెప్పాడు. ఈ విధంగా నిరుపయోగం జరుగుతుందనే ఉద్దేశంతో మేం లిబరల్‌గా చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. 2013, భూసేకరణ చట్టంలో వజ్రం, బంగారం, ప్లాటినం మాదిరిగా గొప్పగా వారు చెప్పేదేమిటంటే నిరాశ్రయులకు ఐ.ఏ.వై కింద ఇచ్చే ఇంటి గురించి లక్ష రూపాయలు వస్తుందని వారు చెబుతున్నారు. గ్రామాలలో 200 గజాల ఇంటి జాగ

ఖరీదు మహా అంటే రూ. 20 వేలు ఉంటుంది. మొత్తం కలిపితే రూ. 1 లక్షా 20 వేలు నిరాశ్రయులకు వస్తుంది.

2013, భూసేకరణ చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ఎంత ఉంటే దానికి త్రీ టైమ్స్ పెంచి ఇవ్వాలని ఉన్నది. ఆదీ మేం టెన్ టైమ్స్ పెంచాం. Already we have paid the money.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

We have paid 10.75 times not 3 times. I am on record. రూ. 60 వేలు బేసిక్ వ్యాల్యూ ఉంటే రూ.6 లక్షలా 50 వేలు ఇచ్చాం. మేం కూడా గత ప్రభుత్వాల మాదిరిగా ఇంటి గురించి రు.1 లక్షా 20 వేలు ఇచ్చి చేతులు దులుపుకోవచ్చు ఇంకా కావాలంటే రోడ్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ఇంకొక రూ. 30 వేలు కావచ్చు. మేం చెప్పిందేమిటంటే ఈ రాష్ట్రంలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం జరుగుతున్నది కాబట్టి వారికి ఇష్టమున్న చోట ఇళ్లు కట్టుకునే ఛాయిస్ వారికి ఇవ్వాలని నిర్ణయించాను. ఎందుకంటే ఆ నిర్వాసితులకు నష్టం రావద్దనే ఉద్దేశంతో టెన్ టైమ్స్ రేటునిచ్చి వారికిష్టమున్న చోట ఇళ్లు కట్టుకోవడానికి రూ. 5 లక్షలా 4 వేలు ఇవ్వమని చెప్పాను. ఇది అన్యాయమా అని అడుగుతున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

123 జి.ఓ కింద ఇస్తున్నాము. దీని గురించి కోర్టుకు వెళితే మేం హైకోర్టులో చాలా స్పష్టంగా అఫిడవిట్ దాఖలు చేయడం జరిగింది. 2013 చట్టంలో ఉన్నదానికంటే మెరుగైన పరిహారం చెల్లిస్తామని అఫిడవిట్ ఫైల్ చేశాము. Our affidavit is there in the High Court. We have filed it. ఎంత పరిహారమిస్తామో చెప్పాం. భూమిలేని వారు వన్‌టైం సెటిల్‌మెంటు చేసుకుంటే 2013 చట్టంలో ఉన్నదానికంటే ఇంకొక లక్షరూపాయలు ఎక్కువ ఇచ్చాం. అక్కడ నాలుగున్నర లక్షల వ్యాల్యూ ఉంటే మేం ఆరున్నర లక్షలు ఇస్తామని చెప్పాం. అక్కడ అయిదున్నర లక్షల వ్యాల్యూ ఉంటే మేం ఏడున్నర లక్షలు ఇస్తామని చెప్పాం. ఇదంతా దేనికోసం చెప్పాం? ప్రజలను ముంచడానికి చెప్పామా? ప్రజలను నష్టపరిచే అవసరం ప్రభుత్వానికి ఎందుకుంటుంది? ప్రభుత్వం పది మందికి మేలు చేస్తుంది. నిన్ననే రూ.4వేల కోట్ల మాఫీ చేయడం జరిగింది. ఏ ప్రభుత్వానికైనా ప్రజలను బాధ పెట్టాలని ఉంటుందా? ప్రాజెక్టులు కట్టకుండా ఒక ముఠా మాదిరిగా ఏర్పడి అక్కడికి వెళ్లి లేని వివాదం సృష్టించి కాలికి పెడితే మెడకు, మెడకు పెడితే కాలుకు అన్నట్లుగా చేస్తున్నారు. అయితే హైకోర్టుకు పోవాలి లేదంటే గ్రీన్ ట్రిబ్యునల్‌కి వెళ్లి స్టే తెచ్చుకొని రాక్షసానందం పొందాలి. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి ప్రతిపక్ష పార్టీల పేరిట చేసే కాంట్రిబ్యూషన్ ఇదేనా? ఎవరం ఏం చేస్తున్నామన్నది ఇవ్వాళ ప్రజలకు తెలియాలి. ప్రాజెక్టులు తొందరగా పూర్తిచేసుకుని సాగునీరు వస్తే మన భూములు సస్యశ్యామలం కావాలి. ఎందుకంటే మన తెలంగాణ ప్రజలు బీడువారిపోయి వలస బ్రతుకులు బ్రతుకుతున్నాం, గల్ఫ్ దేశాలకు వెళ్లి బ్రతుకుతున్నారు. కాబట్టి వీలైనంత తొందరగా ప్రాజెక్టులు పూర్తి చేసుకుందామని ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే ఎందుకు ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని అడుగుతున్నాను.

చివరికి ఈ పార్టీల వైఖరి గమనించిన తరువాత మేం కేంద్రాన్ని సంప్రదించగా కేంద్రం చెప్పిందేమిటంటే 2013 చట్టం చాలా బాధ్యతారహితంగా చేసిన చట్టం అని చెప్పారు. ఏ ప్రభుత్వాలు ప్రాజెక్టులు కట్టొద్దు, మేమైతే మళ్లీ అధికారంలోకి వస్తలేము(కాంగ్రెస్ సభ్యులను ఉద్దేశించి)అధికారంలోకి వచ్చిన వారిని కాళ్లు, చేతులు కట్టి అక్కడ పడేద్దాం, అనే పద్ధతిలో ఉంది. 2013 చట్టం కంటే కూడా మా ప్రభుత్వం పరిహారం చాలా ఎక్కువ చెల్లిస్తున్నది.

ఇంకొక విషయమేమిటంటే మల్లన్న సాగర్‌కు సంబంధించి చనిపోయిన వారిమీద కేసులు వేశారని ఇందాక ఇరిగేషన్ శాఖ మంత్రిగారు చెబుతుంటే నేను మైకులో విన్నాను. జానారెడ్డి గారేమో మాకు సంబంధం లేదని చెబుతున్నారు. ఎవరికి సంబంధమున్నదో ఎవరికి సంబంధం లేదో భగవంతునికి తెలుసు. నేను మాట్లాడుతుంటే మల్లన్నసాగర్ బాధితులు కూడా వింటున్నారు, వారికి కూడా తెలుసు. కేసులు ఎవరు వేయించారు, ఎవరు తీసుకొచ్చారో, ఏ పార్టీకి చెందిన అడ్వకేట్లు ఆ కేసులు వాదిస్తున్నారో అన్నీ తెలుసు. మొత్తం మీద మాకు కనబడిన ఉద్దేశమేమిటంటే ఈ ప్రాజెక్టులు పూర్తి కావద్దు. ఇవి ఆపాలనే ఉద్దేశం వారికున్నదని మాకు స్పష్టంగా అర్థమైంది. అర్థమైన తరువాత ప్రధానమంత్రిగారితో నేను మాట్లాడితే వారు చెప్పిందేమిటంటే అయ్యా కాన్‌స్టిట్యూషన్ ప్రకారం రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్, తమిళనాడు వంటి ఆరేడు రాష్ట్రాలు 2013 చట్టానికి సవరణను చేసుకున్నాయి. మీ రాష్ట్రం కూడా కంకరెంట్ లిస్టులో ఉంది. ల్యాండు స్టేట్ సబ్జెక్టు కాబట్టి మిమ్మల్ని కూడా వారి మాడల్‌లో తెచ్చుకుంటే కేంద్రప్రభుత్వం అస్సెంట్ ఇస్తామని చెప్పింది. మేం కేంద్ర ప్రభుత్వం యొక్క సలహాలను అనుసరించుకొని కేంద్ర ప్రభుత్వం సూచన మేరకు ఈ చట్టాన్ని రూపొందించుకోవడం జరిగింది. రూపొందించుకొని నేరుగా శాసనసభలో తెలివితక్కువగా చట్టాన్ని ప్రవేశపెట్టలేదు. ఈ చట్టాన్ని తీసుకొని మన అధికారులు

ఢిల్లీకి వెళ్లి అక్కడ ఉండే లా డిపార్ట్‌మెంట్, ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్‌మెంట్ మాట్లాడి వారు సర్టిఫై చేసి వెంటనే కేంద్ర ప్రభుత్వం అస్సెంట్ ఇస్తామని చెప్పిన తరువాతనే ఈ బిల్లును డ్రాఫ్ట్ చేసి సభ ముందుకు తెచ్చాం. మేమేదో ఆశామాషీగా, నిరంకుశంగా అవగాహన లేకుండా లేము.

నా నియోజకవర్గంలోని వేములఘాట్‌లోని మల్లన్నసాగర్ ప్రాజెక్టు వద్ద జరిగిన రభస తరువాత మూడు గ్రామాలు మునిగిపోతున్నాయి. అవి (1) తానేదారుపల్లి (2) మామిడియాల (3) బైలంపూర్ కొండపోచమ్మ దేవత పేరు మీద కట్టే పాములపర్తి రిజర్వాయర్లో ఆ మూడు గ్రామాలు, భూములు మొత్తం మునుగుతున్నాయి.

**4.10 సా.** వాస్తవానికి అక్కడ రిజిస్ట్రేషన్ రేటు మల్లన్నసాగర్ కన్నా ఎక్కువగా ఉంది. మార్కెట్ రేటే అక్కడ రూ. 9 నుంచి 11 లక్షలుగా ఉన్నది. ప్రజలకు మేలు చేద్దామని చూస్తే వీళ్లేమో రభస చేస్తున్నారు, ఎవరికి వచ్చిన గొడవ ఇది, మనకెందుకు ఖర్మ పట్టిందని అక్కడ ల్యాండ్ అక్విజిషన్‌కు నోటీస్ ఇచ్చాము. వాస్తవానికి 7 నుంచి 9 లక్షల రూపాయలు ఇద్దామని మనసులో ఉన్నప్పటికి, ఈ రభస వల్ల, ప్రతిపక్షాల యాత్రల వల్ల అక్కడి రైతులు నష్టపోయే అవకాశం ఉంది. ఒకటే ముఠా వెళ్తుంది, రచనా రెడ్డి అనే ఒకే అడ్వకేట్ వెళ్తారు. సుందిళ్ల బ్యారేజీ గోలివాడ దగ్గర అదే అడ్వకేట్, మల్లన్నసాగర్ దగ్గర అదే అడ్వకేట్, పాములపర్తి దగ్గరకు కూడా అదే అడ్వకేట్ వెళ్లి వచ్చి అబద్ధాలు చెబుతున్నారు. ఆ విధంగా అబద్ధాలు చెప్పడమే బాధ కలిగించే విషయం. 2013వ సంవత్సరంలో మీకేమో వస్తుందని చెప్పి వాళ్ల నష్టానికి కారణం అవుతున్నారు. I am on record, I am placing it on record of the house, ఇది చరిత్రలో ఉండాలి. వాస్తవాలు తెలియాలి. మంచి జరగబోయే రైతులకు నష్టం కలిగిస్తున్నారు. ఇది కరెక్ట్ కాదు. దాన్ని అధిగమించడానికి ఈ చట్టాన్ని తెస్తున్నాము. రైతులకు నష్టం జరగకూడదని, నిర్వాసితులు ఇబ్బంది పడతారని, వారి ఉపాధి పోతుందని, వారు మంచిగా బ్రతకాలని, వారి కాళ్లు కట్టేయకూడదని, ఆర్ అండ్ ఆర్ కాలనీని ఇక్కడ పెడుతామని, ఇక్కడే ఉండమని అనకుండా వాళ్లకు లిబర్టి ఇస్తున్నాము. డెఫినెట్‌గా ఈరోజు అదే మల్లన్న సాగర్‌లో సేమ్ కంట్రాస్ట్ ఏర్పడితే ప్రభుత్వం ఇచ్చిన కంపెన్సేషన్, హయ్యర్ సైడ్ ఉన్నది. కొంత మంది రైతులను వీరు రానివ్వలేదు. ఆ రానియ్యని వారికి ఈ రోజు అక్వైర్ చేస్తున్నాము. దానికి బాధ్యులెవరౌతరనే విషయాన్ని వారే ఆలోచించుకోవాలి. ఇదే అడ్వకేట్ ఆలోచించుకోవాలి, రకరకాల వ్యక్తులు తిరుగుతున్నారు. వాళ్లు ఆలోచన చేసుకోవాలి. కంపెన్సేషన్ తక్కువ వస్తే ఎవరు బాధ్యులౌతరో, ఎవరి మీద ఆ బద్నాం పడుతుందో, అక్కడికి వెళ్లి ఉపన్యాసాలు చెప్పిన పెద్దలందరూ ఆలోచించుకోవాలి. ఇండియాలో ఏ రాష్ట్రం కూడా ఇవ్వని కంపెన్సేషన్‌ను, గతించిన సమైఖ్యాంధ్ర ప్రదేశ్‌లో ఏ ప్రాజెక్టులో కూడా ఇవ్వని విధంగా, 2013వ సంవత్సరంలో ఇదే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి, మల్లన్నసాగర్ ప్రాజెక్టుకు కూతవేటు దూరంలో ఉన్న తపాసుపల్లి రిజర్వాయర్ దాని కింద రెండు, మూడు ప్రాంతాలు ఉన్నాయి. ప్రస్తుతం అవి సిద్ధిపేట జిల్లాకు వస్తున్నాయి. ఇంతకు ముందు ఇది తమరి వరంగల్ జిల్లాలోనే ఉన్నాయి. 2010-2014వ సంవత్సరం వరకు ఇంప్లిమెంట్ చేసిన దేవాదులలో మీరేమిచ్చారు, కొడిమామిడియాలకు నీళ్లొచ్చే ఎల్లంపల్లి నుంచి తీసుకువెళ్లే లిఫ్టుకు మీరెంత కంపెన్సేషన్ ఇచ్చారు జీవన్ రెడ్డి గారు? వేముల వాడ నియోజకవర్గం కావచ్చు, మీ నియోజకవర్గంలోని కొడిమామిడియాల మండలం కావచ్చు, వీటికి ఎంత ఇచ్చారు మీరు? మీరు ఇచ్చిన దానికి ఐదారు రెట్లు అధికంగా ఈ ప్రభుత్వం ఇస్తుంటే, ఎందుకు, దేనికి, ఎవరి శ్రేయస్సు కోరి వ్యతిరేకిస్తున్నారు. ఊరు, భూమి పోకుండా, ఎవరూ నిర్వాసితులు కాకుండా అభివృద్ధి కార్యక్రమాలు, ప్రాజెక్టులు రావు. గోదావరి నదిలో సమైక్య పాలకులే 950 టిఎమ్‌సిల నీటిని మనకు కేటాయించారు. మనం, దానిలో 30 నుంచి 35 శాతాన్ని కూడా వాడుకోవడం లేదు. ఈ శాసనసభకు సబ్జెక్ట్ తెలవదు. ఇది వరకు ముఖ్యమంత్రులు హెలిక్యాప్టర్లల్లో తిరిగే వారు. నేను మూడు హెలిక్యాప్టర్లను పెట్టి మన రిటైర్డ్ సి.ఈ శ్యాం సుందర్ రెడ్డి గారితో మొదలుకొని, తెలంగాణ ఉద్యమంలో మాకు గైడెన్స్ ఇచ్చిన 20 నుంచి 25 మందిని 10 నుంచి 15 రోజుల పాటు నిరంతరం ఎండా, వాన అనకుండా తిప్పాము. మరలా ఇప్పుడు డిపార్ట్‌మెంట్‌లో ఉన్న రెగ్యులర్ వారిని పంపించి పూర్తిగా క్షుణ్ణంగా అధ్యయనం చేశాము. ఇది చెప్పక తప్పదు. ఈ విషయం ప్రజలకు తెలియాలి. పాలమూరు-ఎత్తిపోతల పథకాన్ని జూరాల నుంచి తీసుకోమంటారు. నా మిత్రులు చిన్నారెడ్డి గారు గత శాసనసభలో ఈ విషయమై ప్రస్తావిస్తే నేను వారిమీద కొంచం కోపం కూడా అయ్యాను. వారు జూరాలకు ప్రతిపాదించిన సబ్‌మర్జెన్స్ 64 గ్రామాలు. కోయిల్ సాగర్ ప్రక్కన ప్రతిపాదించిన ప్రాజెక్టు. నేనెవరిని నిందించడం లేదు. అరుణ గారు మాట్లాడే సమయంలో నేను కూడా ఉన్నాను. సమైక్యంలో మంత్రులుగా ఉన్నప్పటికి మన మాట చెల్లలేదు, మౌనం పాటించాము, మన ఖర్మ, మనం ఏమి చేస్తాము. జూరాల లైవ్ కెపాసిటి 64 టి.ఎమ్.సి.లు. దానిపైనే నెట్టంపాడు, బీమా, కోయిల్ సాగర్, మంచి నీళ్ల ప్రాజెక్టులు, దాని సొంత ఆయకట్టు లక్షాపదివేల ఎకరాలు. మొత్తం దాని కెపాసిటి 11 టి.ఎమ్.సి.లు. అలాట్‌మెంట్ 17 నుంచి 18 టి.ఎమ్.సి.లు. సిల్టేషన్ వచ్చిన తరువాత దాని లైవ్

కెపాసిటి 8.5 టి.ఎమ్.సి.లు, ఫుల్ కెపాసిటి 9 టి.ఎమ్.సి.ల వరకు ఉంటుంది. యూజబుల్ మాత్రం 6.5 నుంచి 7 టి.ఎమ్.సి.లు ఉంటుంది. గ్రావిటి లేదా లిఫ్ట్ ద్వారా తీసుకోగలిగే నీరు 6.5 నుంచి 7 టి.ఎమ్.సి.లు మాత్రమే. ఇప్పటికే ఆ ప్రాజెక్టు మీద 45 నుంచి 50 టి.ఎమ్.సి.ల ప్రెజర్ ఉంది. పెట్టుబడులు పెట్టాము. గద్వాల, అలంపూర్ తాలుకాకు, నీళ్లు తీసుకోవాలని నెట్టంపాడు కట్టాము. బీమా కట్టుకున్నాము. కోయిల్‌సాగర్‌కు 4 నుంచి 5 టి.ఎమ్.సి.లు పెట్టుకున్నాము. జాగ్రత్తలు తీసుకోకపోతే బీమా, నెట్టంపాడు, జూరాల రైతులు కొడవళ్లు, గొడ్డళ్లు పట్టుకొని కొట్లాడే పరిస్థితి వస్తుంది. ఆ పరిస్థితి రావద్దంటే అక్కడ ఉన్న జిల్లా నాయకులు, పార్టీలు, శాసనసభ్యులందరం కూర్చొని మాట్లాడి వ్యూహం చేసి నీళ్లు దొరికి నప్పుడు తొందరగా ఎత్తి రిజర్వాయర్లను నింపుకోవాలి. మన రైతులకు ఇబ్బంది లేని విధంగా రిజర్వాయర్‌లను కట్టుకోవాలి. రిజర్వాయర్‌లు గాలిలో ఉంటాయా? ఈ విధంగా సమైఖ్య పాలకులు పెట్టిపోయిన పాపాల వల్ల, సమైఖ్య రాష్ట్రంలో మనపైన జరిగిన దాష్టీకం వల్ల, సమైఖ్య రాష్ట్రంలో జరిగిన దాడి వల్ల అసమగ్రంగా, అసంపూర్తిగా, మన అవసరాలకు సరిపోను ప్రాజెక్టులు లేవు. 4.63 లక్షల ఎకరాలకు నీళ్లిస్తామని చెప్పిన కెఎల్ఐ కు ఒక రిజర్వాయర్ ఉన్నదా? ఒక రిజర్వాయర్ ఉండొద్దా? ఆ రోజు ఆ జిల్లా మంత్రులు, ఎమ్.ఎల్.ఏ.లు ఎందుకు మౌనం పాటించారు. ఈరోజు ఎక్కడో ఒక చోట కట్టాలి. ఆంధ్ర ప్రదేశ్‌లో ఏ రావుది, రెడ్డిది సాగలేదు, ఎవరిని మాట్లాడనిచ్చారు, మనం మాట్లాడితే విన్నారా. నేను నిల్చున్న చోటనే నిలబడి నిలువెత్తు ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి మా ఈటల రాజేందర్ ముఖం పట్టుకొని ఎక్కువతక్కువ మాట్లాడితే రూపాయి కూడా ఇవ్వను పో, ఏడ చెప్పుకుంటవో పో, అని మాట్లాడిన అహంకార పూరిత వ్యాఖ్యలు కూడా చూశాము. ఏం చేశాము, ఆరోజు మన పరిస్థితి అది. అందుకే తెలంగాణ ప్రజలు మన రాష్ట్రం మనకు కావాలని అన్నారు. మన రాష్ట్రం వచ్చింది, వచ్చిన ఈ రాష్ట్రాన్ని బాగు చేయడానికి టి.ఆర్.ఎస్. ప్రభుత్వం చిత్తశుద్ధితో రేయింబవళ్లు పనిచేస్తున్నది, తప్పుల పడుతున్నాము, తెలియనిది విజ్ఞులను అడుగుతున్నాము. కాని వాటిని కానివ్వకూడదని ముందల పడితే మేము అనేక పనులు చేశాము. లేని అవంతరాలు సృష్టించే ప్రయత్నం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకున్నాము. దీని కోసం కర్ఫ్యూలు పెట్టాము. మమ్ముల్ని ఎవరో వచ్చి కొడుతారని కర్ఫ్యూలు పెట్టలేదు. మేము భయపడలేదు. ఆ ప్రాజెక్టు ముందల పడాలని, పబ్లిక్‌కు మేలు జరగాలని కర్ఫ్యూ పెట్టాము. మల్లన్న సాగర్ ప్రాజెక్ట్ చాలా అద్భుతమైన ప్రాజెక్ట్, చాలా అడ్వాంటేజ్ ఉండే పాయింట్‌లో ఉంది. ఎండిపోయిన నిజాంసాగర్‌కు నీళ్లు పారిస్తుంది. సింగూరుకు నీళ్లు పారిస్తుంది. హైదరాబాద్ నీటి కోసం శామీర్ పేట దగ్గర కట్టుకోవాలనుకుంటున్న 20 టి.ఎమ్.సి.ల మంచి నీళ్ల ప్రాజెక్టుకు నీళ్లందిస్తుంది. ఎండిపోయి ఆగమైన ఆలేరు, భువనగిరి ప్రాంతాలకు నీళ్లను అందిస్తుంది. మెదక్ జిల్లాకు ఉన్న ఘనపూరం ఆనకట్ట ఎండిపోయింది, మొత్తం ప్రీవియస్ మెదక్ జిల్లాను, సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి మూడు జిల్లాలకు నీళ్లందిస్తుంది. కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాలకు నీళ్లందిస్తుంది. ఉత్తర తెలంగాణలో అన్నమో రామచంద్ర అని అఘోరించే కామారెడ్డి, ఎల్లారెడ్డి సిరిసిల్ల, గజ్వేల్, దూబ్బాక, స్టేషన్ ఘన్‌పూర్, చేర్యాల వరంగల్, జనగాం వరకు అద్భుతంగా నీళ్లివ్వడమే కాకుండా, ఆలేరు, భువనగిరికి కూడా నీళ్లందిస్తుంది. అద్భుతమైన 50 టి.ఎమ్.సి.ల సామర్థ్యంతో కడితే బ్రహ్మాండంగా నీళ్లుంటాయి, గోదావరిలోని నీటిని సద్వినియోగం చేసుకోవడానికి వీలౌతుంది. సైట్స్‌ను మేము నిర్ణయించలేదు.

**4.20 సా.** డి.పి.ఆర్. లేకుండా ప్రాజెక్ట్ కడతారా, టెండర్లు పిలుస్తారా, నేను ఛీఫ్ ఇంజనీర్లను, ఐఏఎస్ అధికారులను, ఛీఫ్ సెక్రెటరీని, ఇరిగేషన్ సెక్రెటరీని మిగిలిన అధికారులను పిలిచి డిలే ఎందుకు అవుతుందని అడిగాను. ఇంజనీర్లు డిజైన్ ఫైల్ చేయరు, ఒకరు చెప్పింది ఒకరు ఒప్పుకోరు. కాంట్రాక్టరు పని మొదలు పెడదామంటే జండాలు పట్టుకుని ధర్నాలు చేస్తారు. ల్యాండ్ అక్విజేషన్ కాదు, వారు పని చేయనీయరు. పెద్ద గందరగోళం ఉంటుందని తొందరగా పని చేయాలనే ఉద్దేశంతో సంవత్సరానికి రూ. 25 వేల కోట్ల బడ్జెట్ పెట్టుకుందాము. అన్నమో రామచంద్ర అని అంటున్నారు, చుక్క నీళ్లకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ఏ విధంగానైనా ప్రాజెక్టులు తొందరగా కట్టుకోవాలనే ఆత్రుతలోనుండి తెచ్చినదే జీ.ఓ. 123. 123 జీ.ఓ. క్రింద చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా కాంపెన్సేషన్ ఇచ్చాము. 2013 సంవత్సరంలో ఇచ్చిన దాని కన్నా 10 రెట్లు ఇచ్చాము. అయినా మాకు సరిపోదు, రైతులమీద మీకే ప్రేమ ఉన్నట్టు, మాకు లేనట్టు, మేము రైతులము కానట్టు, మల్లన్న సాగర్ నా యింటికోసం కట్టుకుంటునట్టు, 50 టి.ఎమ్.సి.లు కే.సి.ఆర్. ఒక్కడే త్రాగుతాడు అన్నట్టు మాట్లాడడం ధర్మమా? మల్లన్న సాగర్‌తో నిజామ్ సాగర్ నింపొచ్చు. జీవన్ రెడ్డి గారి నియోజకవర్గంలో ఎస్.ఆర్.ఎస్.పి. కూడా నింపవచ్చు. బై గ్రావిటీ ద్వారా ఎస్ఆర్ఎస్‌పి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా, లిఫ్ట్ కూడా లేకుండా ఆ హల్దీ వాగులో పడేస్తే చక్కగా నిజాం సాగర్ నిండుకుని శ్రీరాం సాగర్ ద్వారా ఎస్.ఆర్.ఎస్.పి.కి కూడా నీళ్లు వస్తాయి. బహుముఖంగా ఉపయోగపడే ప్రాజెక్టు. ఇది మల్లన్న సాగర్ నుండి

ఎస్.ఆర్.ఎస్.పి.కి సప్లిమెంట్ చేసుకునే పరిస్థితి ఉంది. గత సంవత్సరం ఒక్క చుక్క నీరు కూడా రాలేదు. పూర్తిగా ఎండిపోయింది. సింగూరు ఎండిపోయి మొసళ్లు ఊళ్లోకి వచ్చాయి. ఎస్.ఆర్.ఎస్.పి. కూడా ఊర చెరువులాగా ఎండిపోవడం వలన మంచి నీళ్లు కూడా తీసుకోలేకపోయాము. బురద వచ్చింది. మహారాష్ట్ర వాళ్లు కట్టిన ప్రాజెక్టుల వలన మనకు ఆ దుస్థితి వచ్చింది. వీటన్నింటికి అడ్రస్ వేల టి.ఎమ్.సి.ల నీళ్లు వేస్టుగా పోతున్నటువంటి పాయింట్ కాళేశ్వరం. వై. ఎస్. రాజశేఖర రెడ్డి గారు ఉన్నప్పుడు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు మొదలు పెట్టారు. ఇప్పుడు దానిని మేము విమర్శ చేయదలచు కోలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకే ఆ ప్రాజెక్టుకు రూ. 8 వేల కోట్లు ఖర్చు పెట్టారు. సొరంగాలు, కాలువలు తవ్వేశారు, అవన్నీ వాడుకోవాలి, లేకపోతే డబ్బులు వేస్ట్ అయిపోతాయి. కట్టిన చిన్న చిన్న రిజర్వాయర్లు, సొరంగాలు అన్నింటినీ వాడుకోవాలనే ఉద్దేశంతో ప్రాణహిత చేవెళ్ల పనులను ఇంటిగ్రేటెడ్ చేస్తూ, కొత్త దానికి అటాచ్మెంట్ చేస్తూ, తుమ్మిడి హట్టి నుండి సోర్స్ మార్చి బ్రహ్మాండమైన పొటెన్షియల్ ఉన్నచోట మేడిగడ్డలో పెట్టుకుంటూ మార్చాము. సందర్భం వస్తే నాయకులకు దూరదృష్టి ఉండాలి. ఎస్.ఆర్.ఎస్.పి. దాటిన తరువాత రిచ్చెస్ట్ కంట్రిబ్యూటింగ్ రివర్స్ రెండు ఉన్నాయి. ఒకటి ప్రాణహిత దానికి కొద్ది దూరంలో ఇంద్రావతి. ఇవి దాటితే శబరి ఉంది తప్ప పెద్ద నదులు లేవు. ఈ రెండు పొటెన్షియల్ రివర్స్. దాదాపు 3,200 టి.ఎమ్.సి.ల నీళ్లు ఈ రెండు నదులను కలుపుతాయి. ఇప్పుడు మేము ప్రతిపాదించిన మేడిగడ్డ బ్యారేజి, ఇంద్రావతి, గోదావరిలో కలిసిన పాయింట్కు చాలా సమీపంలో ఉంది. అక్కడ దేవాదుల కోసం బ్యారేజి కడుతున్నాము. మన తరానికి కాకపోయినా వచ్చే తరానికైనా ప్రాణహిత వచ్చే నీళ్లు సరిపోని పరిస్థితి ఉంటే ఇంద్రావతిని కూడా ఎక్స్ప్లాయిడ్ చేసే అవకాశం ఉండాలని ఆ సైట్ సెలెక్ట్ చేశాము. ఏది మాట్లాడినా వివాదము చేస్తారు. ఈ రకమైన వివాదాలు పీటముడుల లాంటి సమస్యలు సృష్టిస్తుంటే వీటిని అధిగమించడానికి, అనుకున్న సమయంలో ప్రాజెక్టులు పూర్తి చేసి నీళ్లు తేవడానికి జీఓ 123 తీసుకువచ్చాము. దానిని కోర్టులో ఛాలెంజ్ చేసి రైతుల నోట్లో మట్టి కొట్టే ప్రయత్నం చేశారు. ఇబ్బంది పడుతున్న రైతులు ఉంటారు. వారి గురించి ఏమి చేయాలని ఆలోచించి గ్రీన్ ట్రిబ్యునల్ బాధలు గాని మాటి మాటికి తెచ్చే స్టేలు గాని ,కుట్రలు. కుతంత్రాలు అధిగమించాలంటే ఈ ల్యాండ్ అక్విజేషన్ బిల్లు ఉపయోగపడుతుంది. అది కూడా ప్రధాన మంత్రి గారు నాకు ఇచ్చిన సలహాతో నేను కూడా పార్లమెంట్లో ప్రయత్నించాను. సాగనీయలేదు కాంగ్రెస్ పార్టీ, వేరే పార్టీ వాళ్లు నాకు అవకాశం ఇవ్వలేదు. రాష్ట్రాలకు ఈ వెసులుబాటు ఉంది. ఆర్టికల్ 252 క్రింద మీరు ఇన్డివిడ్యువల్గా తెచ్చుకుంటే అన్ని రాష్ట్రాలకు ఇచ్చినట్లుగా మీకు కూడా ఇస్తామని అన్నారు. అన్ని రాష్ట్రాలకు ఇచ్చినట్లుగా మనం తెచ్చుకుంటే రైట్ రాయల్గా ఇదే మన చట్టం అవుతుంది. ఈ విషయమై ఏ కోర్టుగాని, ఏ ట్రిబ్యునల్గాని మనకు అడ్డు రాకుండా ముందుకు పోయే అవకాశం ఉంటుంది. తత్ఫలితంగా ప్రాజెక్టులు చాల తొందరగా వస్తాయి. కాబట్టి, మిత్రులతో నాది ఒక్కటే ప్రార్థన. ప్రజలకు విషయం తెలియాలని చెప్పాను. ఒక బాధ్యత గల వ్యక్తిగా నేను మిమ్మల్నందరినీ ఒకటే ప్రార్థిస్తున్నాను. చాలా కష్టపడి, చాలా ఘోష పడి అవన్నీ భరించలేకనే తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నాము. తెచ్చుకున్న, వచ్చిన తెలంగాణ పచ్చబడాలి. సత్వరం ప్రాజెక్టులు పూర్తి కావాలి. ఇప్పటికైనా దయచేసి మీ వైఖరిని మార్చుకోండి. ఏ ప్రత్యామ్నాయం ఉంటే ఆ ప్రత్యామ్నాయం ప్రకారం ప్రభుత్వం ముందుకు సాగుతుంది. ఈరోజు కొందరు సృష్టించిన రభస వల్ల ప్రాజెక్టులు ఆపుతామా? That question does not arise. ఏ మార్గముంటుందో ఆ మార్గం అవలంభించి వందకు వంద శాతం ప్రాజెక్టులను పూర్తి చేసి తీరతాము. కాళేశ్వరం, లోయరుమానేరు, మిడ్మానేరు ద్వారా మల్లన్న సాగర్ రావడానికి 2017 డిసెంబర్ను టార్గెట్గా పెట్టుకున్నాము. నీళ్లు ఇక్కడికి వచ్చే విధంగా ముందుకు సాగుతున్నాము. ఒకవేళ 4 నెలలు గాని, 6 నెలలు గాని వెనుకకు జరిగినా 2018 జూన్ కల్లా గోదావరి నీళ్లతో ఉత్తర తెలంగాణను తడిపి చూపిస్తాము. వరంగల్ జిల్లాలో రెండు పంటలు పండించి చూపిస్తాము. కరీంనగర్, వరంగల్ జిల్లాలు ఈస్ట్, వెస్ట్ జిల్లాల కన్నా ఏమాత్రం తీసిపోని విధంగా బ్రహ్మాండంగా తయారు చేస్తాము. అందుకోసమే మేము తపన పడుతున్నాము. రాష్ట్రానికి ఉపయోగించే చట్టమిది. రైతులను ముంచే చట్టం కాదు. 2013 చట్టం కన్నా ఎక్కువ లాభం చేసే చట్టమిది. In which way it is inferior to 2013 Act? The only thing is time lapse. 2013 ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్కి కూడా కన్సెంట్ అవార్డ్ ఉంటుంది. మనందరం అనేక సందర్భాల్లో భూములు అక్వైర్ చేశాము. శాశ్వతంగా రైతాంగానికి లాభం చేకూర్చే, యావత్ రాష్ట్ర ఎకానమీని పెంచే ప్రాజెక్టులు ఏవి రావాలన్నా కొంత మంది కొంత నష్టపోక తప్పదు. వాళ్లను దుఃఖ పెట్టొద్దు. I will join with Kishan Reddy. మీరన్న మాటకు I fully agree with you. తప్పకుండా వాళ్లను నష్టపెట్టొద్దు. వాళ్లు గూడు లేని పక్షులౌతారు కాబట్టి, వారికి మెరుగైన పరిహారం ఇవ్వాలి. మా ఫ్యామిలీ చెదిరిపోయింది. ఆ కష్టాలేమిటో, బాధలేమిటో మా నాయన చెప్పేవాడు. నేను కూడా చిన్నపిల్లవానిగా పెరుగుతూ ఆ బాధలు అనుభవించాను. కాబట్టి

వాళ్లు చెడిపోవద్దని నేను ఆ ఆలోచన చేశాను. మనమందరం దశాబ్దాల తరబడి హౌస్‌లో ఉన్నాము. దేశం మొత్తం మీద ఎక్కడ ఇల్లు పోయినా రిహాబిలిటేట్ చేస్తాను. కాని తెలంగాణ ఇచ్చేది 5,40,000 రూపాయలు. ఐదు రెట్లు ఎక్కువ పరిహారం ఇస్తున్నాము. రైతులకు నష్టం చేయడం లేదు. లాభం చేస్తున్నాము. వాళ్లు ఎక్కడుంటే అక్కడ ఇల్లు కట్టుకోడానికి అవకాశం ఇస్తున్నాము. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలందరికీ నాదొక విజ్ఞప్తి. ఇది Draconian Law కాదు. రైతుల భూములను లాక్కునేది కాదు. ఇది కూడా ఒక చట్టమే. ఈ చట్టాన్ని అధిగమించి ప్రభుత్వం ముందుకు పోతే anybody can go to Court. This is the Law. What we pass is the Law. It is going to be a Law. This is questionable. కాబట్టి, ఇది చట్టమే. ఎటు పడితే అటు చేసే వ్యవహారం కాదు. దీనికి కూడా ఒక సిస్టమ్ ఉంది. Government is answerable to the Law. మనం చేసే చట్టాన్ని మన రాష్ట్ర ప్రయోజనాలను ఆశించి మీరేవో అపోహలు పెట్టుకోకుండా మీకు ఇంకా డౌట్స్ ఏమైనా ఉంటే అడగండి. We are here to clarify. కాని, యునానిమస్‌గా ఈ చట్టాన్ని పాస్ చేయాల్సిందిగా ప్రతిపక్షాలను నేను కోరుకుంటున్నాను.

**4.30 సా.** శ్రీ టి. జీవన్ రెడ్డి:–అధ్యక్షా, ముఖ్య మంత్రిగారు చట్టం గురించిన అన్ని విషయాలను సుదీర్ఘంగా మాట్లాడారు. కాని వాస్తవంగా ఎల్ఏ 2013 చట్టం కంటే మెరుగుగా, మీ ప్రభుత్వం పరిహారం ఇస్తుందంటే, ఎవరు కూడా అభ్యంతరం చెప్పడం లేదు. వాస్తవాలు ప్రజానీకానికి కూడా తెలపాల్సిన అవసరం ఉంది. గతంలో సెక్షన్ 1894 అమలులో ఉండేదో, దానికి ఒక టైమ్ ప్లస్ 30శాతం సొల్యూషన్ మాత్రమే ఇవ్వడం జరిగింది. దీనితో రైతాంగానికి పరిహారం లభించడం లేదనే భావనతో, ఆనాడు ఎమ్.ఎల్.ఏ.గా ఉన్న ముఖ్య మంత్రి గారు, కేంద్రంలో ఎన్.డి.ఏ. ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నది. కనుక ఈ చట్టాన్ని సుదీర్ఘంగా చర్చించి భూసేకరణ చేసినా, రైతాంగం, అదే విధంగా నిర్వాసితులు నష్టపోకూడదనే భావనతో ఎల్.ఏ యాక్ట్ 2013ను తీసుకురావడం జరిగింది. మీరు 2013 యాక్ట్‌ను చులకన చేసి మాట్లాడ్డం నిజంగా బాధకలిగిస్తున్న విషయమని తెలియజేస్తున్నాను. మీరు ఇంత కంటే మెరుగైన నష్టపరిహారాన్ని చెల్లిస్తారంటే, చెల్లించండి, కాదనడం లేదు. కాని ఈ విషయమై కర్ఫ్యూ పెట్టడం దేనికని అడుగుతున్నాను. ఎల్.ఓ.పి. అయిన జానారెడ్డి గారు అసాంఘిక శక్తా అని అడుగుతున్నాను?

(అంతరాయం)

(మైకు కట్ చేయబడింది)

శ్రీ కె. చంద్ర శేఖర రావు:– అధ్యక్షా, జానారెడ్డి గారు అసాంఘిక శక్తి కాదు. కాని ఆ ప్రాంతానికి సంబంధం లేని వారు, ఆ జిల్లాకు సంబంధం లేనివారు, కొన్ని అసాంఘిక శక్తులు ప్రవేశించి, పోలీసుకాల్పులకు దారి తీసేటటువంటి వ్యూహాలు రచించారని మా ప్రభుత్వానికి సంపూర్ణమైన నివేదికలు వచ్చాయి. కనుక బాధ్యత గల ప్రభుత్వంగా ఎటువంటి ఇబ్బందులు రాకూడదని 144 సెక్షన్‌ను ఆ ప్రాంతంలో విధించాము. ఉదయం లేచినప్పటి నుంచి వేరే పని లేనంతగా, మల్లన్న సాగర్ వద్దకు వచ్చి ఉపన్యాసాలు కూడా ఇచ్చారు. దేశంలో స్వతంత్ర్య పోరాటంలో కూడా ఇంత కథ నడవలేదేమో అన్న విధంగా చేశారు. ఎందుకు ఈ విధంగా చేస్తున్నారంటే, ప్రజలకు వచ్చే నీటిని ఆపడానికి, నిర్మించే ప్రాజెక్టులను ఆపడానికి, ప్రగతి నిరోధకులుగా, అసాంఘిక శక్తులుగా, కుయుక్తులు పన్నుతారో, వారి పీచం అణుస్తామని, ఇదే విధంగా ముందుకు కూడా చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి:– అధ్యక్షా, జానారెడ్డిగారు అసాంఘిక శక్తా అని నేను అడిగాను. కాని ముఖ్యమంత్రి గారు వేరే విషయాలను చెబితే ఎలా? 2013 చట్టాన్ని భారతదేశంలోని రాజకీయ పార్టీలన్నీ కూడా దీనిని ఆధారం చేసుకుని, రైతులకు నష్టం రాకుండా మెరుగైన విధంగా మీరు పరిహారాన్ని అందిస్తే మేము సంతోషపడతాము. I am coming to the point. Chapters 2 & 3ని ఎందుకు తొలగించారు.

శ్రీ కె. చంద్ర శేఖర రావు:– అధ్యక్షా, వాటిని కాన్షియస్‌లోనే తొలగించాము. Consciously we have removed those sections because they are hurdles in implementation of developmental activities. అవి అభివృద్ధి నిరోధకాలుగా సెక్షన్‌లో ఉన్నాయి, కనుక వాటిని తొలగించాము. పనికి మాలిన సెక్షన్లు, ఆలోచన లేకుండా పెట్టినవి, అర్థ రహితంగా పెట్టినవి, కనుకనే తొలగించాము. ఒక తెలంగాణ రాష్ట్రమే కాదు, ఆరు రాష్ట్రాలు కూడా ఈ ఛాప్టర్లను తొలగించాయి. సంవత్సరాలుగా అభివృద్ధి కార్యక్రమాలను, అడ్డుకుంటున్నది కనుక ఆ పనికి మాలిన సెక్షన్లను తొలగించాము. I go on record.

శ్రీ టి. జీవన్ రెడ్డి:– అధ్యక్షా, మీవైపు సంఖ్యా బలం ఉన్నంత కాలం మీరేమైనా చేస్తారు. గతంలో మిడ్‌మానేరుకు సంబంధించి ఆ ప్రాంతంలోనే ఉందామని, తిందామని, పండుకుందామని కెసిఆర్ గారు చెప్పారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తదుపరి మా అత్తగారి ఊరు ఇక్కడ ఉంది న్యాయం చేయాలని చెప్పారు. మేమందరం సంతోషపడ్డాము. వేముల వాడ రాజరాజేశ్వరి దేవుడి

సన్నిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరు చేస్తామని చెప్పారు. కాని ఇంత వరకు ఇవి పరిష్కారం కాలేదు, మెరుగైన పరిహారం ఇచ్చే వారైతే, ఎవరు అడ్డుపడుతున్నారు. మల్లన్న సాగర్ గురించి మాట్లాడుతున్న విషయాలు The registration value has been updated. ఈ విషయం ముఖ్యమంత్రి గారికి తెలియనిది కాదు. 2013లో నిర్ధారించినవాల్యుయేషన్ That has been updated for every two years. కాని నాలుగు సంవత్సరాలు గడిచిపోయింది. 1894 ఎల్ఏ యాక్ట్‌కు సంబంధించి రెండు లక్షల రూపాయలు ఇచ్చి, పది ఇంతలు మీరు ఇచ్చారని చెబుతున్నారు. ఎల్.ఏ. యాక్ట్‌ను పరిగణనలోకి తీసుకోండి. registration valueని update చేయండి, అప్పుడు వాల్యు ఎంత వస్తుందో గమనించాలని, వాస్తవాలను వక్రీకరించే విధంగా చెప్పడం సమంజసం కాదని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– చెప్పదలచుకున్న విషయాలను సూటిగా చెప్పండి. లెంథీ స్పీచ్‌ల కోసం మైక్ ఇవ్వ లేదు.

శ్రీ టి. జీవన్ రెడ్డి:– అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఎస్.ఆర్.ఎస్.పి. ప్రాజెక్టు ద్వారా జగిత్యాలకు నీళ్లు వస్తాయని చెబుతున్నారు. మల్లన్నసాగర్ నుంచి ఎస్.ఆర్.ఎస్.పి. నీళ్లు ఇస్తారని చెబుతున్నారు. మిడ్‌మానేరు నుండి ఎస్.ఆర్.ఎస్.పి.కి నీళ్లను లిఫ్ట్ చేస్తే కేవలం 40 నుంచి 50మీటర్ల లిఫ్ట్‌తో ఎస్.ఆర్.ఎస్.పి.ని లిఫ్ట్ చేయాల్సిన పరిస్థితి ఉంది. కాని మీరు మిడ్ మానేరు నుంచి మల్లన్నసాగర్‌కి నీళ్లు లిఫ్ట్ చేసి 250 మీటర్లు పైకి లిఫ్ట్ చేసి..

(మైకు కట్ చేయబడింది)

(కొంతమంది కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి :– అధ్యక్షా, ముఖ్య మంత్రి గారు చాలా సుదీర్ఘంగా విషయాలను చెప్పడం జరిగింది. అయితే నాకర్థం కాని విషయమేమంటే, ముఖ్యమంత్రి గారు ప్రభుత్వం చెప్పిన ప్రకారం భూసేకరణకు జీ.ఓ. 123 ప్రకారం 6 లక్షల రూపాయలు అత్యధికంగా ఇచ్చినట్టుగా మాకు సమాచారం అందుతున్నదని తెలియజేస్తున్నాను. తమరి ద్వారా ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎర్రవెల్లిలో గల భూమిని 12 లక్షల రూపాయల వరకు పేద వారికి ఇచ్చి ఈ రాష్ట్ర ప్రజలకు ఆదర్శంగా ఉండాలని, అదే విధంగా రాష్ట్రంలో భూములను తీసుకోడానికి ముఖ్య మంత్రి గారు ఏ సూచనలు చేస్తున్నారో, ఆ సూచనలను ఆమోదించాలని

(అంతరాయం)

(మైకు కట్ చేయబడింది.)

శ్రీ సున్నం రాజయ్య :– అధ్యక్షా, 2013 భూసేకరణ చట్టాన్ని ఉన్న విధంగా ఉంచాలని సి.పి.ఎమ్. పార్టీ డిమాండ్ అని తెలియ జేస్తున్నాను. మల్లన్న సాగర్ విషయంలో, మా పార్టీ కార్యదర్శి గారి గురించి మాట్లాడారు, నిర్బంధాలకు వెళ్లిన మాట వాస్తవం, కాని ఈ విధంగా మాట్లాడడం సరైనది కాదని తెలియజేస్తున్నాను. ఎందుకంటే, మా పార్టీ అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటున్న విషయాలను ఉదహరించారు. ఇది సరైంది కాదని మనవి చేస్తున్నాను. మేము గుండు సూదులు కుచ్చే వాళ్లము కాదని, ప్రజల పక్షం ఉండే వారిమని తెలుపుతున్నాను. కాని ఈ విధంగా ఆయన గురించి ప్రస్తావించడం సరైనది కాదని ఖండిస్తున్నాను. మా పార్టీ కార్యదర్శి తమ్మినేని గారి గురించి మాట్లాడినందుకు నిరసిస్తూ, ఈ విధంగా మాట్లాడడం సరైనది కాదని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

(కొంతమంది కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియమ్ వద్దకు వచ్చి బిల్లుపై మాట్లాడడానికి అవకాశం కల్పించమని కోరసాగారు.)

**4.40 సా.** SRI T. HARISH RAO: Sir, I beg to move: "That the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Telangana Amendment) Bill, 2016 be taken into consideration."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement(Telangana Amendment) Bill, 2016 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

(At this stage, some of the Hon'ble Members belonging to Congress Party entered the Well of the House and began raising slogans.)

MR. SPEAKER: Please resume your seats.

## CLAUSES

### CLAUSE 2

SRI MOHAMMED MAHMOOD ALI: Sir, I beg to move:

"Delete …"in its application to the State of Telangana."

MR. SPEAKER: Amendment moved. The question is:

"Delete …"in its application to the State of Telangana."

(Pause)

The motion was adopted and the amendment was carried.

MR. SPEAKER: The question is:

"That Clause 2, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2, as amended, was added to the Bill.

CLAUSE 3

SRI SUNNAM RAJAIAH: Sir, I beg to move:

"That delete Clause 3."

MR. SPEAKER: Amendment moved. The question is:

"That delete Clause 3."

(Pause)

The motion was negatived and the amendment was lost.

SRI MOHAMMED MAHMOOD ALI: Sir, I beg to move:

"That in proviso to sub-clause (e) for "ensure of land" Substitute "to ensure the extent of land."

MR. SPEAKER: Amendment moved. The question is:

"That in proviso to sub-clause (e) for "ensure of land"Substitute "to ensure the extent of land."

(Pause)

The motion was adopted and the amendment was carried

MR. SPEAKER: The question is:

"That Clause 3, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 3, as amended, was added to the Bill.

CLAUSES 4 TO 6

MR. SPEAKER: The question is:

"That Clauses 4 to 6 do stand part of the Bill.

(Pause)

The motion was adopted and Clauses 4 to 6 were added to the Bill.

CLAUSE 7

SRI G. KISHAN REDDY: Sir, I beg to move:

"That Add to Chapter IV A to Section 30 A as Clause 7-A "Notwithstanding anything contained in the Bill, the State Government or its authorized Officer would give option to the family of the land owner or the single land owner and other stakeholders whichever is the case may be such that the affected party would have the right to select compensation package either under the State Act or the Principal Act of the Union."

MR. SPEAKER: Amendment moved. The question is:

"That Add to Chapter IV A to Section 30 A as clause 7 - A "Notwithstanding anything contained in the Bill, the State Government or its authorized Officer would give option to the family of the land owner or the single land owner and other stakeholders whichever is the case may be such that the affected party would have the right to select compensation package either under the State Act or the Principal Act of the Union."

(Pause)

The motion was negatived and the amendment was lost.

MR. SPEAKER: The question is:

"That Clause 7 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 7 was added to the Bill.

CLAUSE 8

SRI G. KISHAN REDDY: Sir, I beg to move:

"Add after 'Rehabilitationand Resettlement Act or such amount and package asper the procedure laid down in the Principal Act."

MR. SPEAKER: Amendment moved. The question is:

"Add after 'Rehabilitation and Resettlement Act or such amount and package as per the procedure laid down in the Principal Act"

(Pause)

The motion was negatived and the amendment was lost.

SRI G. KISHAN REDDY: Sir, I beg to move:

"Add the following at the end (2) Notwithstanding anything contained in the Bill, the State Government or its authorized officer would give option to the family of the land owner or the single land owner and all other stakeholders whichever is the case may be such that the affected party including would have the right to select compensation package either under the State Act or the Principal Act."

MR. SPEAKER: Amendment moved. The question is:

"Add the following at the end (2) Notwithstanding anything contained in the Bill, the State Government or its authorized officer would give option to the family of the land owner or the single land owner and all other stakeholders whichever is the case may be such that the affected party including would have the right to select compensation package either under the State Act or the Principal Act of the Union."

(Pause)

The motion was negatived and the amendment was lost.

SRI MOHAMMED MAHMOOD ALI: Sir, I beg to move:

"That for 'as Rehabilitation and Resettlement cost' substitute 'in lieu of Rehabilitation and Resettlement'."

MR. SPEAKER: Amendment moved. The question is:

"That for 'as Rehabilitation and Resettlement cost' substitute'in lieu of Rehabilitation and Resettlement'."

(Pause)

The motion was adopted and the amendment was carried.

MR. SPEAKER: The question is:

"Clause 8, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 8, as amended, was added to the Bill.

<u>CLAUSE 9</u>

MR. SPEAKER: The question is:

"That Clause 9 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 9 was added to the Bill.

<u>CLAUSE 10</u>

SRI SUNNAM RAJAIAH: Sir, I beg to move:

"That delete Clause 10."

MR. SPEAKER: Amendment moved. The question is:

"That delete Clause 10."

(Pause)

The motion was negatived and the amendment was lost.

MR. SPEAKER: The question is:

"That Clause 10 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 10 was added to the Bill.

<u>CLAUSES 11 TO 14</u>

MR. SPEAKER: The question is:

"That Clauses 11 to 14 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 11 to 14 were added to the Bill.

<u>CLAUSE 1</u>

SRI MOHAMMED MAHMOOD ALI: Sir, I beg to move:

"That in sub-clause (4) for the word "to" substitute "of."

MR. SPEAKER: Amendment moved. The question is:

"That in sub-clause (4) for the words "to" substitute "of."

(Pause)

The motion was adopted and amendment was carried.

MR. SPEAKER: The question is:

"That Clause 1, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 1, as amended, was added to the Bill.

శ్రీ కె.చంద్రశేఖరరావు:– అధ్యక్షా, బిల్లు చివరగా పాస్ చేయకుండా ఆపండి, గౌరవ సభ్యులు ఏదో చెబుతామంటున్నారు. వారిని చెప్పనివ్వండి, మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. దయచేసి సభ్యులు మీ మీ సీట్లలోకి వెళ్లి కూర్చోండి, బిల్లు పాస్ చేసి ఫైనల్‌గా పాస్ చేసేటప్పుడు ఆపండి. I request the Members to go back to their seats.

(At this stage the Hon'ble Members belonging to Congress Party resumed their seats.)

<u>ENACTING FORMULA AND TITLE</u>

MR. SPEAKER: The question is:

"That Enacting Formula and Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Enacting Formula and Title were added to the Bill.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు ఏదో చెబుతామంటున్నారు వారిని చెప్పనివ్వండి.

శ్రీ కె.జానారెడ్డి:– అధ్యక్షా, మేజారిటి ఉన్నది కాబట్టి జరిగేది జరగవచ్చునని ఇంతకు ముందే మా సభ్యులు జీవన్‌రెడ్డిగారు చెప్పారు. మేము చెప్పే విషయాన్నీ మీరు, సభ, ముఖ్యమంత్రిగారు చాలా ప్రశాంతంగా అర్థం చేసుకొని ముందుకు సాగండని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ చట్టం ద్వారా రైతులకు మెరుగైన కాంపెన్సేషన్ ఇచ్చి గతంలో కంటే వారు ఎక్కువగా పొంది వాళ్లు సంతృప్తి కరంగా ఉండి ప్రాజెక్టులు నిర్మాణం చేసుకొని, ఈ రాష్ట్ర అభివృద్ధి కొరకు ఎంత డబ్బు ఖర్చు అయినా కొంత డబ్బు వారికి పోయినా భరిస్తే ఏదైతే ముఖ్యమంత్రిగారు తప్పు లేదన్నాడో దానితో నేను ఏకీభవిస్తున్నాను. ఆ పద్ధతినే మేము అడుగుతున్నాము. ముఖ్యంగా తప్పనిసరిగా 107లో ఉన్న అధికరణ 250 ఆర్టికల్‌లో ఉన్న అధికరణ వినియోగించి మార్పు చేసుకొని మెరుగైన కాంపెన్సేషన్ అందచేయాలి. కానీ, ఈ చట్టం శాసనం కోర్ట్ ఆఫ్ లా ముందు నిలుస్తుందా లేదా? మీరు, మేము ఆశించిన లక్ష్యం రైతులకు చేరవలసినది చేరుతుందా లేదా అనే విషయం చాలా ప్రధానమైన అంశం. కొన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు ఈ చట్టాన్ని చేసిన మాట వాస్తవం. వాళ్లు ముందుకు సాగుతున్న మాట వాస్తవం. ఒకసారి కోర్ట్ ఆఫ్ లా లో రెయిజ్ అయి, ఒకసారి రద్దయిన సంగతులు ఆ తర్వాత మార్పు చేసుకున్నసంగతులు మీ అందరికి తెలుసు. 254 ఆర్టికల్‌ను మీరు చూడండి. ముఖ్య మంత్రిగారు మీరు దీన్ని ఫాలో అవ్వండి. సెక్షన్ 107, 2013 ప్రకారం, పార్లమెంట్ చేసినటువంటి యాక్ట్‌లో ఈ చట్టంలో ఉదహరింపబడిన దానికంటే ఎక్కువ నష్టపరిహారం మరింత ఉదాత్తమైన బాధిత కుటుంబాలకు మేలు చేసే విధంగా పునరావాస, పునః ఉపాధి పథకాలతో కూడిన చట్టాలను రాష్ట్ర శాసనసభలు రూపొందించుకునేందుకు ఏ విధంగా 2013 చట్టం అవరోధం కాదు. ఆ విధంగా మీరు వచ్చారని నేను అనుకుంటున్నాను. మీరు రైతులకు మెరుగైనటువంటి పరిహారం ఇవ్వాలని ఆశించారు. కాబట్టి ఆ రైతులు మెరుగైనటువంటి పరిహారం పొందాలని అందుకు సహాయపడటానికి నేను మాట్లాడుతున్నాను. అందుచేత పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ కాదు, పాయింట్ ఆఫ్ ఆర్డర్ కాదనే విషయాన్ని గుమనించండి. సెక్షన్ 107, 2013ను మార్పు చేసుకోవడానికి అవరోధం కాదని చెప్పింది. కాబట్టి ఆ అవరోధం కాదనే మీద శాసనానికి వచ్చారు. సెక్షన్ 108 ఏమి చెబుతున్నదంటే భూసేకరణ జరిగిన సందర్భాలల్లో ఈ చట్టనింబంధన అనుసారం,

**4.50 సా.** మీరు చెబుతున్న సలహా కరెక్టే. But the angle is different. We are going by the Constitution. రాజ్యాంగంలో ఉండే ప్రొవిజన్ ప్రకారం రాజ్యాంగం మనకు ప్రసాదించిన హక్కు ప్రకారం రాజ్యాంగ ఆర్టికల్ 254 ప్రకారం ముందుకు వెళుతున్నాము. జీవన్‌రెడ్డిగారు చాలా సీనియర్ అడ్వకేట్. వారికి ఈ విషయం తెలుసు, దయచేసి తెలిసి కన్‌ఫ్యూజ్ కాకండి. ఆ చట్టం లోబడిపోతున్నప్పుడు ఆ చట్టానికి సవరణ చేసుకునే అవకాశం ఆర్టికల్ 254 కు ఉంది. రాష్ట్రాలు కూడా చేసుకున్నాయి. కోర్ట్ ఆఫ్ లా ఆ రాష్ట్రంలో ఉన్నా వేరే రాష్ట్రం వాళ్లు వెళ్లారు. కోర్టు ఆ చట్టాన్ని అప్పీల్ కూడా చేశాయి. అవన్నీ తెలుసుకున్న తరువాతనే కేంద్ర న్యాయ శాఖ దగ్గర, అటార్నీ జనరల్ దగ్గర మన అడ్వకేట్ జనరల్, న్యాయవాదులు, మన రెవెన్యూ సెక్రటరీ, లా సెక్రటరీ అందరూ వెళ్లి కన్‌ఫార్మ్ చేసుకొని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నోవాడ్ ఇచ్చి గో–ఎ–హెడ్ అని దీన్ని పాస్ చేస్తామన్న అసెన్ట్ ఇచ్చిన తరువాతనే మేము దీనికి పూనుకున్నామని చెబుతున్నాను.

శ్రీ కె.జానా రెడ్డి:- కొంతమంది నిపుణులతో చర్చించ కుండాఆలోచించకుండా ఏ ప్రభుత్వం కూడా చేయదు. కాబట్టి చెప్పిన విషయమంతా వాస్తవమే అని భావించ వచ్చు. ఇతర సభ్యుల్లో కలిగిన ఆలోచనలతో పాటు ఒక్కోసారి దాంట్లో లోపం ఉందా లేదా అని మా అభిప్రాయాన్ని గట్టిగా తెలియచేయాల్సిన అవసరం ఉంది. నేను ఆ విషయాలకు వెళ్లను. ఒక పెద్ద ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ ఆ చట్టంలో ఉన్న దానికి ఇదా, అదా అంటే ఒకసారి దీనికి వివరణ ఇచ్చాడు, ఒకసారి దానికి వివరణ ఇచ్చాడు. అందుకే ఈ విషయాన్ని చూసి సరి చేసుకుందామని చెబుతూ, గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పిన ఆర్టికల్ 254 విషయాన్ని మీరు ఒకసారి గమనిస్తే మీరు ఒక శాసనాన్ని చేయవచ్చు, కానీ పార్లమెంటు చేసిన శాసనానికి సవరణ చేయకూడదు.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు:- 254 ఆర్టికల్లో చాలా స్పష్టంగా చెప్పింది ఏమిటంటే కాంకరెంట్ లిస్ట్‌లో ఉండే సబ్జెక్ట్, కేంద్ర చట్టం ఉన్న తరువాత కూడా కేంద్రం ఒక శాసనాన్ని చేసిన తరువాత కూడా రాష్ట్రం దానికి భిన్నంగా కొంత చట్టం చేసుకోవచ్చు. అది చట్టం అయ్యేది ఎప్పుడంటే, రాష్ట్రపతి గారు అసెంట్ ఇస్తే ఆ రాష్ట్రంలో ఆ చట్టం వర్తిస్తుంది. ఇప్పుడు మనం అవలంభిస్తున్న పద్ధతిని 7 రాష్ట్రాలు అవలంభించాయి. ఒక రాష్ట్రంలో వారికున్న ప్రాధాన్యత కేవలం పరిశ్రమల స్థాపన కోసం ఉంది. వాళ్లో రకంగా పెట్టుకున్నారు, వారికి అవసరమైన భూమి అంతే, కాబట్టి వారు ఆ విధంగా పెట్టుకుంటే రాష్ట్రపతి గారు అసెంట్ ఇచ్చారు, అది చెల్లుతుంది. మనకు ఇరిగేషన్ ప్రాజెక్టులు ఉండవచ్చు, ఇంకొకటి ఉండవచ్చు, చిన్నపాటి తేడాతో ఉంటుంది. ఫైనల్‌గా కాంకరెంట్ లిస్ట్‌లో ఉన్న సబ్జెక్ట్, అటు కేంద్రానికి, ఇటు రాష్ట్రానికి హక్కు ఉన్న సబ్జెక్టులు మొత్తం 3 ఉన్నాయి, అవి సెంట్రల్ లిస్ట్, స్టేట్ లిస్ట్, కాంకరెంట్ లిస్ట్. కాంకరెంట్ లిస్ట్‌లో ఉన్న దానికి కేంద్రం చట్టం చేయవచ్చును, దానికి భిన్నంగా రాష్ట్రం చట్టం చేయవచ్చును, కానీ దానికి రాష్ట్రపతి ఆమోదం కావాలి. మనం చాలా బిల్లులు పాస్ చేసుకున్నాము. బిల్లు మనం పాస్ చేసుకుంటే పాస్ కాదు, తమరి ద్వారా గవర్నర్ గారి అసెంట్‌కు వెళుతుంది. గవర్నర్ గారు అసెంట్ ఇస్తేనే అది చట్టం అవుతుంది, దాన్ని పబ్లిష్ చేస్తారు. ఇక్కడ రాష్ట్రం కాంకరెంట్ లిస్ట్‌లో ఉన్నప్పటికీ స్టేట్ లెజిస్లేచర్ చేసినప్పటికీ గవర్నర్ గారికి అధికారం ఇవ్వలేదు. The President is represented by Union Cabinet. యూనియన్ క్యాబినెట్ సమ్మతి తెలపాలి. అందుకోసమే ఆ ప్రొవిజన్ పెట్టారు. That is what is Article 254. ఇది గవర్నర్ గారి అసెంట్‌తో కాదు, రాష్ట్రపతి గారి అసెంట్‌తోనే అవుతుంది, దానికి ఎలాంటి ఆటంకం లేదు, మనం ముందుకు సాగవచ్చు. దయచేసి సహకరించండి.

శ్రీ కె.జానా రెడ్డి:- మీరు చెప్పింది వాస్తవం. ఈ ఆర్టికల్లో ఉన్నదే మిటంటే ఇప్పుడు మీరు చేసింది తిరిగి కేంద్రానికి పంపించి రాష్ట్రపతి ఆమోదిస్తేనే జరుగుతుంది. ఇది నేను చూశాను. మీరు కొత్తగా వేరే శాసనం చేసి పంపించండి. 2013కు ఇచ్చిన అమెండ్‌మెంట్స్ తప్పు. మీరు ప్రత్యేకంగా ఒక శాసనం చేయండి, వాటి విధానాలను అవలంభించి ఈ శాసనం ద్వారా ఈ విధంగా కంపెన్సేషన్, ఈ విధమైన పునరావాసం, ఈ విధమైన మెథడ్ ఇది నా కాంకరెంట్ లిస్ట్‌లో ఉన్న నా శాసనం అని చెప్పి ఈ సభలో పెట్టి పాస్ చేయించండి, ఆ విధంగా పంపించండి. అభ్యంతరం లేదు. అమెండ్‌మెంట్ సరైనది కాదు దానికి మనకు అధికారం లేదనేది నా వాదన. ఆర్టికల్ 254ను మీకు చదివి వినిపిస్తాను. వైరుధ్యం ఉన్నప్పుడు ఒక శాసనం పార్లమెంట్‌లో ఆల్‌రెడీ ఉండి ఇప్పుడు అమల్లో ఉన్న శాసనానికి వైరుధ్యం ఉంటే, శాసనం అన్నారు, సవరణ అనలేదు, ఇది సవరణ, శాసనం కాదు అనేది నా వాదన. మీరు గమనించండి. శాసనసభ చట్టంలో ఏదైనా పార్లమెంటు చేసిన చట్టం నుంచి పార్లమెంట్ కాంకరెంట్ లిస్ట్ క్రింద ఉన్న అధికారాన్ని పురస్కరించుకొని చేసిన చట్టానికి గాని వైరుధ్యంగా ఉన్నచో శాసనసభ చేసిన చట్టము వైరుధ్యం ఉన్నంత మేరకు మాన్యత కోల్పోవును. తరువాత పోదు.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు: - ల్యాండ్ అక్విజేషన్ యాక్ట్ 1894 ఈ దేశంలో ప్రివిలెజ్‌లో ఉండేది. కాంగ్రెస్ ప్రభుత్వం దాన్నే అవలంభించింది. అనేక సార్లు కాంగ్రెస్ ప్రభుత్వాలే 1956లో, 1959లో, 1972లో, 1976లో, 1983లో అనేక సవరణలు చేసి రాష్ట్రపతి నుంచి అసెంట్ తెచ్చారు. అప్పట్లో మీ కాంగ్రెస్ ప్రభుత్వమే తెచ్చింది, అదే చెల్లుబాటులో ఉంది. దాని మీద అనవసరమైన చర్చ అవసరం లేదు. రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేసి రాష్ట్రపతి గారు అసెంట్ తెచ్చారు.

శ్రీ కె.జానా రెడ్డి: మీకు విజ్ఞప్తి చేస్తున్నదేమంటే, మీరు శాసనం చేయండి, సవరణ చేయవద్దు. 2013కు మీరు సవరణ చేశారు, శాసనం కాదు.

శ్రీ టి.హరీష్ రావు:- అధ్యక్షా, స్టేట్‌మెంట్ ఆఫ్ ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్స్ మీద అమెండ్‌మెంట్ ఇచ్చాము. ఆ అమెండ్‌మెంట్‌ను టేబుల్ మీద ప్లేస్ చేశాము. 2013 చట్టానికి లోబడి చేయడం లేదు. మదర్ యాక్ట్ కాన్‌స్టిట్యూషన్ ప్రకారం చేస్తున్నాము దయచేసి మీరు గుర్తించండి. ప్రొసీడింగ్స్ మీరు వినకపోతే ఎలా?

శ్రీ కె.జానా రెడ్డి:– రెండవ పరిచ్ఛేదంకు సవరణ 2013లోని 30వ కేంద్ర చట్టము. భూసేకరణ న్యాయమైన పరిహారం పారదర్శక 2013 యొక్క 2వ మినహాయింపు తరువాత ఇంకొక మినహాయింపును కూడా చేర్చాలని కోరుతున్నాను. దానికి సవరణ కోరుతున్నాము, శాసనం చేయాలని కోరుతున్నాము. మెరుగైన ఇష్టానికి రెడీగా ఉన్నాము, కాబట్టి తప్పు ఏమీ జరగదు. ఆ శాసనం ఈ మొత్తం భారతదేశానికి మార్గదర్శకంగా, ఆదర్శంగా ఉండాలి. ఇందులో ఉన్న సవరణలే వద్దు, అనే విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు :- అధ్యక్షా, జానారెడ్డి గారి కన్సర్న్ నాకు అర్థం అయ్యింది. దానిని గమనించే ఇండిపెండెంట్ బిల్ చేయాలని తమరు పెట్టారు. ప్రొసీడింగ్స్‌లో ఉంది.

శ్రీ కె. జానారెడ్డి (మైక్ లేకుండా ) :- మేము వినలేదు.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు :- వినాలి కదా. మంత్రి గారు చదివారు. నేను విన్నాను. నేను ఇంటి దగ్గర టీవీలో విన్నాను. మినిస్టర్ గారు ఆల్‌రెడీ చదివారు. It is also placed on the Table of the House. It is read out. ఆ సమయంలో తమరు ఉన్నారో లేదో జానారెడ్డి గారు! ఇది చదవబడింది. ఇండిపెండెంట్ బిల్ ఇది. నేను మళ్లీ మనవిచేస్తున్నాను. కేంద్రప్రభుత్వం ఒక చట్టం చేసినప్పుడు, అదే అంశం కంకరెంట్ లిస్ట్‌లో ఉన్నప్పుడు, రాష్ట్రానికి, ఇండిపెండెంట్ బిల్లు చేసుకునే అధికారం ఉంది. ఆ ప్రకారమే మనం ఇండిపెండెంట్ బిల్‌ని చేస్తున్నాము. దానికి గవర్నర్ గారి అసెంట్ సరిపోదు. రాష్ట్రపతి అసెంట్ కావాలి. దానికి కేంద్రప్రభుత్వం సంసిద్ధంగా ఉంది. ఇతర రాష్ట్రాలకు ఇచ్చారు. మనకు కూడా ఇస్తారు. రైతులకు సంబంధించి మంచి పరిహారం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. కాబట్టి అనవసరమైన కాలయాపన చెయ్యకుండా దయచేసి బిల్‌ను పాస్ చెయ్యమని కోరుతున్నాను.

**5.00 సా.** Sri T. HARISH RAO: Speaker Sir, I beg to move:“That the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Telangana Amendment) Bill, 2016 be passed.”

MR. SPEAKER: Motion moved. The question is:

“That the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Telangana Amendment) Bill, 2016 be passed.”

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

MR. SPEAKER: The House is adjourned to meet again at 10.00 A.M. tomorrow.

(The House then adjourned at 5.02 P.M. to meet again at 10.00 A.M. on Thursday, the 29th December, 2016)

*****

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana  Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”